09-07Pg1fV.qxd:09-07Pg1fV.qxd 1/1/02 7:00 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

9-7-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 159 పేజీలు: 16 వెల: 6.50




SHOWROOM: ANDHRA PRADESH: RENAULT VISAKHAPATNAM Ph: 8527240397.

09-07pg2exHMNWJQEBPGOL.qxd:09-07pg2exHMNWJQEBPGOL.qxd 1/1/02 7:03 AM Page 1





బుధవారం ఇండొనేసియాలో ప్రంబనన్ ఆలయ పరిరక్షణ ప్రాజెక్టును ప్రారంభించిన ప్రధాని మోడీ

# విజయవాడలో ఎన్ఐఎ సోదాలు

>> సోదాలు జరుపుతోంది. విజయవాడ వించిపేటకు చెందిన బైక్ డ్రైవర్‌మహమ్మద్ రహ్మతుల్లా షరీఫ్ సోషల్ మీడియా వేదికల ద్వారా జిహాదీ కంటెంట్‌ను ప్రచారం చేస్తున్నట్లు గుర్తించి విజయవాడ టూ టౌన్ పోలీసులు ఈ ఏడాది మార్చి 22న అరెస్ట్‌చేశారు. విచారణలో భవానిపురానికి చెందిన మహమ్మద్ డానిష్ మహంతిపురానికి చెందిన మీర్జా సోహైల్ బేగ్‌లతో కలిసి వీరు ఉగ్రవాద కార్యకలాపాలకు ప్రణాళికలు వేస్తున్నట్లు తేలింది. ఈ నెట్‌వర్క్ పరిధి ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించి ఉండటంతో, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మే 13, ఎన్ఐఎ విచారణ ప్రారంభించింది. ఈ ఏడాది మార్చి నెలలో విజయవాడలో అరెస్టైన ముగ్గురు ప్రధాన నిందితులకు ఎవరెవరితో సంబందాలున్నాయో తెలుసుకునేందుకు సోదాలు చేస్తున్నారు. నిందితుల ఇళ్లు గతంలో వారు సంచరించిన ప్రాంతాలలో డిజిటల్ ఆధారాలు, కమ్యూనికేషన్ డివైజ్‌లు, ఆర్థిక లావాదేవీల పత్రాలను సేకరణపై దర్యాప్తు అధికారులు దృష్టి సారించారు. వించిపేట ప్రాంతంలో ఉగ్రవాద అనుమానితుల ఇళ్లలో సోదాలు నిర్వహించడం వరుసగా ఇది మూడో పర్యాయం. ఈ ముఠాకు కేవలం ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాకుండా తెలంగాణ, మహారాష్ట్ర, ఢిల్లీ, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, బిహార్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లోని మొత్తం 13 మంది నిందితులతో సంబంధాలు ఉన్నట్లు స్పష్టమైంది. ఈ కేసులో హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ బేగం సహా ఇప్పటివరకు మొత్తం 12 మందిని నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులంతా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. కోర్టు అనుమతితో నిందితులను కస్టడీలోకి తీసుకున్న అధికారులు విచారణను మరింత వేగవంతం చేశారు. ప్రస్తుతం అరెస్టుఅయిన నిందితులంతా రాజమహేంద్రవరం సెంట్రల్‌జైలులో రిమాండ్‌లో ఉన్నారు.

# తుంగభద్రకు పెరుగుతున్న ఇన్‌ఫ్లో

## డ్యాం పైభాగంలో భారీ వర్షాలు

### హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

**అనంతపురం, జులై 8 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్ర, కర్ణాటక ఉమ్మడి ప్రాజెక్టు అయిన తుంగభద్ర జలాశయం పై భాగంలో గత వారం రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో రాయలసీమలోని హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి ఆయకట్టు రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. అనంతపురం జిల్లాలోని హెచ్ఎల్‌సి ఆయకట్టు రైతులు, కర్నూలు జిల్లాలోని ఎల్ఎల్‌సి ఆయకట్టు రైతులు తుంగభద్ర జలాల కోసం ఎదురు చూస్తున్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, విత్తనమే సరిగా వేసుకోని పరిస్థితి ఉండటం, విత్తనం వేసుకున్నా పంట సరిగా మొలకెత్తలేక పోవడంతో వర్షంపై ఆధార పడ్డ రైతులు ఆందోళనలో ఉన్నారు. ఈ పరిస్థితుల్లో జలాశయాల్లోకి కూడా నీరు రాకపోవడంతో గత కొద్ది కాలంగా ఆందోళనలో ఉన్న రైతులు, నీటి పారుదల శాఖ అధికారులకు తాజాగా తుంగభద్ర జలాశయం పై భాగంలో కురుస్తున్న వర్షాలు వారిలో సంతోషాన్ని కలిగిస్తున్నాయి. తుంగభద్ర జలాశయంలో మొన్నటి వరకు 105.788 టీఎంసీలకుగాను కేవలం 9. టిఎంసిల నీరు మాత్రమే ఉండేది. గత కొద్ది రోజులుగా తుంగభద్ర జలాశయంలోకి ఇన్‌ఫ్లో పెరుగుతూ రావడంతో బుధవారం నాటికి 11.217 టిఎంసిల నీరు నిల్వ ఉంది. బుధవారం నాటి టిబి డ్యాంలోకి వచ్చిన ఇన్‌ఫ్లోను పరిశీలిస్తే 24,009 క్యూ సెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో ఇదే వర్షాలు కొనసాగితే తుంగభద్ర జలాశయంలోకి నీరు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, రైతులు ఆశిస్తున్నారు. గత సంవత్సరం ఇదే సమయానికి రోజు 52,423 క్యూ సెక్కుల నీరు డ్యాంలోకి వస్తుంటే 61,145 క్యూసెక్కుల నీరు బయటికి వదిలారు. గత ఏడాది ఇదే రోజుకు టిబి డ్యాంలో 75.934 టిఎంసిల నీరు నిల్వ ఉండేది. దీనిని బట్టి గత ఏడాది వర్షాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. గత పదేళ్ల టిబి డ్యాం నీటి లెక్కలను పరిశీలిస్తే గత పదేళ్లలో సగటున ఈ రోజుకు 27.749 టిఎంసిల నీరు ఉండేదని లెక్కలు చెబుతున్నాయి. దీనిని బట్టి గత ఏడాదితో పోల్చినా గత పదేళ్ల నీటి లెక్కలను పరిశీలించిన ఈ ఏడాది టిబి డ్యాంలో నీటి నిల్వలు చాలా తక్కువగా ఉన్నాయని చెప్పవచ్చు. అయితే గత వారం రోజులుగా తుంగభద్ర జలాశయం ఎగువ ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తుండటంతో తుంగభద్ర జలాశయానికి ఇన్‌ఫ్లో పెరిగే అవకాశం కనిపిస్తోంది. జలాశయం పై భాగంలో తీర్థహల్లి, శివమొగ్గ, తదితర ప్రాంతాల్లో భారీ వర్షాల వల్ల నదులు ప్రవహిస్తున్నాయి. శివమొగ్గ పట్టణం వద్ద ఉన్న తుంగ నది ప్రవాహం దాదాపు బుధవారం నాటికి 40 వేల క్యూ సెక్కులకు చేరుకుందని తెలుస్తోంది. తుంగ, భద్ర నదుల నుంచి నీరు ఎక్కువగా వస్తుండటంతో హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి రైతుల ఆయకట్టు రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. తుంగభద్ర జలాశయంలో నీరు పెరిగితే అనంతపురం జిల్లాలోని మంచి నీటి పథకాలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని, మంచి నీటి పథకాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వవచ్చని అధికారులు ఆలోచిస్తున్నారు. ఇదే సమయంలో ఖరీఫ్ సీజన్‌లో అనంతపురం జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. సరైన వర్షాలు రాకపోవడంతో విత్తనం వేసుకున్న రైతులు ఒక విధంగా ఇబ్బంది పడుతుంటే విత్తనం వేయని రైతులు మరో రకంగా ఇబ్బంది పడుతున్నారు. అనంతపురం జిల్లాలో జూన్ నెలలో సగటున 61.2మి.మీ. వర్షం పడాల్సి ఉండగా, 68.4 మి.మీ వర్షం పడింది. అన్ని మండలాల్లో జూన్ నెలలో విస్తారంగా పడక పోవడం వల్ల ఎక్కువ మంది రైతులు వర్షాభావ పరిస్థితి వల్ల ఇబ్బంది పడుతున్నారు. జులై నెలలో ఇప్పటి వరకు సగటున 9.9 మి.మీ వర్షం పడాల్సి ఉండగా, ఒక మి.మీ వర్షం మాత్రమే పడి, 89.7 మి.మీ వర్షం తక్కువగా పడినట్లు నమోదైంది. అనంతపురం జిల్లాలోని 32 మండలాల్లో కేవలం 10 మండలాల్లో మాత్రమే ఒక మోస్తరు వర్షం పడినట్లు వాతావరణ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. ఎక్కువ మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాభావ పరిస్థితుల్లో రైతులు వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల జూన్ నెలలో ఉష్ణోగ్రతలు పూర్తిగా మారిపోయి ఎండా కాలం ఉన్నట్లు పరిస్థితులు తలదించాయి. జూన్ నెలలో ఉష్ణోగ్రతల ప్రభావం వల్ల వర్షం సరిగా రాలేదని చెప్పవచ్చు. జులై నెలలో అప్పుడప్పుడు మేఘాలు పలకరించినా గాలి వేగం ఎక్కువగా ఉండటం వల్ల వర్షాల జాడే కనిపించడం లేదు. ఏ గ్రామంలో చూసినా రైతులు నిరాశ, నిస్పృహల్లో ఉన్నారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడి కరువు కాటకాలు వచ్చినప్పుడు గతంలో పాలక ప్రభుత్వాలు ఇన్‌పుట్ సబ్సిడి, పంటల భీమా కింద నష్ట పరిహారం యిచ్చి రైతులను ఆదుకునేది. ఆ దిశలో కూటమి ప్రభుత్వం ముందస్తుగా తగిన చర్యలు తీసుకునేందుకు గట్టి ప్రయత్నం చేయాలి. ఆ దిశలో అధికారులకు, వివిధ, సంబంధిత అధికారులకు, పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు ప్రత్యేకమైన ఆదేశాలు యిచ్చి యుద్ద ప్రాతిపదికన అమలుకు శ్రీకారం చుట్టాలని రైతులు ఆశిస్తున్నారు.

# పల్లెల్లో కరెంట్.. కటకట

## వాన చుక్క లేక పంట వాడుతోంది

### పొలం చూడ బుద్ధి కావటం లేదు

**అనంతపురం, జూలై 8, (ప్రభాత వార్త బ్యూరో):** ఎలినినో ప్రభావం పల్లెల్లో ఇప్పుడు అక్షరాలా కనిపిస్తోంది. టీవీల్లో, పేపర్లో ఎలినినో అదిగో ఇదిగో అంటుంటే ఏమో అనుకున్నాము ఇప్పుడు వానలే పడకపోవడం తో పొలాలు చూస్తే బాధేస్తుందని , పొలం వైపే వెళ్లడం లేదని రైతులు బాధ తో చెబుతున్నారు. సరిగా భూమి పదును కాకపోయినా అదును దాటి పోతోంది అని, విత్తనం వేసాక కొద్ది పాటి వర్షం వస్తే అవే మొలక ఎత్తుతాయని విత్తనం వేసి ఇప్పుడు ఇబ్బంది పడాల్సి వస్తోంది అని,భూముల్లో పంట సరిగా మొలక ఎత్తలేదని, మొలక ఎత్తింది కూడా వాడు పడుతోంది అని పలువురు అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాను.. ప్రభాతవార్త ప్రతినిధి మంగళవారం యాడికి మండలం లోని యాడికి, రాయలచెరువు,వి. కొట్టాల పల్లె,వేములపాడు లలో పర్యటించి పంట పొలాలు చూడడంతో పాటు కొందరు రైతులతో ముచ్చటించడం జరిగింది. రైతులు ఎక్కడ చూసినా నిరాశ నిస్సహాలతో ఉన్నారు. ఆ గ్రామాల్లో పత్తి పంట ఎక్కువగా వేశారు. గత మూడు నాలుగు ఏళ్లుగా పత్తి పంట దిగుబడిలో గాని, ఒక రకమైన గిట్టుబాటు ధరలు వస్తుండడంతో వేరుశనగ పంటను దాదాపు పూర్తిగా తగ్గించి పత్తి పంట వైపు అడుగు వేశారు. ఒకప్పుడు పెద్ద వడుగురు మండలంలో రైతులు పత్తి ఎక్కువగా వేసేవారు ఇప్పుడు పెద్ద ఒడుగూరుతో పాటు యాడికి, , తాడపత్రి రూరల్ తదితర మండలాల్లో రైతులు పత్తి సాగు వైపు ఎక్కువగా ముగ్గ చూపుతున్నారు . ఈ నేపథ్యంలో యాడికి మండలం లో పంటల పరిస్థితిని పరిశీలిస్తే పంటలు సరిగా మొలకెత్తడం లేదు. మొలకెత్తినవి వాడిపోవడం, ఎండిపోవడం జరుగుతోంది.. జులై, ఆగస్టు నెలలో సరైన వర్షాలు రావని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నాడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. ఏడాది పత్తి పంట పండుతుందా లేదా అన్నది వాళ్లలో అనుమానం వెంటాడుతోంది. సరిగా మొలకవేత్తని చోట మళ్లీ పత్తి విత్తనాలు పెట్టేందుకు కొందరు రైతులు ప్రయత్నం చేస్తున్నారు. కొందరు రైతులు సరిగా మొలకెత్తని ప్రాంతాలను చెడగొట్టి వేరే పంట వేసుకుని ఆలోచనలో ఉన్నారు. పంట నష్టపోతే ఈ ఏడాది అయినా ఇన్ సబ్సిడీ, బీమా కింద నర్స పరిహారం ఇస్తుందా అని ఆశించే రైతులు కూడా ఉన్నారు.. యాడికి మండలంలోని వి. కొట్టాలపల్లి గ్రామానికి చెందిన కొందరు రైతులను ముచ్చటించగా రాచమల్ల లావణ్య అను మహిళా రైతు మాట్లాడుతూ మాకు ఉన్న భూమిలో ఎక్కువ భాగం పత్తి పంట వేశాం. విత్తనం వేసినప్పటినుంచి వర్షాలే రాలేదు. అందరు రైతులు విత్తనాలకు ,ఎరువులకు ఎక్కువగా ఖర్చు పెట్టారు. చిన్నపాటి వాన కూడా రాకపోవడంతో పసి పంట సరిగా లేదని అందరూ చెబుతున్నారని, అందుకు చేను మొహమే చూడలేదని, చేను చూస్తే బాధేస్తాదని అక్కడికి వెళ్లడం లేదని ఆమె ఆవేదనతో చెప్పారు. దస్తగిరి అనే మరో రైతు మాట్లాడుతూ చేనులో పంటలు చూస్తే కడుపు తరుక్కుపోతుంది ఇచ్చిన వేసినప్పుడు నుంచి దోస్లు పారే వర్షం కూడా రాలేదు. బండలు తరిసినట్లు చుట్టూ చూపుగా రెండు, మూడుసార్లు అయినా మొలకెత్తిన పత్తి మొక్కలు బతుకుతాయి అంటే ఆకాశంలో మేఘాలు రావడం గగనం అయిపోయిందన్నారు.

# డైట్ ఛార్జీలు పెంపు

>> ఈయేడాది రెండో త్రైమాసికం నుంచే డైట్ ఛార్జీల పెంపు వర్తింపజేయాలని సిఎం స్పష్టం చేశారు. బలహీనవర్గాల విద్యార్థుల కోసం డైట్ ఛార్జీలు పెంచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలు..**

సంక్షేమ శాఖలకు చెందిన విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సిఎం స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో పెద్ద ఎత్తున గురుకులాల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ విద్యా సంస్థలను కార్పొరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దాలని వ్యాఖ్యానించారు. "హాస్టళ్ల స్థానంలో గురుకులాల నిర్మాణం చేపట్టేందుకు పెద్దపీట వేయాలి. రెసిడెన్షియల్ స్కూళ్లల్లో నెట్‌జీరో విధానాన్ని అమలు చేయడం వల్ల ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో విశ్లేషించాలి. బయో డైవర్శిటీ పార్కుల తరహాలో గురుకులాలను నిర్వహించాలి. మెరుగైన వసతులు, మౌలిక సదుపాయాలతో గురుకులాలను నిర్మిద్దాం. అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్ల మెయింటెనెన్స్ గ్రాంట్ ఇవ్వాలి. దీని నిమిత్తం రూ.100 కోట్లు కేటాయిస్తున్నాం. హాస్టళ్లు, గురుకులాల్లో చదివే విద్యార్థులను ఉన్నత విద్య, పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేసేలా చర్యలు తీసుకోవాలి. ఐఐటి, ఎన్ఐటి, నీట్ వంటి పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచేలా శిక్షణ ఇప్పించాలన్నారు. పోటీ పరీక్షలకు గురుకులాల్లో చదువుతోన్న విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. విద్యతో సమానంగా శిక్షణ అందించాలి. బెస్ట్ టీచర్స్ నియమించి క్వాలిటీ ట్రైనింగివ్వాలి. హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకుంటూ ప్రతిభ కనబరిచే ఇంటర్ విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ఈ మేరకు పైలెట్ ప్రాజెక్టు కింద కొన్ని ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ప్రారంభించండన్నారు. ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీలను మ్యాపింగ్ చేసి... నైపుణ్యం పెంచి పారిశ్రామిక అవసరాలకు వర్క్‌ఫోర్స్ సిద్ధం చేయాలి. హాస్టళ్లు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా ఓ వైద్య విభాగాన్ని ఏర్పాటు చేయాలి. సంక్షేమ హాస్టళ్లను ఎన్ఆర్ఐలు అడాప్ట్ చేసుకునేలా వారితో సంప్రదింపులు జరపాలి. సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లు గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో పూర్వ విద్యార్థుల నెట్ వర్కింగ్ చేయాలి. రెసిడెన్షిల్ స్కూళ్లు, గురుకులాల్లో స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి విద్యా, వైద్య సేవలు అందించే వాళ్లకి అవకాశం కల్పించాలి."అని ముఖ్యమంత్రి సూచించారు.ప్రభుత్వ పరంగా అందించే సాయమే కాకుండా... వారి అభివృద్ధికి ఏమేం చర్యలు తీసుకోవాలనే అంశంపై ప్రతిపాదనలు సిద్ధం చేయండి. ఈ మేరకు వివిధ కుల కార్పొరేషన్ల బై లాస్ మార్చే అంశాన్ని పరిశీలించండి. బ్రాహ్మణ కార్పొరేషన్ విధానాలను మిగిలిన కార్పొరేషన్లు కూడా అవలంభించేలా చర్యలు తీసుకోవాలి. జీ రామ్ జీ ద్వారా అంగన్వాడీ భవనాలను నిర్మించేలా చర్యలు తీసుకోవాలి. ఈ సమీక్ష సందర్భంగా సంక్షేమ శాఖల్లో తాము తీసుకున్న చర్యలను మంత్రులు, అధికారులు వివరించారు. కొందరు విద్యార్థులు హోం సిక్‌కు గురవుతున్నారని.. అలాంటి విద్యార్థుల కోసం తల్లిదండ్రులతో మాట్లాడేలా స్మార్ట్ కార్డ్ బేస్డ్ టెలిఫోన్ వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు. తల్లిదండ్రులతో రోజులో 4 నిమిషాలు మాట్లాడుకునే సదుపాయం కల్పించామని తెలిపారు. సాస్కి కింద సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ స్కూళ్లలో రూ.120 కోట్లతో ఆర్వో పాంట్లు, టాయిలెట్స్ సహా ఇతర మోళిక వసతులను కల్పించే పనులు చేపట్టామని వివరించారు. ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు పూర్తి చేశామన్నారు.ఈ నెలాఖరు నాటికి టాయిలెట్ల నిర్మాణం పూర్తి చేస్తామని సీఎంకు అధికారులు వివరించారు.

# కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా

>> మంత్రి కొల్లు రవీంద్ర దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం నాగ మాధవి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లుపెద్ది రాజుతో కలిసి ఆరుగురి బాధిత కుటుంబాలను పరామర్శించి, ప్రభుత్వం ప్రకటించిన రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కులను ఒక్కొక్కరికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో వారు ఒంటరివారు కాదని, కూటమి ప్రభుత్వం వారికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలకు అవసరమైన ప్రతి సహాయ సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.అలాగే గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం గత మూడు రోజులుగా నిరంతరాయంగా గాలింపు చర్యలు చేపట్టిన నేవీ, కోస్ట్ గార్డ్, ఎన్డీఆర్ఎఫ్‌తో పాటు అన్ని సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది చేసిన సేవలను ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, బోటు అసోసియేషన్ సభ్యులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# భారీగా పొగాకు కొనుగోళ్లు

>> తోడు ఎగుమతులు కూడా తగ్గాయని తెలిపారు. అయినప్పటికీ కొనుగోళ్లు కొనసాగిస్తామని కంపెనీల ప్రతినిధులు వెల్లడించారు. పొగాకు బహిరంగ మార్కెట్ లేకపోవడం సమస్యను తీవ్రం చేశాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే కంపెనీలు 142 మిలియన్ కేజీలకు ఇండెంట్ ఇవ్వగా, రైతులు 232 మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తి చేశారన్నారు. దీంతో ధర పతనం కావడం, కొనుగోళ్లు లేకపోవడం జరిగిందని తెలిపారు. ఈ సమీక్షలో మంత్రులు అచ్చెన్నాయుడు, ఆనం రామనారాయణ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయ స్వామి, ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నిరంజన్ మృతి

>> ర్శించిన సంగతి తెలిసిందే. మంచానికే పరిమితమైన నిరంజన్ పక్కన కూర్చుని, అతడిని ఆత్మీయంగా హత్తుకుని పవన్ కళ్యాణ్ ధైర్యం చెప్పారు. నిరంజన్ గతంలో పవన్ కల్యాణ్ పాటలకు వేసిన డాన్స్ వీడియోలను చూసి మురిసిపోయారు. అంతా తనను ప్రేమగా 'చోటా గబ్బర్ సింగ్' అని పిలుస్తారని నిరంజన్ చెప్పగా.. పవన్ ఎంతో సంతోషించారు. ఈ క్రమంలోనే తామిద్దరం కలిసి 'ఓజీ' సినిమా చూద్దాం.. నేను ఒకవేళ 'ఓజీ 2' తీస్తే అందులో నువ్వే నా స్పెషల్ గెస్ట్‌వి అంటూ పవన్ కళ్యాణ్ నిరంజన్ ప్రేమతో మాటిచ్చారు. అదేవిధంగా నిరంజన్ కు పవన్ కళ్యాణ్ పలు బహుమతులతో పాటు తిరుమల శ్రీవారి ప్రసాదాలను కూడా అందించారు. అయితే, ఆ తీపి జ్ఞాపకాలు జరిగి రోజులైనా గడవకముందే నిరంజన్ ఈ లోకాన్ని విడిచి వెళ్లడం అటు కుటుంబ సభ్యులను, పవన్ అభిమానులను తీవ్రంగా కలచివేసింది.

**నిరంజన్ మృతి కలచివేసింది: డి.సిఎం పవన్**

హనుమకొండకు చెందిన నిరంజన్ మృతి వార్త తనను తీవ్రంగా కలచివేసిందని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. కొద్ది రోజుల క్రితం నిరంజన్ ఇంటికి వెళ్లి కలిసిన క్షణాలు ఇంకా తన మదిలో సజీవంగా ఉన్నాయని పేర్కొన్నారు. అనారోగ్యంతో పోరాడుతూ తన కోసం ఎదురుచూసిన నిరంజన్ చిరునవ్వు ఎప్పటికీ మరువలేని జ్ఞాపకంగా నిలిచిపోతుందని పవన్ కళ్యాణ్ తెలిపారు.

**నిరంజన్ కుటుంబానికి సోనుసూద్ పరామర్శ:**

హ్యానుమకొండకు చెందిన నిరంజన్ కుటుంబ సభ్యులతో ప్రముఖ సినీ నటుడు, సామాజిక సేవకుడు సోనుసూద్ వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. నిరంజన్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో మనోధైర్యంతో ఉండాలని సూచించిన ఆయన, అవసరమైన సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు.

## వారం - వర్జ్యం

09-07-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, పునర్వసు కార్తె
నవమి ఉ.10.34
అశ్విని మ.2.51
వర్జ్యం : ఉ.11.02-మ.12.33, రా.11.47-రా.1.16
దు.ఉ.10.01-ఉ.10.53,
2)మ.3.15-సా.4.07
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. నూతన పెట్టుబడులలో తొందర పాటు వద్దు. స్పెక్యులేషన్‌కు దూరంగా వుండండి.

**వృషభం:** బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తారు. కొన్ని వాయిదా పద్ధతులలో వస్తువులను కొనుగోలు చేస్తారు.

**మిథునం:** అమ్మకాలు కొనుగోలుకు సంబంధించిన వ్యవహారాలు స్తబ్దతగా ఉంటాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

**కర్కాటకం:** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. తల్లిదండ్రుల విషయంలో ప్రత్యేక శ్రద్ధను వహిస్తారు.

**సింహం:** కళారంగాలలోని వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి వస్త్రలాభం.

**కన్య :** శ్రమించి అనుకున్న పనులు ఆలస్యంగానైనా పూర్తి చేసి నామమాత్రపు ఫలితాలు సాధిస్తారు. శుభకార్యాలు.

**తుల :** ఆర్థికంగా కొంత వెనుకబాటు కనబడిన కనీస అవసరాలకు లోటు ఉండదు. ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదు. వాహనసౌఖ్యం.

**వృశ్చికం:** నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. మీ సహాయ సహకారాలు అందరికి అందిస్తారు. గృహనిర్మాణ యత్నాలు సాగిస్తారు.

**ధనుస్సు:** జీవితాశయాన్ని ఏ విధంగా నయినా సరే సాధించాలని దృఢ నిర్ణయానికి వస్తారు. వస్తు కొనుగోలు చేస్తారు.

**మకరం:** కోర్టు కేసుల నుండి బయట పడతారు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు. స్పెక్యులేషన్ దూరంగా వుండండి.

**కుంభం:** ఎంతటి కార్యాన్నైనా దీక్ష, పట్టుదలతో సాధిస్తారు. మానసిక ప్రశాంతత కొంత లోపిస్తుంది.

**మీనం:** ఉన్నతాధికారులతో మాట్లాడే టప్పుడు నహనాన్ని, ఓర్పును వహించడం చెప్పదగినది. వృత్తి సానుకూలంగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



బుధవారం సౌత్ కొరియా సియోల్ నుంచి రైలులో బుసాన్ ప్రయాణిస్తున్న మంత్రి నారా లోకేష్

# బిఎన్‌కె ఫైనాన్షియల్ శాఖ!

>> వెంచర్ క్యాపిటల్ అంతర్భాగాలుగా ఉన్నాయని చెప్పారు. కొరియాలో 398 దేశీయ శాఖలు, చైనా, భారత్, ఆగ్నేయ/మధ్య ఆసియాలలో 75అవుట్ లెట్లు కలిగి ఉన్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.దక్షిణ కొరియాలోని మూడు ప్రాంతీయ ఫైనాన్షియల్ హోల్డింగ్ గ్రూపులలో ఒకటిగా ఉన్న బిఎన్ కె ఫైనాన్షియల్ గ్రూప్ ఏకీకృత ఆస్తులు 101.9 బిలియన్ల (రూ.9.64 లక్షల కోట్లుగా ఉన్నాయి.)

**బుసాన్‌లో అపెక్స్ కొరియా పేరిట పెట్టుబడిదారుల సహాయ కేంద్రం..**

సౌత్ కొరియాలో ప్రముఖ వాణిజ్య కేంద్రమైన బుసాన్‌లో ఎపిఇడిబి ఆధ్వర్యాన అపెక్స్ - కొరియా పేరిట పెట్టుబడిదారుల సహాయక, అనుసంధాన విభాగంను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ ప్రారంభించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తిచూపే కొరియా సంస్థలకు, ఎపి ప్రభుత్వానికి మధ్య అపెక్స్ కొరియా అనుసంధానకర్తగా పనిచేస్తుందని మంత్రి లోకేష్ తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో యూనిట్లను ఏర్పాటుచేసిన సంస్థలకు అవసరమైన సేవలను కూడా అపెక్స్ కొరియా అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఎపిఇడిబి సీఈవో సగిలి షన్మోహన్, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్య, పరిశ్రమలశాఖ కమిషనర్ శుభం బన్సాల్, సౌత్ కొరియాకు చెందిన పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

**మెడికల్ డివైస్ సర్టిఫైడ్ స్మార్ట్ హెల్త్‌కేర్ ఫుట్‌వేర్ తయారీ సంస్థ షూఆల్స్ ఫ్యాక్టరీని సందర్శించిన లోకేష్**

బుసాన్ లోని ప్రఖ్యాత మెడికల్ డివైస్ సర్టిఫైడ్ స్మార్ట్ హెల్త్‌కేర్ ఫుట్‌వేర్ తయారీ సంస్థ షూఆల్స్ ఫ్యాక్టరీని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. రక్త ప్రసరణను ఉత్తేజపరచడం, కండరాల అలసటను తగ్గించడానికి మెడికల్ మాగ్నెటిక్ జనరేటర్లు, చిప్‌ల అంతర్నిర్మిత టెక్నాలజీతో షూస్ తయారీ విధానాన్ని మంత్రి లోకేష్ ఆసక్తిగా తిలకించారు.

**రైలులో బుసాన్ బయలుదేరిన మంత్రి నారా లోకేష్..**

పారిశ్రామికవేత్తలతో భేటీల అనంతరం తిరిగి సియోల్ రానున్న యువనేత. సౌత్ కొరియాలో ప్రముఖ వాణిజ్య కేంద్రమైన బుసాన్ నగరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సియోల్ నుంచి రైలులో బయలుదేరారు. బుసాన్ లో ఎపిఇడిబి ఆధ్వర్యాన ఈ ఉదయం అపెక్స్ - కొరియా పేరిట పెట్టుబడిదారుల సహాయక, అనుసంధాన విభాగంను మంత్రి లోకేష్ ప్రారంచారు. తర్వాత కొరియా మెరైన్ ఎక్విప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యాన నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. అనంతరం బీఎన్‌కే ఫైనాన్షియల్, బూయాంగ్ గ్రూప్, హ్యూంగ్ సాంగ్ గ్రూప్ ఉన్నతస్థాయి బృందాలతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. పారిశ్రామికవేత్తలతో సమావేశాల అనంతరం సాయంత్రం షూఆల్స్ ఫుట్ వేర్ ఫ్యాక్టరీని సందర్శిస్తారు. అనంతరం బుసాన్ నుంచి రాత్రికి తిరిగి సియోల్ చేరుకుంటారు.

# 17 రోడ్లకు పచ్చజెండా

>> ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిని కలిసి విజ్ఞాపన పత్రాలు అందజేశారు,అయిన తమ సమస్య పరిష్కారం కాకపోవడంతో ఫిబ్రవరి 18న చింతూరు ఐటిడిఎ కార్యాలయాన్ని ముట్టడించారు. దాంతో స్పందించిన చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ ఉన్నతాధికారులతో పాటు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లి సమస్య పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీని పూర్తి చేయడంతో పాటు రహదారుల నిర్మాణానికి కావలసిన అనుమతులు తీసుకోని రావడంలో ఆయన చేసిన కృషి అభినదనీయం. పోలవరం జిల్లా చింతూరు ఐటిడిఎ పరిధిలో 1.చింతూరు మండలం కనుసులూరు నుంచి లక్కవరం వరకు 9 కిలోమీటర్ల రహదారి నిర్మాణం,2. చింతూరు మండలం నరసింగ పేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి కుందులూరు మీదుగా గుల్లేటి వాడ వరకు 9 కిలోమీటర్ల రహదారి నిర్మాణం,3. చింతూరు మండలం సర్వేల నుంచి పేగ వరకు 9 కిలోమీటర్ల రహదారి నిర్మాణం. ఈ రహదారి నిర్మాణం కోసం నష్టపోతున్న అటవీ భూమికి బదులుగా 23.8 హేక్టర్ల భూమిని చింతూరు మండలంలోనే కేటాయించారు. 4.చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి నుంచి మల్లంపేట వరకు 13 కిలోమీటర్ల రహదారి నిర్మాణం పూర్తి చేయాల్సి ఉండగా ఈ రహదారుల నిర్మాణం అటవీశాఖ అభ్యంతరాలతో నిలిచిపోయింది. కొన్ని రహదారులు 2019లో టెండర్లు పిలవగా మరికొన్ని రహదారులకు 2020లో టెండర్లు పిలిచారు. ఇవి గాక చింతూరు ఐటిడిఎ పరిధిలోని 5.కూనవరం మండలం భగవాన్ పురం నుంచి కొత్త కారుమానుకొండ వరకు మరో రహదారి,6. ఎటపాక మండలం ఆర్ అండ్ బి రహదారి నుంచి గొల్లగుప్ప వరకు మరో రహదారి,7. పోలవరం జిల్లా దేవి పట్నం మండలం ఆకూరు నుంచి మామిడివలస వరకు మరో రహదారి, ఈ రహదారి నేషనల్ పార్క్ పరిధిలో ఉంది.8. పోలవరం జిల్లా రంప చోడవరం ఐటిడిఎ పరిధిలోని మారేడిమిల్లి మండలం వేటుకూరు నుంచి సిరిపురం వరకు 8 కిలోమీటర్ల రహదారి,9. పల్నాడు జిల్లా ఎస్పీ అగ్రహారం నుంచి చిన్నయ్యపాలెం వరకు రహదారి,10. కాకినాడ జిల్లాలో వెల్లంగి నుంచి పెద్దూరు వరకు,11. ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం గురుగుమిల్లి నుంచి పూచికగొంది వరకు, 12. ఏలూరు జిల్లా పోలవరం మండలం వింజరం నుండి ఉద్దసపల్లి వరకు రహదారి నిర్మాణం, 13. ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం కెపి రోడ్డు నుండి వీరన్నపాలెం వరకు,14. ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం చింతపల్లి నుంచి ఒరింక వరకు మరో రహదారి,15. ఏలూరు జిల్లా ఎల్ అండ్ డిపేట నుండి గుమ్మలూరు వరకు మరో రహదారి, 16. విజయనగర జిల్లా బొబ్బిలి మండలం కేశవయ్యవలస నుంచి ఎస్ఎం రోడ్ వరకు మరో రహదారి,17. విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం వీఎ రోడ్డు నుండి గుణపాడ్ వరకు రహదారి.మొత్తం ఈ రోడ్ల నిర్మాణానికి అటవీ శాఖ నుండి అభ్యంతరాలు ఉండడంతో ఈ రహదారుల నిర్మాణం కోసం అవసరమైన అటవీ భూములను మరో ప్రాంతంలో అటవీ శాఖకు కేటాయించాల్సి ఉంటుంది. ఈ రహదారుల నిర్మాణానికి ఆటంకం లేకుండా ఉండటం కోసం కాకినాడ జిల్లా సముద్ర తీరంలో మడ అడవుల్లో అటవీ శాఖకు భూములు కేటాయించిన ఆ భూములు సముద్రమట్టం వల్ల మునిగిపోతుండటంతో అక్కడ అడవుల పెంపకం కుదరని అటవీ శాఖ అభ్యంతరాలు పెట్టింది.దాంతో రహదారుల నిర్మాణం ఆగిపోయింది. రహదారుల నిర్మాణం ఆగిపోవడంతో సుమారు 25వేల కోట్ల రూపాయలు నిధులు రాష్ట్రం నుంచి కేంద్రానికి తిరిగి వెళ్లిపోయాయని సమాచారం.చివరకు చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారితో పాటు పోలవరం జిల్లా కలెక్టర్ వివిధ జిల్లా కలెక్టర్లతో పాటు వివిధ శాఖల అధికారులు రహదారుల నిర్మాణానికి అవసరమైన భూమిని అటవీ శాఖకు అప్పగించడం కోసం ఉన్నత స్థాయిలో ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లటంతో ఎట్టకేలకు సమస్యకు పరిష్కారం లభించింది.

# మళ్లీ మొదటికి!

>> వెనుకాడరు. అందుకే ఈ వ్యవహారం నా దృష్టిలో ముగిసిపోయిందని ట్రంప్ పేర్కొన్నారు.అమెరికా మంగళవారం నిర్వహించిన వైమానిక దాడులు గత పది రోజుల క్రితం జరిగిన దాడుల కంటే నాలుగు నుంచి ఐదు రెట్లు అధిక తీవ్రతతో జరిగినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. హోర్ముజ్ జలసంధి సమీపంలో వాణిజ్య నౌకలపై జరిగిన దాడులకు శిక్షగానే ఈ వైమానిక దాడులు నిర్వహించినట్లు అమెరికా అధికారులు వెల్లడించారు. ఇరాన్ అత్యున్నత నాయకుడు ఖొమైనీ అంత్యక్రియలు ముగిసిన అనంతరం ఇరు దేశాల మధ్య తుది ఒప్పంద చర్చలు ప్రారంభం కావాల్సి ఉంది.

**మళ్లీ భీకరదాడులుచేస్తాం: ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు**

ఇరాన్‌కు మరోసారి అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ రాత్రే మళ్లీ భారీ దాడులు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. అంతకముందే ఇరాన్‌తో ఒప్పందం ముగిసిందని వెల్లడించారు. అలా ప్రకటన వెలువడిన కొద్ది గంటలకే ట్రంప్ ఇరాన్‌ను హెచ్చరించారు. దీంతో పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు రేకెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే గురువారమే ఖమేనీ అంత్యక్రియలు జరగనున్నాయి.

టర్కీ రాజధాని అంకారాలో జరుగుతున్న నాటో శిఖరాగ్ర సమావేశం సందర్భంగా మీడియాతో మాట్లాడిన ట్రంప్ ఇరాన్‌పై అమెరికా మరింత కఠిన వైఖరితో ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. గత రాత్రి మేము ఇరాన్‌పై చాలా తీవ్రంగా దాడి చేశాం. చాలా బలంగా దెబ్బ కొట్టాం. ఈరాత్రి కూడా మళ్లీ భారీదాడులు చేసే అవకాశంఉంది. ముందుగానే చిన్న హెచ్చరిక ఇస్తున్నా ఈరాత్రి వారిని గట్టిగా దెబ్బతీస్తామని అన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No. 12/2026-27/SE(South)/EE(South)/DB/GVMC / Dt : 06-07-2026
Number of Works - 4 Nos. Value of works : Rs. 239.93 Lakhs
Tender Opening Date : 08-07-2026
Closing Date : 23-07-2026
Note : Further details at http:// www.tender.apeprocurement.gov.in
O/o EE (South) Cell No. 8367780727
For COMMISSIONER, (GVMC)

మేజిక్ సత్తా పుస్తకాలపై చర్చ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం

ఎల్ నినో కట్టడికి ప్రత్యేక కార్యాచరణ
ఢిల్లీలో పెట్రోలు బాంబు దాడుల కుట్ర భగ్నం 5లో

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

9-7-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 159 పేజీలు: 16 వెల: 6.50

# మళ్లీ మొదటికి!



## ఇరాన్‌తో ఇక చర్చల్లేవంటున్న ట్రంప్

## 'సీజ్‌ఫైర్' ముగిసిందంటూ ఫైర్

## అమెరికా, ఇరాన్ పరస్పర దాడులు

## పెద్ద సంఖ్యలో దూసుకువెళ్లిన క్షిపణులు

**అంకారా,జులై 8:** అమెరికాఇరాన్ మధ్య యుద్ధ విరమణకు ఉద్దేశించిన తాత్కాలిక అవగాహన ఒప్పందం ముగిసిపోయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ప్రకటించారు. ఇకపై ఇరాన్‌తో చర్చలు కొనసాగించడం సమయ వృథా తప్ప మరేమీ కాదని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా ప్రతినిధులు చర్చలు కొనసాగించవచ్చని, కానీ వాటి ద్వారా ఎలాంటి ఫలితం వస్తుందనే నమ్మకం తనకు లేదని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు అమెరికా బలగాలు ఇరాన్‌కు చెందిన కీలక ప్రాంతాలైన బందర్ అబ్బాస్, సిరిక్ నౌకాశ్రయాలు, ఖెష్మ్ ద్వీపంపై భారీ వైమానిక దాడులు నిర్వహించిన కొన్ని గంటలకే వెలువడ్డాయి. ఈ మూడు ప్రాంతాలపై ఈ దాడులు జరిగినట్లు అమెరికా వెల్లడించింది. హార్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులకు ప్రతీకారంగానే ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొంది. అదే సమయంలో ఇరాన్ చమురు విక్రయాలకు అనుమతించిన లైసెన్స్‌ను అమెరికా ప్రభుత్వం రద్దుచేసింది. దీనికి ప్రతిస్పందనగా ఇరాన్ బహ్రెయిన్, కువైట్‌లపై క్షిపణి దాడులు జరపడంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. దీంతో యుద్ధ విరమణ ఒప్పందం పూర్తిగా కుప్పకూలే ప్రమాదం నెలకొంది. నాటో సదస్సు సందర్భంగా విలేకరులతో మాట్లాడినట్రంప్, "నాదృష్టిలో ఆ ఒప్పందం ముగిసిపోయింది. ఇక ఇరాన్‌తో వ్యవహరించాలని నాకు ఆసక్తి లేదు. వారితో మాట్లాడటం సమయ వృథాఅని అన్నారు. అంతేకాకుండా ఇరాన్ నాయకత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు."వారు అత్యంతప్రమాదకర వ్యక్తులు. అణ్వాయుధాలు వారి చేతికి వస్తే వాటిని వినియోగించడానికి >>2



## విజయవాడలో ఎన్ఐఎ సోదాలు

### ఉగ్రలింక్‌ల కేసు

### వివిధ రాష్ట్రాలలో 12 మంది అరెస్టు

**విజయవాడ, జులై8, ప్రభాతవార్తప్రతినిధి:** ఉగ్రలింకుల కేసులో ఎన్ఐఎ విజయవాడ వించిపేటపై కీలక దృష్టి పెట్టింది. ఆ దిశలో మరో సారి విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే బుధవారం తెల్లవారు జాము నుంచి ఆన్‌లైన్ టెర్రర్ రాడికలైజేషన్‌నెట్‌వర్క్ కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఎ) విచారణ వేగవంతం చేసింది. విజయవాడలోని వించిపేట పరిసర ప్రాంతాల్లో ఎన్ఐఎ ముమ్మర >>2

## హాస్టల్ విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంపు

### ఇక పెద్ద సంఖ్యలో గురుకులాల నిర్మాణం

### ఎస్సీ, ఎస్టీ, బీసీల్లోని మెరిట్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

### రూ. 100 కోట్లతో హాస్టళ్ల మరమ్మతులు

### సంక్షేమ శాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు



బుధవారం సచివాలయంలో సంక్షేమశాఖలపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై8, ప్రభాతవార్తప్రతినిధి:** బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల జీవితాల్లో విద్య ద్వారానే మార్పు వస్తుందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అందుకు తగినట్టుగానే వారికి అన్ని రకాల అవకాశాలు కల్పించాలన్నారు. మెరుగైన విద్య, మౌలిక సదుపాయాలతో పాటు పౌష్టికాహారాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం తీపి కబురు చెబుతున్నామన్నారు.. ప్రభుత్వ వసతిగృహాలు, గురుకులాల్లో చదువుతోన్న విద్యార్థులకు చెల్లించే డైట్ ఛార్జీలను 10 శాతం పెంచాలని నిర్ణయించినట్లు వివరించారు.. ప్రస్తుతంఇస్తున్న డైట్ ఛార్జీల్లో 10శాతం పెంచాలని ఆదేశించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర సచివాలయంలో సంక్షేమ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సమీక్ష సందర్భంగా విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచాలని సిఎం అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని.. వచ్చే యేడాది నుంచి పెంచుదామని ఆర్థిక శాఖ అధికారులు సూచించినా... >>2



కొన్నిరోజుల క్రితం తన అభిమాని నిరంజన్‌ను పరామర్శించిన డి.సిఎం పవన్ (ఫైల్)

## పవన్ అభిమాని నిరంజన్ మృతి

### తీవ్రంగా విచారించిన డి.సిఎం పవన్, సోనుసూద్

**హన్మకొండ టౌన్ , జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి డిప్యూటీ సీఎం,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆత్మీయ వీరాభిమాని హనుమకొండ హనుమాన్ నగర్ కు చెందిన పొనుగంటి నిరంజన్ (17) బుధవారం హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారు జామున తుదిశ్వాస విడిచాడు. గత కొంతకాలంగా అరుదైన జన్యు సంబంధిత (న్యూరో మస్క్యులర్) వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ ఆరోగ్యం మరింతక్షీణించడంతో కన్ను మూశారు. నిరంజన్ మృతితో హనుమకొండలోని హనుమాన్ నగర్ తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. నిరంజన్ మృతితో తల్లిదండ్రులు శోక సముద్రంలో మునిగి పోయారు. ఆయన మృతి పలువురు ప్రముఖులు, వివిధ పార్టీలకుచెందిన నాయకులుసంతాపం ప్రకటించారు. పలు పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు హనుమాన్ నగర్‌లోని నిరంజన్ ఇంటికి వెళ్లి సంతాపం తెలిపారు. జూన్ 17న జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ నిరంజన్ నివాసానికి స్వయంగా వెళ్లి పరామ >>2

## 'సఖి' సెంటర్లతో మహిళలకు భరోసా

### మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ

**నెల్లూరు, జులై 8, ప్రభాతవార్త:** సమాజంలో పలు రకాలుగా హింసకుగురైన మహిళలకు సఖి (వన్‌స్టాప్ సెంటర్లు) కేంద్రాలు భరోసాగా నిలుస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా.రాయపాటి శైలజ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్, జాతీయ మహిళా కమిషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరులోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాల లెక్చర్ గ్యాలరీలో 14 సఖి వన్ స్టాప్ కేంద్రాల సిబ్బందికి నిర్వహించిన ట్రామాఇన్‌ఫార్మ్ కేర్, మానసిక ఆరోగ్యం, స్వీయసంరక్షణ, హింసకు గురైన బాధితులకు సమర్ధవంతమైన సేవలందించే విధానాలు తదితర అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సును ఆమె ప్రారంభించారు. డా. రాయపాటి శైలజ మాట్లాడుతూ .. ఆపదలో ఉన్న మహిళలకు సఖి (వన్ స్టాప్ సెంటర్)లు చివరి ఆశ్రయ కేంద్రాలుగా పనిచేస్తున్నాయని తెలిపారు. ఒకే చోట వైద్య సేవలు, న్యాయ సహాయం, పోలీసు సహకారం, ఎఫ్ఐఆర్ నమోదు, కౌన్సిలింగ్ వంటి సమగ్ర సేవలను అందిస్తూ బాధిత మహిళలకు భరోసా కల్పిస్తున్నాయని పేర్కొన్నారు.

# అమరావతిలో బిఎన్‌కె ఫైనాన్షియల్ శాఖ!

## సంస్థ ఉన్నతస్థాయి బృందంతో మంత్రి లోకేష్ భేటీ

## ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్సింగ్ అవకాశాలు పరిశీలించాలి

### బుసాన్‌లో పెట్టుబడిదారుల సహాయ కేంద్రం ప్రారంభించిన మంత్రి




బుధవారం బూ యంగ్ గ్రూప్ సిఇఒ ప్రెసిడెంట్ ర్యాన్ కాంగ్‌తో భేటీ అయిన మంత్రి లోకేష్

**విజయవాడ,జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** బిఎన్‌కె ఫైనాన్షియల్ గ్రూప్ ఎండీ లీ క్వాంగ్ జున్, బిఎన్ కె క్యాపిటల్ సిఇఒ సన్ డే జిన్, మేక్ ఇన్ ఇండియా కొరియా ఛైర్మన్ జంగ్ డియోక్ మిన్, ఎస్ బీ సన్ బో కంపెనీ ఛైర్మన్ డా.క్యూమ్ సిక్, హ్యుందయ్ మోటార్స్ వైస్ ప్రెసిడెంట్ (గ్లోబల్ కోఆపరేషన్) చోయ్ సియుంగ్ హూన్‌లతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బుసాన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. పెట్టుబడులు, నిధుల నిర్వహణ, కన్సల్టింగ్ సేవల ద్వారా స్టార్టప్‌లు, ఎస్ఎంఇలకు మద్దతు ఇచ్చేందుకు బిఎన్ కె వెంచర్ క్యాపిటల్ సంస్థ.. ఎపిలోని ఆర్‌టీఐహెచ్‌లో మెంబర్/మెంటర్‌గా చేరాల్సిందిగా ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి ప్రాజెక్టులైన అమరావతి, పారిశ్రామిక పార్కులు, విద్యుత్ మౌలిక సదుపాయాలు మొదలైన వాటికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్సింగ్ అందించే అవకాశాలను పరిశీలించాలని కోరారు. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, నౌకా నిర్మాణం, ఇంధన పరిశ్రమలకు చెందిన క్లయింట్‌లను వారి పెట్టుబడి/ఉత్పత్తి గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేసుకునేలా ప్రోత్సహించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చెందుతున్న అమరావతిలో బిఎన్‌కె ఫైనాన్షియల్ శాఖను ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు.

బిఎన్‌కె ఫైనాన్షియల్ గ్రూప్ ఎండీ లీ క్వాంగ్ జున్, బిఎన్‌కె క్యాపిటల్ సీఈవో సన్ డే జిన్ మాట్లాడుతూ.. బిఎన్‌కె ఫైనాన్షియల్ గ్రూప్‌లో మూడు బ్యాంకులు (బుసాన్, క్యోంగ్నామ్, సేవింగ్స్), బీఎన్‌కే సెక్యూరిటీస్, క్యాపిటల్, అసెట్ మేనేజ్‌మెంట్, క్రెడిట్‌ఇన్ఫర్మేషన్, సిస్టమ్, >>2

## భారత్ వృద్ధిరేటు 6.4%కే పరిమితం

### ఐఎంఎఫ్ వెల్లడి

**న్యూఢిల్లీ,జులై 8:** భారత్ ఆర్థిక వ్యవస్థ 2027 ఆర్థిక సంవత్సరంలో 6.4 శాతం వృద్ధిని నమోదు చేస్తుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. ఏప్రిల్‌లో ప్రకటించిన 6.5 శాతం అంచనాతో పోలిస్తే ఇది స్వల్పంగా తక్కువ. అయితే 2028 ఆర్థిక సంవత్సరానికి భారత్‌వృద్ధిరేటును 6.7 శాతంగా ఐఎంఎఫ్ అంచనా వేసింది. ఇది ఏప్రిల్‌లో ప్రకటించిన 6.5 శాతం అంచనాతో పోలిస్తే 20 బేసిస్ పాయింట్లు అధికం. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఒకటిగా కొనసాగుతుందని ఐఎంఎఫ్ పేర్కొంది. ఈ సందర్భంగా ఐఎంఎఫ్ వరల్డ్ ఎకనామిక్ స్టడీస్ విభాగం చీఫ్ డెనిజ్ ఇగాన్ మాట్లాడుతూ, తాజా ఆర్థిక గణాంకాలు అంచనాలకు మించి మెరుగ్గా ఉండటంతో పాటు, ఏప్రిల్ వరకు నమోదైన హైఫ్రీక్వెన్సీ సూచీలు దేశ ఆర్థిక కార్యకలాపాలు ఆశించిన దానికంటే మెరుగైన స్థితిస్థాపకతను ప్రదర్శించాయని తెలిపారు.



గల్లంతైన మత్స్యకార కుటుంబాలను బుధవారం పరామర్శిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

## గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా

### రూ. 10 లక్షల చెక్కులు అందజేసిన మంత్రి కొల్లు రవీంద్ర

**విశాఖపట్నం, జులై 8 ప్రభాత వార్త:** విశాఖపట్నం తీరంలో జరిగిన బోటు ప్రమాదంలో గల్లంతైన మత్స్యకారులకోసం నేవీ, కోస్ట్ గార్డ్, ఎన్డీఆర్ఎఫ్‌తో పాటు సంబంధిత శాఖలు గత 72 గంటలుగా నిరంతర గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ వారి ఆచూకీ లభించకపోవడంతో, బాధిత కుటుంబాల పట్ల మానవతా దృక్పథంతో కూటమి ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఈ నేపథ్యంలో బుధవారం రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ >>2

# భారీగా పొగాకు కొనుగోళ్లు

## రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాల్సిందే: సిఎం చంద్రబాబు

### టొబాకో బోర్డు వైఖరిపై సిఎం అసంతృప్తి



**అమరావతి, జులై 8,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల్లో నమ్మకం, ధైర్యం కల్పించేలా వెంటనే పొగాకు కొనుగోళ్లు పెద్దఎత్తున జరపాలని, ఇందుకోసం వేలం ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పొగాకు కంపెనీలకు స్పష్టం చేశారు. ట్రేడర్లు కొనుగోళ్లు తగ్గించడం సరికాదని, కర్నాటకలో తలెత్తని సమస్య ఎపిలో ఎందుకు ఉత్పన్నం అవుతోందని సిఎం ప్రశ్నించారు. టొబాకో బోర్డు పనితీరుపైనా అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బందిపెట్టేలా నడుచుకుని కంపెనీలు గుడ్ విల్ పోగొట్టుకోవద్దని, కఠిన చర్యలు తీసుకో వాల్సి వస్తుందని హెచ్చరించారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలకు మళ్లితే... తలెత్తే పరిస్థితి గురించి పొగాకు కంపెనీలు ఆలోచన చేయాలన్నారు. సచివాలయంలో బుధవారం పొగాకు కొనుగోళ్ల ప్రస్తుత స్థితిపై అధికారులు, ట్రేడర్లతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మొత్తం 28 కంపెనీలు సమర్పించిన ఇండెంట్ వివరాలు, ప్రస్తుతం జరిపిన కొనుగోళ్ల శాతాన్ని సమీక్షలో ముఖ్యమంత్రి పరిశీలించారు. ఇండెంట్ ఇచ్చి కొను గోలు చేయకుండా ప్రభుత్వానికి సహకరించకపోతే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర కిలోకు రూ.200 తగ్గకుండా, మొత్తం కొనుగోళ్లు జరిపితీరాలన్నారు. ముఖ్యంగా అతిపెద్ద మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు అయిన ఐటిసి లిమిటెడ్, గాడ్ ఫ్రే ఫిలిప్స్ (ఐ) లిమిటెడ్, వీఎస్టీ ఇండస్ట్రీస్ 95.50 మిలియన్ కేజీల పంట కొనుగోళ్లకు ఇండెంట్ ఇవ్వగా... ఇప్పటివరకు కేవలం 17.6 మిలియన్ కేజీల పొగాకు మాత్రమే కొనుగోలు చేయడాన్ని తప్పుబట్టారు. ఈ సీజన్లో ఐదవ సారి ఇదే అంశంపై సమీక్ష నిర్వహించాల్సి వచ్చిందంటే కంపెనీల నిరక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రైతులు డిమాండ్‌కు మించి పొగాకు సాగు చేయడం ప్రస్తుత సమస్యకు కారణమని ట్రేడర్లు సిఎంకు వివరించారు. ఇప్పటికే అవసరానికి మించి కొనుగోళ్లు చేశామని... దానికి >>2



# 17 రోడ్లకు పచ్చజెండా

## అటవీశాఖ అభ్యంతరాలతో నిలిచిపోయిన నిర్మాణం

### చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చొరవతో కదిలిన అనుమతులు

**పోలవరం, జులై 8 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా అటవీ శాఖ అభ్యంతరాలతో 17 రోడ్ల నిర్మాణం నిలిచిపోయి దాదాపు 8 సంవత్సరాలు పూర్తి కావస్తుంది. మొత్తం 17 రోడ్లలో పోలవరం జిల్లాలోని చింతూరు ఐటిడిఏ పరిధిలో 6 రహదారులు ఉన్నాయి. ఈ రహదారుల నిర్మాణం ఆగిపోవడంతో అక్కడ గిరిజనులు పడుతున్న ఇబ్బందులను ప్రభాతవార్త ప్రచురించటంతో, ఆ రహదారుల పరిస్థితిని స్వయంగా పరిశీలించిన చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ రహదారుల నిర్మాణాన్ని పూర్తి చేయించడానికి ఉన్న ఆటంకాలను తొలగించడం కోసం అనేకసార్లు విశేష కృషి చేయడంతో రహదారుల నిర్మాణానికి కార్యాచరణ ప్రారంభమైంది. ఈ రహదారుల నిర్మాణం ఆవశ్యకత గురించి ఉన్నతాధికారులతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లటంతో రహదారుల నిర్మాణానికి అవసరమైన అనుమతులు ఇవ్వటానికి అటవీశాఖ సుముఖత వ్యక్తం చేసింది. చింతూరు మండలం సర్వేల నుంచి పేగ వరకు 9 కిలోమీటర్ల రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలని పత్రికల్లో కథనాలు రావడంతో పాటు ఆ ప్రాంతానికి చెందిన గిరిజనులు అనేకసార్లు చింతూరు >>2

## గ్రామ పంచాయతీలు 4 గ్రేడ్‌లుగా విభజన

**విజయవాడ,జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామపంచాయతీల పాలనా సంస్కరణల్లో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 13,351 గ్రామ పంచాయతీలను 4గ్రేడ్‌లుగా వర్గీకరించింది. రూర్బన్ పంచాయతీలు 359, గ్రేడ్1 పంచాయతీలు 3,082, గ్రేడ్2 పంచాయతీలు 3,163, గ్రేడ్3 పంచాయతీలు 6,747లుగా విభజించింది. పారిశుద్ధ్య విభాగం, తాగునీటి సరఫరా విభాగాల ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయించింది. కొత్త సిబ్బంది వేతనాలను పంచాయతీనిధులనుంచే ఖర్చు చేసేలా నిర్ణయంతీసుకుంది. 13,351 గ్రామపంచాయతీలను 4 గ్రేడ్‌లుగా వర్గీకరణ రూర్బన్ పంచాయతీలు 359, గ్రేడ్1 పంచాయ తీలు 3,082 గ్రేడ్ 2 పంచాయతీలు 3,163, గ్రేడ్3 పంచాయతీలు 6,747 విభజిస్తూ నిర్ణయం తీసుకుంది.

వార్త

జీవితంలో విజయం సాధించాలంటే మెట్లవైపు చూస్తూ ఉండక, వాటివైపు పయనం సాగించాలి.
- మార్షల్

# ప్రజాభిప్రాయానిదే పైచేయి!

ప్రజా జీవితాలను ప్రభావితం చేసే కీలక అంశాలపై తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే అవకాశం ప్రజలకు ఇస్తే అలాంటి సందర్భంలోనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని చెప్పుకోవాలి. ఈ మధ్యనే స్విట్జర్లాండ్ ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి ప్రపంచానికే ఆదర్శంగా నిలబడింది. అదేదో సాదాసీదా విషయం కాదు. ఒకవేళ ప్రజలు ఔనన్నా కాదన్నా దాని అమలుకు బోలెడంత తతంగముంది. స్విట్జర్లాండ్ దేశ జనాభాను పది మిలియన్లకే పరిమితం చేయాలన్న ప్రతిపాదనను ప్రజలు తిరస్కరించారు. వలసలను నియంత్రించడం ద్వారా దేశంలోని గృహ సమస్య, రవాణా వ్యవస్థపై పెరుగుతున్న ఒత్తిడి నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల రీత్యా ఈ ప్రతిపాదనపై రిఫరెండం నిర్వహించారు. ఎన్నో అంశాలలో ముడిపడి ఉన్న జనాభా నియంత్రణ విషయంలో స్విస్ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారంటే వారి విజ్ఞతను మెచ్చుకోవాల్సిందే. వలసల నియంత్రణ, దేశీయ వనరుల పరిరక్షణ, మౌలిక సదుపాయాలపై పెరుగుతున్న ఒత్తిడి వంటి అంశాలపై ప్రభావితం చూపే ప్రతిపాదనను జనం గట్టిగా వ్యతిరేకించారు. 55 శాతం మంది వ్యతిరేకంగా 45 శాతం మంది అనుకూలంగా ఓటు వేశారు. ఆర్థికాభివృద్ధికి అవసరమైన నిపుణత కలిగిన విదేశీ కార్మికులు, యూరోపియన్ యూనియన్‌తో ఉన్న ఆర్థిక సంబంధాలు, అంతర్జాతీయ సహకారం వంటి అంశాలను కూడా ప్రజలు పరిగణనలోకి తీసుకుని ఉంటారు. ప్రస్తుతం స్విట్జర్లాండ్‌కు వలసలు ఆగిపోయినట్లు భావించలేము. గృహాల కొరత, పెరుగుతున్న జనాభా ఈ దేశంలో చర్చనీయాంశమే. వలసలపై సమతుల్య విధానాలు, పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి నిర్మాణాత్మక చర్యల ద్వారా పరిష్కారం సాధ్యమని స్విట్జర్లాండ్ ప్రభుత్వం ప్రజలకు సంకేతాలు పంపినట్లుయింది. తాజాగా రైట్‌వింగ్ పార్టీ ఆధ్వర్యంలో 'సస్టైయిన్‌బిలిటీ ఇనీషియేటివ్ ఆధ్వర్యంలో రిఫరెండమ్ నిర్వహించారు. ప్రజాభిప్రాయం స్పష్టంగా ఉన్నందున సరిపోయింది. లేకుంటే స్విట్జర్లాండ్ ప్రభుత్వం బాగా ఆపసోపాలు పడాల్సి ఉండేది. 2050 నాటికి దేశ జనాభా కోటి మార్కులను దాటకుండా రాజ్యాంగ సవరణ చేయాల్సి వచ్చేది. ప్రస్తుతం స్విట్జర్లాండ్ జనాభా సుమారు 91 లక్షలుగా. జనాభా క్రమేపీ పెరుగుతుండే కొద్దీ వలస నిబంధనలు కుటుంబ పునరేకీకరణ వంటి అంశాల్లో నిబంధనలు కఠినతరం చేయాల్సి ఉంటుంది. కోటి జనాభాకు చేరితే యూరోపియన్ యూనియన్‌తో ఉన్న ఆర్థిక స్వేచ్ఛా కదలికలను పునర్నిర్వచించుకోవాల్సి వస్తుంది. వలసల కారణంగా దేశంలో ఇళ్ల కొరత, రవాణా ఆరోగ్య సంరక్షణ, విద్య, పర్యావరణంపై తీవ్ర ఒత్తిడి పెరుగుతున్నందన్న జీవన ప్రమాణాలను కాపాడుకోవడమూ ముఖ్యమే. ఆది నుంచి స్విట్జర్లాండ్ ప్రభుత్వం, పార్లమెంట్, వాణిజ్యవర్గాలు జనాభా పరిమితి ప్రతిపాదనను వ్యతిరేకించాయి. ఈ మార్పులన్నీ దేశ ఆర్థికవ్యవస్థకు భారీ నష్టం చేకూరుస్తుందని, ఫార్మా, టెక్, ఫైనాన్స్ వంటి రంగాల్లో నైపుణ్యం కలిగిన విదేశీ కార్మికులపైనే దేశంఆధారపడి ఉంటుంది. ఒకరకంగా 'స్విస్ బ్రెగ్జిట్'కు దారితీయవచ్చని వారి ఆందోళన. అభివృద్ధి, భద్రత, వలసలు, ఉపాధి వంటి సంక్లిష్ట అంశాలను భావోద్వేగాలతో కాకుండా దీర్ఘకాలిక జాతీయప్రయోజనాల దృష్టి లో కోరినట్లయితే ప్రజలే మంచి తీర్పుఇవ్వగలరని, ప్రస్తుత పరిణామం తేటతెల్లం చేసింది. కొన్ని సవాళ్లను ప్రజాస్వామ్యయుత చర్చలద్వారా సమగ్రంగా పరిష్కరించుకోగలరని స్విస్ ప్రజలు సంకేతమిచ్చారు. ప్రజాస్వామ్యంలో చర్చ, వాదన, విభిన్న అభిప్రాయాలు తప్పవు. ప్రపంచంలోని అనేక దేశాల్లో వలసల అంశం రాజకీయంగా అత్యంత సున్నితమైనదిగానే పరిగణించాలి. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ వంటి దేశాల్లో కూడా వలసలపై తీవ్రమైన ప్రభావితం జరుగుతోంది. భద్రత, ఉపాధి, సంస్కృతి, జాతీయ గుర్తింపు వంటి అంశాలతో ఈ చర్చలు ముడిపడి ఉంటాయి. వేటికైనా ప్రస్తుత పరిస్థితులలో విధాన నిర్ణయాల ద్వారానే సమస్య పరిష్కారం దొరుకుతుంది. ప్రజల్లో ప్రజాస్వామ్యంపై విశ్వాసం, రాజకీయ చైతన్యం, బాధ్యతాయుత నిర్ణయ సామర్థ్యం ఉన్న సందర్భాలలో దేశాలు మరింత బలపడతాయి. స్విట్జర్లాండ్ అంటేనే ఓ విభిన్నత గోచరిస్తుంది. ఈ దేశంలో ప్రజాస్వామ్యం ఎన్నికలతో ముగిసిపోదు. కీలక విధానాలు, రాజ్యాంగ సవరణలు, పన్నులు, పర్యావరణం, సామాజిక సంక్షేమం, వలసలు వంటి అన్ని అంశాలపై నిర్ణయాలన్నీ ప్రజలే నేరుగా తీర్పు చెప్పడం అలవాటుపడ్డారు. ప్రపంచ రాజకీయాల్లో వలసల సమస్యఎక్కువగా ఉంది. స్విట్జర్లాండ్ జనాభా తక్కువ మందే అయినా అత్యంత అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలో ఒకటి. అందుచేతనే ఇలాంటి ఒత్తిడి తక్షణ మార్పును సూచించలేవు. నైపుణ్య ఆధారిత వలస విధానాన్ని అమలు అన్నిటికీ మేలు. స్విస్ ప్రజలు స్థానిక ప్రయోజనాలను కాపాడుకుంటూనే ప్రపంచీకరణ వలన కలిగిన ప్రయోజనాలను కూడా అంగీ కరించడం విశేషం. వలసలు, ఆర్థిక వ్యవస్థ, జాతీయ గుర్తింపు మధ్య నలిగిపోతున్న అన్ని అభివృద్ధి చెందిన దేశాలకూ ఈ తీర్పు వర్తిస్తుంది. 2002లో యూరోపియన్ యూనియన్‌లో ఒప్పందం తర్వాత జనాభా 25శాతం పెరిగింది. ఇందులో 28 శాతం విదేశీయులున్నారంటే వలసల ఒత్తిడి ఏమేరకు ఉన్నదో అర్థమౌతుంది. స్విట్జర్లాండ్ అనగానే వృద్ధుల దేశం. జనాభా ఇంకా పెరిగితే ప్రభుత్వం నుంచి తాము పొందే సౌకర్యాలపై వేటు పడుతుందనే భయంతో ఈ ఓటింగ్ ఈ మేరకు వచ్చిందనుకోవాలి. పట్టణ ప్రాంతాలు, ఫ్రెంచి కాంటన్లు 70 మంది ఈ ప్రతిపాదనను వ్యతిరేకించినవారిలో ఉన్నారు. కోటి జనాభా పరిమితితో యూరోపియన్ యూనియన్‌తో ఒప్పందాన్ని తెంచుకోవడమంటే ఆత్మహత్యసదృశ్యమే అవుతుంది.



ఆత్మవిశ్వాసం లేకపోవడమే మన అపజయా లెన్నింటికో ప్రధాన కారణం.
సి.బావే



అతి సామాన్యమైన జీవితం గడపడానికి ఆసక్తి, అధికమైన ఆలోచనా శక్తి గొప్పవారి జీవిత సూత్రాలు.
వి.జాన్సన్

## ప్రజావాక్కు



### గల్ఫ్ దేశాల్లో భారతీయ మహిళల ఇక్కట్లు!

ఈమధ్య కాలంలో ఉభయగోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్ర జిల్లాల నుండి పొట్ట కూటి కోసం, తమ కుటుంబాన్ని పోషించుకోవడం కోసంఎందరో గ్రామీణ మహిళలు స్థానిక ఏజెంట్ల మాటలు నమ్మి, నకిలీవీసాలతో సౌదీ అరేబియా, దుబాయ్, బహ్రెయిన్ తదితర గల్ఫ్ దేశాలకు వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్కడి యజమానులు ఏ మాత్రం మానవత్వం చూపకుండా భారతీయ మహిళల చేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్నట్లు పత్రికల్లో ఎక్కువగా కథనాలువస్తున్నాయి. కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతమంత్రినారా లోకేష్‌చొరవతో అక్కడ ఇబ్బందిపడుతున్న కొందరు మహిళలకువిముక్తి కలిగించి స్వదేశానికి తిరిగి వచ్చే ఏర్పాట్లు చేసినట్లుగా కూడా పత్రికల్లో కథనాలు వచ్చాయి. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏజెంట్లను కట్టడిచేసి, సామాన్య ప్రజల జీవన, ఆర్థిక స్థితిగతులు మారేలా చర్యలు చేపట్టాలి.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### మతోన్మాదం రెచ్చగొట్టే వారిపై చర్యలు తీసుకోవాలి

తాజ్ మహల్ కింద శివాలయం ఉందని ఎవరూ కోర్టులో కేసు వేశారు. అంటే దీన్ని పడగొట్టి మరల శివాలయం నిర్మించాలనా! బుద్ధిలేని ఆలోచన. దేశంలో 1947 ఆగస్టు 15 నాటికి పురాతన కట్టడాలు ఎలా ఉన్నాయో వాటిని అలాగే ఉంచాలని రాజ్యాంగం చెప్పుంది. వాటికింద ఏమి ఉన్నాయో అవసరంలేదు. శంకరాచార్యుడు ఆనాటి రాజులను ఆకట్టుకొని, బౌద్ధాన్ని నాశనంచేసి వాటి శిథిలాలపై హిందూ దేవుళ్ల ఆలయాలు నిర్మించాడు. ఆపదమొక్కులవానిగా పేరుగాంచిన తిరుపతి వెంకన్న విగ్రహం ఒక ప్పటిజైనవిగ్రహమని, తరువాతవీరభద్రుని విగ్రహంగాను, రామానుజుని కాలంలో వేంకటేశ్వరుని గాను మారిందని " ది హిస్టరీ ఆఫ్ సౌత్ ఇండియన్ టెంపుల్స్ 'లో ప్రముఖ చరిత్ర కారుడు స్పష్టంగా వ్రాశాడు.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### ఫసల్ బీమా యోజన అమలు చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా అత్యల్ప వర్షపాత నమోదు, ఎల్నినో ప్రభావం దృశ్య వర్షా ఆధారిత పంట దిగుబడి చాలా తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉంది. రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాద ఉంది. కావున రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేస్తే రైతులకు కొంతైనా మేలు జరిగే అవకాశం ఉంది.

-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### ఇవి బస్సులతో ప్రమాదం

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఇటీవల మరోసారి అగ్నిప్రమాదానికి గురైన జేబీఎం ఎలక్ట్రిక్ బస్సులను తాత్కాలికంగాసేవల నుంచి ఉపసంహరించుకోవడం సమయోచిత నిర్ణయం. ప్రయాణికుల భద్రత కంటే ముఖ్యమైనది మరొకటి లేదు. విద్యుత్ బస్సులు పర్యావరణ పరిరక్షణకు, కాలుష్యనియంత్రణకు ఉపయోగపడుతున్నప్పటికీ, తరచూ చోటుచేసుకుంటున్న బ్యాటరీ సంబంధిత అగ్ని ప్రమాదాలు ప్రజల్లోఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఘటనలు ఆధునిక సాంకేతికతలో నాణ్యతా ప్రమాణాలు, థర్మల్ మేనేజ్‌మెంట్ వ్యవస్థల పనితీరు, భద్రతా పరీక్షల విశ్వసనీయతపై మరింత లోతైనపరిశీలన అవసరాన్ని సూచిస్తున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల్లో బ్యాటరీల నాణ్యత, ఉష్ణ నియంత్రణ వ్యవస్థ, అత్యవసర భద్రతా పరికరాలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. కేవలంఅగ్నిమాపక పరికరాలను ఏర్పాటు చేయడం మాత్రమే సరిపోదు. ప్రమాదాలకు దారితీసే మూల కారణాలను గుర్తించి వాటిని శాశ్వతంగా నివారించే చర్యలు తీసుకోవాలి. ఇందుకోసం నిపుణుల కమిటీతో పాటు ప్రముఖశాస్త్రీయ సంస్థలసహకారంతో జరుగుతున్న విచారణను వేగవంతం చేసి, దాని ఫలితాలను ప్రజలకు పారదర్శకంగా వెల్లడించడం అవసరం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పెరుగుతున్న లింగ వివక్ష

భారతదేశంలో ఆర్థిక, సాంకేతిక రంగాలు వృద్ధి చెందుతున్నప్పటికీ లింగవివక్ష రూపం మార్చుకుని కొనసాగుతోంది. క్షేత్ర స్థాయి పరిశీలనలు భిన్నమైన వాస్తవాలను చూపుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో సాంప్రదాయక పురుషాధిక్య ధోరణులు, బాల్యవివాహాలు, చదువు ఆపివేయడం వంటి సమస్యలు ఉన్నాయి. వ్యవసాయరంగంలో సమానంగా శ్రమిస్తున్నప్పటికీ మహిళా కూలీలకు తక్కువ వేతనాలు ఇస్తున్నారు. భూమిపై యాజమాన్య హక్కులు లేకపోవడం వల్ల మహిళలు ఆర్థిక స్వయంప్రతిపత్తి సాధించలేకపోతున్నారు.

- ఎన్.రామారావు, నల్గొండజిల్లా

### రైతులకు ఆసరా కల్పించాలి

ఈ సీజన్లో తెలంగాణలో ఎక్కువ మొత్తంలో పూడిక తీత పనులు జరుగుతున్నాయి. తెలంగాణ గ్రామీణా ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణలోను తెలంగాణ వ్యవసాయంలో ఉత్పత్తి ఉత్పద్దకతను పెంచడంలో పూడిక తీత పనులు ఉపయోగపడుతాయి. పభుత్వం దృష్టిపెట్టాలి. ఎక్కువ పంటలు ఉపాధి హామీ కింద వచ్చేట్టు చూసి రైతులకు ఎంతో కొంత ఆసరా కల్పించాలి.

- బి. అవినాష్, జనగామ

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# విద్యార్థుల్లో విదేశీవిద్యపై తగ్గుతున్న మోజు

*విదేశాలకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ, కఠినమైన వీసా నిబంధనలు, అధిక ఖర్చుల కారణంగా కోవిడ్19 తరువాత విదేశాలకు వెళ్లేవారి సంఖ్య తగ్గిందని ఇటీవలి గణాంకాలుసూచిస్తున్నాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, గత రెండేళ్లలో విదేశాలకువెళ్లే భారతీయ విద్యార్థులసంఖ్య 31శాతం తగ్గింది. 2023లో 9.08లక్షలుగా ఉన్న ఈ సంఖ్య 2025నాటికి 6.26లక్షలకు పడిపోయింది. కెనడా, ఆస్ట్రేలియా, యూకే, అమెరికాలో కఠినమైన వీసా నిబంధనలు, పెరుగుతున్న ఖర్చులే ఈ తగ్గుదలకు కారణం. అమెరికా, యూరో పియన్ యూనియన్ ఆర్థిక సవాళ్లు, ఏఐ కారణంగా ఏర్పడుతున్న ఉద్యోగాల అనిశ్చితి, వలస వ్యతిరేక ఉద్యమాలు మేధో వలసల తిరోగమనానికి ఉత్ప్రేరకంగా మారే అవకాశం లేకపోలేదు.*



యేచన్ చంద్ర శేఖర్

కొన్ని శతాబ్దాల క్రితం వరకు కూడా భారత్ ప్రపంచ జ్ఞాన కేంద్రంగా గుర్తింపు పొందింది. వాణిజ్యం, ఆధ్యాత్మికత, గణితం, తత్వశాస్త్రం వంటి రంగాలలో దీని చారిత్రక ప్రభావం బాగా విస్తరించడంతో ప్రపంచవ్యాప్తంగా పండితులు ఇక్కడి ప్రాచీన విద్యా కేంద్రాలకు ఆకర్షితులయ్యారు. ఐరోపాలో ఆధునిక విశ్వవిద్యాలయాలు స్థాపించబడటానికి చాలా ముందు, ప్రాచీన భారతదేశం ప్రపంచ విజ్ఞాన కేంద్రంగా విలసిల్లడంతో వేలాది మంది విదేశీయులు భారత ఉపఖండంలో చదువుకోవడానికి వచ్చేవారు. ప్రత్యేకించి తత్వశాస్త్రం, వైద్యం, ఖగోళ శాస్త్రాలను నేర్చుకోవడానికి పండితులు ప్రమాదకరమైన భూ, సముద్ర మార్గాల గుండా ఇక్కడికి వచ్చేవారు. మారిన కాలమాన పరిస్థితుల కారణంగా 1990ల చివరి నుండి 2010ల మధ్య వరకు భారతదేశం నుండి మేధో వలసలు (బ్రెయిన్ డ్రైన్) అధికమయ్యాయి. స్వదేశంలో అవకాశాల లేమితో భారీ సంఖ్యలో ఇంజనీర్లు, వైద్యులు, ఐటీ నిపుణులు విదేశాలకు తరలివెళ్లారు. అమెరికాలో సరళీకృత హెచ్1బి వీసా విధానాలు, ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక రంగం విస్తరించడం ఈ వలసలకు ప్రధాన కారణం. అయితే 'వికసిత్ భారత్' లక్ష్యంగా భారతదేశాన్ని మరోసారి తిరిగివిశ్వగురువు స్థానంలో నిలబెట్టాలన్న కృతనిశ్చయంతో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం విదేశాల్లో ఉన్న అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులు, వృత్తి నిపుణులను తిరిగి భారతదేశానికి రప్పించేందుకు ప్రత్యేక కృషి చేస్తోంది. భారతదేశం నుండి మేధో వలస 1960, 1970వ దశాబ్దాలలో బాగా ఊపందుకుంది. మొదట్లో స్వల్ప సంఖ్యలో శాస్త్రవేత్తలు, వైద్యులు, ఇంజినీర్లతో మొదలైన వలసలు, తరువాత ప్రపంచవ్యాప్తంగా అత్యంత నైపుణ్యంగల శ్రామికులకు డిమాండ్ పెరగడంతో మరింత వేగవంతమైంది. ఈ సామూహిక వలసలకు కారణాలు విదేశీ అవకాశాలు ప్రధానంగా దోహదమయ్యాయి. 1960 నుండి 1980 దశకాలలో భారతదేశంలో జటిలమైన లైసెన్స్ విధానాలు, నియంత్రణతో పాటు పెట్టుబడిదారుల అనుకూల విధానాలు లేకపోవడంతో ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలలో, పరిమిత దేశీయ ఉద్యోగావకాశాలు ఉండేవి. ఆ సమయంలో మౌలిక సదుపాయాల కొరత కూడా ఉండేది. పరిశోధన, అభివృద్ధి కోసం తక్కువ బడ్జెట్ కేటాయింపులు, అగ్రశ్రేణి సౌకర్యాల కొరత స్వదేశానికి తిరిగిరావాలనుకునే పారిశ్రామికవేత్తలను, శాస్త్రవేత్తలను తీవ్రంగా నిరాశపరిచింది. అదే సమయంలో సబ్సిడీ విద్యలో అసమతుల్యత కారణంగా ఐఐటీలు, ఎయిమ్స్ వంటి అత్యంత పోటీతత్వ సంస్థలు ప్రపంచ స్థాయి నిపుణులను తయారు చేసినప్పటికీ, వారి సేవలను దేశీయంగా వినియోగించుకోవడంలో మాత్రంచతికిలబడ్డాయి. సహజంగానే నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులు మెరుగైన జీతం, విలాసవంతమైన జీవనశైలి కోసం అభివృద్ధి చెందిన దేశాలు, ముఖ్యంగా యునైటెడ్ స్టేట్స్, యునైటెడ్‌కింగ్‌డమ్ కెనడాకు వలసపోయారు. అంతేకాకుండా, పాశ్చాత్య దేశాలలోని అనుకూలమైన వలస చట్టాలు, దేశీయ కొరతను పూరించడానికి విద్యావంతులైన, ఆంగ్లం మాట్లాడడంతో పాటు కష్టపడేతత్వం గల భారతీయ నిపుణులకు అవకాశాలు మెండుగా ఉండడం, కూడా వలసలను బాగా ప్రోత్సహించాయి. గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల ప్రయాణాలు, అనాదిగా కొనసాగుతున్న మేధో వలస ధోరణికి చక్కటి ఉదాహరణలు. భారతీయ నిపుణులు ప్రపంచ ప్రతిభా రంగంలో ఆధిపత్యం చెలాయిస్తూ కీలక



ఆర్థిక వ్యవస్థలలో స్థానిక ఉద్యోగుల కంటే అధిక మధ్యస్థ జీతాలను పొందుతున్నారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్, ఫైనాన్స్, ఆరోగ్య సంరక్షణ రంగాలలో భారీ ప్రతిభ కొరత కారణంగా, ప్రపంచం ప్రధాన కేంద్రాలలో భారతీయ నైపుణ్యంపై ఎక్కువగా ఆధారపడుతోంది. అమెరికాలో అధిక వేతనాలకు అవకాశంగల స్టెమ్, కార్పొరేట్ ఉద్యోగాలలో భారతీయులు ఆధిపత్యం చెలాయిస్తూ అమెరికా పౌరులకంటే 10 వేలు అధికంగా సగటున లక్షా నలభై వేల డాలర్లు సంపాదిస్తున్నారు. టెక్, సెమీకండక్టర్లు, ఏఐ రంగాలలో భారతీయులు విశేషంగా రాణిస్తున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్‌లో కూడా భారతదేశానికి చెందిన స్కిల్డ్ వర్కర్ వీసా హోల్డర్లు స్థానికుల కంటే గణనీయంగా యేడాదికి సగటున 96,000 పౌండ్లు సంపాదిస్తున్నారు. జర్మనీలో ఆపర్చునిటీ కార్డ్ (ఛాన్సెన్‌కార్టే) వంటి కార్యక్రమాల ద్వారా భారీగా ప్రయోజనం పొందుతూ, భారతీయులు ఆటోమోటివ్ ,మెకానికల్ ఇంజినీరింగ్‌తో పాటు డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాలలో కీలకంగా రాణిస్తున్నారు. పన్ను రహిత సంపాదన సామీప్యత కారణంగా యుఏఇలో భారతీయులు ఫైనాన్స్, టెలికమ్యూనికేషన్స్, క్లౌడ్ టెక్నాలజీస్ రంగాలలో రాణిస్తున్నారు. కెనడా, ఆస్ట్రేలియాలో నిరంతరం కొరత ఉండే హెల్త్‌కేర్, ఐటి రంగాలలో భారతీయులు పాయింట్ల ఆధారిత ఎక్స్‌ప్రెస్ ఎంట్రీ,స్కిల్డ్ పిఆర్ కార్యక్రమాల ద్వారా వలసపోతున్నారు. భారతదేశాన్ని దీర్ఘకాలంగా పీడిస్తున్న ఈ మేధో వలసను అరికట్టడంతో పాటు దానిని దేశాభివృద్ధికి దోహదపడే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోంది. ప్రపంచంలోని ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలు, ప్రయోగశాలలు, పరిశోధనా సంస్థలలో సేవలందిస్తున్న భారతీయ సంతతికి చెందిన ప్రతిభావంతులైన పరిశోధకులు, శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులువృత్తి నిపుణులను, భారతదేశంలోని కీలకప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థలు, జాతీయ ప్రయోగశాలలుపరిశోధనా కేంద్రాలతో కలిసి పరిశోధనలు చేయడానికి ఆహ్వానిస్తోంది. ఈ ప్రత్యేక చొరవకింద, విద్యా మంత్రిత్వ శాఖ ప్రధాన మంత్రి పరిశోధన పీఠం పథకం 2026" (ప్రైమ్ మినిస్టర్ రీసెర్చ్ ఛైర్ స్కీం 2026) కోసం 13 ప్రాధాన్యతా రంగాలను గుర్తించి దరఖాస్తులను ఆహ్వానించింది. 2026-27 నుండి 2030-31 వరకు 5సంవత్సరాల పాటు రూపొందించబడిన ఈ కార్యక్రమానికి రూ.200 కోట్ల బడ్జెట్ కేటాయించబడింది. ఫెలోషిప్‌లు, పరిశోధన గ్రాంట్లు, పునరావాస ఖర్చులుసంస్థాగత నిర్వహణ ఖర్చులను భరించడానికి ఈ ప్యాకేజీలు మూడు శ్రేణుల వర్గాలుగా రూపొందించబడ్డాయి. యంగ్ రీసెర్చ్ ఫెలోస్ రూ.4 కోట్ల వరకు, సీనియర్‌రీసెర్చ్ ఫెలోస్ రూ.6.50 కోట్ల వరకు, రీసెర్చ్ ఛైర్స్ రూ.14 కోట్ల వరకు పొందవచ్చు. స్వదేశానికి తిరిగివచ్చే నిపుణులకుఇక్కడ జీతభత్యాలు, పరిశోధనా మౌలిక సదుపాయాలు, పని చేసే స్వేచ్ఛ వంటివి ఏమి లభిస్తున్నాయనేది కీలకంగా మారనుంది. ప్రపంచ శాస్త్రీయ ప్రతిభకు భారతదేశం ఎంత ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారుతుందో ఈ అంశాలు నిర్ణయిస్తాయి. విదేశాలకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ, కఠినమైన వీసా నిబంధనలు, అధిక ఖర్చుల కారణంగా కోవిడ్19 తరువాత విదేశాలకు వెళ్లేవారి సంఖ్య తగ్గిందని ఇటీవలి గణాంకాలుసూచిస్తున్నాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, గత రెండేళ్లలో విదేశాలకు వెళ్లే భారతీయ విద్యార్థులసంఖ్య 31శాతం తగ్గింది. 2023లో 9.08 లక్షలుగా ఉన్న ఈసంఖ్య 2025 నాటికి 6.26 లక్షలకు పడిపోయింది. కెనడా, ఆస్ట్రేలియా, యూకే, అమెరికాలో కఠినమైన వీసా నిబంధనలు, పెరుగుతున్న ఖర్చులే ఈ తగ్గుదలకు కారణం. అమెరికా, యూరోపియన్ యూనియన్ ఆర్థిక సవాళ్లు, ఏఐ కారణంగా ఏర్పడుతున్న ఉద్యోగాల అనిశ్చితి, వలస వ్యతిరేక ఉద్యమాలు మేధో వలసల తిరోగమనానికి ఉత్ప్రేరకంగా మారే అవకాశం లేకపోలేదు. •

# ఎల్‌నినో ప్రభావం ఆహార ధాన్యాల ఉత్పత్తిపై పడనుందా?


జి. సత్యనారాయణరాజు

ప్రస్తుతం వాతావరణ శాస్త్రవేత్తలు, అంతర్జాతీయ వాతావరణ సంస్థలు ఎల్‌నినో గురించే తీవ్రంగా ఆందోళన చెందుతున్నాయి. 2026మధ్య నాటికి పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు చాలా వేగంగా పెరుగుతుండటంతో, ఈ ఏడాది సాధారణ ఎల్‌నినో కంటే ప్రమాదకరమైన 'సూపర్ ఎల్‌నినో'అంటే అత్యంత బలమైన ఎల్‌నినో ఏర్పడే అవకాశాలు 60శాతం పైగా ఉన్నాయని ప్రపంచ వాతావరణ సంస్థ, అమెరికాకు చెందిన ఎన్ఓఎఎ హెచ్చరిస్తున్నాయి. పసిఫిక్ మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రత సగటు కంటే 2లేదా అంతకంటే ఎక్కువ పెరిగితే దానిని 'సూపర్ ఎల్‌నినో' లేదా 'వెరీ స్ట్రాంగ్ ఎల్‌నినో' అని పిలుస్తారు. గత 140 ఏళ్లలోనే ఇది అత్యంత శక్తివంతమైనదిగా మారే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్నారు. సూపర్ ఎల్‌నినో వల్ల ప్రపంచవ్యాప్తంగా రికార్డు స్థాయి వేడి రానుంది. ఇప్పటికే గ్లోబల్ వార్మింగ్ వల్ల భూమి వేడెక్కుతోంది. దీనికి సూపర్ ఎల్‌నినో తోడైతే, 2026 ద్వితీయార్థం, 2027 ప్రారంభంలో ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు మునుపెన్నడూ లేని విధంగా పెరిగిపోయి, తీవ్రమైన హీట్‌వేవ్స్ వీస్తాయి. సాధారణ ఎల్‌నినో వస్తేనే భారత్‌లో వర్షాలు తగ్గుతాయి. అదే సూపర్ ఎల్‌నినో వస్తే రుతుపవనాలు పూర్తిగా బలహీనపడి, దేశంలోని కేంద్ర, ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో తీవ్రమైన కరువు ఏర్పడే ప్రమాదం ఉంది. ఆస్ట్రేలియా, ఇండోనేషియా, అమెజాన్ అడవుల్లో పిడుగులు, అడవి మంటలు పెరిగే అవకాశం ఉంది. అలాగే భారత్‌తోపాటు ఆసియాదేశాలలో వ్యవసాయ దిగుబడులు దారుణంగా పడిపోయి ఆహారకొరత ఏర్పడవచ్చు. ఎల్‌నినోవల్ల ఒకవైపు కరవువస్తే, మరోవైపు తూర్పుఆఫ్రికా, అమెరికాలోని కొన్ని ప్రాంతాలు, పెరూ, ఈక్వెడార్ వంటి దేశాలలో అసాధారణ భారీవర్షాలు, వినాశకరమైన వరదలు ముంచెత్తుతుంటాయి. పసిఫిక్ మహాసముద్రంలో గాలి దిశలు వేగంగా మారుతున్నాయి. అక్కడ ఏర్పడిన కొన్ని అసాధారణ తుఫానుల వల్ల వేడి నీరు తూర్పు వైపునకు నెట్టబడుతోంది. దీనివల్ల ఎల్‌నినో తీవ్రత రోజురోజుకూ బలపడుతోంది. వాతావరణ నిపుణుల ప్రకారం రాబోయే ఆగస్టు, నవంబర్ అత్యంత కీలకంగా భావిస్తున్నారు. ఈ సూపర్ ఎల్‌నినో గనుక పూర్తిస్థాయిలో విజృంభిస్తేప్రపంచ ఆర్థికవ్యవస్థ, వ్యవసాయ రంగంపై దీని ప్రభావం చాలా కాలం పాటు ఉంటుందని ఆహార నిపుణులు ఆందోళనకు గురవుతున్నారు. ఎల్‌నినో ప్రభావం భారత ఆహార ఉత్పత్తి రంగంపై ఖచ్చితంగా పడనుంది. భారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం అంటే దాదాపు 92శాతం వరకూ నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మొత్తం ఆహారఉత్పత్తిలో దాదాపు 40ఖరీఫ్ సీజన్ నుంచే వస్తుంది. వర్షాలు సకాలంలో పడకపోతే, లేదా తక్కువగా ఉంటే ప్రధాన ఖరీఫ్‌పంటలైన వరి, పప్పుధాన్యాలు, సోయాబీన్, జొన్నలు, మొక్కజొన్న, పత్తిసాగుపై తీవ్రప్రభావం పడుతుంది. అదిరాబోయే రోజుల్లో ఆహార సంక్షోభానికి కారణం అవుతుంది. వర్షాలు తక్కువగా పడటంవల్ల నదులు, డ్యామ్‌లలో నీటి మట్టాలు పడిపోతాయి. ఇప్పుడు వర్షాలు పడకపోతే చాలామటుకు రిజర్వాయర్లు డెడ్ స్టోరేజీకి చేరవచ్చు. రిజర్వాయర్ల నుంచి ఉత్పత్తిఅయ్యే విద్యుత్ కూడా తగ్గుతుంది. ఖరీఫ్ ముగిసిన తర్వాత వచ్చే రబీ సీజన్‌లో పండించే గోధుమలు, శనగలు, ఆవాలు వంటి పంటలకు జలాశయాల్లోని నీరే ప్రధాన ఆధారం. ఎల్‌నినో ప్రభావంతో జలాశయాలు ఎండిపోతే రబీ పంటల దిగుబడి కూడా తగ్గుతుంది. వర్షాలు కురవకుండా, ఎండలు ఎక్కువగా ఉంటే భూగర్భ జలమట్టం వేగంగా పడిపోతుంది. ఆహార ఉత్పత్తి తగ్గితే మార్కెట్‌లో డిమాండ్‌కు సరిపడా సరఫరా ఉండదు. దీనివల్ల బియ్యం, పప్పులు, వంటనూనెల ధరలు విపరీతంగా పెరిగే ప్రమాదం ఉంది. ఇది సామాన్యుల బడ్జెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. భారతదేశం పెట్రోల్‌లో ఇథనాల్ బ్లెండింగ్ లక్ష్యాల కోసం చెరకు, మొక్కజొన్న, విరిగిన బియ్యాన్ని ఎక్కువగా ఉపయోగిస్తోంది. ఎల్‌నినో వల్ల చెరకు, మొక్కజొన్న దిగుబడి తగ్గితే, ప్రభుత్వం ఇంధనం కంటే దేశ ఆహార భద్రతకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. దీనివల్ల ఇథనాల్ ఉత్పత్తి వ్యూహాలు మారవచ్చు. తక్కువ నీటితో పండే చిరుధాన్యాల సాగు, బిందు సేద్యం ముందస్తు నీటి యాజమాన్య పద్ధతుల ద్వారా ఈ నష్టాన్ని కొంతవరకు తగ్గించవచ్చు. •

# బాల్య వివాహాలు సమాజానికి సవాళ్లు!

మేకిరి దామోదర్

సమాజం ఎంత ఆధునికమవుతున్నా, విద్యా ప్రమాణాలు పెరుగుతున్నా, సాంకేతికంగా ప్రపంచంతో పోటీ పడుతున్నా కుటుంబ వ్యవస్థను ప్రభావితం చేసే రెండు విరుద్ధ ధోరణులు ఇంకా మన ముందే నిలిచి ఉన్నాయి. ఒకవైపు చట్టాన్ని ధిక్కరించి జరుగుతున్న బాల్య వివాహాలు, మరోవైపు కెరీర్, ఆర్థిక స్థిరత్వం, వ్యక్తిగత లక్ష్యాల పేరుతో వివాహాలు, సంతానాన్ని మితిమీరిన స్థాయిలో వాయిదా వేయడం. ఈరెండు ధోరణులు వ్యక్తిగత జీవితాలనే కాదు, రేపటి తరాల ఆరోగ్యం, కుటుంబ బంధాలు, జనాభా నిర్మాణం, సామాజిక స్థిరత్వంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అందుకే ఈ సమస్యను భావోద్వేగాలతో కాకుండా శాస్త్రీయ, సామాజిక, ఆరోగ్యపరమైన దృక్పథంతో చూడాల్సిన అవసరం ఉంది. చట్టం ప్రకారం అమ్మాయికి కనీస వివాహ వయస్సు 18సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు. అయినప్పటికీ దేశంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ బాల్య వివాహాలు కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర గణాంకాల శాఖ విడుదల చేసిన 2019-21 సర్వే ప్రకారం దేశవ్యాప్తంగా 23.3 శాతం మంది బాలికలు 18సం॥రాలు నిండక ముందే వివాహ బంధంలోకి అడుగు పెడుతున్నారు. పశ్చిమ బెంగాల్ (41.6 ), బీహార్ (40.8) అత్యధిక శాతంతో ముందుండగా, ఆంధ్రప్రదేశ్ (29.3) ఏడు, తెలంగాణ (23.5 ) ఎనిమిదో స్థానాల్లో ఉన్నాయి. జమ్మూ-కాశ్మీర్‌లో ఈ శాతం అత్యల్పంగా నమోదైంది. అబ్బాయిల పరిస్థితి కూడా భిన్నంగా లేదు. దేశవ్యాప్తంగా 17.7 శాతం మంది అబ్బాయిలు 21 సంవత్సరాలు నిండక ముందే వివాహం చేసుకుంటున్నారు. బీహార్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ అగ్రస్థానాల్లో ఉండగా తెలంగాణలో 16.3 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 14.5 శాతం నమోదైంది. ఈ గణాంకాలు అభివృద్ధి చెందుతున్న దేశానికి ఏమాత్రం శుభసూచకాలు కావు. బాల్య వివాహాల వెనుక అనేక సామాజిక, ఆర్థిక కారణాలున్నాయి. పేదరికం, ఆర్థిక ఇబ్బందులు, అమ్మాయి భద్రతపై తల్లిదండ్రుల ఆందోళన చదువు మధ్యలో మానేయడం, సంప్రదాయాలు, మూఢనమ్మకాలు, కట్న భయం, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లోపం. ప్రేమ వ్యవహారాల భయంతో తొందరపాటు నిర్ణయాలు. ఈ కారణాలన్నీ కలిసొచ్చి బాల్య వివాహాలకు దారితీస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. బాల్య వివాహాలు అధికంగా జరిగే గ్రామాల్లో వేలాది అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. 2025-26 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3,600 అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, 1,299 బాల్య వివాహాలను అధికారులు అడ్డుకున్నారు. అంటే రోజుకు సగటున ముగ్గురు చిన్నారులను బాల్య వివాహాలబారిన పడకుండా రక్షించినట్లే. కొన్ని జిల్లాల్లో బాల్య వివాహాల



శాతం తక్కువగా ఉన్నప్పటికీ, హెల్ప్‌లైన్‌కు ఎక్కువ ఫిర్యాదులు రావడం ప్రజల్లో అవగాహన పెరుగుతోందనే సానుకూల సంకేతం. బాల్య వివాహం కేవలం చట్టవిరుద్ధ చర్య మాత్రమే కాదు; అది ఒక చిన్నారి జీవితాన్ని అనేక కోణాల్లో ప్రభావితం చేస్తుంది. చదువు మధ్యలో ఆగిపోవడం, ఉపాధి అవకాశాలు కోల్పోవడం, ఆర్థికంగా ఆధారపడే పరిస్థితి, చిన్న వయసులో గర్భధారణ, రక్తహీనత, పోషకాహార లోపం, ప్రసవ సమయంలో ప్రాణాపాయం, శిశు మరణాల ప్రమాదం, కుటుంబ హింసకు గురయ్యే అవకాశాలు పెరగడం వంటి అనేక సమస్యలు ఎదురవుతాయి. ఒక బాల్య వివాహం..ఒక తరం భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయంగా మారుతుంది. ఇప్పటి యువతలో మరో కొత్త సామాజిక ధోరణి వేగంగా పెరుగుతోంది. ఉన్నత చదువులు, విదేశీ ఉద్యోగాలు, కెరీర్, ఆర్థిక స్థిరత్వం, స్వేచ్ఛాయుత జీవనం వంటి కారణాలతో వివాహాలను సంవత్సరాల తరబడి వాయిదా వేస్తున్నారు. వివాహం అయిన తర్వాత కూడా పిల్లలను కనడానికి చాలాకాలం వేచి చూస్తున్నారు. 'ఇంకా సమయం ఉంది' అనే భావనతో తీసుకునే నిర్ణయాలు కొన్నిసార్లు జీవితాంతం బాధను మిగులుస్తున్నాయి. నేడు దేశవ్యాప్తంగా సంతానలేమి చికిత్సా కేంద్రాలు, ఐవీఎఫ్ కేంద్రాల సంఖ్య వేగంగా పెరుగుతోంది. దీనికి ఆధునిక వైద్యం అభివృద్ధి ఒక కారణమైతే, ఆలస్య వివాహాలు, ఆలస్య గర్భధారణలు మరో ప్రధానకారణమని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా మహిళల్లో 35సంవత్సరాల తర్వాత గర్భధారణ అవకాశాలు తగ్గడం, గర్భస్రావాల ప్రమాదం పెరగడం, ఇతర ఆరోగ్య సమస్యలు రావడం శాస్త్రీయంగా నిరూపితమైన అంశాలు. పురుషుల్లో కూడా వయస్సు, ఒత్తిడి, జీవనశైలి ప్రభావం సంతానోత్పత్తిపై ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. ఆధునిక జీవనశైలి కూడా కుటుంబ జీవితాన్ని ప్రభావితం చేస్తోంది. అధిక ఒత్తిడి, నిద్రలేమి, జంక్‌ఫుడ్, వ్యాయామం, లేకపోవడం, ఊబకాయం, ధూమపానం, మద్యపానం, వాయు కాలుష్యం, డిజిటల్ జీవనశైలి, ఇవన్నీ కలిసి యువత ఆరోగ్యాన్ని, భవిష్యత్ సంతాన అవకాశాలను ప్రభావితం చేస్తున్నాయి. సమతుల్య జీవన ప్రణాళిక అవసరం కెరీర్ అవసరం. ఆర్థిక స్వావలంబన అవసరం. జీవితంలో ప్రతి దశకు ఒక ప్రాధాన్యం ఉంటుంది. చదువు, ఉద్యోగం, వివాహం, కుటుంబం వీటన్నింటి మధ్య సమతుల్యత ఉండాలి. బాల్య వివాహాలను నిర్మూలించడంలో ప్రభుత్వయంత్రాంగం మాత్రమే కాదు, గ్రామపంచాయతీలు, పాఠశాలలు, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, మీడియా, ముఖ్యంగా తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి. ప్రతి బాలిక పాఠశాలలో ఉండాలి. ప్రతి యువకుడు, యువతి వివాహంపై శాస్త్రీయ అవగాహన కలిగి ఉండాలి. కుటుంబ ప్రణాళికపై సరైన సమాచారం అందుబాటులో ఉండాలి. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దేశం ఎన్నో విజయాలు సాధిస్తున్న ఈ కాలంలో, ఒకవైపు బాల్య వివాహాలు, మరోవైపు అతిగా ఆలస్యమయ్యే వివాహాలు సమాజానికి రెండు విభిన్న దిశలనుంచి సవాళ్లు విసురుతు న్నాయి. బాల్య వివాహం జీవితాన్ని దెబ్బతీస్తే, అతిగా ఆలస్యమయ్యే వివాహం కూడా అనేక సందర్భాల్లో కుటుంబ ఆశయాలను సంక్లిష్టం చేయగలదు. సమతుల్యమైన నిర్ణయాలే ఆరోగ్యకరమైన కుటుంబాలకు, బలమైన సమాజానికి, భవిష్యత్ తరాలకు నిజమైన భరోసా. •

9-7Pg5exHMNWJQELBGOKCT.qxdo/p:9-7Pg5exHMNWJQELBGOKCT.qxd 1/1/02 7:11 AM Page 1



# దుగరాజపట్నం షిప్ బిల్డింగ్ క్లస్టర్‌లో పెట్టుబడులు పెట్టండి

- ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డుతో కలిసి పనిచేసేందుకు ముందుకు రండి
- కొరియా మెరైన్ ఎక్విప్‌మెంట్ అసోసియేషన్ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్



**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత తూర్పుతీరంలో మారిటైమ్ వ్యాపారానికి ఆంధ్రప్రదేశ్ అత్యంత అనుకూలమైన ప్రాంతం. 1053 కి.మీ.ల సుదూర తీరప్రాంతం కలిగి ఉంది. ఒక మేజర్, 5 నాన్ మేజర్ ఆపరేషనల్ పోర్టుల ద్వారా ప్రతిఏటా 330 మిలియన్ టన్నులకు పైగా సరుకుల రవాణా జరుగుతోందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. కొరియా మెరైన్ ఎక్విప్ మెంట్ అసోసియేషన్ (కోమియా) ఆధ్వర్యాన బుసాన్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఎపిలో మరో 4 గ్రీన్ ఫీల్డ్ పోర్టులు నిర్మాణంలో ఉన్నాయి. 1.10 లక్షల ఎకరాలకు పైగా ఇండస్ట్రియల్ ల్యాండ్ బ్యాంక్ అందుబాటులో ఉంది. ప్రతి 50 కి.మీ.లకు ఒక ఓడరేవు/ షిప్ యార్డ్/ ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.

భారత్‌లో మొట్టమొదటి స్టేట్ అప్రూవ్డ్ షిప్ బిల్డింగ్ క్లస్టర్ దుగరాజపట్నంలో రూ.30వేల కోట్లతో 3,488 ఎకరాల్లో నిర్మితమవుతోంది. దీనిని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సంయుక్తంగా విశాఖపట్నం–చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ (విసిఐసి)లో అభివృద్ధి చేస్తున్న ఈ క్లస్టర్ శ్రీసిటీ, కృష్ణపట్నం పోర్టులకు సమీపంలో ఉండటంతోపాటు కనెక్టివిటీ కలిగి ఉంది. భారతీయ ఎగుమతి మార్కెట్ల కోసం కొరియన్ పరికరాలను స్థానికీకరించడానికి, ప్లగ్అండ్‌ప్లే మౌలిక సదుపాయాలు, ఉమ్మడి సౌకర్యాల ఏర్పాటుకు కొరియా మెరైన్ ఎక్విప్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులకు ఆహ్వానం పలుకుతున్నాం. దుగరాజపట్నం షిప్ బిల్డింగ్ క్లస్టర్‌లో టెస్టింగ్/ సర్టిఫికేషన్ ల్యాబ్‌లతో పాటు ఇంజన్లు, ప్రొపల్షన్, నావిగేషన్, డెక్ మెషినరీ, ఎలక్ట్రికల్స్, అవుట్‌ఫిట్టింగ్, ప్రత్యేక మెరైన్ పరికరాల తయారీ, అనుబంధ పార్కును ఏర్పాటు చేయాల్సిందిగా కోమియా సభ్యులను స్వాగతిస్తున్నట్లు లోకేష్ పేర్కొన్నారు.

భారతదేశంలో సుమారు యుఎస్ 12.3 బిలియన్ల నౌకా నిర్మాణ ఆర్డర్లు ఉన్నాయి. ఇప్పటికీ 93శాతం అంతర్జాతీయ సరుకు రవాణా విదేశీ నౌకల ద్వారానే జరుగుతోంది. తీరప్రాంత నౌకలలో 50శాతం 20 ఏళ్లకు పైబడినవి, ఎంవోపిఎన్‌జి పరిధిలోని 112 నౌకలు, విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్‌లో నౌకల మరమ్మతులకు డిమాండ్ ఉంది. భారత ప్రభుత్వం రూ.70 వేల కోట్ల మారిటైమ్ ప్యాకేజీ ప్రకటించింది. ఇందులో భాగంగా ఒక్కొక్క నౌకా నిర్మాణానికి 15నుంచి 25 శాతం ఆర్థిక సాయం అందుతోంది. రూ.25 వేల కోట్ల మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా కొత్త యార్డులకు మూలధన వ్యయంలో 25శాతం వరకు గ్రాంట్ల రూపంలో అందుతోంది. నౌకా నిర్మాణానికి మౌలిక సదుపాయాల హోదా లభిస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌లో స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలను చేతల్లో అమలు చేసి చూపిస్తున్నాం. కియా (యుఎస్ 2 బిలియన్లు, సుమారు 24 నెలల్లో ట్రయల్ ప్రొడక్షన్), ఎల్జీ ఎలక్ట్రానిక్స్ (శ్రీసిటీ, ఒక సంవత్సరంలోపే శంకుస్థాపన), ఎఎన్/ ఎన్ఎస్ (యుఎస్ఎస్ 15.3 బిలియన్లు, 17 నెలల్లో శంకుస్థాపన) ప్రాజెక్టులు ఇందుకు నిదర్శనం. కొరియన్ కంపెనీలు ఇప్పటికే శ్రీసిటీలో పనిచేస్తున్నాయి, చెన్నై రీజియన్‌లో మరో 50 కంపెనీల వరకు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక కొరియా మెరైన్ ఎక్విప్‌మెంట్ డెస్క్, ఇండియా షిప్ టెక్నాలజీ సెంటర్, ఉమ్మడి నైపుణ్య శిక్షణ, ఆర్‌డి సంస్థల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డుతో భాగస్వామ్యం వహించాల్సిందిగా కొరియా మెరైన్ ఎక్విప్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులకు మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో హన్లా ఐఎంఎస్, హ్యుందయ్ వెల్డింగ్, డేసన్ షిప్ యార్డు, సన్ బో ఇండస్ట్రీస్, ఓరియంటల్ ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఫైన్ కొరియా, జెఒ ఇంజనీరింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### హ్యోసంగ్ గ్రూప్ బృందంతో మంత్రి లోకేష్ భేటీ


ఫుట్ వేర్, మెటీరియల్స్, ఆటోమోటివ్ కాంపోనెంట్స్, ఓడిఎం స్పోర్ట్ ఫ్యాషన్ పరికరాల తయారీలో పేరెన్నికగన్న హ్యోసంగ్ గ్రూప్ ఉన్నతస్థాయి బృందంతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బుసాన్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ కుప్పంలో హ్యోసంగ్ పాదరక్షల తయారీ యూనిట్ ఏర్పాటుకు ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. దిగుమతులపై ఆధారపడటం తగ్గించి, ఖర్చులను తగ్గించుకోవడానికి, సరఫరాదారులతో అనుసంధానానికి ఇంటిగ్రేటెడ్ ఫుట్ వేర్ కాంపొనెంట్ మెటీరియల్ మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని కూడా కుప్పంలోనే ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రీమియం బ్రాండ్ల కోసం పెర్ఫార్మెన్స్ టెక్నాలజీ, ఏఐ ఫిట్టెడ్ కస్టమైజేషన్, సస్టయినబుల్ మెటీరియల్స్‌ను కవర్ చేస్తూ నెక్స్ట్ జెన్ అథ్లెటిక్స్ ఫుట్ వేర్ ఆర్‌డి, ఆసియా–పసిఫిక్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయండి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు సేవలందించేలా, ఒక సమగ్ర దక్షిణ భారత తయారీ క్లస్టర్‌ను (కుప్పంలో ప్రధాన కార్యాలయం, తిరుపతిలో విడిభాగాల తయారీ, విశాఖపట్నంలో డిజైన్, కార్పోరేట్/ లాజిస్టిక్స్ విభాగాలు) అభివృద్ధి చేయండి. టైర్2 స్థాయి విక్రేతలతో ఒక సప్లయర్ సమావేశాన్ని ఎపిలో నిర్వహించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. హ్యోసంగ్ కార్పోరేషన్ అఫ్లియేటెడ్ బిజినెస్ సిఇఒ హెయో సియోంగ్ రియోంగ్ మాట్లాడుతూ హ్యోసంగ్ ఫుట్‌వేర్, కుప్పంలో రూ.900 కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ నాన్‌లెదర్ ఫుట్‌వేర్ ప్లాంట్‌ను ఇప్పటికే ప్రకటించిందని తెలిపారు. అడిడాస్‌తో సహా గ్లోబల్ బ్రాండ్‌లకు ప్రముఖ ఒఇఎం సరఫరాదారు అయిన ఈ ప్లాంట్, సంవత్సరానికి 20 మిలియన్ల జతల స్పోర్ట్స్ షూలను తయారుచేస్తుందని అన్నారు. ప్రారంభంలో ప్రధానంగా ఎగుమతి కోసం, ఆ తర్వాత దేశీయ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. హ్యోసంగ్ కార్పోరేషన్ ఆటో విడిభాగాల విభాగం పూణే, చెన్నై, అనంతపురం జిల్లా గూడపల్లిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని అన్నారు. ఈ సమావేశంలో హ్యోసంగ్ ఆటో బిజినెస్ డివిజన్ హెడ్ జియోన్ హ్యాన్ హో, మెటీరియల్ బిజినెస్ డివిజన్ హెడ్ లీ మూ జంగ్, ఇండస్ట్రియల్ ప్రొడక్ట్ బిజినెస్ హెడ్ యూన్ జిన్ మిన్, క్వాక్ మ్యుంగ్ చుల్, స్ట్రాటజీ ప్లానింగ్ డైరెక్టర్ లీ జిన్ సియోక్ (మార్క్ లీ), కాన్స్టాంటిన్ వాసిలీవ్ పాల్గొన్నారు.

### బూ యంగ్ గ్రూప్ సిఇఒ ర్యాన్ కాంగ్‌తో..

పాదరక్షలు, షూ లేసులు, మెటల్ హార్డ్‌వేర్, అనుబంధ పరికరాల తయారీలో పేరెన్నికగన్న బూ యంగ్ గ్రూప్ సిఇఒ ప్రెసిడెంట్ డైరెక్టర్ ర్యాన్ కాంగ్, బిజినెస్ స్ట్రాటజీ ప్లానింగ్ మేనేజర్ మిల్లీ రిచర్డ్‌సన్‌లతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బుసాన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో బూ యంగ్ గ్రూప్ పాదరక్షలు, విడిభాగాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. బూ యంగ్ గ్రూప్ ఆంధ్రప్రదేశ్‌కి వస్తే సింగిల్ విండో విధానంలో అనుమతులతోపాటు రాష్ట్రంలో ప్రధాన పారిశ్రామిక జోన్లలో కంపెనీ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కనెక్టివిటీ సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అమలు చేస్తున్నామని అన్నారు. బూ యంగ్ గ్రూప్ సిఇఒ ర్యాన్ కాంగ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో బూ యంగ్ పాదరక్షల తయారీ, విడిభాగాల యూనిట్ ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేస్తూ, రెడీ బిల్ట్ షెడ్ల కోసం అన్వేషిస్తున్నట్లు చెప్పారు. స్కైకార్ప్ గ్రూప్ అంతర్భాగంగా ఉన్న తమ సంస్థ అంతర్జాతీయ నెట్‌వర్క్‌తోపాటు 4,300 గ్లోబల్ కస్టమర్లు, 1.10లక్షలకుపైగా అంతర్జాతీయ షిప్‌మెంట్లు కలిగి ఉన్నట్లు తెలిపారు. తమకున్న గ్లోబల్ నెట్‌వర్క్ భారతీయ తయారీరంగాన్ని ప్రపంచ పంపిణీ వ్యవస్థతో అనుసంధానిస్తుందని అన్నారు.

# దేవుడిపై భక్తిని రాజకీయాలకు బలిచేయొద్దు

- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** దేవుడిపై భక్తిని రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించడం మంచి విధానం కాదని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఆలయాలపై సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేయడం, కోట్లాది మంది భక్తుల విశ్వాసాలను దెబ్బతీసే ప్రయత్నాలు చేయడం అత్యంత బాధ్యతారా హిత్యమని వ్యాఖ్యానించారు. భక్తుల మనోభావాలను దెబ్బ తీసే ఎలాంటి కుట్రలనైనా రాష్ట్ర ప్రభుత్వం సహించబోదని ఆయన స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ హిందూ ధార్మిక సంస్థలపై అనుమానాలు సృష్టించడం, భక్తుల్లో అపోహలు కల్పించడం, ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయడం అనే రాజకీయ ఉద్దేశంతో నిరాధారమైన అభియోగాలు కొన్ని మాధ్యమాల్లో వస్తున్నాయన్నారు. ఇలా వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం అత్యంత దురదృష్టకరమైన విషయం అన్నారు. దేవాలయాలు కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకలని, వాటిని రాజకీయ ప్రయోగాలకు వేదికలుగా మార్చే ప్రయత్నాలను ప్రజలు ఎన్నటికీ అంగీకరించరని మంత్రి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, ధర్మ పరిరక్షణ, భక్తులకు మెరుగైన సేవల కల్పనను అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని పనిచేస్తోందని మంత్రి తెలిపారు. దేవాలయాలపై ఆవేదన వ్యక్తం చేస్తున్న వారు, గత పాలనలో రాష్ట్రవ్యాప్తంగా చోటుచేసుకున్న దేవాలయాలపై దాడులు, విగ్రహాల విధ్వంసాలు, రథాల దహన ఘటనల సమయంలో ఎందుకు మౌనంగా ఉన్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి ప్రశ్నించారు. గత ప్రభుత్వం నిర్ణయించిన రుసుములనే కొనసాగిస్తున్నామని, అదనపు భారం మోపకుండా కోట్లాది రూపాయలతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. భక్తులను హుండీలు నింపే వారిగా కాకుండా ధర్మ సంరక్షకులుగా చూస్తున్నామని అన్నారు. ఆలయాల పనితీరును కేవలం నికర ఆదాయం ఆధారంగా అంచనా వేయడం సరైన పద్ధతి కాదన్నారు. భక్తుల సంఖ్య, హుండీ ఆదాయం, సేవల విస్తరణ, దాతల విరాళాలు, అన్నప్రసాద కార్యక్రమాలు, డిజిటల్ సేవలు, ఇతర ఆదాయ వనరులు వంటి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించినప్పుడే వాస్తవ పరిస్థితి తెలుస్తుందని అన్నారు. హుండీ లెక్కింపును పూర్తిగా సిసిటివి పర్యవేక్షణలో, అధికారులూ, బ్యాంకు ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఎక్కడైనా ఫిర్యాదు అందితే వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ సలహాదారులు సీతారామాంజనేయ ప్రసాద్, కమిషనర్ రామచంద్రమోహన్ పాల్గొన్నారు.

# కుల వృత్తిదారులకు ఆధునిక పరికరాలు

- మంత్రులు డోలా బాలవీరంజనేయ స్వామి, సవిత
- రాష్ట్ర సచివాలయంలో లిడ్ క్యాప్ అవుట్ ప్రారంభించిన మంత్రులు
- 10 శాతం డిసౌంట్లపై ఉద్యోగులకు లెదర్ ఉత్పత్తుల అమ్మకాలు
- లెదర్ ఉత్పత్తులు కొనుగోలు చేసిన మంత్రులు

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** కుల వృత్తుదారులకు ఆర్థిక భరోసా కల్పించేలా ఆధునిక పరికరాలను కూటమి ప్రభుత్వం అందజేస్తోందని మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, సవిత తెలిపారు. చర్మకారుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

వెలగపూడి సచివాలయంలోని నాలుగో బ్లాక్‌లో లిడ్ క్యాప్ లెదర్ షోరూమ్‌ను మంత్రులు డిఎస్ బివి స్వామి, సవిత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా మంత్రులు విలేకరులతో మాట్లాడారు.

లెడ్ క్యాప్ ద్వారా చర్మకారుల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి బాలవీరాంజ నేయస్వామి తెలిపారు. చర్మకారులకు ఉపాధి కల్పనకు మార్కాపురం జిల్లా యడవల్లి, కృష్ణా జిల్లా జి. కొండూరులో లెదర్ మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక లిడ్ క్యాప్‌కి పూర్వ వైభవం తీసుకొస్తున్నామన్నారు.

మంత్రి సవిత మాట్లాడుతూ, కుల వృత్తిదారులకు ఏడాది పాటు ఉపాధి కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. శాశ్వత ఉపాధితో పాటు ఆర్థిక భరోసా కలిగేలా కుల వృత్తిదారులకు ఆధునిక పరికరాలు అందజేస్తున్నామన్నారు.

సచివాలయంలో లెడ్ క్యాప్ అవుట్ లెట్ ఏర్పాటుతో నాణ్యమైన లెదర్ ఉత్పత్తులు సచివాలయ ఉద్యోగులకు, సందర్శకులకు లభించే అవకాశం కలిగిందన్నారు. పది శాతం డిస్కౌంట్లపై సచివాలయ సిబ్బంది లెదర్ ఉత్పత్తులు విక్రయిస్తారన్నారు.

లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యాల వరప్రసాద్ రావు మాట్లాడుతూ, చర్మకారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటు న్నామన్నారు. వైసీపీ కబ్జా కోరుల నుంచి లిడ్ క్యాప్ సంస్థ భూముల్ని కాపాడామన్నారు. సచివాలయంలో లిడ్ క్యాప్ అవుట్ లెట్ ప్రారంభం సందర్భంగా మంత్రులు డోలా బాలవీరాంజనేయ స్వామి, సవిత లెదర్ ఉత్పత్తులు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో లిడ్ క్యాప్ ఎండీ ప్రసన్న వెంకటేశ్, కార్యదర్శి ఎంఎం నాయక్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



చర్మ ఉత్పత్తులను పరిశీలిస్తున్న మంత్రులు డోలా బాలవీరంజనేయ స్వామి, సవిత

# మావిగన్ అంటేనే ఏ బస్సెక్కాలంటూ ప్రజలు నవ్వుకుంటున్నారు

- మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ



**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** మావిగన్ అంటే ఏ బస్సెక్కాలంటూ ప్రజలు నవ్వుకుంటున్నారని మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ వ్యాఖ్యానించారు. ప్రజలకు పరిపాలన సులభతరం చేసేందుకు అన్ని వ్యవస్థలు ఒక చోటకు తీసుకొస్తే, అవగాహన లేకుండా మావిగన్ అంటూ మాట్లాడుతున్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా, అనుకున్న సమయానికి అమరావతి తొలిదశ పనులు పూర్తవుతాయి. అమరావతి నిర్మాణాలపై గొడ్డలి పార్టీ పోలికలు పొంతనలేనివి అని కొట్టిపారేశారు. అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలు, రోడ్లు, లేఔట్ పనుల పురోగతిపై చర్చించారు. ప్రాజెక్టుల వారీగా పనులు ఎంత మేరకు పూర్తయ్యాయి అనే దానిపై కాంట్రాక్ట్ సంస్థలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో పనులకు ఆటంకం లేకుండా తీసుకున్న చర్యలను ఇంజినీర్లు మంత్రికి వివరించారు. నిర్దేశిత లక్ష్యం మేరకు పనులు పూర్తి చేసేలా తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి నారాయణ దిశానిర్దేశం చేశారు. దోమలు లేని నగరంగా అమరావతిని అభివృద్ధి చేసేందుకు భూగర్భ వ్యవస్థకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. అమరావతిలో ఎమ్మెల్యే క్వార్టర్స్ పూర్తయ్యాయన్న మంత్రి, ఈ నెలాఖరుకు ఎమ్మెల్సీ, ఏఐఎస్ టవర్లు పూర్తవుతాయని వెల్లడించారు. పూర్తయినవి జిఏడికి అప్పగిస్తున్నాం, వారి నిబంధనలకు తగ్గట్టుగా కేటాయింపులు జరుగుతాయన్నారు. ఐకానిక్ భవనాలతో సాధారణ భవన నిర్మాణాల ఖర్చు పోల్చుతూ ప్రజల్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని నారాయణ మండిపడ్డారు. మావిగన్ వర్సెస్ అమరావతితో ఎన్నికలకు వెళ్తానంటున్న జగన్ మాటలకు వైఎస్సార్సీపీ నేతలే ఛీ కొడుతున్నారన్నారు. జగన్ మావిగన్ రాజకీయ ఎత్తుగడను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం నిర్మాణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలు, రోడ్లు, ఎల్పీఎస్ లే అవుట్ పనుల పురోగతిపై చర్చించారు.


# కొడుకు ఆకస్మిక మృతితో ఆగిన తల్లి గుండె

**కొయ్యూరు, జులై 8 ప్రభాతవార్త:** కొడుకు ఆకస్మిక మరణ వార్త విన్న మాతృమూర్తి కూడా మృతి చెందిన సంఘటన అల్లూరు జిల్లా కొయ్యూరు మండలంలో చోటుచేసుకుంది. నడింపాలెం పంచాయితీ శివారు గ్రామమైన గాంకొండకు చెందిన పోత్తూరు సత్యనారాయణ(46) బంధువులు శుభకార్యానికి జీకే వీధి మండలం గండేపల్లి వెళ్లి వారం రోజులు పాటు అక్కడే ఉండడంతో మలేరియా టైఫాయిడ్ జ్వరంతో రావడంతో మంగళవారం పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పొంది ఇంటికి తిరిగి వచ్చారు. అదే సమయంలో తల్లి పోత్తూరు రాజులమ్మ(70) గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉంది. దీంతో ఆమెను చూస్తూ ఒక్కసారిగా అపస్మారక స్థితికి చేరుకొని మంగళవారం రాత్రి 11 గంటలు సమయంలో సత్యనారాయణ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

కొడుకు మరణవార్త విన్న తల్లి కుప్పకూలి వెంటనే రాజులమ్మ కూడా ఒక్కసారిగా గుండె ఆగిపోయి మరణించినట్లు కుటుంబీకులు తెలిపారు. పోత్తూరు సత్యనారాయణకు పెళ్లి కాకపోవడంతో తనకంటే తన కొడుకు ముందు చనిపోతే ఎవరు చూసేవారు ఉండరని తాను వెంటనే చనిపోతానని ఎప్పుడు చెబుతూ ఉండేదని, అదేవిధంగా కొడుకు మరణ వార్త విన్న తల్లి మృతి చెందడంతో గ్రామస్తులంతా షాకుకు గురయ్యారు. దీంతో ఒకే కుటుంబానికి చెందిన తల్లి కొడుకు మృత్యువాత పడడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకుంది.

# మావిగన్‌పై వైసిపిలో ఎలాంటి భేదాభిప్రాయాల్లేవు

- మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**తిరుపతి రూరల్, జులై 8 ప్రభాతవార్త:** రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్రవేసిన మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని బుధవారం వైఎస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమపాలన అందించిన నేత వైయస్సార్ అని అన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్ వంటి పథకాలతో కోట్లాది కుటుంబాలకు ఊరటనిచ్చారు. జలయజ్ఞం ద్వారా నిర్మించిన ప్రాజెక్టులు ఇప్పటికీ రాష్ట్రాలకు జీవనాడులు అని పేర్కొన్నారు. వైయస్సార్ మరణించి ఎన్నేళ్ళు గడిచినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. మావిగన్ అంశంపై వస్తున్న ప్రచారాన్ని పెద్దిరెడ్డి ఖండించారు. 'వైసిపి సీనియర్లలో అసంతృప్తి అన్నది పూర్తిగా అవాస్తవం' నాయకులు, ప్రజలు అందరూ మావిగన్‌కు అండగా ఉన్నారన్నారు. కృష్ణ, గుంటూరు జిల్లాల అభివృద్ధికి ఇది దోహదపడుతుందని పెద్దిరెడ్డి స్పష్టం చేశారు. వైసిపిపై వస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా తిప్పికొట్టారు. 'క్రిమినల్స్‌కు మద్దతు ఇస్తున్నామనడం దుష్ప్రచారం. అన్యాయం ఎక్కడ జరిగినా తాము బాధితుల పక్షాన నిలుస్తాం' అని చెప్పారు. అలాగే పవన్ కల్యాణ్‌పై పరోక్షంగా స్పందిస్తూ ప్రశ్నలు అడిగిన వారిని వైసిపితో అనుసంధానం చేయడం సరికాదన్నారు. పోలీసు స్టేషన్‌లో గాదె సాయికృష్ణ మృతి ఘటనను ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై మండిపడ్డారు. 'మనిషి చనిపోయాక కనీసం బూడద కూడా ఇవ్వలేని పరిస్థితి వచ్చింది. ఇది పాలన వైఫల్యానికి నిదర్శనం' అని విమర్శించారు.

# సీమకు కృష్ణా జలాలు వైఎస్ఆర్ చలవే

- వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి వెల్లడి

**అనంతపురం, జులై 8 ప్రభాతవార్త బ్యూరో:** మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలను అనంతపురంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు సేవా కార్యక్రమాలు చేపట్టాయి. ముందుగా నగరంలోని వైఎస్ఆర్‌సిపి జిల్లా కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్ఆర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వైసిపి ఇంటెలెక్చువల్ విభాగం నాయకుడు కట్టుబడి తానీషా రూపొందించిన 'జననేత్ల పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజనాస్పత్రి వద్ద అన్నదానం చేశారు. వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలోని గైనిక్ వార్డులో గర్భిణులు, బాలింతలకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతపురం రూరల్ మండలం తపోవనం సర్కిల్‌లో యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అదేవిధంగా వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి ఆధ్వర్యంలో రంగస్వామినగర్‌లో ఉన్న స్పందన ఫౌండేషన్‌లో బుద్ధిమాంద్య పిల్లలకు అన్నదానం నిర్వహించారు.

# విబి జి రామ్‌జి అమలుపై కేంద్ర బృందం సమీక్ష



**ఒంగోలు (కలెక్టరేట్), జులై 8 ప్రభాతవార్త:** జిల్లాలో కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నతస్థాయి బృందం బుధవారం పర్యటించి 'విబి జి రామ్‌జి పథకం అమలు తీరును సమీక్షించింది. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధ్యక్షతన కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో కేంద్ర బృందం డైరెక్టర్ రాజేశ్వరి ఎస్.ఎమ్., డిప్యూటీ డైరెక్టర్ ఇషా, సెక్షన్ ఆఫీసర్ ఆశా వహానే పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. జోసెఫ్ కుమార్ జిల్లాలో పథకాల అమలు, శాఖల సమన్వయం, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, సమాచార అనుసంధానంపై ప్రదర్శన ద్వారా సమగ్ర నివేదికను సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'జలధార–జలాహారత్ని కార్యక్రమంలో జిల్లాలో 2,443 పనులకు గాను ఇప్పటికే 2,418 పనులు పూర్తయ్యాయని వివరించారు. ఈ పనుల ద్వారా భూగర్భ జలాల నిల్వ సామర్థం గణనీయంగా పెరిగి అదనంగా 26.4 టిఎంసిల నీటి లభ్యత ఏర్పడిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరో 22.6 టిఎంసిల నీటి నిల్వ సామర్థం పెరగనున్నట్లు తెలిపారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ పూర్తి సామర్థ్యానికి 5.5 రెట్లు సమానమైన అదనపు నీటి లభ్యత ఈ కార్యక్రమం ద్వారా సాధ్యమవుతుందని వివరించారు. ఉపాధి హామీ పథకం కింద 2026–27 ఆర్థిక సంవత్సరంలో 519 గ్రామ పంచాయతీల పరిధిలో 4.05 లక్షల మంది క్రియాశీల కూలీలకు లక్ష్యానికి మించి 55.76 లక్షల పనిదినాలు కల్పించి రూ.205.20 కోట్ల వేతనాలు చెల్లించినట్లు తెలిపారు. కూలీలకు సగటున రోజుకు రూ.241.10 వేతనం అందించడంతో పాటు నిధుల బదిలీ ప్రక్రియను మూడు రోజుల్లోనే వంద శాతం పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో 88.18 శాతం మంది కూలీలకు ఇకెవైసి పూర్తి చేసి ముఖ గుర్తింపు ఆధారిత హాజరు విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు కేంద్ర బృందానికి వివరించారు. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ పారదర్శకతను పెంచుతున్నట్లు అధికారులు తెలిపారు. ఉపాధి హామీ, జల సంరక్షణ కార్యక్రమాల అమలులో ప్రకాశం జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉందని సమావేశంలో వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు రైతులకు శాశ్వత ప్రయోజనం చేకూరే పనులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. అనంతరం కేంద్ర బృందం మాట్లాడుతూ కొత్తగా అమల్లోకి వచ్చిన విబి జి రామ్‌జి పథకం కింద కూలీలకు 125 రోజుల ఉపాధి కల్పించనున్నట్లు పేర్కొంది. పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్యశాఖ, పట్టుపరిశ్రమ, సాంఘిక సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను పూర్తిచేయాలని సూచించింది. కమ్యూనిటీ ఇంకుడు గుంతల నిర్మాణం, పాఠశాలలు, వసతిగృహాల్లో దట్టమైన మొక్కల పెంపకం, పొలాలకు వెళ్లే రహదారులు, ఉద్యానవనాల అభివృద్ధి, నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన అభివృద్ధి, ఉపాధి విస్తరణ, సహజ వనరుల పరిరక్షణకు అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని కేంద్ర బృందం సూచించింది. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సహాయ ప్రాజెక్టు డైరెక్టర్లు, అదనపు కార్యక్రమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ
పత్రికా ప్రకటన
Eoffice No.11021/98/2026/L8 (c-3323201), Dt:07-07-2026
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది భూమి యజమానులు - 1) శ్రీ వెలమల కృష్ణమూర్తి మరియు ఇతరు, Rep. by AGPA Holder of M/s BBG Projects LLP rep. by its Designated Partner శ్రీ పెనుమల్లు వెంకట భాస్కర రామకృష్ణ రెడ్డి వారు, విజయనగరం జిల్లా, భోగాపురం మండలం మరియు గ్రామం నందలి సర్వే సంఖ్యలు 369/1 & 370 Part లో ఎకరములు 6.9789 సెంట్లు గల లేఅవుట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆన్‌లైన్ నెం.1167/0079/LP/VMRDA/2026 నందు పరిశీలన నిమిత్తమైయున్నది. కావున పైన తెలిపిన లేఅవుట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగి యున్న యెడల ఈ ప్రకటన జారీ చేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.యం.ఆర్.డి.ఎ. కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియచేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి, సదరు దరఖాస్తు పై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.
సం/- మెట్రోపాలిటిన్ కమీషనర్, VMRDA

కొంకణ్ రైల్వే కార్పొరేషన్ లిమిటెడ్
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
బహిరంగ-ఇ-టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన
కొంకణ్ రైల్వే కార్పొరేషన్ లిమిటెడ్ ఈ క్రింది పని కోసం www.ireps.gov.in వెబ్‌సైట్ ద్వారా ఎలక్ట్రానికల్లీ పద్ధతిలో బహిరంగ టెండర్‌ను ఆహ్వానిస్తోంది: KRCL టెండర్ నిబంధనల ప్రకారం, వేల్లపూడి వర్క్‌షాప్‌లో 05 సంవత్సరాల కాలానికి వ్యాగన్ల మరమ్మతు పనులను (POH, POH కమ్ కరోజన్ & NPOH) నిర్వహించడానికి కాంట్రాక్టర్‌ను నియమించడం. ఇ-టెండర్ నోటీసు నం: CO/M/VDPD/2026/E72426, తేదీ 08.07.2026. అంచనా వ్యయం: రూ.102,91,58,110.48/- GST మినహాయించి. బిడ్ సెక్యూరిటీ: రూ. 2,05,83,200/- (రెండు కోట్ల ఐదు లక్షల ఎనభై మూడు వేల రెండు వందల రూపాయలు మాత్రమే). వెబ్‌సైట్‌లో టెండర్ సమర్పించడానికి చివరి తేదీ & సమయం: 29.07.2026న 15:00 గంటల వరకు. టెండర్ తెరిచే తేదీ & సమయం: 29.07.2026న 15:30 గంటలకు. ఇతర వివరాలను www.ireps.gov.in వెబ్‌సైట్ వీక్షించవచ్చును.

9-7Pg6exHMNWJQE.qxd:9-7Pg6exHMNWJQE.qxd 1/1/02 7:08 AM Page 1






## రుషికొండ భవనాల వినియోగంపై హైకోర్టులో విచారణ

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** రుషికొండ భవనాల వినియోగంపై హైకోర్టులో దాఖలైన పిల్‌పై విచారణ జరిగింది. న్యాయస్థానంలో ఫిర్యాది, ప్రభుత్వం తరపున న్యాయవాదుల వాదోప.వాదనలు జరిగాయి. విశాఖకు చెందిన మాజీ కార్పొరేటర్ మూర్తియాదవ్ ఈ పిల్ దాఖలు చేశారు. భవనాలను పర్యాటక వినియోగానికి ప్రతిపాదనలు ఆహ్వానించామని ప్రభుత్వం తరఫు న్యాయవాది ధర్మాసనానికి తెలిపింది. ప్రతిపాదనలు వచ్చాక మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. భవనాలను ఏ సంస్థకు కేటాయించ లేదని హైకోర్టుకు నివేదించారు. ప్రస్తుతానికి అలాంటి ప్రతిపాదన కూడా లేదని వివరించారు. పిటిషనర్ అనుబంధ పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు హైకోర్టు ఆదేశించింది. వివరాలను నమోదు చేసిన ధర్మాసనం, విచారణ వాయిదా వేసింది.

## రావణ్‌కు మద్దతివ్వడమంటే దేశ ద్రోహామే: విజయసాయిరెడ్డి

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** జోసెఫ్ రావణ్‌కు మద్దతును ఇవ్వడమంటే దేశ ద్రోహం కింద పరిగణించవాల్సిందేనని మాజీ ఎంపి విజయసాయిరెడ్డి అన్నారు. జోసెఫ్ రావణ్ వ్యవహారంపై మాజీ ఎంపి విజయసాయి రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జోసెఫ్ రావణ్, సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌కు మద్దతు ఎవరిస్తున్నారు? అని ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. వారిద్దరు ఏ సంస్కృతికి వారసులు? అని నిలదీశారు. వారి తండ్రులు, తాతలు ఎవరు? మూలాలు ఎక్క? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తప్పుగా మాట్లాడినవారికి చట్టం, సమాజం బుద్ధి చెప్పాలని విజయసాయి రెడ్డి హెచ్చరించారు. అలాంటి వారికి యావజ్జీవం లేదా ఉరిశిక్ష వేసినా తప్పులేదని విజయసాయి రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. అభ్యంతర వ్యాఖ్యలతో దాడి చేయడం ఫ్యాషన్ అయిపోయిందని విమర్శించారు. మతం మారిన కొన్ని కులాల్లోని కుటుంబాలు హిందుత్వంపై విషం చిమ్ముతున్నాయని ధ్వజమెత్తారు. జోసెఫ్ రావణ్, సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌ను వైసిపి సమర్థించడమంటే దేశంపై చేస్తున్న దాడిగానే పరిగణించాలని అన్నారు. దేశద్రోహ కుట్రలపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని విజయసాయి రెడ్డి సూచించారు.

# విద్రోహ శక్తుల కుట్రలను తిప్పికొట్టాలి

- హిందూ దేవతలను దూషిస్తే అరెస్టు చేయరా?: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిజెపిని మరింత విస్తృత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో కార్యాచరణ రూపొందిస్తున్నామని, అధికార ప్రతినిధులు పదునైన పదజాలంతో పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. బిజెపి అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టుల కోసం నిర్వహించిన రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ, రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి కిలారు దిలీప్, రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాశ్, తెలుగు-సంస్కృత భాషా కార్పొరేషన్ ఛైర్మన్ ఆర్.డి. విల్సన్ హాజరయ్యారు. వర్క్‌షాప్‌కు వల్లూరు జయప్రకాశ్ అధ్యక్షత వహించారు. మాధవ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్రోహ శక్తులు వివిధ రూపాల్లో పనిచేస్తున్నాయని, దళితవాదం పేరుతో కొత్త ముసుగులు ధరించి హిందూ దేవతలను కించపరిచే వ్యాఖ్యలు చేస్తూ సమాజంలో వైషమ్యాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. మతాల పేరుతో చిచ్చు పెట్టడం, బలవంతపు మత మార్పిడులకు ప్రోత్సాహం ఇవ్వడం వంటి చర్యలను సమాజం ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో అన్ని మతాలను గౌరవించి, రక్షణ కల్పించిన దేశం భారతదేశమేనని, అయినప్పటికీ దేశంపై కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. విమర్శలు చేయడం వేరు, వాక్ స్వాతంత్రం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టడం వేరని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికలను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ధర్మాన్ని కాపాడుకుంటూనే పరమతాలను గౌరవించాలని,



కుట్రపూరితంగా మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. చైనాలో భావ ప్రకటనా స్వేచ్ఛ లేదని పేర్కొంటూ కమ్యూనిస్టు విధానాలను విమర్శించారు. అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను ప్రజలంతా కలిసి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో సానుకూల వాతావరణాన్ని దెబ్బతీసేందుకు ప్రతిపక్షా లు కుల, మత విద్వేషాలను ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. చట్ట పరిధిలో విద్వే షాలు రెచ్చగొట్టేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పక్క రాష్ట్రాల నుంచి వీడియో సందేశాల ద్వారా కూడా విద్వేష ప్రచారం జరుగుతోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కూటమి పార్టీలు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నాయని, త్వరలో మూడు పార్టీల సమన్వయ సమావేశం నిర్వ హించి అభ్యర్థుల ఎంపికపై నిర్ణయాలు తీసుకుంటా మని వెల్లడించారు. బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ అధికార ప్రతినిధులు ప్రజా సమస్యలపై వాస్తవా ధారితంగా స్పందించాలని, పార్టీ సిద్ధాంతాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

**హిందూ దేవతలను దూషిస్తే అరెస్టు చేయరా?:** ఉద్దేశ పూర్వకంగా హిందువుల మనోభావాలను దెబ్బతీయాలనే ఆలోచన వ్యవహరించే వారు రాజ్యాంగ పరంగా నేరస్తులుగా పరిగణించవలసిన అవసరం ఉందని మాధవ్ వ్యాఖ్యానించారు. ఇతర మతాల వారిని కించపర్చడాన్ని ఎందుకు తప్పుపట్టకూడదన్నారు. వాక్ స్వేచ్ఛ రాజ్యాంగ పరిధిని దాటితే వారిపై నేరం ఆపాదించాల్సిందేన్నారు. హిందూ దేవతలను దూషిస్తే అరెస్టు చేయరా? దూషిస్తారు. అరెస్ట్ చేస్తే హక్కుల ఉల్లంఘన అంటున్నారు. సినీ తారలు, యూట్యూబర్లు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే దేశద్రోహం కేసులు ఎందుకు పెట్టకూడదు. ఉపా చట్టం కింద కేసులు ఎందుకు పెట్టకూడదో చెప్పాలి. జోసెఫ్ తన పేరును రావణ్ అని మార్చుకున్నారు. హిందువులపై జోసెఫ్ విషం కక్కుతున్నారు. సంఘ విద్రోహశక్తులను రాష్ట్రంలో తిరగనివ్వకూడదన్నారు. సనాతన ధర్మాన్ని బిజెపి గౌరవిస్తుందన్నారు. ఇతర మతాలను రెచ్చగొట్టే ప్రసంగాలు ఆక్షేపణీయ మన్నారు. వ్యక్తులను ఉద్దేశించి, మతాలను అగౌరవ పరుస్తారా అని మాధవ్ ప్రశ్నించారు.

## హిందుత్వ మూలాలను దెబ్బతీసేలా జగన్ వ్యాఖ్యలు: మంత్రి సత్యకుమార్



**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మంచి సుస్థిర పాలన, ప్రజా సానుకూల వాతావరణం ఉన్నప్పుడు లబ్ధి పొందాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. ఇందుకోసం ప్రత్యర్థి పార్టీలు కుల, మత విద్వేషాలు పెంచేలా చేస్తున్నారని మండిపడ్డారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ చట్టపరిధిలో మత విద్వేషాలు రేకెత్తిస్తున్న వారిపై చర్యలు తప్పవన్నారు. పక్క రాష్ట్రాల నుంచి వీడియో మెసేజ్‌లు పంపుతూ విద్వేషాలు రేకిస్తున్నారని ఆరోపించారు. హిందుత్వ మూలాలు దెబ్బతీసేలా కుట్రపూరితంగా జగన్ మాట్లాడారంటూ విరుచుకుపడ్డారు. విద్వేషాలకు ఊతమిచ్చేలా నటుడు ప్రకాశ్‌రాజ్ వ్యాఖ్యలున్నాయన్నారు. జగన్ హయాంలో మూడు ప్రాంతాలనూ అభివృద్ధి చేయలేదని మంత్రి విమర్శించారు. మావిగన్ అనే అసంబద్ధమైన వాదన తీసుకొచ్చారన్నారు. పొంతన లేకుండా మాట్లాడుతున్న మాటలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. స్థానిక ఎన్నికల కోసం ప్రత్యేక ఆలోచనలు జరుగుతున్నాయని, స్థానిక ఎన్నికల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధిపై ముందుకెళతామని చెప్పారు. త్వరలోనే స్థానిక ఎన్నికల్లో ఎవరు? ఎక్కడ? పోటీ చేయాలనే దానిపై పార్టీ అధినాయకత్వాలు నిర్ణయిస్తాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## 14న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం పురస్కరించుకుని 14వ తేదీ మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించ నున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధ పరిమళ ద్రవ్యంతో శుద్ధి చేస్తారు. ఉదయం 6గంటల నుండి 11గంటల వరకు సాగిన ఈ మహాయజ్ఞంలో అర్చకులు, ఉద్యోగులు పాల్గొని ఆలయం లోపల బంగారువాకిలి నుండి ఉప ఆలయాలు, మహద్వారం వరకు నీటితో శుభ్రంగా కడిగారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేస్తారు. మధ్యాహ్నం 12గంటలకు సర్వదర్శనం భక్తులను దర్శనానికి అనుమతించనున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో జరగాల్సిన అష్టదళపాద పద్మారాధన సేవ, విఐపి బ్రేక్ రద్దయ్యింది.

## 14, 17 తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆణిమాసంలో కలియుగ వైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఎంతో విశిష్టత ఉన్న ఆణివార ఆస్థానం నిర్వహించడం ఆనవాయితీ. ఈ పర్వదినం ముందు మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడతారు. ఈనెల 14వ తేదీ మంగళవారం వెంకన్న ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 17వ తేదీ శుక్రవారం ఆణివార ఆస్థానం జరగనుంది. ఈ రెండు ప్రత్యేక రోజుల్లో ఆలయంలో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. దీనికి ముందు సోమవారం 13వ తేదీ విఐపి బ్రేక్ దర్శనాల సిఫార్సు లేఖలు తీసుకురావద్దని టిటిడి విజ్ఞప్తి చేసింది. అలాగే 16వ తేదీ గురువారం కూడా 17వ తేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని టిటిడి వెల్లడించింది. భక్తులు ఈ విషయాలను గమనించి టిటిడికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది.

## టెట్ నిబంధనలతో టీచర్లు ఇబ్బందులు ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయం

- వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ మండిపాటు



**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో ప్రభుత్వం ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని వైసిపి నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు. టెట్ నిబంధనలతో టీచర్లు చాలా ఇబ్బందులు పడుతున్నా మీరు పట్టించుకోకపోవడం అన్యాయమంటూ సిఎం చంద్రబాబును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదిగా జగన్ టెట్ నిర్వహణపై ప్రభుత్వ విధానాన్ని తప్పుపట్టారు. 2011 ముందు నుంచి టీచర్లుగా ఇప్పటికీ పనిచేస్తున్న వారు కూడా టెట్ పరీక్ష తప్పనిసరిగా పాస్ కావాలన్న నిబంధన పెట్టడంతో దాదాపు లక్షమందికి పైగా టీచర్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు. 20 నుంచి 25 ఏళ్లకు పైబడి సబ్జెక్టు టీచర్లుగా కొనసాగుతున్న వీళ్ళ, ఇప్పుడు అన్ని సబ్జెక్టుల సిలబస్‌తో ఉన్న టెట్ పరీక్ష పాస్‌కావాలని, అందులో కూడా గరిష్టంగా 60శాతం మార్కులు రావాలని చెప్పడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు. పైగా వీళ్లంతా అప్పట్లో డిఎస్సీ ఎలిజిబిలిటీ టెస్టులో ఉత్తీర్ణులు కాబట్టేకదా ఉద్యోగాలు వచ్చాయి? వారికి ఉద్యోగాలు ఇచ్చేటప్పుడు అప్పట్లో 'టెట్' అనే పరీక్షే లేనప్పుడు, ఇప్పుడు వీళ్ల కూడా టెట్ పరీక్షలో పాస్ కావాలని రూల్ పెట్టడం ఎంతవరకు కరెక్టు? టీచర్లందరికీ టెట్‌ను తప్పనిసరి చేస్తూ జాతీయ విద్యాహక్కు చట్టం ప్రకారం 2011 నుంచి టెట్‌ను తప్పనిసరి చేస్తే, ఈ చట్టం రాకముందు నుంచే టీచర్ ఉద్యోగాలు చేస్తున్న వారికి 'టెట్' పరీక్షను ఎందుకు తప్పనిసరి చేస్తున్నారంటూ వాళ్ల చేస్తున్న వాదనలో న్యాయం ఉంది కదా? అప్పట్లో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పాస్ అయిన తర్వాతే వారికి ఉద్యోగం ఇవ్వడం జరిగింది కదా? టెట్ పరీక్ష నిబంధన కారణంగా ప్రమోషన్ల సమస్యే కాకుండా, చివరకు ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్నారని, మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని టీచర్లంతా వాపోతున్నారు. కాని, చంద్రబాబు ఈ టీచర్ల ఇబ్బందుల గురించి పట్టించుకోవడంలేదు. చట్టాన్ని సవరించాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపాలన్న ధ్యాస కూడా ఆయనకు లేకుండా పోయింది. టెట్ రాకముందు అంటే 2011కు ముందు సర్వీసులో ఉన్న టీచర్లందరికీ, టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి, ఉపశమనం తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# తిరుమల సమాచారం

## నిండిన కంపార్టుమెంట్లు.. కొండంతా జనం



**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** వేసవి సెలవులు ముగిసి నెలరోజులు కావస్తున్నా వారాంతం సెలవులకు మూడు రోజుల ముందే తమ మొక్కులు తీర్చుకునేందుకు పిల్లలతో కలిసి పెద్ద ఎత్తున తిరుమలకు భక్తులు చేరుకుంటున్నారు. సాధారణ రోజుల్లోనూ తిరుమలకొండ భక్తులతో కిటకిటలాడుతోంది. బుధవారం ఉదయానికి తిరుమలలో భక్తుల రద్దీ మునుపెన్నడూ లేని విధంగా కొనసాగుతోంది. శ్రీవారి దర్శనార్థం దేశం నలుమూలల నుంచి తరలి వచ్చిన భక్తులతో ఏడుకొండలు జన సందోహంగా మారాయి. స్వామి వారి దర్శనం కోసం భక్తులు క్యూ కాంప్లెక్స్ వెలుపల కిలోమీటర్ల మేర క్యూలైన్లలో వేచి ఉన్నారు. ఎలాంటి దర్శనం టోకెన్లు లేని సాధారణ భక్తులకు శ్రీవారి సర్వదర్శనం (శీఘ్రదర్శనం కానిది) లభించడానికి సుమారు 24 గంటల సమయం పడుతోంది. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా టిటిడి అధికారులు సేవలందిస్తున్నారు. నిరంతరాయంగా మంచినీరు, పాలు, మజ్జిగ, అన్నప్రసాదాల పంపిణీ చేస్తున్నారు. మంగళవారం రాత్రి వరకు స్వామివారిని 80,706మంది భక్తులు దర్శించుకోగా, హుండీ కానుకల ద్వారా రూ.4.63 కోట్ల ఆదాయం లభించింది. భక్తుల రద్దీ రానున్న శుక్ర, శని, ఆదివారాల్లో మరింత పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు మరిన్ని ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

# సెప్టెంబర్ వరకు విఐపి బ్రేక్ దర్శనాలపై ఆంక్షలు

- ఉత్సవాలు, పర్వదినాల కారణంగా టిటిడి కీలక నిర్ణయం




**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని మరింత దగ్గరగా దర్శించుకునేందుకు కల్పించే వెసలుబాటులో విఐపిల సిఫార్సు లేఖల ద్వారా బ్రేక్ దర్శనాలు అవకాశం ఉంది. ఈ దర్శనాలను జులై నుండి సెప్టెంబర్ వరకు కొన్ని రోజులు రద్దు చేసినట్లు టిటిడి వెల్లడించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఎక్కువ రోజులు సిఫార్సు లేఖలు స్వీకరించబోమని స్పష్టం చేసిన తిరుమల దేవస్థానం, అందుకు అనుగుణంగా భక్తులు ఆయా తేదీలు చూసుకుని ప్రయాణం ప్లాన్ చేసుకోవాలని సూచించింది. తిరుమల శ్రీవారి దర్శనానికి రాబోయే మూడు నెలల్లో ప్రయాణ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్న భక్తులకు టిటిడి ఒక ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. జులై, ఆగస్ట్, సెప్టెంబర్ నెలల్లో పలు పర్వదినాలు, ప్రత్యేక ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఆయా తేదీలలో విఐపి బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. సామాన్య భక్తులకు పెద్దపీట వేసే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు టిటిడి పేర్కొంది. ముఖ్యంగా సిఫార్సు లేఖలపై ఆధారపడి దర్శనానికి వచ్చే భక్తులు, ఈ మార్పులను గమనించి తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని సూచించింది. జులై నెలలో నాలుగు రోజుల పాటు 14వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సందర్భంగా, 17న శుక్రవారం ఆణివార ఆస్థానం పర్వదినం కారణంగా, జులై 19 ఆదివారం ఆండవన్ ఆశ్రమ స్వామీజీకి పెద్ద మర్యాద కార్యక్రమం నేపథ్యంలో. జులై 29 బుధవారం జీయర్ స్వాముల చాతుర్మాస సంకల్పం సందర్భంగా విఐపి బ్రేక్ దర్శనాలను రద్దు చేశారు. ఇక ఆగస్ట్ నెలలో శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ కారణంగా రెండు రోజుల పాటు విఐపి దర్శనాలను నిలిపివేస్తున్నట్లు టిటిడి తెలిపింది. ఆగస్ట్ 22 శనివారం పవిత్రోత్సవాలకు అంకురార్పణ సందర్భంగా. ఆగస్ట్ 24 సోమవారం పవిత్రాల సమర్పణ కార్యక్రమం ఉన్నందున విఐపి బ్రేక్ దర్శనం ఉండదు. సెప్టెంబర్ నెలలో ఏటా అంగరంగ వైభవంగా శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. దీంతో ఈ నెలలో ఎక్కువ రోజుల పాటు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు కానున్నాయి. సెప్టెంబర్ 15 మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 16నుండి 23వరకు బ్రహ్మోత్సవాలు జరిగే 9 రోజుల సెప్టెంబర్ పాటు బ్రేక్ దర్శనాలను పూర్తిగా రద్దు చేశారు. సిఫార్సు లేఖలపై బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన తేదీలకు ముందు రోజులలో, ఎలాంటి సిఫార్సు లేఖలను స్వీకరించబోమని టిటిడి స్పష్టం చేసింది. ప్రోటోకాల్ పరిధిలోకి వచ్చే అత్యంత ప్రముఖులకు మాత్రమే ఈ నిబంధన నుంచి మినహాయింపు ఉంటుందని పేర్కొంది. పర్వదినాల సమయంలో తిరుమలకు భక్తుల రద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉన్నందున, సామాన్య భక్తుల దర్శనానికి ప్రాధాన్యత ఇచ్చేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు వివరించారు.




**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేస్తున్న భక్తులకు మెరుగైన సేవలందించేందుకు తన వంతు కృషి చేస్తానని టిటిడి ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యుడు, దేవాదాయ శాఖ కార్యదర్శి కె.కన్నబాబు తెలిపారు. భక్తులకు అంకిత భావంతో సేవలందించేందుకు తగని శక్తిని ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యునిగా నియమితులైన ఆయన బుధవారం ఉదయం తిరుమలకు వచ్చారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆలయ వర్గాలు స్వాగతం పలికాయి. ఆలయంలోపల రంగనాయకుల మండపంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కన్నబాబు దంపతులు శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్య చౌదరి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అదనపు ఇఒ అందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్ఒ మురళీకృష్ణ, డిప్యూటీ ఇఒ లుభాస్కర్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సులు తిరుగుతున్నా.. ఆగని ట్యాక్సీవాలాల దోపిడీ




## తిరుమలలో భక్తులకు కలగని ఊరట!

**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** సరాసరి 80వేల మంది వరకు తిరుమలలో ఉంటున్న భక్తుల్లో 50వేల మంది వరకు భక్తులు ఒక ప్రాంతం నుండి మరోచోటుకు వెళ్ళడానికి టిటిడి ఉచిత విద్యుత్ బస్సులు(ధర్మరథాలు) నడుపుతున్నా ప్రైవేట్ ట్యాక్సీలపై ఆధారపడవలసి వస్తోంది. రోజుకు సరాసరి 40వేలమంది వరకు యాత్రికులు తిరుమలలో సిఆర్ఒ నుండి పద్మావతి విచారణ కార్యాలయం, ఎంబిసి, గోగర్భమ్ డ్యామ్ సమీపంలోని మఠాల వద్దకు, చివరకు పాపవినాశనం, ఆకాశగంగ తీర్థాలకు చేరుకోవాలన్నా భక్తులు ప్రైవేట్ ట్యాక్సీలపై ఆధారపడుతున్నారు. ఇదే సమయంలో ట్యాక్సీవాలాలు భక్తులను అధిక ధరల పేరుతో వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తిరుమలలో ప్రస్తుతం 15 వరకు ఉచిత విద్యుత్ బస్సులు తిరుగుతున్నాయి. ఈ బస్సులు జిఎన్‌సి టోల్‌గేట్ వద్ద నుండి సన్నిధానం, పద్మావతి విచారణ కార్యాలయం, ఎస్ఎంసి, ఎటిసి, ఎంబిసి, ఎస్వీ మ్యూజియం, మేదరమిట్ట, ఉచిత అన్నదాన భవనం, రాంభగీచా విశ్రాంతి గృహాలు మీదుగా సిఆర్ఒ, ఆర్టీసి బస్టాండ్ వరకు తిరుగుతుంటాయి. ఉదయం 4గంటల నుండి అర్ధరాత్రి వరకు ఈ బస్సులు తిరుమలకొండంతా తిరుగుతున్నాయి. సరాసరి 20వేల మంది వరకు యాత్రికులను చేరవేస్తున్నట్లు టిటిడి వర్గాల సమాచారం. మిగిలిన యాత్రికుల్లో 10వేల మంది వరకు వారివారి సొంత వాహనాల్లో వచ్చి అవసరమైన చోటుకు చేరుకుంటున్నారు. మరో 30వేల మంది వరకు యాత్రికులు ట్యాక్సీలపై ఆధారపడక తప్పడం లేదు. యాత్రికులను అధిక ఛార్జీల దోపిడీకి గురిచేస్తున్న ప్రైవేట్ ట్యాక్సీల నుండి కాపాడేందుకు గతంలోనే టిటిడి అధికారులు, తిరుపతి జిల్లా పోలీసులు సంయుక్తంగా ప్రీ పెయిడ్ ట్యాక్సీ విధానం అమలుచేయాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలు కేవలం స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల సమయం లోనే గుర్తుకు వస్తాయి. ఆ తరువాత ఇవి ఎక్కడవేసిన గొంగడి అన్నట్లు మారుతుంది. దేశం నలుమూలల నుండి భక్తులు సహజంగానే తమ కష్టాలు తీరితే కోరిన కోర్కెలు తీరితే ఏడుకొండలకు వచ్చి నీ మొక్కుతీర్చుకుంటామని వేంకటేశ్వరస్వామిని వేడుకునే లక్షలాది మంది సామాన్యభక్తులు ఉన్నంతలో తిరుమల యాత్ర చేస్తుంటారు. భక్తులు తిరుమలకు చేరుకోవడానికి, తిరుమలలో పలు ప్రాంతాల సందర్శనకు ప్రైవేట్ ట్యాక్సీ డ్రైవర్ల చేతిలో దగాపడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తమ చేతిలోని డబ్బులు ట్యాక్సీలకు ఖర్చయితే తిరుగు ప్రయాణం ఎలా అనే ఆవేదన కూడా అధికశాతం మంది భక్తులు వ్యక్తం చేస్తున్నారు. పలు రకాలుగా తిరుమలకు చేరుకున్న భక్తులు బాలాజీ ప్రధాన ఆర్టీసి బస్టాండ్, ఆలయం సమీపంలోని రాంభగీచా బస్టాండ్‌ల నుంచి అద్దె గదుల కోసం సిఆర్ఒ, పద్మావతి విచారణ కార్యాలయం, ఎంబిసి విచారణ కార్యాలయాలకు చేరుకోవాలంటే ఉచిత బస్సులు నడుస్తున్నా ప్రైవేట్ ట్యాక్సీలను వినియోగిస్తుంటారు. ఇక బసచేసిన కాటేజీ ప్రాంతాల నుంచి ఇష్టదైవమ్ గోవిందుని దర్శనానికి వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్, ఏటిసి క్యూలైన్, ఏటిజిహెచ్ క్యూలైన్, వైకుంఠమ్ 2 క్యూలైన్‌ల వద్దకు చేరుకోవడానికి ట్యాక్సీలే శరణ్యం. ఈ నేపథ్యంలో తిరుమలలో ఏకంగా ఒక భక్తునికి రూ.50లు లెక్కన జీపు, కార్లు, ఇతరత్రా వాహనాల్లో రూ.200ల నుండి 500ల వరకు డిమాండ్ చేస్తున్నారనేది భక్తుల ఫిర్యాదులు. ఉచిత బస్సులు (ధర్మరథాలు) తిరుగుతున్నా భక్తులకు అనువుగా లేవనేది వినిపిస్తోంది. భక్తులకు సేవల పేరుతో, బయటి ప్రాంతాలనుంచి వస్తున్న యాత్రికులపై ఆధారపడి దాదాపుగా వెయ్యి వరకు ట్యాక్సీలు ఉన్నాయి. తిరుమలలో స్థానిక ఆలయాలు పాపవినాశనం, జాపాలి, ఆకాశగంగ, వేణుగోపాలస్వామి ఆలయం, శిలాతోరణం, శ్రీవారి పాదాలు ఇలా భక్తులు సందర్శించడానికి సుముఖత చూపుతున్నారు. ఆర్టీసి బస్సుల్లో ఈ ప్యాకేజీ రూ.120లుగా నిర్ణయించారు. ట్యాక్సీడ్రైవర్లు వాహనాలను బట్టి భక్తులకు సౌకర్యంగా ఒక్కొక్కరికి రూ.150 వసూలు చేస్తుంటారు. పదిమంది వరకు భక్తులు ఉంటే ప్యాకేజీగా 1,500 నుండి 2వేల వరకు అద్దె వసూలు చేస్తుంటారు. ఇదీ భక్తుల కు భారంగానే మారిందనే ఫిర్యాదులు టిటిడి కాల్ సెంటర్‌కు, జిల్లా పోలీసు అధికారులకు అందాయి. కొండపై ప్రీ పెయిడ్ ట్యాక్సీలు అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా కార్యాచరణ సిద్ధం చేశారు. అయితే ఆచరణలో మూడేళ్ళుగా ఎక్కడి ప్రతిపాదనలు అక్కడే నిలిచిపోయాయి.

## 21 నుండి సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని కడప జిల్లా నందలూరులో వెలసిన సౌమ్యనాథ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల గోడ పత్రికలను టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర ఆవిష్కరించారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశం మందిరంలో బుధవారం ఉదయం ఈ కార్యక్రమం జరిగింది. ఈనెల 21 నుండి 31 వరకు బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. 14న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 21వ తేదీన అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 22న ధ్వజారోహణం, 26న గరుడసేవ, 28న ఉదయం కల్యాణోత్సవం, 29న రథోత్సవం, 30న చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు, క్యూలైన్లు, ఫ్లెక్సీలు, ఆర్చీలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతిరోజు వాహన సేవల సందర్భంగా భజనలు, కోలాటాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలని ఇఒ రవిచంద్ర అధికారులను ఆదేశించారు. అదనంగా మొబైల్ మరుగుదొడ్లు, పారిశుద్ధ్య కార్మికులు, ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు, అగ్నిమాపక సిబ్బంది, వాహన పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెఇఒ డాక్టర్ ఎ.శరత్, సిఇ టి.వి. సత్యనారాయణ, డిప్యూటీ ఇఒ ప్రశాంతి, ఆలయ ఇన్‌స్పెక్టర్ దిలీప్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు. 28వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించే ఆర్జిత కల్యాణోత్సవంలో గృహస్తులు (ఇద్దరు) రూ.500లు చెల్లించి పాల్గొనవచ్చు. పాల్గొనే దంపతులకు ఒక ఉత్తరీయం, ఒక రవికెతో పాటు అన్నప్రసాదాలు బహుమానంగా అందజేస్తారు.

**ప్రతిరోజూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు:** బ్రహ్మోత్సవాల సందర్భంగా టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్, దాససాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంగీత, హరికథ, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తనున్నారు. ఈ ఆలయంలో 2 చెరువులు ఉన్నాయి ఒకటి ఆలయ ప్రాంగణం లోపల, మరొకటి ఆలయం వెలుపల. భక్తుడు అన్నమయ్య తన 16 సంకీర్తనలతో సౌమ్యనాథ స్వామిని స్తుతించాడు.





## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన
# రాజ్యసభ ఎంపీ చింతకాయల విజయ్

విశాఖపట్నం-ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 20వ తేదీ నుంచి ఢిల్లీలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో వీరి భేటీ జరిగింది. ఈ సందర్భంగా వర్షాకాల సమావేశాలు సమావేశాల్లో ప్రస్తావించాల్సిన పలు కీలక అంశాలు, రాష్ట్ర ప్రయోజనాలపై ముఖ్యమంత్రితో ఎంపీ విజయ్ ప్రత్యేకంగా చర్చించారు.

## తిప్పల దేవన్‌రెడ్డి ఆధ్వర్యంలో..
# ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు





8లో

# విశాఖకు అంతర్జాతీయ విమానాశ్రయం

# ఉన్నట్టా.. లేనట్టా..



భోగాపురం ఎయిర్‌పోర్టు

8లో

భోగాపురం ఎయిర్‌పోర్టు విజయనగరం జిల్లాకు.. ప్రస్తుత విశాఖ ఎయిర్‌పోర్టును కొనసాగించాలని పెరుగుతున్న డిమాండ్ -రాంబిల్లిలో నేవీ విమానాశ్రయాన్ని నిర్మించుకోవాలంటున్న నగరవాసులు

విశాఖపట్నం ఎయిర్‌పోర్టు



# గల్లంతైన ఆరుగురు మత్స్యకారుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం

మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా చెక్కుల పంపిణీ -మత్స్యకారులను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ



విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

సముద్రంలో చేపల వేటకు వెళ్లి గల్లంతైన ఆరుగురు మత్స్యకారుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున మొత్తం రూ.60 లక్షల పరిహారాన్ని అందజేసింది. స్థానిక హార్బర్ మెకనైజ్డ్ బోటు అసోసియేషన్ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ యాదవ్, లోకం మాధవి, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్ నాయక్ తదితరులు బాధిత కుటుంబాలకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా 8వ పేజీలో

## మంత్రి కొల్లు రవీంద్రను అడ్డుకున్న మత్స్యకారులు

ప్రభుత్వమే న్యాయం చేయకపోతే మాకు న్యాయం చేసేది ఎవరు?- హార్బర్ యూనియన్ కార్యాలయం ఎదుట అధికారులను నిలదీసిన మహిళలు, కుటుంబ సభ్యులు

8లో

# కేజీహెచ్‌లో 'సదరం' బాధితుల తిప్పలు

వైద్యాధికారుల నిర్లక్ష్యంతో నాలుగు నెలలుగా అవస్థలు నివేదికల అప్ లోడింగ్‌లో ఆలస్యం -లబ్ధిదారులకు శాపం -పెద్దసుపత్రి చుట్టూ రోజూ సదరం బాధితుల చక్కర్లు -డిజిటల్ కీ ఎక్స్‌రే అసలు కారణం -కొత్త స్లాట్లు ఓపెన్ కావడంతో సమస్య మరింత తీవ్రతరం



8లో

# సర్ ప్రక్రియపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించండి

సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లతో జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్



8లో

## వసతి గృహాల్లో మెరుగైన వసతులు కల్పించాలి 9లో

## నియోజవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి సహకరించాలని
# మంత్రికి వినతిపత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

కొండపై గ్రావెల్ తవ్వకాన్ని తక్షణం నిలుపుదల చేయాలి




ఎలమంచిలి, జూలై 8, ప్రభాతవార్త

విజయవాడలోనే రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కలిసి నియోజకవర్గానికి సంబంధించిన పలు దేవాలయాలు అభివృద్ధి అంశంపై వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ 8వ పేజీలో

# రాజకీయ కక్షసాధింపుతోనే కేసులా?

మాజీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి విమర్శలు



విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

రాష్ట్రంలో నమోదవుతున్న పలు కేసులు, దర్యాప్తులపై మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తీవ్ర సందేహాలు వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. రాపోలు, ప్రకాశ్ రాజ్‌లు ఎక్కడున్నారని, ఎవరికి మద్దతుగా ఉన్నారని, ఎవరితో సంబంధాలు ఉన్నాయనే అంశాలపై ప్రశ్నలు సంధించారు. తెలుగుదేశం పార్టీలో చేరితే ఒక రకంగా, వైఎస్సార్‌సీపీకి చెందిన వారిపై మాత్రం కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. రెండు రాష్ట్రాల్లో ఒకేసారి జరిగిన ఘటనలపై విచారణ తీరు 8వ పేజీలో

## నక్కపల్లిలో వీధిలైట్లు వెలిగించండి..
# లేకపోతే ఉద్యమిస్తాం..

మండల పరిషత్ ఉపాధ్యక్షులు నానాజీ



12లో

# మొదలైన ఖరీఫ్ సీజన్.. పొలాల్లో రైతులు



12లో

## కొడుకు ఆకస్మిక మృతితో ఆగిన తల్లి గుండె

గాంకొండలో అలముకొన్న విషాదఛాయలు 12లో

## ఏఐతో ట్రాఫిక్‌కు స్మార్ట్ పరిష్కారం..
# విశాఖలో 'ప్రాజెక్ట్ సారథి' ప్రారంభం

జీవీఎంసీ-నగర పోలీసుల సంయుక్త కార్యాచరణ.. ట్రాఫిక్ రద్దీ తగ్గింపే లక్ష్యం



8లో

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

నక్కపల్లి, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను రాష్ట్ర పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఉన్న దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, వీసంరామకృష్ణలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక సిహెచ్‌సిలో గర్భిణీ స్త్రీలు, రోగులకు పళ్ళు రొట్లు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందు, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వర రావు, పార్టీ జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు పొడగట్ల పాపారావు, కాకర వెంకట రావు, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి సూర్యకాసులు గోవిందు, మాజీ ఉప సర్పంచ్ వీసం రాజు, ఏల్లేటి సత్యనారాయణ, తల్లా భార్గవ్, గంటా తిరుపతి రావు, ఎలమంచిలి చందు, గిడుతూరి నాగబాబు, ముద్ద శ్రీను, అల్లాడ కొండబాబు, గొడుగులు బంగార్రాజు, విజయవాడ గోవిందు, దుర్గ, నవ నూకరాజు శర్మ, సాదిరెడ్డి శ్రీను, పొడగట్ల వెంకటేశ్వరరావు, తోపాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.



## జెసిబితో తుప్పల తొలగించిన హెట్టిరో యాజమాన్యం

(నక్కపల్లి రూరల్ /అడ్డు రోడ్డు, ప్రభాతవార్త)




నక్కపల్లి కేజీబీవీ పాఠశాల చుట్టూ ఉన్న ముళ్లకంచెలను జెసిబితో పూర్తిస్థాయిలో తొలగించారు. రెండు రోజుల క్రితం కేజీబీవీ పాఠశాలలోకి కొండ చిలువ జాతికి చెందిన పాము విద్యార్థుల బాత్రూంలోని కనిపించడంతో విద్యార్థినిలు, ఉపాధ్యాయులు ఆందోళన చెందిన విషయం పాఠకులకు తెలిసినదే.! ప్రిన్సిపల్ సలీమా, వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మిలు కలసి సంస్థ సేఫ్టీ విభాగం చెందిన వైస్ చైర్మన్ డాక్టర్ కుల్లయ్య రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి ఆదేశాల మేరకు కళాశాల చుట్టూ ఉన్న ముళ్లకంచెలను జెసిబి తో తొలగించారు. హెట్రో యాజమాన్యం పాఠశాల విషయంలో ముందుకు వస్తున్న తీరు పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

నక్కపల్లి /అడ్డు రోడ్డు ,ప్రభాతవార్త



దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను మండలంలోని ఉపమాక, దేవవరం గ్రామాలతో పాటు పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీరం నరసింహుమూర్తి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గొర్ల నరసింహామూర్తిలు కలసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొప్పిశెట్టి హరిబాబు, బచ్చల రాజు, ఎలమంచిలి తాతబాబు, దండు బలరామరాజు, ఎలమంచిలి సత్తిబాబు, చంటి రాజు, కొలనాటి బుజ్జి, సిద్ధ బత్తుల నూకతాత, ఎలమంచిలి చందు, సిద్ధ బత్తుల జోగారావు సోదరుడు తదితరులు ఉన్నారు.



## యూరియా సిద్ధం

(నక్కపల్లి ప్రభాతవార్త)

నక్కపల్లి పిఎసిఎస్ పరిధిలో ఖరీఫ్ సీజన్‌కు రైతుల అవసరాన్ని గుర్తించి ముందుగా యూరియా సిద్ధం చేసినట్లు పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి తెలిపారు. ఈ సందర్భంగా నక్కపల్లి పిఎసిఎస్ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి మాట్లాడుతూ గత సంవత్సరం సొసైటీ ఫెర్టిలైజర్స్ లైసెన్స్ రెన్యువల్ కాకపోవడం వలన నక్కపల్లి పిఎసిఎస్ ద్వారా యూరియా సప్లై లేక రైతులు పడిన ఇబ్బందులు గుర్తించి, సదరు విషయాన్ని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకెళ్లగా వెంటనే అధికారులతో మాట్లాడి ఈ సంవత్సరం సొసైటీకి యూరియా రప్పించడం జరిగిందని, కారకులైన హోం మంత్రి అనితకి ధన్యవాదాలు తెలిపారు. రెండు రోజుల్లో యూరియా పంపిణీ ప్రభుత్వము నిర్ణయించిన ధరకు ఆధార్ కార్డు ద్వారా యాప్‌లో ఉన్నటువంటి భూమి మేరకు రైతులకు యూరియా అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు కోసూరి శ్రీను, మన బాల కొండబాబు, సీఈవో కెవివి శ్రీనివాస్, సిబ్బంది ఖాన్,గోవిందు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మపేటలో స్వచ్ఛ పదం

గొలుగొండ, ప్రభాతవార్త



ప్రతి బుధవారం జరుగు" స్వచ్ఛ పదం" కార్యక్రమంలో భాగంగా అమ్మపేట గ్రామపంచాయతీలో నిర్వహించినట్లు ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు తెలిపారు. గ్రామ వీధి రోడ్లు చెత్త నుండి సంపద కేంద్రం వరకు తుప్పల తొలగించి పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించమన్నారు. కార్యక్రమం తడి చెత్త పొడి చెత్త వేరు చేసి క్లాప్ మిత్రానకు అందజేయాలన్నారు. సంపద కేంద్రములో వర్మీ ఎరువు తయారుకు వినియోగించేందుకు అవకాశం ఉందన్నారు. పొడిచేత్త స్వచ్ఛ రధమునకు అందజేసి నిత్యవసర వస్తువులు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో వీధులన్నీ పరిశుభ్రంగా ఉంచుకొని, వచ్చే వర్షాకాలంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత పాటించాలన్నారు. కాచి చల్లార్చిన నీరు తాగడం, తగు జాగ్రత్తలు తీసుకొని వలసిందిగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాహుల్, సచివాలయం సిబ్బంది, విప్పలపాలెం ఆయకట్టు చైర్మన్ గొర్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

## విశాఖకు అంతర్జాతీయ విమానాశ్రయం

జ్ఞానాపురం, జూలై 7, ప్రభాతవార్త

విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం తొలగిస్తామని నాయకులు చెప్పడంపై విశాఖవాసులు మండిపడుతున్నారు. విజయనగరం జిల్లాలో ఉన్న భోగాపురం విమానాశ్రయాన్ని విశాఖ విమానాశ్రయం అని ఎలా అంటారని ప్రజలు నిలదీస్తున్నారు. విశాఖ నుంచి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న అల్లూరి అంతర్జాతీయ విమానాశ్రయం (భోగాపురం విమానాశ్రయం) చేరాలంటే సుమారు రెండు గంటల సమయం పడుతుంది. అదే భోగాపురం విమానాశ్రయం నుంచి సుమారు 14 కిలోమీటర్ల దూరంలో ఉన్న విజయనగరం 20 నిముషాల్లో చేరేవీలుంది. అలాగే భోగాపురం విమానాశ్రయం జాగ్రఫికల్‌గా విజయనగరం పరిధిలోకి వస్తుంది. విశాఖ ప్రజలకు నమ్మించేందుకు విజయనగరం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయంగా చెప్పడం హాస్యాస్పదమని పలువురు విమర్శిస్తున్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టులో అంతర్జాతీయ విమానాల రాకపోకలకు అవకాశాలు కల్పిస్తూ విశాఖ విమానాశ్రయాన్ని దేశీయ విమానాలు నడిపేందుకు వినియెగించాలన్న డిమాండ్ పెరుగుతుంది. ప్రజలకు ఇష్టం లేకున్నా ప్రజల డిమాండ్‌ను పక్కన పెట్టి భోగాపురం ఎయిర్‌పోర్టును మాత్రమే నిలిచేలా చేయడంపై విమర్శలు వస్తున్నాయి. విశాఖలో ప్రస్తుతం ఉన్న అంతర్జాతీయ విమానాశ్రయం నగర నడిబొడ్డున ఉండటం, ప్రజల రాకపోకలకు అనుకూలంగా ఉండటంతో విమాన ప్రయాణికులు విశాఖ విమానాశ్రయాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రయాణికుల డిమాండ్‌ను పక్కన పెట్టే పరిస్తితి లేదనిపిస్తోంది. ఉదాహరణకు హైదరాబాద్‌లో విమాశ్రయానికి చేరిన తర్వాత చెక్ ఇన్ , లగేజి చెక్ వంటి కార్యక్రమాలకు సుమారు 2 గంటలు పడుతుంది, అక్కడ నుంచి సుమారు గంట 20 నిముషాల్లో విశాఖ చేరే అవకాశాలున్నాయి. భోగాపురం విమానాశ్రయంలో దిగిన వెంటనే లగేజీ తీసుకోవడం , చెక్ అవుట్ తదితర కార్యక్రమాలు పూర్తివడానికి సుమారు గంట పడుతుందని, అక్కడ నుంచి విశాఖ చేరేందుకు మరో రెండు గంటలకు పైగా సమయం వెచ్చించాల్సి వస్తుందని ప్రయాణికులు చెబుతున్నారు. అంటే హైదరాబాద్ నుంచి విశాఖకు చేరేందుకు సుమారు 6 గంటల సమయం పడుతోంది. వ్యయ, ప్రయాసాలు పడి విశాఖ చేరే బదులు వందేభారత్ రైలులో సౌఖర్యంగా వచ్చే అవకాశాలు ఉన్నట్టు వారు చెబుతున్నారు. ఇంతగా కష్టపడి భోగాపురం నుంచి విశాఖకు చేరడం అవసరమా అనే డిమాండ్ కూడా వచ్చే అవకాశాలున్నాయి. విశాఖ విమానాశ్రయం ప్రజలకు సౌఖర్యంగా ఉండటంతో పాటు వ్యయం తగ్గడం, ప్రయాణ సౌఖర్యం ఉండటంతో ప్రజలు దేశీయ విమానాలు విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం ద్వారా నడపాలని కోరుతున్నారు. నేవీ పరిదిలో ఉన్న విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నేవీ తన అవశరాల కోసం అడుగుతున్నట్టు తెలుస్తుంది. నేవీ కేంద్ర ప్రభుత్వ స్థాయిలో తెస్తున్న ఒత్తిడికి తలొగ్గి విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నేవీకి విడిచేలా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్టు విమర్శలు వస్తున్నాయి. నేవీ అవసరాలకు రాంబిల్లి వద్ద వందల ఎకరాలు ఇచ్చినప్పటికీ నేవీ విమాన సర్వీసులు అక్కడ నుంచి నిర్వహించే చర్యలు ఏ మాత్రం చేపట్టడం లేదని ప్రయాణికులు చెబుతున్నారు. నేవీ పరిదిలో ఉన్న విశాఖ విమానాశ్రయం ప్రజల ఒత్తిడి మేరకు అంతర్జాతీయ విమానాశ్రమంగా మారింది. ప్రభుత్వం భోగాపురం ఎయిర్‌పోర్టును తెరమీదకు తేవడంతో 2014 నుంచి నేవీ తమ విమానాశ్రయాన్ని విడిచిపెట్టాలన్న డిమాండ్ చేస్తున్నట్టు పలువురు చెబుతున్నారు. ఈ మేరకు కేంద్రం కూడా ఒత్తిడి తేవడంతోనే రాష్ట్ర ప్రభుత్వం విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం ద్వారా విమాన రాకపోకలు నిలిపేస్తామని కేంద్ర విమానయాన మంత్రి చెప్పడంపై పలువురు మండిపడుతున్నారు. ప్రజల అవస్థలు, వ్యయ ప్రయాసాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తొలగించకుండా భోగాపురం ఎయిర్‌పోర్టును నడిపేలా చర్యలు తీసుకోవాలని ఎయిర్ ప్రయాణికులు కోరుతున్నారు.

## తిప్పల దేవన్‌రెడ్డి ఆధ్వర్యంలో..

గాజువాక, జూలై 8, ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలను గాజువాక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన ప్రజాసేవను నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నత నాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తూ సంక్షేమ పాలనకు కొత్త దిశానిర్దేశం చేసిన మహానేతగా వైఎస్సార్ చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, తిప్పల గురుమూర్తి రెడ్డి, వార్డ్ కార్పొరేటర్లు, వార్డ్ అధ్యక్షులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## గల్లంతైన ఆరుగురు మత్స్యకారుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం

7వ పేజీ తరువాయి ..

బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడిన మంత్రి వారికి ధైర్యం చెప్పారు. మత్స్యశాఖ నుంచి రూ.5 లక్షలు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మరో రూ.5 లక్షలు కలిపి ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, మత్స్యకారులు గల్లంతైన విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వం కోస్ట్ గార్డ్, నేవీ అధికారులను అప్రమత్తం చేసి గాలింపు చర్యలు చేపట్టిందన్నారు. ప్రమాదం జరిగి 72 గంటలు దాటినా ఆచూకీ లభించకపోవడంతో కోస్ట్ గార్డ్ నివేదిక, సంబంధిత అధికారుల సమాచారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పరిహారం మంజూరు చేసినట్లు చెప్పారు. బోటు ప్రమాదంలో ప్రాణాలతో బయట పడిన కారి చిన్న కుటుంబాన్ని కూడా అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం అందించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న మత్స్యకారుల పరిహార కేసులను తమ ప్రభుత్వం పరిష్కరిస్తోందని, ఇప్పటికే రూ.3.15 కోట్లు విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందించామని మంత్రి వెల్లడించారు. వేట నిషేధ భృతిని రూ.20 వేలుకు పెంచామని, సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన వారికి త్వరలో రూ.9 కోట్లు విడుదల చేసి అందరికీ భృతి అందజేస్తామని చెప్పారు. మత్స్యకారులకు వలలు, బోట్లకు సబ్సిడీలు కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, మార్కెటింగ్ ఫెడరేషన్ చైర్మన్ కె. బంగార్రాజు, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ వర్ధన్, ఆర్డీవో దిలీప్ చక్రవర్తి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించండి

విశాఖపట్టణం, జూలై 08, ప్రభాతవార్త

జిల్లాలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశో?ర్ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స్ ర్లకు సూచించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో వారితో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన పలు అంశాలపై వారికి స్పష్టత ఇచ్చారు. సర్ ప్రక్రియ గురించి విపులంగా వివరించారు. దీనిపై సంపూర్ణ అవగాహన కల్పించుకోవటంతో పాటు, సరైన సమాచారంతో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు అనేది ప్రాథమిక హక్కు అని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. సర్ ప్రక్రియలో భాగంగా బీఎల్వో అందజేసిన ఈఎఫ్ పత్రం తప్పకుండా తిరిగి ఇవ్వాలని లేదంటే సదరు ఓటరు పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉండదని స్పష్టం చేశారు. 2002 జాబితాలోని వివరాలను ప్రస్తుత ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియ జిల్లాలో పారదర్శకంగా జరుగుతోందని, 2002లో సదరు ఓటరు నమోదు కాకపోయినా.. ఇబ్బందేం లేదని కాకపోతే తాజాగా తనకు ఎక్కడ ఓటు ఉంది, మున్పటి ఎన్నికల్లో ఏ పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటు వేశారో తెలియజేస్తూ, ప్రాథమిక వివరాలతో నింపిన ఈఎఫ్ పత్రాన్ని సంతకం చేసి బీఎల్వోకు వెనక్కి తిరిగి ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఇవే అంశాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతం తీసుకెళ్లాలని కలెక్టర్ ఇన్ఫ్లుయెన్సర్లకు చెప్పారు. డిప్యూటీ కలెక్టర్ టి. గోవిందు, ఐఅండ్‌పీఆర్ డీడీ కె.సదారావు, ఏఈఐఈ శ్రీనివాసరావు, డివిజనల్ పీఆర్వో నారాయణరావు, ఏఐఈ రామకృష్ణ, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీహెచ్‌లో 'సదరం' బాధితుల తిప్పలు

విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రా పెద్దసుపత్రి కెజీహెచ్‌లో వికలాంగుల, ప్రత్యేక అంగవైకల్యల ధృవీకరణ (సదరం) సర్టిఫికెట్ల జారీ చాలా కాలంగా నిలిచి పోయింది. సదరం అభ్యర్థుల మెడికల్ బోర్డు నివేదికలు కంప్యూటరీకరణ అప్‌లోడ్ చెయ్యడంలో గత నాలుగు నెలలుగా అంతరాయం కలగడంతో సదరం అభ్యర్థులు నానా తిప్పలు పడుతున్నారు. నివేదికల అప్ లోడ్‌లో జాప్యం వారి పాలిట శాపంగా మారింది.కారణాలు ఏమైనప్పటికీ కొత్తగా పింఛన్లు, ఇతర అవసరాల కోసం సదరం స్లాట్లు తీసుకొన్నవికలాంగులు, వృద్ధ వికలాంగులు, ప్రత్యేక వైకాల్యం కలవారు సాధారణంగా సదరం, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ప్రమోషన్ రిజర్వేషన్స్ కోసం ఉపయోగపడే యూడిఐడి సర్టిఫికెట్స్ కోసం కెజీహెచ్‌లోని సదరం బోర్డును ఆశ్రయిస్తారు. సదరం సర్టిఫికెట్ పొందే ప్రక్రియలో భాగంగా స్లాట్ కేటాపు తేదీ ప్రకారం తొలూత ఆసుపత్రి జీ6 సెక్షన్ సిబ్బంది సాయం తో సదరం మెడికల్ బోర్డు ఎదుట హాజరై సంబందిత ఆర్థో, న్యూరో, న్యూరో సర్జరీ, నెఫ్రాలజీ, కార్డియాలజీ, తదితర వైద్య విభాగాలకు చెందిన వైద్య నిపుణులు తో వైకల్య నిర్ధారణ పరీక్షలు చేయించుకొంటారు.అదే సమయంలో బోర్డు వైద్య నిపుణులు ఆ పరీక్షల ఆధారంగా అంగవైకల్య శాతాన్ని నిర్ధారించి నివేదికల లో పొందుపారుస్తారు.కొన్ని పరిస్థితుల్లో ప్రత్యేక అవసరాలు కోసం బోర్డుకు హాజరైన అభ్యర్థులు నువార్డులో అడ్మిట్ చేసి నిశిత పరిశీలన చేసిన అనంతరం వైకల్య నిర్ధారణ నివేదికలను తయారుచేసి ఆనివేదికలను సంబంధితబోర్డు వైద్య నిపుణులు తిరిగి జీ6 సెక్షన్‌కు డిజిటలై జే షన్ డేటా అప్ లోడ్ కోసం పంపుతారు. ఈ క్రమంలో కొన్ని సందర్భాల్లో జీ6 సెక్షన్‌కు నిర్ధారణ నివేదికల రాక ఆలస్యం అవుతోంది. సదరం బోర్డు ముగిసిన తరువాత సంభంధిత విభాగాల వైద్య నిపుణులు తమ వార్డులలో రోగుల చికిత్సలు, ఆపరేషన్లు, భోధన తదితర విషయాలలో పని ఒత్తిడిల కారణంగా బోర్డు వైద్య నివేదికలు తయారు చేసి పంపడంలో జాప్యం జరుగుతోంది. తీరా నివేదికలు సకాలంలో వచ్చినా, వాటిని కంప్యూటర్‌లో అప్ లోడ్ చేయడానికి ఉపయిగించే కంప్యూటర్ 'కీ' పాస్వర్డ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ చేతిలో ఉంటుంది. సూపరింటెండెంట్ ఆమోదం తెలిపిన తరువాతే అర్హులైన అభ్యర్థుల వైద్య నివేదికలును డిజిటలైజ్ చేసి చివరిగా సదరం, ప్రత్యేక వైకల్య నిర్ధారణ ధ్రువీకరణ సర్టిఫికెట్స్ ను జారీ చేస్తున్నారు. ఇదిలా ఉండగా గత నాలుగు నెలలుగా కెజీహెచ్ లో సదరం ప్రత్యేక వైకల్య నిర్ధారణ సర్టిఫికెట్స్ జారీ చేయడం లో తీవ్ర జాప్యం జరుగుతోంది. భోధన, రోగుల చికిత్స పని ఒత్తిడి కారణంగా కొంతమంది వైద్య నిపుణులు వైకల్య అభ్యర్థుల నివేదిలు తయారుచేసి పంపడంలో ఆలస్యం జరుగుతుండం ఒక కారణం కాగా, మరోవైపు సూపరింటెండెంట్ చేతిలో ఉన్న కంప్యూటర్ పాస్వర్డ్ కీ గత కొన్ని నెలలుగా ఎక్సపైర్ కావడం మరో కారణంగా చెబుతున్నారు. అయితే కంప్యూటర్ పాస్ వర్‌కీ ఎక్సపైర్ యాధృచ్ఛికమా? లేక మానవ తప్పిదమా? అన్నది మిలియన్ డాలర్ ప్రశ్నగా మిగిలి పోయింది. ఇదిలావుండగా ఈ మొత్తం తతంగాన్ని మరుగున పెట్టి కెజీహెచ్ అధికారులు సదరం అభ్యర్థులను గత నాలుగు నెలలుగా మాయ మాటలు చెబుతూ వారిని రోజూ కాళ్లరిగేలా ఆసుపత్రి చుట్టూ తిప్పుకొంటున్నారని పలువురు సదరం బోర్డు బాధిత అభ్యర్థులు వాపోతున్నారు. ఇదిలా ఉండగా ఈనెల 8వ తేదీ నుంచి సదరం కొత్త స్లాట్లు ఓపెన్ అయిన నేపథ్యంలో మరింత అధిక సంఖ్యలో సదరం అభ్యర్థులు రాక తో ప్రస్తుతం సదరం సర్టిఫికెట్ల జారీ సమస్య మరింత జటిలంగా మారి కెజీహెచ్ కు కొత్త సవాలును విసరనుదానందంలో ఏమాత్రం సందేహము లేదు..

## ఏఐతో ట్రాఫిక్‌కు స్మార్ట్ పరిష్కారం..

విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

విశాఖ నగరంలో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా జీవీఎంసీ కీలక అడుగు వేసింది. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత సమగ్ర ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ (ఐటీఎంఎస్) అమలుకు 'ప్రాజెక్ట్ సారథి' పేరుతో జీవీఎంసీ శ్రీకారం చుట్టింది. ఈ ప్రాజెక్టును విశాఖ నగర పోలీసులతో కలిసి సంయుక్తంగా అమలు చేయనున్నట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. బుధవారం నగర పోలీస్ కమిషనరేట్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చితో కలిసి ప్రాజెక్టు అమలుపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మద్దిలపాలెం జంక్షన్‌లో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, ఏఐ ఆధారిత ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఐటీఎంఎస్ డెవలపర్ కెల్ట్రాన్ సంస్థ ప్రతినిధులు ఏఐ ఆధారిత ట్రాఫిక్ విశ్లేషణ, వాహనాల కదలికల పర్యవేక్షణ, సిగ్నల్ సమయాల స్వయంచాలక నిర్వహణ, రియల్‌టైమ్ ట్రాఫిక్ మానిటరింగ్ తదితర అంశాలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రాజెక్ట్ సారథి ద్వారా ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, వాహనాల రాకపోకలకు అనుగుణంగా సిగ్నల్ సమయాలను స్వయంచాలకంగా నియంత్రించడం, అంబులెన్స్, అగ్నిమాపక వంటి అత్యవసర సేవల వాహనాలకు వేగవంతమైన మార్గాన్ని కల్పించడం, రహదారి భద్రతను మరింత బలోపేతం చేయడం లక్ష్యమని కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. జీవీఎంసీ, నగర పోలీస్ శాఖలు సమన్వయంతో ఈ అత్యాధునిక వ్యవస్థను అమలు చేసి విశాఖను మరింత స్మార్ట్, సురక్షిత నగరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్ పి.వి.వి. సత్యనారాయణ రాజు, అదనపు డీసీపీ (ట్రాఫిక్) పాపారావు, స్మార్ట్ సిటీ అడ్వైజర్ కె.వి.ఎన్. రవి, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఏడుకొండలు, స్మార్ట్ సిటీ సీఈఓ ఆనంద్, ఐటీఎంఎస్ డెవలపర్ కెల్ట్రాన్ సంస్థ ప్రతినిధులు, జీవీఎంసీ, పోలీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొల్లు రవీంద్రను అడ్డుకున్న మత్స్యకారులు

విశాఖపట్నం, ప్రభాతవార్త

సముద్రంలో వేటకు వెళ్లి బోటు ప్రమాదంలో గల్లంతైన మత్స్యకారుల ఘటన విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు వచ్చిన మంత్రి కొల్లు రవీంద్రను మత్స్యకారులు అడ్డుకున్నారు. తమ కుటుంబ సభ్యుల ఆచూకీ తెలియజేయాలని డిమాండ్ చేస్తూ బాధిత కుటుంబాలు ఆందోళనకు దిగాయి. మంత్రి కొల్లు రవీంద్ర కాన్వాయ్‌ను మత్స్యకారులు అడ్డుకోగా, పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు జోక్యం చేసుకున్నారు. ఈ క్రమంలో ఆందోళన చేస్తున్న మహిళలను పోలీసులు బలవంతంగా పక్కకు లాగడంతో హార్బర్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నెల 4న జరిగిన బోటు ప్రమాదంలో ఆరుగురు మత్స్యకారులు సముద్రంలో గల్లంతయ్యారు. సుమారు 72 గంటల పాటు విస్తృతంగా గాలించినప్పటికీ వారి ఆచూకీ లభించలేదు. దీంతో కోస్ట్ గార్డ్ గాలింపు చర్యలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం బాధిత కుటుంబాలు, మత్స్యకారుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. కోస్ట్ గార్డ్ గాలింపు చర్యలను నిలిపివేయడం, అధికారుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవడంతో బాధిత కుటుంబాలు, తోటి మత్స్యకారులు ఫిషింగ్ హార్బర్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందించినప్పటికీ ప్రభుత్వం దాదాపు 20 గంటల ఆలస్యంగా సహాయక చర్యలు ప్రారంభించిందని బాధిత కుటుంబాలు ఆరోపించాయి. ప్రభుత్వమే న్యాయం చేయకపోతే మాకు న్యాయం చేసేది ఎవరు? పేద మత్స్యకారుల ప్రాణాలకు ప్రభుత్వానికి అంత చులకనా? అంటూ హార్బర్ యూనియన్ కార్యాలయం ఎదుట మహిళలు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ అధికారులను నిలదీశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే తమ కుటుంబ సభ్యుల ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయని మత్స్యకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గల్లంతైన మత్స్యకారుల కోసం గాలింపు చర్యలను పునఃప్రారంభించి, తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించబోమని స్పష్టం చేశారు.

## రాజకీయ కక్షసాధింపుతోనే కేసులా?

7వ పేజీ తరువాయి ..

భిన్నంగా ఉందని పేర్కొన్న ఆయన, కర్నాటకలో నమోదైన కేసును పక్కనబెట్టి ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే రాజకీయ కోణంలో చర్యలు తీసుకుంటున్నారని విమర్శించారు. రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని దర్యాప్తు సంస్థలను ఉపయోగిస్తున్నారంటూ విజయసాయిరెడ్డి ఆరోపించారు.



ప్రతిసారీ పెద్దాయనను కలిసినప్పుడు కలిగే ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. "ఏరా... బాగున్నావా?" అని ప్రేమగా పలికే ఆ ఒక్క మాటే నా హృదయాన్ని ఆనందంతో నింపేస్తుంది. మీ ప్రేమ, మీ ఆశీస్సులు, మీ నమ్మకమే నా బలం. ఈ జీవితం మీ ఆశయాల సాధనకే అంకితం పెద్దాయన (విశాఖపట్నం-ప్రభాతవార్త)

## నియోజవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి సహకరించాలని ..

7వ పేజీ తరువాయి ..

నియోజక వర్గంలోని పలు గ్రామాలలో నూతన దేవాలయాలు నిర్మాణానికి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా నిధులు మంజూరు చేసి అనుమతులు కల్పించాలని మంత్రిని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ఆధ్యాత్మిక అభివృద్ధికి ఈ దేవాలయాలు ఎంతో దోహద పడతాయని మంత్రికి తెలియజేశారు. రాంబిల్లి మండలంలో పంచదారల శ్రీ ఉమా ధర్మ లింగేశ్వర స్వామి ఆలయం సుమారు 14వ శతాబ్దానికి చెందిన పాండవులు తిరిగిన చారిత్రక ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన దేవాలయం అని మంత్రి దృష్టికి తీసు కెళ్లారు. ఈ పురాతన ఆలయానికి అంతరాలయం ఆలయ పరిసరాలకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పంచదారలో పండును గ్రావెల్ తవ్వకాలు కోసం వినియోగించకుండా తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని వినతిపత్రం ద్వారా కోరారు. చారిత్రాత్మక పర్యావరణ ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన ప్రాంతాన్ని పరిరక్షించడం అత్యంత అవసరమని ఎమ్మెల్యే సృష్టిం చేశారు. ఎమ్మెల్యే వినతిపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కనుల వైభవంగా స్వామివారి విగ్రహ ప్రతిష్ట..

### దర్శించుకున్న స్పీకర్ అయ్యన్న దంపతులు





(ఎస్. రాయవరం, ప్రభాతవార్త)

మండలంలోని లింగరాజుపాలెం గ్రామంలో శ్రీ ఉమా సమేత అన్న ప్రాణేశ్వర సహిత స్వామివారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు కన్నుల వైభవంగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. బుధవారం ఉదయం జరిగిన ఈ పుణ్య కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన సతీమణి చింతకాయల పద్మావతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న స్పీకర్ దంపతులకు బ్రహ్మశ్రీ ఇంద్రగంటి నారాయణ సోమయాజులు, పేరి పృథ్విచరణ్ శర్మ తదితర వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. శ్రీ ఉమా సమేత అన్నపూర్ణేశ్వర, విఘ్నేశ్వర స్వామివార్ల విగ్రహాలతో పాటు యంత్ర, ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమాలను కన్నుల పండువగా వందలాదిమంది భక్తుల నడుమ నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ దంపతులు స్వామివారికి విశేష పూజలు, మహా పూర్ణాహుతి, కుంభాభిషేకం తదితర కార్యక్రమాలలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో శుభపరిణామమని, గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. శివుడు మహిమగల వాడని ప్రతి ఒక్కరు ప్రతి సోమవారం శివుడిని పూజించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమ అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులందరికీ మహా అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లాలం కాశీనాయుడు, దండు అచ్యుతరామరాజు (బుల్లి చంటి), మండల టిడిపి అధ్యక్షులు అమలకంటి అబద్ధం పిఎసిఎస్ చైర్పర్సన్ తుమ్మపాల నాగేశ్వరరావు గుర్రం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, PENTAPATI BHAVYA W/O PENTAPATI VARAHALASETTI, previously called GRANDHE BHAVYA R/O 6-8-36, MG ROAD, VIZIANAGARAM, now changed my name from GRANDHE BHAVYA to PENTAPATI BHAVYA. Henceforth I will be called as PENTAPATI BHAVYA for all purposes. (Ro.No.13956)

★ I, TARAPUREDDY JASMILA D/O THARAPUREDDI SATYANARAYANA born on 4th March 2008 residing at Vompolu Village, Nagulapalli Post, Anakapalle, Visakhapatnam, AndhraPradesh -531001 have changed my name to THARAPUREDDI JASMILA vide affidavit dated 6th July 2026 at Visakhapatnam District Court. (Ro.No. 13880)

★ I, MOHAMMAD NAZIYA BEGUM W/O MOHAMMAD ABBAS previously called NAZEEMA BEGUM R/O 31-48-45, FAKEER TAKIYA, GAJUWAKA, VISAKHAPATNAM, now changed my name from NAZEEMA BEGUM to MOHAMMAD NAZIYA BEGUM. Henceforth I will be called as MOHAMMAD NAZIYA BEGUM for all purposes. (Ro.No. 13808)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## డాటాప్రో 36వ వార్షికోత్సవం...

### 18న మెగా జాబ్ డ్రైవ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన సంస్థ డైరెక్టర్ ప్రసాద్



విశాఖపట్నం, జూలై 8,ప్రభాతవార్త

నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనలో 36 సంవత్సరాలుగా విశిష్ట సేవలందిస్తున్న డాటాప్రో తన 36వ వార్షికోత్సవం సందర్భంగా జూలై 18, శనివారం మెగా జాబ్ డ్రైవ్‌ను నిర్వహించనుంది. ఈ మేరకు డైరెక్టర్ సిద్దవరపు ప్రసాద్, జనరల్ మేనేజర్ కిషోర్ వర్మ, హెచ్.ఆర్.తేజ, ద్వారకానగర్ సెంటర్ మేనేజర్ సునీల్, ఎం.వి.పి.సెంటర్ మేనేజర్ ఇషాక్, గాజువాక సెంటర్ మేనేజర్ వరప్రసాద్ కలిసి కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. డైరెక్టర్లు ఎస్.ప్రసాద్ మాటాడుతూ 25 పైగా ప్రముఖ ఐటీ, నాన్ ఐటీ సంస్థలు పాల్గొని వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలను అందించనున్నాయన్నారు.1990 నుంచి వేలాది మంది యువతకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందిస్తూ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న డాటాప్రో, ప్రతి నెల మూడవ శనివారం క్రమం తప్పకుండా జాబ్ డ్రైవ్‌లను నిర్వహిస్తూ ఉద్యోగార్థులకు నిరంతర అవకాశాలను కల్పిస్తోంది. సంస్థ చేపడుతున్న ఈ కార్యక్రమాల ద్వారా ఇప్పటికే వేలాది మంది విద్యార్థులు వివిధ సంస్థల్లో ఉద్యోగాలు సాధించారనీ తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులకు ఆన్-ది-స్పాట్ ఇంటర్వ్యూలు, ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి అభ్యర్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నట్లు అని తెలిపారు. మరో డాటాప్రో డైరెక్టర్ ఆర్.సాయి ప్రసాద్ మాట్లాడుతూ డాటాప్రో స్థాపన నుంచి విద్యార్థుల కెరీర్ విజయాన్నీ ప్రధాన లక్ష్యంగా తీసుకుని పనిచేస్తోందన్నారు. ఉద్యోగార్థులు తమ బయోడేటా, విద్యార్హతల ధ్రువపత్రాలతో కార్యక్రమానికి హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులు అత్యున్నత స్థాయికి చేరుకోవాలి..

విశాఖపట్నం జూలై 8 ప్రభాతవార్త



జైల్ రోడ్డు మహిళా డిగ్రీ కళాశాలలో భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ వారి ఆధ్వర్యంలో భారత్ వికాస్ పరిషత్ వ్యవస్థాపకులు దివంగత డాక్టర్ సూరజ్ ప్రకాష్ జి జయంతి ఉత్సవాలలో భాగంగా మెరిట్లో పొసైన మహిళా కళాశాల డిగ్రీ విద్యార్థినిలు కామర్స్ విద్యార్థిని కుమారి కె మౌనిక, బిఏ విద్యార్థిని కుమారి పి చారులత, బీఎస్సీ విద్యార్థిని కుమారి జి శ్వేతలను ఘనంగా సత్కరించి వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహిళ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ వై.లక్ష్మి ప్రసంగిస్తూ విద్యార్థులు అత్యున్నతశ్రేణిలో మార్కులు సంపాదించి అత్యున్నత శిఖరాలను అధిరోహించాలన్నారు విద్యతోనే బంగారు భవిష్యత్తు అత్యున్నత స్థానం కలుగుతుందని తెలిపారు. ప్రోగ్రాం కన్వీనర్ ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం వీ రాజశేఖర్ మాట్లాడుతూ భారత్ వికాస్ పరిషత్ జాతీయ స్థాయిలో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ అనూష, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పిఎల్ శరణ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్ అరుణ పద్మ, ఫిజికల్ డైరెక్టర్ ఆర్ కిరణ్మయి, సంస్థ అధ్యక్షులు సిహెచ్వి సత్యనారాయణ, కార్యదర్శి వి.జవహర్, సీనియర్ సభ్యులు ఎంఎస్ఎల్ శైలజ, పి వెంకటేశ్వరరావు, కొణతాల రాజు, జీఎస్ వి మాణిక్యాలరావు డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామకృష్ణాపురంలో వైఎస్సార్ విగ్రహ ఆవిష్కరణ



ఆరిలోవ, జూలై 8, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డులో వార్డు అధ్యక్షుడు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో బుధవారం రామకృష్ణాపురంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి నూతన విగ్రహ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిలుగా ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, విశాఖ జిల్లా అధ్యక్షులు కె.కె రాజు, మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు, గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి, తూర్పు పరిశీలకురాలు పెడాడ రమణికుమారి హాజరయ్యారు. అనంతరం వారు చేతుల మీదుగా విగ్రహాన్ని ప్రారంభోత్సవం చేసి, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా, వినూత్నమైన ప్రజాసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. రాష్ట్ర ఎస్సీ విభాగం అధికార ప్రతినిధి అల్లంపల్లి రాజబాబు, రాష్ట్ర ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి గూడపాటి విక్టర్, రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి వానపల్లి ఈశ్వరరావు, రాష్ట్ర బీసీ కార్యదర్శి సత్యాల సాగరిక, తూర్పు మహిళ అధ్యక్షురాలు కె.శిరీష, వానపల్లి మంగరాజు, బేత దుర్గారావు,ప్రసంగి వాసు, వంకర బాబురావు, కాకర గోవింద్ పాల్గొన్నారు.

## సర్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : టీడీపీ నేతల పిలుపు

గాజువాక,జులై 8,ప్రభాతవార్త



71వ వార్డు శ్రీనగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు సూచనలతో ఈ రెండవ బుధవారం సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నాయకులు మాట్లాడుతూ గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సాధించిన ప్రగతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రస్తుతం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వార్డు పరిధిలోని బిఎల్ఏలు అందరూ బూత్ లెవెల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, నిర్దేశిత గడువులోగా ఓటర్ల ప్రక్రియను పూర్తి చేసి 'సర్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వార్డు ఇంచార్జ్ పప్పు శంకరరావు, అధ్యక్షులు బొడ్డేడ నాయుడు, ప్రధాన కార్యదర్శి పైడి రామచంద్రరావు, నాయకులు ప్రతాపరావు శ్రీనివాసరావు, నక్క రాజారావు, కామేష్, రమణ, రామారావు,టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింహాద్రినాధుని 21 రోజుల్లో రూ.1.76 కోట్ల హుండీ ఆదాయం

సింహాచలం, జూలై 8, ప్రభాతవార్త



శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవ స్థానంలో బుధవారం ఆలయ కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకటరావు ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు కార్యక్రమం అత్యంత పారదర్శకంగా, కట్టుదిట్ట మైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించారు. జిల్లా ఎండో మెంట్స్ శాఖ అధికారులైన సురేష్, ప్రసాద్, టెంపుల్ సెక్యూరిటీ ఎస్‌పీఎఫ్ పోలీసు బలగాల పర్యవేక్షణతో పాటు ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నిఘా మధ్య హుండీల లెక్కింపు చేపట్టారు. గత హుండీ లెక్కింపు జూన్ 17, 2026న నిర్వహించగా, ప్రస్తుత హుండీ లెక్కింపు జూలై 8, 2026న జరిగింది. మొత్తం 21 రోజుల కాలానికి గాను భక్తులు సమర్పించిన నగదు, బంగారం, వెండి కానుకలను లెక్కించారు.ఈ హుండీ లెక్కింపులో భక్తులు రూ.1,76,08,144లను కానుకగా సమర్పించారు. ఇందులో భారతీయ కరెన్సీ నోట్లు రూ.1,65,76,343, నాణేలు రూ.10,31,801 ఉన్నాయి. రోజువారీ సగటు హుండీ ఆదాయం రూ.8,38,483గా నమోదైంది. అదేవిధంగా హుండీలలో 102 గ్రాముల 600 మిల్లీగ్రాముల బంగారం, 6 కిలోల 250 గ్రాముల వెండి లభించాయి. అమెరికా, యూఏఈ, ఇండోనేషియా, ఇంగ్లాండ్, సింగపూర్, న్యూజిలాండ్, ఖతార్, మలేషియా, శ్రీలంక, డెన్మార్క్, నేపాల్, కువైట్, కొలంబియా తదితర దేశాలకు చెందిన విదేశీ కరెన్సీ కూడా భక్తులు సమర్పించారు.

## ఫారెస్ట్, రెవెన్యూ భూముల అక్రమ ఆక్రమణలకు పాల్పడవద్దు : సిఐ మురళి



నక్కపల్లి ,ప్రభాతవార్త

ఫారెస్ట్ ప్రభుత్వ భూములు సంబంధించి ఏ ఒక్కరు కూడా అక్రమ ఆక్రమణలకు పాల్పడవద్దని సీఐ జూరెడ్డి మురళి సూచించారు. మండలంలోని డీఎల్.పురం గ్రామంలో గ్రామస్తులతో సమావేశం అయ్యారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాతిపదిన ఏఎంఎంఎస్ స్టీల్ ప్లాంట్ను ఏర్పాటును దృష్టిలో ఉంచుకొని కొంతమంది గ్రామస్తులు అటవీ, రెవెన్యూ భూములను ఆక్రమిస్తే భవిష్యత్తులో ఆ భూములు తమ పేర్లపై నమోదు అవుతాయనే అపోహతో అక్రమ ఆక్రమణలకు పాల్పడేవారు విరమించుకోవాలని అటువంటి పొరపాటు చేయవద్దని మురళి చెప్పారు. ఈ సమావేశంలో ఫారెస్ట్ శాఖ, రెవెన్యూ శాఖ, పోలీసు శాఖ అధికారులు సంయుక్తంగా గ్రామ పెద్దల సమక్షంలో మాట్లాడిన అధికారులు. అధికారులు ఫారెస్ట్, రెవెన్యూ భూములను అక్రమంగా ఆక్రమించడం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని, ప్రభుత్వ భూములను ఆక్రమించడం లేదా వాటిపై తప్పుడు ప్రచారాలను నమ్మి ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని గ్రామస్తులకు వివరించారు. గ్రామ పెద్దలు కూడా ప్రజలకు చట్టాన్ని గౌరవిస్తూ శాంతిభద్రతలను కాపాడాలని, ఎలాంటి అక్రమ ఆక్రమణలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. అక్రమ ఆక్రమణలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించడంతో పాటు, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు.

## మిందిలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



గాజువాక,జులై 8,ప్రభాతవార్త :

దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు మింది గ్రామంలో ఘనంగా జరిగాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ ముఖ్య అతిథిగా పాల్గొని, గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచి పోయాయన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సంద్రాన నూకరాజు, ఓ.వెంకటరావు, గోలి సునీల్, నేలపాటి సత్యవతి, ఈ.సురేష్, త్రినాథ్, కర్రి శ్రీనివాసరావు, గొంతున శ్రీనివాసరావు, పి.రాజు పాల్గొన్నారు. వైసిపి రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, వార్డు అనుబంధ విభాగాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు, వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు అంజలి ఘటించారు.

## అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర కోశాధికారిగా చరపాక నాగార్జున రాజు

గాజువాక,జులై 8,ప్రభాతవార్త



అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 2026-2028 కాలపరిమితికి గాను విజయవాడలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ద్వైవార్షిక ఎన్నికలు జరిగాయి. జాతీయ అధ్యక్షులు కే. అయ్యప్ప దాసు, జాతీయ ప్రధాన కార్యదర్శి బెల్లాపు హరి ప్రసాద్ ఎన్నికల అధికారులుగా ఈ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ ఎన్నికల్లో రాష్ట్ర కోశాధికారిగా చరపాక నాగార్జున రాజు ఏకగ్రీవంగా ఎన్నికవగా, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా నంబారు రాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, అయ్యప్ప ధర్మ ప్రచారానికి, సంస్థ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల అధ్యక్ష, కార్యదర్శులు, గురుస్వాములు, ఏబీఏపీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద ప్రజల జీవితాలకు ఆశాకిరణం దివంగత మాజీ సిఎం వైఎస్ఆర్

పద్మనాభం,జూలై 8, ప్రభాతవార్త



పేద ప్రజల జీవితాలకు ఆశాకిరణం దివంగత మాజీ సిఎం వైఎస్ఆర్ రాజశేఖరరెడ్డి అని భీమిలి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మజ్జి చిన్నశ్రీను అన్నారు. పద్మనాభం వైసీపీ కార్యాలయంలో ఎంపీపీ కె.రాంబాబు ఆధ్వర్యంలో బుధవారం వైఎస్ఆర్ 77వ జయంతి వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం చిన్నశ్రీను మాట్లాడుతూ పేద పజలకు వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం అమలు చేసి రూపాయి ఖర్చులేకుండా కార్పోరేట్ స్థాయి వైద్యం అందించారని ఆయన అన్నారు. అలాగే పేద విద్యార్థులకు ఫీజు రియంబర్సమెంటు పథకం ద్వారా ఉన్నత విద్యను అందించిన ఘనత వైఎస్‌కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదిబాబు, ఈశ్వరరావు, సత్యనారాయణ, పద్దు, గోవింద, మురళీరాజు, బంగారప్పడు, గురునాయుడు, అప్పలరాజు, అల్లు అప్పలరాజు, నారాయణరావు, పాల్గొన్నారు.

## 12వ వార్డులో పేదలకు పండ్లు పంపిణీ

ఆరిలోవ, జూలై 8, ప్రభాతవార్త



దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు సందర్భంగా బుధవారం స్థానిక 12వ వార్డు నేతాజీ నగర్‌లో వార్డు అధ్యక్షులు మొల్లి హేమంత్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కటింగ్ చేసి వృద్ధులకు, శానిటరీ సిబ్బందికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ విభాగం ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి విశాఖ జిల్లా మున్సిపల్ విభాగం కార్యదర్శి కన్నేటి సుబ్బారెడ్డి, వార్డు మహిళా అధ్యక్షురాలు సుజాత, వార్డు బి.సి సెల్ అధ్యక్షులు బొట్టా కనకరాజు, వార్డు ఎస్‌సి సెల్ అధ్యక్షులు మువ్వల శ్రీను, వార్డు సచివాలయం అధ్యక్షులు కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధుల కార్యశాల



గాజువాక,జులై 8,ప్రభాతవార్త

హోటల్ ఫార్చ్యూన్ మురళీ పార్క్‌లో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు, మీడియా ప్యానెలిస్టుల కార్యశాల బుధవారం జరిగింది. రాష్ట్ర మీడియా ముఖ్య అధికార ప్రతినిధి జయప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా 38 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. గాజువాక నుండి కరణంరెడ్డి నరసింగ రావు (కేఎన్ఆర్) పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. టీవీ డిబేట్లు, ప్రెస్ మీట్లలో పార్టీ లైన్ ప్రకారం మాట్లాడాలని సూచించారు. ప్రధాని మోదీ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర కూటమి ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ, మట్టా ప్రసాద్, దిలీప్, ఈర్ల శ్రీరామమూర్తి, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## 10వ వార్డులో వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు

ఆరిలోవ, జూలై 8, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక పదో వార్డు శాంతి నగర్‌లో బుధవారం దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డ్ అధ్యక్షులు పతివాడ కనకరాజు మాట్లాడుతూ దివంగత నేత రాజశేఖరరెడ్డి ఆరోగ్య శ్రీ, ఫీజు రియంబర్స్ మెంట్ ప్రేవేసిపెట్టి బడుగు బలహీన వర్గాల వారికి మరువలేని నాయకులు అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బోండా శ్రీను, రాష్ట్ర మహిళా కార్యదర్శి పతివాడ వెంకటలక్ష్మి, వార్డ్ ఉపాధ్యక్షులు జి.ఆనంద్, కే గోవింద్, వార్డ్ ప్రధాన కార్యదర్శులు ఒమ్మి శ్రీను, బిటి నాయుడు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రైతుకు కావాల్సిన వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయి

### అగ్రికల్చర్ ఏడి ఉమా ప్రసాద్



(నక్కపల్లి, ప్రభాతవార్త)

పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల్లో వివిధ రైతు సేవా కేంద్రాల్లో ఖరీఫ్‌లో భాగంగా వరి విత్తనాలు అందుబాటులో ఉంచడం జరిగిందని ఏడి ఉమా ప్రసాద్ తెలిపారు. సోమ వారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతులకు డి.కృషీ యాప్ ద్వారా రైతులకు కావలసిన విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. నాలుగు మండలంలో వరి విత్తనాలు శ్రీకాకుళం సన్నాలు, సాంబ మసూరి, ఇంద్ర, అమర వంటి రకాలు ఉన్నాయి. వరి విత్తనాలు క్వింటాలులో పాయకరావుపేట 785, నక్కపల్లి 811, కోటవురట్ల 610, ఎస్ రాయవరం 1247 మొత్తం 3453 క్వింటాలు వరి విత్తనాలు వివిధ ఆర్ఎస్‌కేలలో అందుబాటులో ఉన్నాయని రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. విత్తనాలు తీసుకునేందుకు రైతు సేవ కేంద్రాలకు వెళ్లేటప్పుడు రైతులు తమ యొక్క ఆధార్ ను తీసుకొని విత్తనాలు తీసుకోవచ్చు అని సూచించారు. రైతులు అందరూ తప్పని సరిగా మొలక శాతం తో పాటు విత్తన శుద్ధి చేసుకోవాలని ఉమా ప్రసాద్ కోరారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

అనకాపల్లి, జూలై 8, ప్రభాతవార్త



దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు బుధవారం పట్టణంలోని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక గవరపాలెం సంతోషి మాత ఆలయం వద్ద 81 వ వార్డ్ ఇంచార్జ్ బొడ్డేడ శివ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా విచ్చేసిన అనకాపల్లి నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త మలశాల భరత్ కుమార్, జిల్లా అధ్యక్షులు బొడ్డెడ ప్రసాద్ లు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళాలి అంటే మళ్ళీ జగన్‌ను సీఎం గా చేసుకోవాలి అని, పేదలకు ఎంతో మేలు చేసే పథకాలు కు రూపకల్పన చేసి వైయస్సార్ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారు అని అన్నారు, 80 వ వార్డ్ ఇంచార్జ్ కే యం నాయుడు, కొణతాల మురళీకృష్ణ. పెంటకోట శ్రీను 81 వ వార్డ్ నాయకులు పేతకం శెట్టి గోపి, కె శ్రీను, కొణతాల గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో మెరుగైన వసతులు కల్పించాలి

### ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి -సంక్షేమ శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ ఆదేశాలు



విశాఖపట్నం, జూలై 08 ప్రభాతవార్త

సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించడంతో పాటు, వారిని ఉన్నత లక్ష్యాలను సాధించే ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, బీసీ సంక్షేమ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖల పనితీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వసతి గృహాల్లో సురక్షిత తాగునీరు, ఆర్వో ప్లాంట్ల నిర్వహణ, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, దోమతెరలు, అవసరమైన ఫర్నిచర్, విద్యుత్, పరిశుభ్రమైన వాతావరణం వంటి అన్ని మౌలిక వసతులు తప్పనిసరిగా కల్పించాలని ఆదేశించారు. హాస్టల్ భవనాల మరమ్మతులు, నిర్మాణ దశలో ఉన్న భవనాల పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. అవకాశం ఉన్న చోట్ల విద్యార్థుల సౌకర్యార్థం సోలార్ వాటర్ హీటర్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. మధురవాడ, భీమిలిలో నిర్మాణంలో ఉన్న వసతి గృహాలను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని, అవసరమైతే కొత్త వసతి గృహాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఐఐటీ, జేఈఈ, నీట్ తదితర పోటీ పరీక్షలకు ప్రత్యేక ఇంటెన్సివ్ కోచింగ్ కొనసాగించాలని, సూపర్-60, సూపర్-30 వంటి నమూనాలతో ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ఉన్నత స్థాయికి తీర్చిదిద్దాలని నిర్దేశించారు. హాస్టల్ విద్యార్థులకు బోధించే విద్యా వాలంటీర్ల సేవలను మరింత సమర్థవంతంగా వినియోగించాలని, స్టడీ సర్కిళ్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, క్రీడలు, ఇతర జీవన నైపుణ్యాల అభివృద్ధికి కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. క్రీడా మైదానాలు ఉన్న వసతి గృహాలకు అవసరమైన క్రీడా పరికరాలు అందుబాటులో ఉంచి విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు ప్రజలకు మరింత స్పష్టంగా కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు ప్రతి నెలా వసతి గృహాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించాలని ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు, సమర్థవంతమైన నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి కె. రామారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యపద్మ, బీసీ వెల్ఫేర్ అధికారిని రాజేశ్వరి, బీసీ కార్పొరేషన్ ఈడీ శంకరరావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని రామలక్ష్మి, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కవిత, గిరిజన సంక్షేమ శాఖ అధికారి సురేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు

గాజువాక,జులై 8,ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ప్రజా నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు పెదగంట్యాడలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. జీవీఎంసీ 75వ వార్డు పార్టీ అధ్యక్షులు గొందేశి శ్రీనివాసరెడ్డి (బుజ్జి) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పెదగంట్యాడ ప్రధాన కూడలిలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడని, ఆయన పాలనలో అందించిన సంక్షేమ పథకాలు ఎనలేనివని గుర్తుచేసుకున్నారు. ఈ వేడుకల సందర్భంగా పేద, వృద్ధ మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు మార్టూపూడి పరదేశి, గంట్యాడ గురుమూర్తి, నక్క వెంకటరమణ, గొందేశి వెంకటరమణ రెడ్డి, కొయ్యి భారతి, రామలక్ష్మి, గెద్దాడ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

### నేషనల్ హైవేలో సిగ్నల్ ఫ్రీ జంక్షన్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ ఆదేశం



విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

విశాఖ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి వాహనాల రాకపోకలను మరింత వేగవంతం చేయాలనే లక్ష్యంతో నేషనల్ హైవేలోని కీలక జంక్షన్లను సిగ్నల్ ఫ్రీ జంక్షన్లుగా అభివృద్ధి చేసేందుకు జీవీఎంసీ చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ప్రధాన ఇంజనీర్ పి.వి.వి. సత్యనారాయణ రాజును ఆదేశించారు. బుధవారం జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కమిషనర్ సత్యం జంక్షన్‌ను పరిశీలించి, సిగ్నల్ ఫ్రీ జంక్షన్ అభివృద్ధికి ఉన్న అవకాశాలను సమీక్షించారు. నగరంలో వాహనాల సంఖ్య పెరగడంతో హైవే జంక్షన్ల వద్ద సిగ్నళ్ల కారణంగా ట్రాఫిక్ ఎక్కువసేపు నిలిచిపోతోందని, దీంతో వాహనదారులు సమయానికి గమ్యస్థానాలకు చేరుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో సత్యం జంక్షన్‌తో పాటు అక్కయ్యపాలెం, గాజువాక శ్రీనగర్, ఎండాడ జంక్షన్లను సిగ్నల్ ఫ్రీ జంక్షన్లుగా అభివృద్ధి చేసే అవకాశాలను సమగ్రంగా పరిశీలించాలని కమిషనర్ సూచించారు. అవసరమైన రోడ్డు విస్తరణ, ట్రాఫిక్ ప్రవాహం, ప్రజల భద్రత, వాహనాల రాకపోకలకు అనుకూలంగా ఉండే నమూనాలను రూపొందించి సమగ్ర నివేదిక సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పరిశీలన సందర్భంగా నిప్పాన్ కోయి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు సిగ్నల్ ఫ్రీ జంక్షన్ల అభివృద్ధికి సంబంధించిన పలు సాంకేతిక సూచనలను కమిషనర్‌కు వివరించారు. వాటిని పరిశీలించిన కమిషనర్, నగర భవిష్యత్ ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కారానికి అనువైన ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్ సంపత్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్ పద్మావతి, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభంలో శ్రీకర మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించిన చిన్నశ్రీను

పద్మనాభం, జూలై 8, ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో గోస్తనీ విద్యాపీఠలో కృష్ణాపురం గ్రామానికి చెందిన వైద్యులుబొడ్డు శివజీ ఏర్పాటు చేసిన శ్రీకర మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని బుధవారం భిమిలి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మజ్జి చిన్నశ్రీను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఆధునిక వైద్య సేవలు రావడం ప్రజలకు ఎంతో అవసరమని అన్నారు. ఇటువంటి వైద్య సంస్థలు ప్రజలకు మెరుగైన చికిత్స అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి వైద్యసేవలు ఎంతో ముఖ్యమని అన్నారు. ఎంపీపీ రాంబాబు, నాయకులు పద్దు, గాడు అప్పలరాజు, సత్యనారాయణ,నారాయణరావు, వైద్యులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా పక్వాడాను జయప్రదం చేయండి

### మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలి -విత్తనాల బంతులతో సామాజిక వనాలు పెంచాలి -పర్యావరణ హిత జీవన విధానం అలవరుచుకోవాలి -ఇందు ప్రియ, హెచ్ ఆర్ మేనేజర్ ,హెచ్ పిసిఎల్ సౌత్ సెంట్రల్ జోన్



విశాఖపట్నం, జులై 8 ప్రభాతవార్త

స్వచ్ఛతా పక్వాడాను జయప్రదం చేయండి అని హెచ్ పిసిఎల్ సౌత్ సెంట్రల్ జోన్ హెచ్ఆర్ మేనేజర్ ఇందు ప్రియ పిలుపునిచ్చారు. స్వచ్ఛతా పక్వాడాలో భాగంగా ప్రకాశరావు పేట హైస్కూల్‌లో హెచ్ ఎమ్ విజయ మాలిని అధ్యక్షతన, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం నేతృత్వంలో విత్తనాల బంతులు తయారు చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. లేకుంటే మన ఆరోగ్యం దెబ్బతింటుందని వివరించారు. విత్తనాల బంతులతో సామాజిక వనాలు పెంచాలి అని కోరారు. పర్యావరణ హిత జీవన విధానం అలవరుచుకోవాలి అని కోరారు. జివిఎంసి ఉన్నత పాఠశాల హెచ్ ఎం విజయ మాలిని మాట్లాడుతూ విత్తనాల బంతులతో సామాజిక వనాలు పెంచి పర్యావరణ హితంగా జీవించాలి అని కోరారు. విత్తనాల బంతులు అధిక సంఖ్యలో తయారు చేయించి సామాజిక వనాలు పెంచడం ద్వారా శీతోష్ణస్థితి వేడెక్కకుండా కృషి చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ పది మొక్కలు నాటి పెంచాలి అని అన్నారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ పర్యావరణం పట్ల అవగాహన కల్పించాలి అని కోరారు. ప్రతి కుటుంబానికీ అవగాహన కల్పించడం అవసరం అన్నారు. మహా వృక్షాలు మనమే కాపాడుకోవాలని, అతి పెద్ద వృక్షాలు అంటే అదొక జీవావరణ వ్యవస్థ అని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని వివరించారు. హెచ్ పిసిఎల్ చీఫ్ అడ్మినిస్ట్రేషన్ సుపరెండెంట్ నాగ రాజేశ్వరి మాట్లాడుతూ అడవులు పుడమి తల్లి ఊపిరితిత్తులు అని అన్నారు. వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మానవాళి దే అని అన్నారు. జీవవైవిధ్య పరిరక్షణ బాధ్యత మానవాళి మీదే ఉంది అన్నారు. ఏ జీవి అంతరించినా దాని దుష్ప్రభావం మానవాళి మీదే పడుతుంది అని హెచ్చరించారు. ప్రకృతి వనరులను మనమే కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూణేకి చెందిన ఫ్లేమ్ విశ్వవిద్యాలయం సైకాలజి విద్యార్థిని నందినీ రోయ్, ఎన్‌సిసి 13వ బెటాలియన్ హవల్దార్ చంద్రశేఖర్, ఏక్షన్ ఎయిడ్ సంస్థ ప్రతినిధి ఐ కృష్ణ కుమారి, ఉపాధ్యాయులు వి శైలజ, జి జయశ్యామల, కె.లక్ష్మి పాల్గొని మాట్లాడారు. అనంతరం ఇంగ్లీష్, హిందీ భాషల్లో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేశారు.




## మహిళల భద్రతకు అవగాహనే రక్షణ

### బ్రాండిక్స్ యూనిట్-2లో మహిళలపై నేరాల నివారణపై అవగాహన సదస్సు

( అచ్యుతాపురం, జూలై 8, ప్రభాతవార్త )



అచ్యుతాపురం మహిళల భద్రత, చట్టపరమైన హక్కులు, సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించేందుకు బ్రాండిక్స్ యూనిట్-2లో బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి మహిళా పోలీస్‌స్టేషన్ డీఎస్పీ ఈ శ్రీనివాసులు, అధికారులు, ఎంపీడీవో, తహశీల్దార్ శ్రీను, సీఐ చంద్రశేఖర్, సీఐ గణేష్,ఎస్సై సుధాకర్, ఎస్సై పోషణ, తదితర అధికారులు హాజరయ్యారు. దాదాపు వెయ్యి మంది మహిళా ఉద్యోగులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైద్యశిబిర విజయవంతానికి ప్రచార రథం

### అచ్చుతాపురం, మునగపాక మండలాల్లో విస్తృత ప్రచారం

( అచ్యుతాపురం, జూలై 8, ప్రభాతవార్త )



గత పదేళ్లుగా ప్రజా ఆరోగ్య వేదిక, అనకాపల్లి ఆధ్వర్యంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి రెండో ఆదివారం నిర్వహిస్తున్న బీపీ, మధుమేహం (షుగర్), ఫిట్స్ తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచిత వైద్య శిబిరం ఈ నెల జూలై 12 (ఆదివారం) నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న లిసీఐటీయూ కార్యాలయం (కార్మిక-కర్షక నిలయం)లో ఉదయం వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బడుగు, బలహీన, పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన అనారోగ్య బాధితులకు నిపుణుల వైద్య సేవలు చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శిబిరానికి విస్తృత స్పందన లభించేలా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా శనివారం ప్రచార రథాన్ని అచ్చుతాపురం, మునగపాక మండలాల్లో తిప్పుతూ ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామాల్లో పర్యటిస్తూ వైద్య శిబిరం ప్రాముఖ్యతను వివరించి, వ్యాధిగ్రస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అచ్చుతాపురం మండల సీఐటీయూ నాయకులు ఆర్. రాము, కూంద్రపు సోమునాయుడు, బుగిడి నూక అప్పారావు, తదితరులు పాల్గొని ప్రజలకు వైద్య శిబిరం వివరాలను తెలియజేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకొని నిపుణుల సలహాలు, అవసరమైన వైద్య సేవలను పొందాలని ప్రజా ఆరోగ్య వేదిక నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## పూడిమడకలో ఘనంగా వైఎస్ఆర్ 77వ జయంతి

( అచ్యుతాపురం జులై 8 ప్రభాతవార్త )



అచ్యుతాపురం పూడిమడక దివంగత మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్. రాజశేఖర రెడ్డి 77వ జయంతి వేడుకలను పూడిమడక గ్రామంలో వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్షుడు వాసుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం సమీపంలోని డా. వైఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహానికి ముఖ్య నాయకులు వాసుపల్లి శ్రీనివాసరావు, చోడిపల్లి అప్పారావు, ఉమ్మిడి అప్పారావు, ఉమ్మిడి జగన్, చేపల శ్రీరాములు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామస్థులకు స్వీట్లు పంపిణీ చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఏరిపిల్లి భాను, జిల్లా ప్రసార కమిటీ కార్యదర్శి మేరుగు రాజేష్, సోషల్ మీడియా ప్రతినిధి గనగళ్ల కోటిందరావు, గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు ఏరిపిల్లి ముత్యాలు, ఏరిపిల్లి పైడయ్య, లంకాడ శ్రీను, ఏరిపిల్లి రాజేష్, కొండల గణేష్, వాసుపల్లి సత్తిబాబు, మైలపల్లి పోలరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి బీజేపీ సిద్ధాంతాలే దిక్సూచి

### కొరుప్రోలు చెన్నారావు జన్మదిన వేడుకల్లో నాయకుల అభినందనలు

( అచ్యుతాపురం, జూలై 8 ప్రభాతవార్త ) :



అచ్యుతాపురం మండలం దొప్పెర్ల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరుప్రోలు చెన్నారావు జన్మదిన వేడుకలు బుధవారం అచ్యుతాపురంలోని అట్లాస్ హోటల్‌లో ఘనంగా నిర్వహించారు. ఎలమంచిలి నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కూటమి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు అందజేస్తూ ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కొరుప్రోలు చెన్నారావు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు తనను ఎంతో ప్రభావితం చేశాయని పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలను సర్వోన్నతంగా భావిస్తూ అభివృద్ధి, సుపరిపాలన, జాతీయ సమైక్యత, భద్రతకు ప్రాధాన్యం ఇచ్చే పార్టీగా బీజేపీపై తనకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. కార్యక్రమానికి హాజరైన కూటమి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కొరుప్రోలు చెన్నారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జయంతి

ఎలమంచిలి, జూలై 8, ప్రభాతవార్త:



డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వద్ద మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, మాజీ ఎంపీపీ, వైయస్సార్సీపీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ బోదపు గోవిందు. ఈ సందర్భంగా కరణం ధర్మశ్రీ, బోదపు గోవింద్ మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి మహానేతను కోల్పోవడం మన అందరి దురదృష్టమని అన్నారు. ఒకప్పుడైనా ప్రమాదం జరిగిన నిమిషాలలో 108 వాహనం వచ్చి ప్రమాదంలో గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించే ఏర్పాటుచేసిన మహా నేతని గుర్తు చేశారు. అటు రైతులకు గాని ఇటు ప్రజలకు మహిళలకు ఎన్నో అత్యున్నత పథకాలను ప్రవేశపెట్టిన నేత రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలలో వ్యతిరేకత ఉద్యమించే ఇప్పుడు ఇక్కడ ఈ కార్యక్రమానికి పాల్గొన్న ప్రజలు ఉత్సాహం చూస్తుంటే రానున్న రోజుల్లో మరల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయం అని అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు బొద్దు ఎర్రయ్య దొర, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్తకొటారు కొండబాబు, దాసరి కుమార్, దాసరి గణేష్, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాథ్, యూత్ పార్టీ అధ్యక్షులు సంతోష్ వర్మ, నాయకులు కొల్లూరు కొండబాబు, పిల్లా త్రినాథ్, శివ, మడుగుల సత్యనారాయణ, గొంపాన శివ, దాసరి కుమార్, కోడిగుడ్డు రమణ, రవి,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండు రోజుల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎలమంచిలి, జూలై 8, ప్రభాతవార్త:

మండలంలో ఏపీ ట్రాన్స్‌కో టవర్ లైన్ నిర్వహణ పనుల కారణంగా పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఏఈ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ యలమంచిలి సబ్ స్టేషన్ పరిధిలో ఈ విద్యుత్ లైన్ మరమ్మత్తు పనులు చేపడుతున్నందున ఆ పరిధిలోని సోమలింగపాలెం, కట్టుపాలెం, కొత్తపాలెం గ్రామాల్లో కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. నేటి నుండి 10,11వ తేదీల్లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేస్తున్నట్లు స్పష్టం చేశారు. విద్యుత్ వినియోగదారులు, స్థానిక ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఏఈ రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు.

## సీనియర్ జర్నలిస్ట్ వీర్రాజు (పెదబాబు')కు ముంచంగిపుట్టు ప్రెస్ క్లబ్ కన్నీటి నివాళి

### ముంచంగిపుట్టు తొలితరం పాత్రికేయుడి స్మరణార్థం సంతాప సభ

ముంచంగిపుట్టు , జూలై 8 (ప్రభాతవార్త):



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ పాత్రికేయులు బొనం. వీర్రాజు ( పెదబాబు) సంతాప సభను ముంచంగిపుట్టు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. మొదటిగా జ్యోతి ప్రజ్వలన చేసి పెదబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాలుగు దశాబ్దాల పత్రికా ప్రస్థానం.. ప్రజా సమస్యలపై పోరాటం ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ముంచంగిపుట్టు తొలి తొలినాళ్ల పాత్రికేయుడు పెదబాబు సుమారు నాలుగు దశాబ్దాల పాటు పత్రికా రంగంలో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. పెదబాబు కుటుంబానికి ముంచంగిపుట్టు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాడేరు చైతన్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెనుమాక రవికుమార్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే పెదబాబు గారి స్నేహితులు బాధిత కుటుంబానికి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షురాలు కే. సన్యాసమ్మ, సిపిఎం మండల కార్యదర్శి కె.త్రినాద్, వైసిపి మండల అధ్యక్షుడు పి. పద్మారావు రెడ్డి, ఆ పార్టీ జిల్లా నేతలు జెవివిఎన్ మూర్తి, ఏ, జగబంధు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. నాగరాజు, శారదానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపల్ మత్స్య రాజు, ఉపాధ్యాయ సంఘ నేత కె, శ్రీనివాసమూర్తి, మాజీ సర్పంచులు వి. రమేష్, బి.బాబురావు, నీలకంఠం, వివిధ పార్టీలు, సంఘాల నేతలు ఎండి సులేమన్, ఎం.ఎం. శ్రీను, నరసయ్య, ఎం సుబ్బలక్ష్మి, జై దుర్గా వర్తక సంఘం మాజీ అధ్యక్షులు కె.కిషోర్, పెదబాబు స్నేహితులు డాక్టర్ శివాజీ రాజ్, బవ్రరాజు, ముంచంగి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పి. విజయ్ వెంకట్, ఎస్. సురేష్, కాంతారి మోహన్, కూడా మోహన్, కోటి, భాస్కర్, పులి రాజు, కే. అనిల్, రాంబాబు, ఉదయ్ కుమార్, బి. శ్రీనివాసరావు, పాడేరు ఏపీడబ్ల్యూజే సభ్యుడు మహేష్ బాబు, పెదబాబు కుటుంబ సభ్యులు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థలం ఆక్రమణపై కలెక్టర్‌కు నివేదిక



డుంబ్రిగుడ, జులై 8, ప్రభాతవార్త:

అరుకు పంచాయతీ కేంద్రంలో మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలకు కేటాయించిన ప్రభుత్వ భూమిలో గిరిజనేతరులు బరితెగించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, దీనిపై జిల్లా కలెక్టర్‌కు నివేదికను అందించనున్నామని మండల విద్యాశాఖ అధికారి-2 గెన్ను తెలిపారు. పాఠశాలకు కేటాయించిన ఆక్రమిత స్థలాన్ని ఆయన పరిశీలించారు. పిల్లర్ల దశలో ఉన్న ఆక్రమిత స్థలంపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. ప్రస్తుతం మూడు గదులతో భవన నిర్మాణానికి ఆ గ్రామానికి చెందిన గిరిజనేతరులు ఎరుబంటి శ్రీను, కోరుకొండ రమేష్ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, దీనిపై సమగ్ర నివేదికతో కలెక్టర్‌కు సమర్పిస్తామని ఆయన పేర్కొన్నారు.

## డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయండి

డుంబ్రిగుడ, జులై 8 ప్రభాతవార్త:



బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక సమగ్ర సవరణ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని డిప్యూటీ ఎంపీడీఓ నర్సింగమూర్తి సూచించారు. గుంటసీమ సచివాలయంలో ఆయన సర్ ప్రక్రియను తనిఖీ చేశారు. ప్రతిఒక్కరూ ఓటు నమోదయ్యేలా బీఎల్ ఓలు చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి తప్పులు లేకుండా డిజిటలైజేషన్ ప్రక్రియను చేపట్టాలని ఆయన కోరారు. ఆయన వెంట విఆర్ సుబ్బారావు, ఆ పంచాయతీ తెదేపా క్లస్టర్ ఇన్చార్జి జక్కయ్య, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా వై.ఎస్.ఆర్ జయంతి వేడుకలు



గూడెం కొత్తవీధి, జులై 8, ప్రభాతవార్త:

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను మంగళవారం నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి, కేక్‌లు కట్ చేసి నాయకులు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాల వద్దకు పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్ సాగించిన పాలనను ఈ సందర్భంగా పలువురు నాయకులు కొనియాడారు. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీఇంబర్స్‌మెంట్ వంటి విప్లవాత్మక పథకాలతో ఆయన ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని గుర్తుచేసుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అభిమానుల కోలాహలం మధ్య ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను కట్ చేశారు. హాజరైన ప్రజలకు, కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. మహానేత ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి బాబు, ఎంపీపీ బోయిన కుమారి,సర్పంచ్ కొర్ర సుభద్ర, వైసీపీ నేత బొబ్బిలి లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి వంతల అరుణ్ కుమార్ , మండల ఎస్టి సెల్ అధ్యక్షుడు కంకిపాటి నారాయణ, వైసీపీ నేత అరికట్ల ఆంజనేయులు (అంజి) స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో 1/70 చట్టం పరిరక్షణకై భారీ నిరసన ర్యాలీ

పాడేరు,జూలై8:ప్రభాతవార్త;



చింతపల్లి డివిజన్ కేంద్రంలో ఈరోజు 1/70 భూ బదిలీ నియంత్రణ చట్టం పరిరక్షణ కోసం అఖిల పక్ష ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, 1/70 చట్టం పరిరక్షణకు అనుకూలంగా సుప్రీం కోర్టులో ఇంప్లీడ్ కావాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాసాడ ఈశ్వరరావు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ కన్వీనర్ రామారావు దొర, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లోచేలి రామకృష్ణ, అసోసియేట్ అధ్యక్షుడు గేమ్మెలి మోహన్‌రావు, జిల్లా కార్యదర్శి చింతర్ల సతీష్‌కుమార్, సాగేని కోటిబాబు, మహిళా రాష్ట్ర నాయకురాలు గిడ్డి వరలక్ష్మి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఎంపీపీ అనూష దేవి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శతక బుల్లిబాబు, పీసా అధ్యక్షులు కొర్ర బలరాం, గౌరవ అధ్యక్షులు బి. గంగరాజు, చింతపల్లి మండల అధ్యక్షుడు కోట్లంగి ప్రసాద్, కార్యదర్శి చింతర్ల మధుబాబు, కోశాధికారి గేమ్మెలి కామేశ్వరరావు, జీకే వీధి ప్రధాన కార్యదర్శి కొర్ర మల్లేశ్వరరావు, కార్యదర్శి మాసాడ రాంబాబు, డీఎల్ఓ రాష్ట్ర నాయకులు మార్క్ రాజు, బీఏపీ పార్టీ అధ్యక్షులు ముట్టడం రాజుబాబు, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ కన్వీనర్ మజ్జి సురేష్‌కుమార్, సీఐటీయూ నాయకులు బోనంగి చిన్నయ్య పడాల్, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఆదివాసీలు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా 'హరితోదయ' కార్యక్రమం



ఎలమంచిలి, జూలై 8, ప్రభాతవార్త:

పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో 'స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం'లో భాగంగా సోమవారం 'హరి తోదయ' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. సమాజంలో పర్యావరణ పరిర క్షణపై అవగాహన పెంచేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ సందర్భంగా పలు కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పర్యావరణాన్ని రక్షిద్దాం - జీవకోటిని కాపాడుకుందాం అనే నినాదాలతో కూడిన ప్లకార్డులను చేతబూని పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థుల చేత మొక్కలు నాటించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర రావు మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో వాతావరణ కాలుష్యం అంతకంతకూ పెరిగిపోతోందని. దీనిని అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని అన్నారు. భావి భారత పౌరులైన విద్యార్థులు చిన్నతనం నుంచే పర్యావరణ పరిరక్షణను ఒక అలవాటుగా మార్చుకోవాలని తెలిపారు. అనంతరం?విద్యార్థులలో పర్యావరణంపై మరింత అవగాహన కల్పించేందుకు పాఠశాల యాజమాన్యం డిబేట్ (వ్యాసధోరణి), ఎస్సే రైటింగ్ (వ్యాసరచన), డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు ముఖ్య అతిథుల పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర రావు, ఆర్ ఐ గోపి, రూరల్ ఎస్ఐ ఉపేంద్ర, డీన్ దత్తు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఏ.వో ప్రకాష్, సి .బ్యాచ్ ఇంచార్జ్ లోవేశ్వరరావు, విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## జేసీ ఆకస్మిక తనిఖీ.. అధికారులపై ఆగ్రహం

గూడెం కొత్తవీధి , జులై 8, ప్రభాతవార్త:



దుచ్చరపాలెం గ్రామంలో సాగుతున్న ఎస్.ఐ.ఆర్ సర్వే తీరుపై జాయింట్ కలెక్టర్ శ్రీపూజ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం ఆమె (పోలింగ్ కేంద్రం నం. 31) గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటివరకు కేవలం 60 శాతం మాత్రమే సర్వే పూర్తి కావడంపై జేసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్దేశిత గడువు సమీపిస్తున్నా పనులు మందగించడంపై అసహనం వ్యక్తం చేస్తూ, సిబ్బంది పనితీరును తప్పుబట్టారు. సాంకేతిక సమస్యలు, క్షేత్రస్థాయి సమన్వయ లోపం వల్లే సర్వే వెనుకబడిందని ఆమె గుర్తించారు. వెంటనే ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, అదనపు సిబ్బంది సాయంతో మిగిలిన 40 శాతం సర్వేను పూర్తి చేయాలని తహసిల్దార్ హెచ్. అన్నాజీరావును ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జేసీ హెచ్చరించారు. తనిఖీలో స్థానిక రెవెన్యూ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియకు ప్రజల సహకరించండి



అరకు రూరల్, జులై 8, ప్రభాతవార్త :

కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( సర్ ) ప్రక్రియ అల్లూరి సీతారామరాజు జిల్లాలో వేగవంతంగా జరుగుతుందని. పాడేరు ఆర్డిఓ, ఎం భుజంగ రావు తెలిపారు. బుధవారం అరకు లోయకు విచ్చేసిన ఆయన సర్ ప్రక్రియపై విలేకరులతో మాట్లాడారు. ఈ మేరకు అల్లూరి జిల్లా కలెక్టర్ టీ నిశాంతి ఆదేశాల మేరకు అన్ని మండలాల్లో సర్ ప్రక్రియను సకాలంలో ముగించడానికి జిల్లా యంత్రాంగం విస్తృతంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ను 100 శాతం పూర్తి చేయడానికి జిల్లా కలెక్టర్ బూత్ లెవెల్ అధికారులకు స్పష్టమైన అధికారాలు జారీ చేశారన్నారు. ఈ మేరకు ప్రత్యేకంగా అన్ని మండలాల్లో జరుగుతున్న సర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలియజేశారు. ఓటు అనేది వజ్రాయుధమని , ప్రతి ఒక్కరూ ఓటు ను వినియోగించుకోవాలని, ప్రస్తుతం చేపడుతున్న సర్ ప్రక్రియకు ప్రజలు తమ సహాయ, సహకారాలు అందివాలని ఈ సందర్భంగా ఆర్డీవో కోరారు. 50 శాతం కంటే తక్కువ పురోగతి ఉన్న పోలింగ్ స్టేషన్లో ప్రత్యేక డ్రైవ్ జరుగుతుందన్నారు. ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న ఓటర్లు కుటుంబ సభ్యులు బంధువులు వారి ఎన్యుమరేషన్ ఫారాలను అవసరమైన ఆధార పత్రాలతో స్థానిక బిఎల్ఓ లకు లేదా కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ సెంటర్ అలాగే ఎంపీడీవో కార్యాలయాల్లో అందజేయవచ్చునాని తెలిపారు. అందిన దరఖాస్తులను వెంటనే డిజిటైజేషన్ చేసి ప్రత్యేక వాటర్ జాబితా సవరణ కార్యక్రమంలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించి సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అరకులోయ తాసిల్దార్ జి రాజా శ్రీధర్, ఆర్ఐ శంకర్రావు పాల్గొన్నారు.

## సర్ విజయవంతానికి విస్తృత ప్రచారం కల్పించాలి

### కలెక్టర్ టి.నిశాంతి

పాడేరు,జూలై 8,ప్రభాతవార్త:



అల్లూరి జిల్లాలో ఎస్ఐఆర్ (సర్) కార్యక్ర మం విజయవంతానికి విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ టి.నిశాంతి పేర్కొన్నారు. అల్లూరి జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమం అమలులో భాగంగా జిల్లా యంత్రాంగం చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన పురోగతిని వివరించేందుకు జిల్లా కలెక్టర గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమం అమలుకు జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను, కార్యక్రమం పురోగతిని ఆమె వివరించారు. ప్రజలకు కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించి, విజయవంతమైన అమలుకు ముద్రిత, ఎలక్ట్రానిక్ డిజిటల్ మీడియా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ లోకేశ్వరారావు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఎల్‌సిసి చైర్మన్ కృష్ణకుమారి దుప్పట్లు పంపిణీ

అరకులోయ, జూలై 8, ప్రభాతవార్త :



అరకులోయ మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీ పరిధిలోకి వచ్చే యండపల్లివలస గ్రామంలోని వృద్ధులకు అల్లూరి జిల్లా స్థానిక ఫిర్యాదుల కమిటీ అధ్యక్షురాలు డాక్టర్ కమిడి కృష్ణకుమారి దుప్పట్లను పంపిణీ చేసి తన ఉదారతను చాటుకున్నారు. ఎల్ సి సి చైర్మన్ గా ప్రజలకు అందుబాటులో ఉండు సేవలు చేస్తున్న కృష్ణకుమారి , తన సొంత నిధుల నుండి దుప్పట్లను కొనుగోలు చేసి మహిళలకు, వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు . కాగా దుప్పట్లు పంపిణీ చేసిన కృష్ణకుమారికి ఈ సందర్భంగా యండపల్లివలస గ్రామస్తులు తమ కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా వైయస్సార్ 77వ జయంతి వేడుకలు

పాడేరు,జూలై 8,ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి సందర్భంగా పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, పాడేరు జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ లో ఉన్న వైయస్సార్ విగ్రహానికి శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు,మాజీ శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి , నాయకులు పాల్గొని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు, అనంతరం జిల్లా ప్రాంతీయ హాస్పిటల్లో గర్భిణులకు పాలు రొట్టెలు పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు చేపట్టారు. వైసిపి నాయకులుసీదరి రాంబాబు, నుర్మని మత్యకొండం నాయుడు సీదరి మంగ్లన్న దొర, వంజారి సీతారాం నాయుడు,గబ్బడ చిట్టిబాబు,శరభ సూర్యనారాయణ,వంతాల రాంబాబు,గల్లెలి లింగమూర్తి, కూడ సురేష్ కుమార్, గుబ్బడి శేఖర్, సిర్మ పండన్న, గొల్లోరి నీలకంఠం, ముదిలి సత్యనారాయణ, పాంగి ఆంథ్రేయ,కుంతూరు నరసింహ మూర్తి,పలాసి రామారావు,ముదిలి సుదర్శన్,పాంగి నాగరాజు,మోద బాబురావు, కురిడే వలసయ్య,దన్నేటి పలాసి రాంబాబు,బోనంగి రమణ, లకే సత్యవతి,గిడ్డి విజయలక్ష్మి,కోడ సుశీల, సురబంగి రామక్రిష్ణ, లస్సంగి మాలన్న పాంగి చిట్టిబాబు, గల్లాంగి లక్ష్మికొండమ్మ,బద్నాయిని రాజారావు,పాంగి ఆనంద్,పాంగి రాజేష్, కిల్లో శ్రీను,గెమ్మెలి ఈశ్వరరావు,పాంగి సూరిబాబు,సీదరి లింగమూర్తి, మర్రి బాలు, ప్రశాంత్, తుబూరు బాలు,కూడ మహేష్, నుర్మని నాగం నాయుడు,ఏం.. రాజాం నాయుడు, కొలపరి లక్ష్మణ రావు,అల్లడ అశోక్,వంతాల మహేష్, టి. రవి కుమార్, కిరణ్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విజన్ యాక్షన్ పై చైర్మన్ దొన్నుదొర సమీక్ష సమావేశం



అరకు రూరల్ , జూలై 8, ప్రభాతవార్త :

అరకు నియోజకవర్గంలో 48 వేల 281 కుటుంబాలకు గాను ఇప్పటికే 28,395 కుటుంబాలను 3 వేల 507 మంది మార్గదర్శకులు దత్త తీసుకునే ప్రక్రియ పూర్తయిందని తెలుగుదేశం పార్టీ అరకు లోయ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ చైర్మన్ డా సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. బుధవారం దొన్ను దొర క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్ సివీఏపీ పై అయన సమీక్షించారు. కార్యక్రమంలో అరకు లోయ ఎంపీడీవో వీసం ప్రసాద్, ఎన్ ప్రొఫెషనల్ డి శ్రీనివాస్, సీ విఏపీ సభ్యులు టిడిపి అరకులోయ మండల అధ్యక్షులు మహదేవ్, మాజీ ఎంపీటీసీ వంతల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యంతరాలు ఉంటే నేడు సమర్పించాలి

పాడేరు,జూలై 8,ప్రభాతవార్త;

గిరిజన సంక్షేమశాఖ పరిధిలో గల అనగా పూర్వపు విశాఖపట్నం జిల్లా ప్రస్తుతం అనకాపల్లి, విశాఖపట్నం ,అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేయుచున్న అర్హతగల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను వసతి గృహ సంక్షేమ అధికారి గ్రేడ్-2 గా బదిలీ చేయుటకు ప్రవిజనల్ పేనల్ లిస్ట్ తయారు చేసి ఉపసంచాలకులు (గి.సం) పాడేరు వారి కార్యాలయంలో నోటీసు బోర్డులో పెట్టడం జరిగిందని కావునాఅర్హులైన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు లిస్ట్ పై ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో పాడేరు ఉపసంచాలకులు కార్యాలయానికి ఈ నెల 9 వ తేదీ (శుక్రవారం)లోపు సమర్పించాలని డిడి పీబీకే పరిమళ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సత్వర న్యాయ పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్

ఎలమంచిలి, జూలై 8, ప్రభాతవార్త:

భారతదేశ వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులలో 11 వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు సీనియర్ డివిజన్ సింగిల్ జడ్జి పి. విజయ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న రాజీ చేసుకోదగ్గ క్రిమినల్ కేసులు, అన్ని రకాల సివిల్ కేసులు, మోటారు వాహన కేసులు, డీవీసీ కేసులు, మనోవర్తికి సంబంధించిన కేసులు, కుటుంబ వివాదాలు, బ్యాంకు బకాయిలు, చెక్ బౌన్స్ కేసులు, వాహన ప్రమాద బీమా కేసులను ఈ లోక్ అదాలత్ ద్వారా వేగంగా పరిష్కరించుకోవచ్చని ఆమె వివరించారు.

9-7Pg7exHMNWJQE.qxd:9-7Pg7exHMNWJQE.qxd 1/1/02 7:50 AM Page 1





శాకంబరి ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలన చేస్తున్న అధికారులు

## దుర్గ గుడిలో ముమ్మరంగా శాకంబరి, ఆషాఢ ఉత్సవాల ఏర్పాట్లు

**ఇంద్రకీలాద్రి, జులై 8 ప్రభాతవార్త:** దుర్గమ్మ శాకంబరి మాతగా ఈనెల 27 నుండి 29 వరకు మూడు రోజుల పాటు భక్తులను అనుగ్రహించనున్నారు. ఈ సందర్భంగా ఇఒ వికె సీనా నాయక్ ఆదేశాల మేరకు రానున్న ఆషాఢ మాస ఉత్సవములు, శాకాంబరి ఉత్సవములు ఘనంగా నిర్వహించడానికి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కిషోర్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, ఇఇ రమాదేవి, డిఇఇలు రవీంద్ర అశోక్ కుమార్, ఏఇఇ చంద్రశేఖర్ ఇతర ఇంజనీరింగ్ సిబ్బందితో క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. క్యూలైన్లు ఏర్పాటు, పలు సౌకర్యాల కల్పనను పర్యవేక్షించారు. రానున్న వారం పది రోజుల్లో మరొకసారి పనులపై సమీక్షించి పనులు పూర్తిచేస్తామని కిషోర్ కుమార్, రంగారావులు తెలిపారు.

**భక్తుల విరాళాలు:** దుర్గమ్మ భక్తులు బుధవారం మొత్తం ముగ్గురు విరాళాలు అందించారు. దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి బుధవారం విజయవాడకు చెందిన కె.కిషోర్ కుమార్ కుటుంబసభ్యులు రూ.1,25,000లు విరాళం చైర్మన్ బొర్రా రాధాకృష్ణకు అందించారు. విశాఖపట్నంకు చెందిన ఎం.యుగంధర్ సీతారామయ్య సావిత్రి దేవి దంపతులు రూ.1,01,116లు విరాళం ఆలయాధికారులకు అందించారు. తాడేపల్లిగూడెంకు చెందిన ఎన్ గాంధీరెడ్డి రూ.1,11,116/ విరాళము నిత్యాన్నదాన పథకానికి అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు అనంతరం వారికి దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



ఎరువుల సరఫరా యాప్ గురించి రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశా

## రైతులకు ఎరువులు అందించేందుకు యాప్

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త:** పంటలు సాగుచేస్తున్న రైతులకు సకాలంలో సరిపడినన్ని ఎరువులు అందించేందుకు వ్యవసాయశాఖ ఏపి వ్యవసాయ సమాచార నిర్వహణా వ్యవస్థ (ఏపి ఎయిమ్స్) యాప్ ఉపయోగపడుతుందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా తెలిపారు. బుధవారం పెనుగంచిప్రోలులోని పిఏసిఎస్, ప్రైవేటు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసారు. ఈసందర్భంగా ఎరువులు కొనుగోలు చేసేందుకు వచ్చిన రైతుల నుండి యాప్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దుకాణాల్లో స్టాకు వివరాలను తనిఖీ చేసిన కలెక్టర్ యాప్ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎరువుల బ్లాక్‌మార్కెట్‌కు తెరలేపకుండా అత్యంత పారదర్శకంగా రైతులకు అందించేందుకు యాప్ ఉపయోగ పడుతుందన్నారు. ఆ ఈయాప్ ద్వారా సమగ్ర వ్యవసాయ సాంకేతిక సమాచారం రైతుల మొబైల్‌లో అందుబాటులో ఉంటుందన్నారు. ప్రతిరైతు ఈయాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఎరువుల సరఫరాకు సంబంధించిన సమస్యలు ఎదురైతే కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ నంబర్-91549 70454కు తెలియజేయాలని సూచించారు.

**పోషకాహారంతోనే విద్యార్థులకు ఆరోగ్యం:** విద్యార్థులకు అందించే పౌష్టికాహారమే వారి ఆరోగ్యవంతమైన భవిష్యత్‌కు పునాదిగా నిలుస్తుందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పేర్కొన్నారు. పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. పెనుగంచిప్రోలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల్లో బుధవారం మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును కలెక్టర్ తనిఖీ చేసారు. భోజనం సరుకుల నాణ్యతను పరిశీలించిన ఆయన భోజనాన్ని రుచిచూసారు.

## రాజధాని రైతులతో ఘర్షణ కేసులో వైసిపి నేతల పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని రైతులతో ఘర్షణ, దూషించిన కేసులో వైసిపి నేతలు దాఖలు చేసిన పిటిషన్ పై హైకోర్టు విచారణ చేసింది. దర్యాప్తునకు సహకరించాలని వైసిపి నేతలు పేర్ని నాని, అంబటి, తదితరులకు న్యాయస్థానం ఆదేశించింది. పిటిషనర్లకు నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలని ఐవోకు ఆదేశించింది. రాజధాని రైతులతో ఘర్షణ పడిన ఘటనలో వైసీపీ నేతలపై తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

## సాయికృష్ణ కేసును సిబిఐకి అప్పగించాలి హైకోర్టులో పిటిషన్.. విచారణ

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** సాయికృష్ణ మృతి కేసును సిబిఐకి అప్పగించాలని కోరుతూ దాఖలైన పిటిషన్ పై హైకోర్టు విచారించింది. కేసులో దర్యాప్తు పురోగతిపై నివేదిక ఇవ్వాలని సిట్‌ను హైకోర్టు ఆదేశించారు. డిజిపి, విజయవాడ పోలీసులు హైకోర్టును తప్పుదోవపట్టించారని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. అన్ని కేసులు డిజిపికి తెలియక పోవచ్చు, ఈ కేసులో దురుద్దేశాలు ఆపాదించడం సరికాదని న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ కేసులో ఆరుగుర్ని నిందితులుగా చేర్చి, అయిదుగుర్ని అరెస్ట్ చేశామని ఏజి తెలిపారు. విచారణను 3వారాలకు వాయిదా వేసింది.

## శ్రీవారి భక్తుడికి బెదిరింపు... తిరుపతిలో నిందితుడిపై కేసు

**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు వచ్చే భక్తులతో అసభ్యంగా ప్రవర్తించడం, అదనపు డబ్బులు డిమాండ్ చేయడం, బెదిరింపులకు పాల్పడడం మానసిక వేధింపులకు గురిచేయడం వంటి చర్యలను ఏమాత్రం సహించబోమని తిరుపతి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎల్. సుబ్బరాయుడు స్పష్టం చేశారు. తిరుమల టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక కేసులో నిందితుడిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. సికింద్రాబాద్‌కు చెందిన ఓ భక్తుడు తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచాడు. అనంతరం అరుణాచలం వెళ్లేందుకు ఇన్నోవా వాహనాన్ని నడిపే స్థానిక టాక్సీ డ్రైవర్ కుమార్‌తో రూ.12 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. కుటుంబ సభ్యుల సామాను ఎక్కువగా ఉండటంతో వాహనానికి క్యారియర్ అమర్చాలని కోరగా డ్రైవర్ అంగీకరించాడు. అయితే మరుసటి రోజు ఉదయం నిర్ణీత సమయానికి క్యారియర్ అమర్చకపోవడంతో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు బాధిత కుటుంబం మరో వాహనాన్ని ఏర్పాటు చేసుకుంది. దీనిపై ఆగ్రహం చెందిన డ్రైవర్ కుమార్, భక్తుల కుటుంబం మరో వాహనం ఎక్కకుండా అడ్డుకోవడమే కాకుండా, భక్తుడు ఆయన భార్యను బహిరంగంగా దుర్భాషలాడి తీవ్రంగా బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తిరుపతి పోలీసులు నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు చేసి, సంబంధిత వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకున్నారు

# కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శితో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భేటీ

- రూ.1000 కోట్ల ప్రతిపాదనలు మంజూరు చేయాలని వినతి
- అన్నమయ్య జిల్లాలో స్పోర్ట్స్ హబ్ ఏర్పాటు చేయండి



**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి వినీల్ కృష్ణతో ఏపీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమావేశమయ్యారు. ఏపీలో క్రీడా రంగ అభివృద్ధిని కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని అందించారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన 'ఖేలో ఇండియా' ద్వారా రూ.1000 కోట్ల నిర్మాణ పనుల ప్రతిపాదిత స్పోర్ట్స్ కాంప్లెక్సులు, మల్టీపర్పస్ హాల్, అథ్లెటిక్స్ ట్రాక్, ఫుట్‌బాల్ మైదానం, స్విమ్మింగ్ పూల్‌తో పాటు ఇతర ఆధునిక క్రీడా సదుపాయాలు ఏర్పాటు. ఈ ప్రాజెక్టుల ద్వారా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి క్రీడా మౌలిక వసతులు గణనీయంగా మెరుగుపడటంతో పాటు గ్రామీణ యువతకు నాణ్యమైన శిక్షణ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు లభిస్తాయని మంత్రి వివరించారు. అదేవిధంగా అన్నమయ్య జిల్లాలో ఆధునిక ఫుట్‌బాల్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు. ఈ మేరకు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి వినీల్ కృష్ణను మంత్రి లేఖ రాశారు. రాయచోటిలో ఆధునిక క్రీడా మైదానం నిర్మాణానికి రూ.42.62 కోట్ల కేంద్ర నిధులు కోరిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కేంద్ర సహకారంతో అన్నమయ్య జిల్లాలో స్పోర్ట్స్ హబ్ ఏర్పాటు దిశగా అడుగులు వేయాలన్నారు.

**బాక్సింగ్ అకాడమీ ఏర్పాటుకు అడుగులు:** ఆంధ్రప్రదేశ్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో బాక్సింగ్ అకాడమీ ఏర్పాటు లక్ష్యంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఢిల్లీలో ప్రముఖ భారత మాజీ బాక్సర్ విజేందర్ సింగ్ బనివాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో బాక్సింగ్ క్రీడాభివృద్ధి, యువతకు ప్రపంచస్థాయి శిక్షణా అవకాశాలు కల్పించడం, అకాడమీ స్థాపనకు సంబంధించిన అంశాలపై ఈ సందర్భంగా వారు చర్చించారు.



## కారుణ్య మరణాలకు మార్గం సుగమం

- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** తీవ్రమైన వ్యాధులతో బాధపడుతూ, ప్రాణాపాయ స్థితిలో నరకయాతన అనుభవించే రోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పించింది. ఇకపై వారికి కారుణ్య మరణం ప్రసాదించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాల అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన విధివిధానాలను రూపొందించింది. ఏపి వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదించారు. అందుకు సంబంధిత విధి, విధానాలను మీడియాకు విడుదల చేసారు.

**కష్టిదట నరకయాతన:** కొందరు రోగులు తీవ్రమైన వ్యాధుల బారిన పడతారు. వైద్య చికిత్సలకు ఏమాత్రం లొంగని స్థితికి చేరుకుంటారు. తిరిగి కోలుకునే అవకాశం అస్సలు ఉండదు. కేవలం వెంటిలేటర్ సహాయంతోనే కృత్రిమంగా ఊపిరి పీల్చుకుంటారు. మరణానికి చేరువై, ఆస్పత్రి పడకలపై వారు పడే నరకయాతన వర్ణనాతీతం. ఇలాంటి వారికి తాజా నిర్ణయం ఎంతో ఊరటనివ్వనుంది. వ్యాధి నుంచి కోలుకునే అవకాశం లేక చికిత్స పేరిట నానా ఇబ్బందులు పడేవారికి ఇది విముక్తిని ప్రసాదించనుంది. కొత్త మార్గదర్శకాలతో అందరికీ మేలు జరగనుంది. రోగుల స్వయం నిర్ణయాధికారాన్ని ఈ నిబంధనలు గౌరవిస్తాయి. ప్రాణాపాయ స్థితిలో చికిత్సను అందించే వైద్యులకు చట్టపరమైన రక్షణ లభిస్తుంది. అలాగే కారుణ్య మరణానికి సంబంధించి కఠిన నిర్ణయాలు తీసుకునే రోగుల కుటుంబ సభ్యులకు కూడా ఇబ్బందులు తప్పుతాయి. వారికి న్యాయపరమైన రక్షణ కవచంలా ఈ మార్గదర్శకాలు ఉపయోగపడతాయి. కారుణ్య మరణం ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిబంధనలను పక్కాగా అమలు చేయాలని ఆదేశించింది. దీనికోసం ప్రత్యేకంగా ఉన్నతాధికారులకు బాధ్యతలు అప్పగించింది. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తారు. జిల్లా స్థాయిలో డీఎంహెచ్‌ఓలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యులను చేసింది. వీరు మార్గదర్శకాలు అమలును నిశితంగా పరిశీలిస్తారు.

# రిమ్స్ విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలందించండి

- కడప కలెక్టర్, డిఎంహెచ్ఒకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత ఆదేశం



**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** కలుషిత ఆహారం కారణంగా రిమ్స్ మెడికల్ హాస్టల్ విద్యార్థినులు అస్వస్థత గురికావడంపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత ఆందోళన వ్యక్తంచేశారు. విద్యార్థినుల ఆరోగ్యంపై ఆరా తీస్తూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ చెరకూరి శ్రీధర్, డిఎంహెచ్ఒ డాక్టర్ రవి రాథోడ్‌లను ఫోన్‌లో ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థినులు అస్వస్థతకు గురికావడంపై నివేదికివ్వాలని ఆదేశించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని, రిమ్స్‌లో ఉంచే వైద్య సేవలు అందిస్తున్నామని మంత్రి సవితకు జిల్లా కలెక్టర్ చెరకూరి శ్రీధర్, డిఎంహెచ్ఒ డాక్టర్ రవి రాథోడ్ వివరించారు. ఈ సందర్భంగా మంత్ర సవిత స్పందిస్తూ, విద్యార్థినులకు నిరంతరం వైద్యుల పర్యవేక్షణలో ఉంచి, మెరుగైన వైద్య సేవలందించాలని మంత్రి సవిత ఆదేశించారు. విద్యార్థినుల పట్ల నిరక్ష్యం చూపితే సహించేది లేదన్నారు. హాస్టల్‌లో మిగిలిన విద్యార్థినులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించాలని, తాజా ఆహారంతో పాటు వేడి చేసి చల్లార్చిన నీటి మాత్రమే అందించాలని స్పష్టం చేశారు. వాతావరణంలో మార్పులు దృష్ట్యా మరింత అప్రమత్తంగా ఉండాలని మంత్రి సవిత దిశానిర్దేశం చేశారు.

**డైట్ ఛార్జీల పెంపుపై మంత్రి సవిత హర్షం**

అన్ని సంక్షేమ గురుకులాలు, హాస్టళ్లలో విద్య నభ్యసించే విద్యార్థుల డైట్ బిల్లులు పెంచుతూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోడంపై రాష్ట్ర బిసి, ఇడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. ఎంజెపి స్కూళ్ల శాశ్వత భవన నిర్మాణాలకు రూ.500 కోట్ల సాస్కి నిధులు మంజూరు చేస్తూ సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీచేశారు. బీసీ బిడ్డల విద్య పట్ల సీఎం చంద్రబాబుకున్న చిత్తశుద్ధికి డైట్ ఛార్జీల పెంపుతో పాటు సాస్కి నిధులు మంజూరే నిదర్శనమన్నారు. ఈ మేరకు మంత్రి సవిత ప్రకటన చేశారు.

## మంత్రిపై అసభ్యకర పోస్ట్... నిందితుడు అరెస్ట్



**సాలూరు, జులై 8 ప్రభాతవార్త:** రాష్ట్రమంత్రి సంధ్యారాణిపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన యువకుడ్ని అరెస్టు చేశామని రూరల్ సిఐ అప్పలనాయుడు తెలిపారు. బుధవారం సర్కిల్ ఆఫీస్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ, గత నెల 16న మంత్రి సంధ్యారాణి పిపిఎం వెళుతుండగా మధ్యలో అస్వస్థకు గురయ్యారని తక్షణమే విజెడ్‌ఎంలో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అలాగే దీనిపై సోషల్ మీడియా వేటున్యూస్ లో మంత్రి సంధ్యారాణికి అస్వస్థత అనే వార్త వచ్చిందన్నారు. దీనిని ఆసరాగా తీసుకుని బొబ్బిలి పరిధి పోలవాని వలసకు చెందిన ముంగి వేణు అసభ్యకర అనుచిత వ్యాఖ్యలు మంత్రి సంధ్యారాణి గురించి కామెంట్ పోస్ట్ చేసాడన్నారు. ఈనెల 2వ తేదీన రూరల్ పోలీస్ స్టేషన్‌లో మక్కువ మండలం గుళ్లా వేణు ఫిర్యాదు చేయగా కేసునమోదు చేశామన్నారు. ఈ మేరకు దర్యాప్తులో భాగంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం (టెక్నాలజీ) ఉపయోగించి ఆ యువకుడిని ఐడి గుర్తించి వెంటనే అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ప్రజాప్రతినిధులపై ఇలాంటి తప్పుడు పోస్టులు పెడితే చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. రూరల్ ఎస్.ఐ. రవీంద్రరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

# సత్యవేడు టిడిపిలో అంతర్గత పోరు

- ఎమ్మెల్యే ఆదిమూలం, కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డిలపై శ్రేణుల్లో అసంతృప్తి

**సత్యవేడు, జులై 8 ప్రభాతవార్త:** సత్యవేడు నియోజకవర్గంలో టిడిపి అంతర్గత పోరు రాజకీయాలు రోజు రోజుకు ఆసక్తికరంగా మారుతు న్నాయి. ఒక వైపు సస్పెన్షన్‌కు గురైన ఎమ్మెల్యేపై చర్యలు ఎత్తివేస్తారనే ప్రచారం జరుగుతుండగా, మరో వైపు పార్టీ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ కూర పాటి శంకర్‌రెడ్డి పార్టీ కోసం కష్టకాలంలో శ్రమించిన సీనియర్ నాయ కులు, కరుడుగట్టిన కార్యకర్తలను సమన్వయం చేయడంలో విఫలమవు తున్నారనే అసంతృప్తి కేడర్‌లో వ్యక్తమవుతోందనే చర్చ సాగుతోంది. పార్టీ అధికారంలో లేని సమయంలో జెండాను భుజాన వేసుకుని పనిచేసిన కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత దక్కకపోగా, ఇటీవల ఇతర పార్టీల నుంచి ముఖ్యంగా వైసిపి నుంచి వచ్చిన నాయకులకు అధిక ప్రాధాన్యం లభిస్తోందనే భావన కేడర్‌లో పెరుగుతోందని పలువురు కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. దీంతో ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి అండగా నిలిచిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు నిరాశకు గురై తిరిగి సస్పెన్షన్‌కు గురైన ఎమ్మెల్యే వర్గం వైపు మొగ్గు చూపుతున్నారనే రాజకీయ విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉందనే ఆందోళన కూడా పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. కేడర్‌ని ఏకతాటిపైకి తీసుకురావాల్సిన సమయంలో అంతర్గత విబేధాలు మరింత పెరిగితే పార్టీకి నష్టం కలిగే అవకాశం ఉందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

ఈ పరిణామాలపై పార్టీ అధిష్టానం ఎప్పుడు దృష్టి సారిస్తుంది? కేడర్ అసంతృప్తికి ఎప్పుడు చెక్ పెడుతుంది? పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు న్యాయం జరిగేలా ఎలాంటి చర్యలు తీసుకుంటుంది అనే ప్రశ్నలు ప్రస్తుతం టిడిపి శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారాయి. అదేవిధంగా సస్పెన్షన్‌కు గురైన ఎమ్మెల్యేపై పార్టీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది. సస్పెన్షన్‌ను ఎత్తివేస్తుందా? లేక ప్రస్తుత పార్టీ ప్రోగ్రామ్స్ కో-ఆర్డినేటర్ అందరిని సమన్వయం చేసుకుంటూ కేడర్‌ని ఒకే తాటిపైకి తీసుకు వెళ్ళగలరా? అనే ప్రశ్నలు కూడా కార్యకర్తల్లో చర్చకు దారితీస్తున్నాయి. ఈ సందిగ్ధ పరిస్థితికి పార్టీ అధిష్టానం త్వరలోనే స్పష్టత ఇచ్చి, సత్యవేడు నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసే నిర్ణయం తీసుకోవాలని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నెల్లూరులో 7వేల మంది విద్యార్థులకు 14న మంత్రి నారాయణ సైకిళ్ల పంపిణీ

- డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ వెల్లడి



**నెల్లూరు(వైద్యం), జులై 8 ప్రభాతవార్త:** పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అద్భుతమైన నిర్ణయం తీసుకున్నారని నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ కొనియాడారు. బుధవారం స్థానిక వి.ఆర్.సి గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మంత్రి నారాయణ తాను చిన్నతనంలో హరినాథపురంలో నుంచి విఆర్‌సి గ్రౌండ్‌కు నడిచి వచ్చి చదువుకుంటూ పడిన ఇబ్బందులను గుర్తుచేసుకుంటూ, ఏ పేద విద్యార్థి కూడా దూరం భారం వల్ల ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం వైపు నుంచి ఒక్క రూపాయి కూడా ఆశించకుండా, తన సొంత డబ్బులు, కుటుంబ సంపాదనతో ఒక్కొక్కటి దాదాపు 6,000 విలువ చేసే సైకిళ్లను విద్యార్థినులకు, విద్యార్థులకు విడివిడిగా ప్రత్యేకంగా డిజైన్ చేయించారని రూప్ కుమార్ యాదవ్ తెలిపారు. నెల్లూరు నగర పరిధిలోని 15 హైస్కూళ్లు, రూరల్ పరిధిలోని 8 హైస్కూళ్లు కలిపి మొత్తం 23 హైస్కూళ్లకు చెందిన 8, 9, 10 తరగతుల చదువుతున్న సుమారు 7వేల మంది విద్యార్థులకు వీటిని అందజేస్తున్నారని వివరించారు. 14న జరిగే ఈ సైకిళ్ల పంపిణీ మహోత్సవ కార్యక్రమానికి మంత్రి నారాయణతో పాటు నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక హబ్‌గా ప్రకాశం

- పెట్టుబడులకు ఇండస్ట్రియల్ పార్కులు సిద్ధం
- పారిశ్రామికవేత్తలకు కలెక్టర్ ఆహ్వానం



**ఒంగోలు, జులై 8 ప్రభాతవార్త:** ప్రకాశం జిల్లాను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దడంపై జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ప్రత్యేక దృష్టి పెట్టారు. అందుబాటులో ఉన్న సహజ వనరులు, మానవ నవరులను సమర్ధంగా వినియో గించడం ద్వారా జిల్లాను పారిశ్రా మికంగా మరింత అభివృద్ధి చేసేలా చర్యలను వేగవంతం చేశారు. గత నెలలో బిజినెస్ ఎలైట్ మీట్‌ను విజయవంతంగా నిర్వహించడం ద్వారా పెట్టుబడిదారుల దృష్టిని జిల్లా వైపు ఆయన మరల్చారు. ఇదే క్రమంలో జిల్లాలోని ఎంఎస్‌ఎంఈ పార్కులలో కాళీగా ఉన్న ప్లాట్‌లలో పరిశ్రమల యూనిట్లు స్థాపించేందుకు ఐత్సాహిక పారిశ్రామికవేత్తలకు జిల్లా యంత్రాంగం రెడ్ కార్పెట్ పరిచి ఆహ్వానిస్తోంది. జిల్లాలో పారిశ్రామిక ప్రగతిపై ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాలోని పరిస్థితిని కలెక్టర్ వివరించారు. ఇప్పటికే పారిశ్రామిక పార్కులు, పారిశ్రామిక వాడలు, ఎంఎస్ఎంఈ పార్కులు, ఆటో నగర్‌లు వంటివి అభివృద్ధి చేసి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కేటాయించింది. కందుకూరు నియోజక వర్గంలోని బిపిసిఎల్, ఇండోసోల్, రామాయపట్నం పోర్టు, జిందాల్ స్టీల్ వంటి భారీ పరిశ్రమలకు భూములను కేటాయించి మెగా ఇండస్ట్రియల్ హబ్‌గా ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది. మరో వైపు దొనకొండలో రక్షణ రంగానికి చెందిన బిడిఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థకు కూడా భూములను కేటాయించింది. ఈ నేపథ్యంలో ఈ భారీ పరిశ్రమలకు అనుబంధ పరిశ్రమలు రావడానికి ఆస్కారం కలిగింది. దీని వలన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు నెలకొల్పుటకు అవకాశం లభించింది. సదరు పరిశ్రమలు నెలకొల్పుటకు ఎపిఐఐసి తమ పారిశ్రామిక పార్కులు, ఎంఎస్ఎంఇ పార్కులలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్లాట్లను, మౌలిక సదుపాయాలను కల్పించి అందుబాటులో ఉంచింది.

# తీగ లాగారు.. డొంక కదిలింది! పైసల కోసం పైశాచికం

- హంతకులను పట్టించిన అప్పడాలు
- ఇద్దరు మూగ, చెవిటి నిందితులు అరెస్ట్



**అనంతపురం(క్రైమ్), జులై 8 ప్రభాతవార్త:** పైసల కోసం పైశాచికంగా హత్య చేశారు. హంతకులిద్దరూ మూగ, చెవిటి కావడం గమనార్హం. తమకు సన్నిహితంగా వున్న ఓ వ్యక్తిపై పెట్రోల్ పోసి కిరాతకంగా హత మార్చారు. ఆధారాలు లేకుండా మాయం చేశారు. చివరకు అప్పడాల ప్యాకెట్ హంతకులను పట్టించింది. పోలీసులు చిన్న అప్పడాల ప్యాకెట్లు ఆధారంగా హత్య కేసును చాకచక్యంగా ఛేదించారు. దీంతో నిందితులు కటకటాల పాలయ్యారు. నిర్మానుష్య ప్రాంతంలో పెట్రోల్ పోసి తగులబెట్టిన ఓ గుర్తు తెలియని వ్యక్తి డెడ్ బాడీ క్లూస్ టీమ్‌కు కూడా సవాల్ విసిరిన క్రైమ్ సీన్.. అక్కడ దొరికిన ఒకే ఒక్క 'అప్పడాల ప్యాకెట్' ఆధారంగా దర్యాప్తును తమిళనాడు, కర్ణాటక సరిహద్దుల వరకు తీసుకెళ్లి కేసును రాయదుర్గం రూరల్ సర్కిల్ పోలీసులు ఛేదించారు. నిందితులు ఇద్దరూ మూగ, చెవిటి వారు కావడం ఈ కేసులో మరో సంచలనంగా మారింది. వివరాల మేరకు 23.06.2026 తేదీన డి. హిరేహాల్ మండలం, పులకుర్తి గ్రామ శివారులోని వ్యవసాయ పొలాల్లో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. హంతకులు ఆ వ్యక్తిని దారుణంగా హత్య చేసి, ఎవరూ గుర్తుపట్టకుండా ఉండేందుకు శవాన్ని పెట్రోల్ పోసి పూర్తిగా తగులబెట్టారు. విఆర్ఒ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డి. హిరేహాల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. కేసును సవాల్‌గా తీసుకున్న ఎస్పీ జగదీష్ సూచనలతో డాగ్ స్క్వాడ్, వేలిముద్రల నిపుణులు, ఫోరెన్సిక్ బృందాలు రంగంలోకి దిగాయి. కళ్యాణదుర్గం డిఎస్పీ రవిబాబు నేరస్థలాన్ని పరిశీలించి కీలక సూచనలు చేశారు. రాయదుర్గం రూరల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ నేతృత్వంలో హిరేహాల్, బొమ్మనహాల్, కనేకల్ ఎస్ఐలతో ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి. సగం కాలిన కన్నడ వార్తాపత్రిక, ఒక అప్పడాల ప్యాకెట్, కాలిన దుస్తుల అవశేషాలు, జంధ్యం లభించాయి. వీటిని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపారు.

'అప్పడాల ప్యాకెట్'తో మృతుడి గుర్తింపు: క్రైమ్ సీన్ వద్ద దొరికిన అప్పడాల ప్యాకెట్ తయారీ సంస్థ తమిళనాడులోని చెన్నైలో ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. ఆ సరుకు ఎక్కడెక్కడికి సరఫరా అవుతుందో ఆరా తీశారు. ఆ సమాచారంతో కర్ణాటకలోని బళ్లారి డిస్ట్రిబ్యూటర్లను విచారించారు. బళ్లారి పట్టణంలో అప్పడాలు విక్రయించే ఓ మూగ, చెవిటి వ్యక్తి గురురాజు రావు కొన్ని రోజులుగా కనిపించడం లేదని తెలిసింది. గురురాజు రావు కుటుంబ సభ్యులను సంప్రదించి, సంఘటనా స్థలంలో దొరికిన ఆనవాళ్లతో మృతుడు గురురాజు రావు అని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. గురురాజు రావు మరణించిన తర్వాత కూడా అతని ఎటిఎం కార్డు ద్వారా బళ్లారిలోని వివిధ ఎటిఎంలలో నగదు డ్రా అయినట్లు పోలీసులు గుర్తించారు. ఎటిఎంల సిసిటివి ఫుటేజీలను పరిశీలించగా నగదు డ్రా చేసిన వ్యక్తి శారీరక కదలికలు, సైగల ఆధారంగా అతడు బళ్లారి రూరల్ సంజీవరాయణకోట గ్రామానికి చెందిన బసవరాజుగా గుర్తించారు. టెక్నికల్ టీమ్, కాల్ డేటా విశ్లేషణతో ఈ నేరంలో మించేరి గ్రామానికి చెందిన కొట్రేష్ ప్రమేయం కూడా ఉన్నట్లు తేలింది. నిందితులు బసవరాజు (మూగ చెవిటి వ్యక్తి), కొట్రేష్ (మూగచెవిటి వ్యక్తి) బుధవారం డి. హిరేహాల్ మండలం ఓబులాపురం క్రాస్ వద్ద రాయదుర్గం రూరల్ సిఐ వెంకటరమణ బృందం అరెస్ట్ చేశారు. నిందితులిద్దరూ ఇద్దరూ మూగ, చెవిటి వారు కావడంతో, సైగలు తెలిసిన స్పెషల్ ఎక్స్‌పర్ట్స్ సాయంతో వారి శైలిలోనే విచారించి నిజాన్ని రాబట్టారు. గురురాజు రావు అప్పడాల వ్యాపారం, పూజారి వృత్తి ద్వారా బాగా డబ్బు సంపాదిస్తున్నాడని, ఆ డబ్బు దోచుకోవడానికే ఈ కుట్ర పన్నామని నిందితులు అంగీకరించారు. గత నెల 22న గురురాజు రావును నమ్మించి టివిఎస్ ఎక్స్‌ఎల్ వాహనంపై నేమకల్ రోడ్డు నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ మద్యం తాగించి, మత్తులోకి వెళ్లాక కళ్లలో కారంపొడి చల్లి, తాడుతో గొంతు బిగించి హత్య చేశారు. ఆపై శవాన్ని పెట్రోల్ పోసి తగులబెట్టి, అతని బైక్, మొబైల్, ఎటిఎం కార్డుతో పరారయ్యారు. మృతుడికి చెందిన టివిఎస్ ఎక్స్‌ఎల్ బైక్, ఎటిఎం కార్డు, సెల్‌ఫోన్, మృతుడు అమ్మకానికి తెచ్చుకున్న అప్పడాల మూటను స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి ప్రత్యక్ష సాక్ష్యాలు లేని ఈ ఆనవాళ్లు లేని కేసును శాస్త్రీయ దర్యాప్తు, ఫోరెన్సిక్ నివేదికలు, సిసిటివి విశ్లేషణల ద్వారా విజయవంతంగా ఛేదించిన దర్యాప్తు బృందాన్ని ఎస్పీ అభినందించారు. సమర్థవంతంగా పర్యవేక్షించిన కళ్యాణదుర్గం డిఎస్పీ రవిబాబును, దర్యాప్తు అధికారి రాయదుర్గం రూరల్ సిఐ వెంకటరమణను, ప్రత్యేక బృందాలలను, ఐటీ కోర్ ఫోరెన్సిక్ సిబ్బందిని ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

vsp12:vsp12.qxd 08-07-2026 20:59 Page 1



## కొడుకు ఆకస్మిక మృతితో ఆగిన తల్లి గుండె..!

### గాంకొండలో అలముకున్న విషాదఛాయలు





కొయ్యూరు, జులై 8, ప్రభాతవార్త :

కొడుకు ఆకస్మిక మరణ వార్త విన్న మాతృమూర్తి కూడా మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండలంలో నడింపాలెం పంచాయితీ శివారు గ్రామమైన గాంకొండకు చెందిన పోత్తూరు సత్యనారాయణ(46) బంధువులు శుభకార్యానికి జీకే వీధి మండలం గండేపల్లి వెళ్లి వారం రోజులు పాటు అక్కడే ఉండడంతో మలేరియా టైఫాయిడ్ జ్వరంతో రావడంతో మంగళవారం పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పొంది ఇంటికి తిరిగి వచ్చారు. అదే సమయంలో తల్లి పోత్తూరు రాజులమ్మ(70) గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉంది. దీంతో ఆమెను చూస్తూ ఒక్కసారిగా అపస్మారక స్థితికి చేరుకొని మంగళవారం రాత్రి 11 గంటలు సమయంలో సత్యనారాయణ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కొడుకు మరణ వార్త విన్న తల్లి కుప్పకూలి పోయి వెంటనే రాజులమ్మ కూడా ఒక్కసారిగా గుండె ఆగిపోయి మరణించినట్లు కుటుంబీకులు తెలిపారు. పోత్తూరు సత్యనారాయణ కు పెళ్లి కాకపోవడంతో తనకంటే తన కొడుకు ముందు చనిపోతే ఎవరు చూసేవారు ఉండరని తాను వెంటనే చనిపోతానని ఎప్పుడు చెబుతూ ఉండేదని అదే విధంగా కొడుకు మరణ వార్త విన్న తల్లి మృతి చెందడంతో గ్రామస్తులంతా షాకుకు గురయ్యారు. దీంతో ఒకే కుటుంబానికి చెందిన తల్లి కొడుకు మృత్యువాత పడడంతో గ్రామంలో విషాదఛాయలు అలుము కోవడంతో కుటుంబీకులు గ్రామస్తులు బోరున విలపిస్తుండటంతో పరామర్శించేందుకు వెళ్లినవారు కంటతడి పెట్టుకున్నారు.

## జిల్లా కలెక్టరేట్ పికెటింగ్ విజయవంతం చేయండి



పాడేరు,జులై8, ప్రభాతవార్త:

ఈ నెల14 వ తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్ పీకేటింగ్ విజయవంతం చేయండి అల్లూరి సీతారామరామరాజు జిల్లా ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ( ఫ్యాప్టో )చైర్మన్ రావుల జగన్ మోహన రావు సెక్రెటరీ జనరల్ పలాసి కర్రన్న ఆధ్వర్యంలో గురువారం ఎ పీ టి ఎఫ్ జిల్లా కార్యాలయంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సమావేశంలో 14వ తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే పీకేటింగ్ ను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చైర్మన్ జగన్ మోహన రావు మాట్లాడుతూ 12వ పీ ఆర్ సి కమిషన్ ను వెంటనే ఏర్పాటు చేసి( ఐ ఆర్ )ఇంటీరిమ్ రిలీఫ్ 30%ప్రకటించాలని ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ( టెట్ )రద్దు చేయాలనీ డిమాండ్ చేసారు, సెక్రెటరీ జెనరల్ కర్రన్న మాట్లాడుతూ పెండింగ్ లొ ఉన్నా 5 డి ఎ లను వెంటనే మంజూరు చేయాలనీ డిమాండ్ చేసారు అలానే ఈ సమావేశంలో ఫ్యాప్టో కార్యదర్శి వి..మహేష్ మాట్లాడుతూ ఎజూం విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనీ కోరారు ఈ సమావేశంలో ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు జా. సేసాగిరి, డి టీ ఎఫ్ నాయకులు మఠం వెంకటరమణ నాయుడు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి పెద్ద మొత్తంలో ఉపాధ్యాయులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రఘునాథ్, ఏ పీ టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందరం, కే.. పోతురాజు, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## సర్ శతశాతం పూర్తికి నేతలు, కార్యకర్తల సహకారం అవసరం



కొయ్యూరు, జులై 8, ప్రభాతవార్త :

ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ (సర్ )శత శాతం పూర్తి కావాలంటే రాజకీయ నాయకులు, కార్యకర్తలు బూత్ లెవెల్ ఆఫీసర్లకు సహకారం అందించడం తప్పనిసరని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు పేర్కొన్నారు. ఈ నెల పదో తేదీ లోపు నూరు శాతం ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ పూర్తి కావా లని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని . దీనికి మరో రెండు రోజులు మాత్రమే సమయం ఉన్న నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు సహకారం అందిస్తేనే సర్ శతశాతం పూర్తవుతుందన్నారు. తోట దొరబాబు. మాట్లాడుతూ– కొయ్యూరు మండలంలో 56 బూత్ లు ఉండగా మరో రెండు బూత్ లు పెరిగాయని బుదరాళ్ల పంచాయతీలో ఒక బూత్. అంతాడ పంచాయితీలో ఒక బూత్ పెరిగాయని మొత్తం 58 బూత్‌లు అయ్యాయని అన్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇంఛార్జి లు కూనిశెట్టి చంద్రరావు, బేతాళ అప్పారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు మేడి బోయిన సత్తిబాబు, బూత్ ఇన్చార్జిలు అల్లు బాలరాజు, లోచల రమణ, తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ నిర్మాణానికి దొన్నుదొర శంకుస్థాపన



అరకు రూరల్, జులై 8, ప్రభాత వార్త:

అరకు లోయ మండలం పద్మాపురం పంచాయతీ ప్రజల తాగునీటి కష్టాలను తీర్చాలన్న సంకల్పంతో బుధవారం ఆ గ్రామంలో పదివేల లీటర్ల నీటి సామర్థ్యం గల రక్షిత మంచినీటి ట్యాంకు నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి, ఏపిఎస్ ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్ దా సియ్యారి దొన్ను దొర శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా దొన్ను దొర మాట్లాడుతూ ఎంతోకాలంగా పద్మాపురం గ్రామస్తులు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్యకు పరిష్కారం చూపాలని గతంలో అనేకసార్లు ప్రయత్నం చేశామని అది సాధ్యం కాలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తాను పద్మాపురం, అరకు లోయ టౌన్షిప్, అరకు గ్రామాల అభివృద్ధి కోసం అనేక ప్రణాళికలను సిద్ధం చేశామని దానిలో భాగంగా పద్మాపురం మినీ రిజర్వాయర్, తాగునీటి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని ప్రత్యేకంగా డిపిఆర్ సిద్ధం చేసి ప్రభుత్వానికి అందించా మన్నారు. భవిష్యత్తులో తమ అందించిన ప్రతిదానికి నిధులు మంజూరై పనులు ప్రారంభమవుతాయని. తొలుత ప్రజల కనీస అవసరమైన తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ఐదు లక్షల నిధులను మంజూరు చేసిందన్నారు. పద్మాపురంలో తాగునీటి సమస్య పరిష్కారం చూపుతూ పదివేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పద్మాపురం గ్రామం గిరిజన ప్రజలు తరఫున చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ట్యాంక్ నిర్మాణం పూర్తయి ప్రజలకు సురక్షితమైన నీరు అందించాలని సంకల్పంతో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మండల అధ్యక్షుడు లోకోయి మహాదేవ్, మాజీ ఎంపిటిసి వంతల వెంకటరావు,టిడిపి కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### టీడీపీ మండల స్థాయి సమావేశంలో అధ్యక్షుడు కాకూరు చంద్రరావు



కొయ్యూరు, జులై 8, ప్రభాతవార్త :

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించా లని మండల టిడిపి నిర్ణయిం చింది. సీఎం చంద్రబాబు ఆదేశాలు మేరకు బుధవారం మండలం రామణాపల్లిలో మండల పార్టీ అధ్యక్షుడు కాకూరు చంద్ర రావు అధ్యక్షతన నెలలో రెండవ బుధవారం నాడు మండల బాడీ సమావేశం ఏర్పాటు చేసారు. మండల అధ్యక్షులు, కార్యకర్తలు నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ– కూటమి ప్రభుత్వం అందిస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు పనిచేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని మండలంలోని 33 పంచాయితీలు, 14 ఎంపీటీసీ సెగ్మెంట్లను కూటమి నాయకులు కైవసం చేసుకోవాలని అందుకోసం ప్రతి ఒక్క కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలని, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి సర్ కార్యక్రమం నకు మండలంలోని ఉన్నటువంటి గ్రామ కమిటీ అధ్యక్షులు బూతు ఇన్చార్జీలు యూనిటీ ఇన్చార్జీలు క్లస్టర్ ఇన్చార్జిలు సేవా మిత్రులు నాయకులు బిఎల్ఓ లతో కలిసి ఇంటింటికి ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో పాలు పంచుకోవాలని, పార్టీలో ఎటువంటి గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పిటిసి గాడి శ్రీరామ మూర్తి,దుచ్చరి చిట్టిబాబు, గుమ్మా పెద్ద కొండలరావు, లోత భీమరాజు, పీట సింహాచలం, బి.శివరామరాజు, కురుజు శ్రీను బాబు,బాసి,బండేని సన్యాసిరావు,కిముడు శ్రీరాములు,పల్లి ధారబాబు, గోవిందు,మంట హరిబాబు వనగల స్వామి నాయుడు నల్లగొండ నాయుడు, కోసూరి రాంబాబు,సప్పి మురళి కృష్ణ, నాగరాజు,సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఎల్ఓలతో సమన్వయం చేసుకోవాలి



దుంబ్రిగుడ , జులై 8 ప్రభాతవార్త:

బీఎల్ఎలతో సమన్వయం చేసుకుని ఓటర్లను విధిగా చేర్చేలా యూనిట్ ఇన్చార్జీలు కృషి చేయాలని తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరావు అన్నారు. మండల కేంద్రంలోని కిడారి భవన్లో తెదేపా మాసాంతర క్లస్టర్, బూత్ ఇన్చార్జిల సమావేశం జరిగింది. ఇంటింటికెళ్లి ప్రతిఒక్కరిని భాగస్వాములు చేసి ఓటర్లు చేర్చే ప్రక్రియకు కృషి చేద్దామన్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో డిజిటలైజేషన్ ప్రక్రియలో ఫారాలను అందజేసినప్పటికి ప్రస్తుత వ్యవసాయ సీజన్తో వాటి సవరింపుకు గిరిజనులు నోచుకోవడం లేదన్నారు. అటువంటి వారికి చైతన్యం చేసి పూర్తిస్థాయిలో ఓటర్లుగా చేర్పించే ప్రక్రియను చేపడదామని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు, మండల కార్యదర్శి రవి, టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి, యూనిట్ ఇన్చార్జిలు రామునాయుడు , తదితరులు పాల్గొన్నారు.

## నియోజవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి సహకరించండి

### మంత్రికి వినతిపత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే సుందరపు



ఎలమంచిలి, జులై 8, ప్రభాతవార్త:

విజయవాడలోనే రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కలిసి నియోజకవర్గానికి సంబంధించిన పలు దేవాలయాలు అభివృద్ధి అంశంపై వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ నియోజవర్గంలో ని పలు గ్రామాలలో నూతన దేవాలయాలు నిర్మాణానికి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా నిధులు మంజూరు చేసి అనుమతులు కల్పించాలని మంత్రిని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ఆధ్యాత్మిక అభివృద్ధికి ఈ దేవాలయాలు ఎంతో దోహదపడతాయని మంత్రికి తెలియజేశారు. రాంబిల్లి మండలంలో పంచదారల శ్రీ ఉమా ధర్మ లింగేశ్వర స్వామి ఆలయం సుమారు 14వ శతాబ్దానికి చెందిన పాండవులు తిరిగిన చారిత్రక ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన దేవాలయం అని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ పురాతన ఆలయానికి అంతరాలయం ఆలయ పరిసరాలకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పంచదారలో పండును గ్రావెల్ తవ్వకాలు కోసం వినియోగించకుండా తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని వినతిపత్రం ద్వారా కోరారు. చారిత్రాత్మక పర్యావరణ ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన ప్రాంతాన్ని పరిరక్షించడం అత్యంత అవసరమని ఎమ్మెల్యే సృష్టిం చేశారు. ఎమ్మెల్యే వినతిపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## రాత్రివేళల్లో పోలీసుల 'రౌండ్ అప్'.. ఖాకీల కంటిమీద కునుకులేదు!

**దొంగతనాలు, గంజాయి స్మగ్లింగే టార్గెట్‌గా బుచ్చయ్యపేటలో విస్తృత తనిఖీలు**

**అప్రమత్తంగా ఉండాలి.. సమాచారం ఉంటే వెంటనే పీఎస్‌కు తెలపండి: పోలీసులు**

**తనిఖీల్లో వేగం పెంచిన పోలీస్ సిబ్బంది.. అక్రమార్కుల్లో గుబులు!**



బుచ్చయ్యపేట, జులై 9 (ప్రభాతవార్త):

జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు, గంజాయి అక్రమ రవాణా, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసులు రాత్రివేళల్లో కట్టుదిట్టమైన నిఘా కొనసాగిస్తున్నారు.ఈ మేరకు స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ) ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గ్రామాలు, ప్రధాన రహదారులు, అడవి మార్గాలు, చెక్‌పోస్టులు, అనుమానాస్పద ప్రాంతాల్లో విస్తృతంగా రాత్రి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ, దొంగతనాలకు పాల్పడే నేరస్థులు, గంజాయి అక్రమ రవాణాదారుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి తమ గ్రామాలు లేదా పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా గంజాయి అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడంతో పాటు, అందిన సమాచారంపై వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా సాగుతుందని వారు పేర్కొన్నారు.

## ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచే నేత వైయస్సార్



మాకవరపాలెం, జులై 8, ప్రభాతవార్త :

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా సంక్షేమాల సారథిగా ప్రజల హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచే నేత దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అన్నారు. ఈమేరకు బుధవారం మండలంలో తామరంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గొంతిన హరిబాబు, మండల వైసిపి అధ్యక్షులు చిటికెల వెంకటరమణ ఆధ్వర్యంలో దివంగత నేత 77వ జయంతి జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ దివంగత ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి కట్టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత వైయస్సార్ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ అభివృద్ధి పథకాలను ఈసందర్భంగా గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిగా అణగారిన వర్గాలకు వారి అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు రూపకల్పన చేసిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి చెందుతుందన్నారు. పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, నిరుపేద కుటుంబాల సైతం కార్పొరేట్ వైద్యం అందించే ఆరోగ్యశ్రీ వంటి పథకాల ప్రవేశపెట్టిన ఘనత దివంగత నేతకు చెందుతున్నారు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి మన్ననలు పొందరన్నారు. ప్రతిపక్షంలో ఉన్న ప్రజల తరఫున పోరాటం చేసి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కష్టించే జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేయాలని ప్రజలు ఆశపడుతున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో ఇప్పటి నుంచే పార్టీ బలోపేతానికి కృషిచేసి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయంగా పనిచేయాలని గణేష్ పిలుపునిచ్చారు. పేదలు కష్టాలు తెలిసిన వ్యక్తిగా జగన్మోహన్ రెడ్డి పాలన ప్రజలు స్వాగతిస్తున్నారని గణేష్ అన్నారు. కార్యక్రమంలో మాకవరపాలెం ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు(సర్వం), వైసిపి మండల సీనియర్ నాయకులు పెట్ల భద్రాచలం, అల్లు అప్పలనాయుడు, వైస్ ఎంపీపీలు రాజారావు, లక్ష్మి, రుత్తల శ్రీను, పాసెపు నాగేశ్వరరావు, పంపన రమేష్, పెట్ల దొరబాబు, మాకిరెడ్డి అయ్యప్ప, పిల్లా శీను, లగుడు సత్తిబాబు,చంటి, ప్రసాద్, కిరణ్,దొరబాబు అధిక సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు మహిళలు హాజరయ్యారు.


## ప్రజల ఆస్తుల వివరాలు ప్రైవేటుకు అప్పగించొద్దు

### సీఏఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కాండ్రేగుల వెంకటరమణ డిమాండ్

అనకాపల్లి, జులై 8 (ప్రభాత వార్త):

రిజిస్ట్రేషన్ శాఖలో పబ్లిక్––ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో ప్రతిపాదిస్తున్న 'రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు' ఏర్పాటు ఉత్వర్వు (ఏపీ ప్రభుత్వ రెవిన్యూ (రిజిస్ట్రేషన్–1) శాఖ జీవో ఎంఎస్ నెం. 396 ను తక్షణం రద్దు చేయాలని, రిజిస్ట్రేషన్ సేవలను పూర్తిగా ప్రభుత్వ యంత్రాంగం ద్వారానే నిర్వహించాలని కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ (సీఏఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం, చీఫ్ సెక్రటరీలకు 'ఎక్స్' వేదికగా పోస్టు చేసిన వినతిపత్రంలోని వివరాలను బుధవారం ఆయన మీడియాకు వివరించారు. స్థిరాస్తుల కొనుగోలు, విక్రయాలు, వీలునామాలు, వారసత్వ ఆస్తుల పంపిణీ మొదలగు అత్యంత గోప్యమైన సమాచారాన్ని ప్రైవేటు సంస్థల చేతుల్లో పెట్టడం ప్రజల గోప్యతకు ముప్పు కలిగించే చర్య అని ఆయన పేర్కొన్నారు. ప్రజల వ్యక్తిగత, ఆర్థిక వివరాల భద్రత విషయంలో అనేక అనుమానాలు తలెత్తే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీఐ చట్టం సెక్షన్ 4 (1) (సి) ప్రకారం ముఖ్యమైన విధానాలను రూపొందించినపుడు, ప్రజలపై ప్రభావం చూపించే నిర్ణయాలను ప్రకటించేప్పుడు అందుకు సంబంధించిన వాస్తవాలను బహిర్గతం చేయాలి అందుకు విరుద్ధంగా ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం అత్యంత హేయమని చర్యని ఆయన ధ్వజమెత్తారు. ప్రస్తుతం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలులో ఉన్న పబ్లిక్ డేటా ఎంట్రీ (పీడీఇ) విధానం ద్వారా ప్రజలు స్వయంగా తమ డాక్యుమెంట్లు నమోదు చేసుకునే అవకాశం ఇప్పటికే ఉందని, అలాంటప్పుడు కొత్తగా సేవా కేంద్రాల పేరిట ప్రైవేటు భాగస్వామ్యాన్ని తీసుకురావాల్సిన అవసరం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

## సర్ సర్వే వేగవంతం చేయాలి : ఆర్డీవో బివి రమణ



గొలుగొండ, జులై 8, ప్రభాతవార్త:

మండలంలో సర్ ప్రోగ్రాం పై నర్సీపట్నం ఆర్డీవో వివి రమణ సమీక్ష నిర్వహించారు. పాకల పాడు, ఏటి గైరంపేట, రావణాపల్లి పంచాయతీల్లో బిఎల్ఓ పరిధిలో ఉన్న ఓటర్ల జాబితాను ఆయన పరిశీలించారు. నిర్దేశించిన గడువులోపు సర్ సర్వే పూర్తి చేయాలని బిఎల్ఓ ఆదేశించారు. తాహశీల్దార్ వి శ్రీనివాసరావు తో కలిసి మూడు పర్యటించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు.ఈ నేల 14 తేదీ లోపు పూర్తి స్థాయిలో ఓటరు సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. రీసర్వ్ డిటి కొండబాబు బిఎల్వోలు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుక



గొలుగొండ , జులై 8, ప్రభాతవార్త :

మండలంలో దివంగత నేత డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి గారి 77 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏ ఎల్ పురం, చీడిగుమ్మల, జోగుంపేట, పాకలపాడు తదితరు గ్రామాల్లో వైయస్సార్ విగ్రహాలకు పూలమాలు వేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, మాజీ సర్పంచ్ జిల్లా వైయస్సార్సీపి మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, ఆయా గ్రామాల్లో వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేస్తారు. వైయస్సార్ సేవలు సంక్షేమ పథకాలు ఎన్నటికీ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా ఉంటాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరలా అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎంపీటీసీ సభ్యులు చింతల బుల్లి ప్రసాద్,గ్రామ పార్టీ అధ్యక్షులు చిటికెల వివేకానంద నాయుడు ఎంపీటీసీ సభ్యులు మామిడి కృష్ణ, వైస్ ఎక్స్ సూపర్ సర్పంచ్ కుండల పెదబాబులు, అలాగే మండల బూత్ కమిటీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఎలమంచిలి రఘురామచంద్రరావు, మాజీ వార్డ్ మెంబర్ సుర్ల అవినాష్ నాయుడు, బూత్ కన్వీనర్ పెదపూడి శివ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపమాక వెంకన్న దర్శించుకున్న బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు



(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామిని రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షులు సునీల్ కుమార్ మంగళవారం దర్శించుకున్నారు. ఈ మేరకు సునీల్ కుమార్ కు మండల పార్టీ అధ్యక్షులు పోలినాటి నానాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోసూరు శ్రీనివాసరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవి వర్మ ల ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు నాయకత్వంలో నక్కపల్లి లో స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి ఉపమాక వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షులు శ్రీరంగం రమేష్, డాక్టర్ రత్న భరత్, సురేంద్ర వర్మ, దాడిశెట్టి ఈశ్వరరావు ,పక్కుర్తి అప్పలరాజు, బంగారి శివ, శెట్టి సత్యనారాయణ ఉన్నారు.

## నక్కపల్లిలో వీధిలైట్లు వెలిగించండి.. లేకపోతే ఉద్యమిస్తాం

### మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నానాజీ



(నక్కపల్లి ,ప్రభాతవార్త):

నక్కపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో పలు వీధుల్లో వీధిలైట్లు వెలగకపోవడం వలన పట్టణవాసులు నానా అవస్థలు పడుతున్నారని తక్షణమే అన్ని ప్రాంతాల్లో వీధిలైట్లు వెలిగించేటట్లు చేయకపోతే ఉద్యమించక తప్పదని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మీసం నానాజీ హెచ్చరించారు. నక్కపల్లి లో శనివారం రాత్రి పలు వీధుల్లో వీధిలైట్లు వెలగక ఇబ్బందులు పడుతున్న ప్రజలు పరిస్థితులను తెలుసుకునేందుకు వెళ్లిన సందర్భంలో స్థానిక విలేకరులకు పరిస్థితులను తెలియజేశారు. పంచాయతీల కాలపరిమితి ముగిసిన తర్వాత పూర్తిస్థాయిలో ఒక్క నక్కపల్లి పట్టణమే కాదు మండలంలో అన్ని పంచాయతీ లో పూర్తిస్థాయిలో పాలన వ్యవస్థ వదిలేసారని ,ఇది చాలా దారుణం అని, ఇప్పటికే మండలం లో త్రాగునీటి సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా నక్కపల్లి పట్టణంలో రాత్రి సమయంలో ప్రజలు చీకట్లో ప్రయాణించాల్సి వస్తుందని, ఇది పంచాయతీ అధికారులు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. కొద్దిరోజుల క్రితం వెంకట్ నగరం కాలనీలో కోబ్రా నాగు సంచారంతో ప్రజలు భయాందోళనకు గురైన విషయం తెలిసినప్పటికీ వీధిలో సంబంధించిన విద్యుత్ లైట్లు మాత్రం వెలిగించడంలో పూర్తిస్థాయిలో విఫలమయ్యారని అన్నారు. అటు రాజీవ్ నగర్ కాలనీ ఇటు జగనన్న కాలనీలు తోపాటు అన్ని కాలనీలో వీధిలైట్లు సక్రమంగా లేక ప్రజలు ఆందోళన చెందుతున్నారని, చీకట్లో జీవిస్తున్నారని, తక్షణమే అధికారులు స్పందించి వీధిలైట్లు వెలిగేటట్లు చర్యలు చేపట్టాలని ,ప్రజలు రోడ్లెక్కేటట్లు చేయొద్దని నానాజీ సూచించారు. నక్కపల్లి ఆనుకొని ఉన్న పెద్ద బోదిగల్లం సమీపంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ కోసం చెట్లు, కొండలు సరి చేయడం వలన ఆ ప్రాంతాల్లో ఉండే విష సర్పాలు ఊరు లోకి పొలాల్లోకి రావడం వలన ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, ఆ విధంగా గ్రామంలో కూడా ప్రవేశిస్తున్నాయని అన్నారు. ఇది ఒక భాగం అయితే జాతీయ రహదారిని అనుకుని ఉన్న నక్కపల్లి లో తరచు దొంగతనాలు కూడా జరుగుతున్నాయని దీన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే వీధిలైట్లు వెలిగేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలోని చిన్న దొడ్డి గళ్ళు తో పాటు మెరక ప్రాంతాల్లో విద్యుత్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, చిన్నదొడ్డుగల్లు గ్రామంలో విద్యుత్ సమస్య చాలా అధికంగా ఉందని గ్రామస్తులు నానా అవస్థలు పడుతున్నారని నానాజీ అన్నారు. తక్షణమే పూర్తిస్థాయిలో అసిస్టెంట్ ఇంజనీర్ని నియమించాలని నరక ప్రాంతాలలో కొరతగా ఉన్న సిబ్బందిని నియమించాలని జిల్లా అధికారులను కోరారు. ఆయనతోపాటు మాజీ వార్డు సభ్యులు కొలనాటి దుర్గాప్రసాద్, అల్లాడ కొండబాబు, గొడుగుల బంగారాజు, మామిడి వరహాలు, తదితరులు ఉన్నారు.

## వేగవంతంగా కొనసాగుతున్న బ్రిడ్జి పనులు



(నక్కపల్లి, ప్రభాతవార్త ):

మండలంలోని గొడిచర్ల నుంచి కొత్తూరు మీదుగా వివిధ గ్రామాలకు వెళ్లే రహదారి మార్గంలో నాలుగు రోజుల క్రితం హఠాత్తుగా కూలిపోయిన బ్రిడ్జి పనులను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు వేగవంతంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ రహదారి మీదుగా10 గ్రామాలు ప్రజలు వెళ్లాలని, అటువంటిది ఒకసారిగా బ్రిడ్జి కూలిపోవడం వలన రాకపోకలు నిలిచిపోయాయని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత దృష్టికి టిడిపి పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన రమణ తీసుకువెళ్లగా స్పందించిన హోంమంత్రి అనిత వేగవంతంగా బ్రిడ్జి పనులు పూర్తి చేసి గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. రమణ ఆధ్వర్యంలో సోమవారం పనులు ప్రారంభించారు. యుద్ధ ప్రాతిపదికన స్పందించిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పనితీరుపై చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## మొదలైన ఖరీఫ్ సీజన్.. పొలాల్లో రైతులు.!



(నక్కపల్లి, ప్రభాతవార్త):

ఖరీఫ్ సీజన్ మొదలైంది. అందులో భాగంగా ప్రధానమైన ఆకుమడులను తయారు చేసుకునే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. మండలంలో ఇప్పటికే రైతులు అవసరమైన పలు రకాల వరి విత్తనాలను రైతు సేవా కేంద్రాల ద్వారా తీసుకెళ్తున్నారు. తీసుకెళ్లిన విత్తనాలతో ఆకుమడులు సిద్ధం చేస్తున్నారు. నక్కపల్లి మండలంలో గత ఏడాది ఖరీఫ్ సుమారు 4550 ఎకరాల్లో సాగు చేయగా ఈ ఏడాది సుమారు 4,800 ఎకరాల వరకు సాగు చేసేందుకు అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఆ మేరకు పాయకరావుపేట నియోజకవర్గంలో రైతులుకు అవసరమైన అన్ని రకాల వరి విత్తనాలను రైతు భరోసా కేంద్రాల్లో సిద్ధం చేశారు. వరి విత్తనాల కోసం ఏర్పాటు చేసుకున్న ప్రత్యేకమైన మడులు వద్ద పూజలు నిర్వహించి అనంతరం మెత్తగా దుక్కు ఏర్పాటు చేసుకొని తరువాత విత్తనాలను జల్లుతారు.ఈ మేరకు నక్కపల్లిలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ పొలంలో మంగళవారం విత్తనాలు జల్లుతూ కనిపించారు. ఈ ఏడాది వర్షాలు బాగా పడి గత ఏడాది లాగే దిగుబడి శాతం పెరిగేటట్లు దేవుడు పూజలు చేసి విత్తనాలు చల్లడం జరిగిందని ఈ ఏడాది కూడా దిగుబడి బాగుంటుందని ఆశిస్తున్నామని నానాజీ తెలిపారు. సాటి రైతులు అడ్డూరి భూషణంతో కలిసి పొలంలో విత్తనాలు చల్లడం సంతోషంగా ఉందని నానాజీ అన్నారు.

## రైతుకు కావాల్సిన వరి విత్తనాలు ఉన్నాయి : ఏడీ



(నక్కపల్లి ,ప్రభాతవార్త)

పాయకరావుపేట నియోజకవర్గం లో ఉన్న నాలుగు మండలాల్లో వివిధ రైతు సేవా కేంద్రాల్లో ఖరీఫ్ లో భాగంగా వరి విత్తనాలు అందుబాటులో ఉంచడం జరిగిందని ఏడి ఉమా ప్రసాద్ తెలిపారు . సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతులకు డి కృషీ యాప్ ద్వారా రైతులకు కావలసిన విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు.నాలుగు మండలంలో వరి విత్తనాలు శ్రీకాకుళం సన్నాలు ,సాంబ మసూరి, ఇంద్ర, అమర వంటి రకాలు ఉన్నాయి. వరి విత్తనాలు క్వింటాలు లో పాయకరావుపేట 785 , నక్కపల్లి 811, కోటవురట్ల 610 ,మరియు ఎస్ రాయవరం 1247 మొత్తం 3453 క్వింటాలు వరి విత్తనాలు వివిధ ఆర్ ఎస్ కే లలో అందుబాటులో ఉన్నాయని రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. విత్తనాలు తీసుకునేందుకు రైతు సేవ కేంద్రాలకు వెళ్లేటప్పుడు రైతులు తమ యొక్క ఆధార్ ను తీసుకొని విత్తనాలు తీసుకోవచ్చు అని సూచించారు. రైతులు అందరూ తప్పని సరిగా మొలక శాతం తో పాటు విత్తన శుద్ధి చేసుకోవాలని ఉమా ప్రసాద్ కోరారు.

## రైతు సేవా కేంద్రాల్లో ఎరువుల పంపిణీ చేయాలి



రాజాం, జూలై 8, ప్రభాతవార్త:

రాజాం మండలం బొద్దాం గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏపీ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టం ఏపీ ఏఐఎంఎస్ పోర్టల్‌ను పరిశీలించి రైతులకు ఎరువుల పంపిణీ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. పోర్టల్‌లో నమోదవుతున్న వివరాలు, అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలు, పంపిణీ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా, వేగవంతంగా ఎరువులను పంపిణీ చేయాలని ఆదేశించారు. అనంతరం పోర్టల్ ద్వారా రైతులకు ఎరువులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, పోర్టల్‌లో నమోదయ్యే వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం నిర్దేశించిన విధానాలకు అనుగుణంగా నాణ్యమైన ఎరువులను అందించి, ఎలాంటి ఫిర్యాదులకు తావు లేకుండా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో రాజశేఖర్, ఎంపీడీవో ఆనందరావు, వ్యవసాయ అధికారి రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు

పలాస, జూలై 8, ప్రభాతవార్త:



దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా బుధవారం పలాస నియోజక వర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో పలాసలోని కిడ్నీ పరిశోధన కేంద్రం ప్రాంగణంలో ఉన్న మహానేత వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలి వచ్చి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజానాయకుడని అన్నారు. రైతులు, విద్యార్థులు, మహిళలు, పేదల సంక్షేమం కోసం 108 అంబులెన్స్ సేవలు,ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ వంటి ఎన్నో చారిత్రాత్మక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.ఆ సంక్షేమ స్ఫూర్తిని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరింత ముందుకు తీసుకెళ్లి రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన "సూపర్ సిక్స్" హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి అప్పలరాజు విమర్శించారు. అనంతరం కార్యకర్తలు 'జోహార్ వైఎస్సార్', 'వర్ధిల్లాలి జగనన్న నాయకత్వం' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పేరుతో ఓటు హక్కును హరించడం ప్రజాస్వామ్యానికి చేటు



పలాస, జూలై 8, ప్రభాతవార్త :

భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పేరుతో ఓటు హక్కును హరించే చర్యలను వెంటనే నిలిపివేయాలని ప్రగతిశీల మహిళా సంఘం శ్రీకాకుళం జిల్లా కార్యవర్గం డిమాండ్ చేసింది. బుధవారం పలాస సూదికొండలోని పీఓడబ్ల్యూ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు బతకల ఈశ్వరమ్మ,జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, జిల్లా కమిటీ సభ్యులు సవలాపురపు కృష్ణవేణి, వంకల దిల్లేశ్వరి పాల్గొని మాట్లాడుతూ, ఓటు హక్కు భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న ఎసఐఆర్ ప్రక్రియలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ముఖ్యంగా మహిళలు,పేదలు,వృద్ధులు,దివ్యాంగులు, ఆదివాసీలు,దళితులు,వలస కార్మికులు వంటి వర్గాలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించడం కష్టంగా మారడంతో వారు ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రక్రియలో తగినంత గడువు లేకపోవడం, ప్రజలకు సరైన అవగాహన కల్పించకపోవడం,గ్రామీణ ప్రాంతాల్లో సహాయక కేంద్రాల లేమి కారణంగా లక్షలాది మంది ఓటర్లు జాబితా నుంచి తొలగిపోయే పరిస్థితి నెలకొనే అవకాశముందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం వెంటనే జోక్యం చేసుకుని ఎసఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని, ఓటర్ల నమోదు దరఖాస్తుల గడువును 2026 సెప్టెంబర్ 15 వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి గ్రామంలో ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, వలస కార్మికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి,ప్రతి అర్హుడి ఓటు హక్కును పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో పీఓడబ్ల్యూ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ వెరిఫికేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఖచ్చితత్వంతో నిర్వహించాలి

రాజాం, జూలై 8 ప్రభాతవార్త:



రాజాం మున్సిపాలిటీ పరిధిలో తక్కువ పనితీరు కనబరుస్తున్న బూత్ లెవల్ అధికారుల (బీఎల్‌వోలు) పరిధిలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) వెరిఫికేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.రాంసుందర్ రెడ్డి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి చేపడుతున్న వెరిఫికేషన్, ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, ఓటర్ల వివరాల నిర్ధారణ, డిజిటలైజేషన్ పురోగతిని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్రతి అర్హుడైన ఓటరును తప్పనిసరిగా సంప్రదించి, వివరాలను నిబంధనల ప్రకారం ధృవీకరించాలని బీఎల్‌వోలకు సూచించారు. ఎసఐఆర్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి దశలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంచి పనితీరు కనబరుస్తున్న బీఎల్‌వోల మాదిరిగా బాధ్యతాయుతంగా పనిచేసి కార్యక్రమాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో రాజశేఖర్, ఎంపీడీవో ఆనందరావు, రాజాం మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డికి ఘన సన్మానం



ఇచ్ఛాపురం, జూలై 8 ప్రభాతవార్త:

ఇచ్ఛాపురం మండల వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఇటీవల నియమితులైన ఆశి కృష్ణారెడ్డిని ఇచ్ఛాపురం నియోజకవర్గం వైస్సార్సీపీ కార్యాలయంలో ఇచ్ఛాపురం నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు నర్తు ప్రేమ్ కుమార్ అధ్యక్షతన అభినందన సభ, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇచ్ఛాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త సాడి శ్యామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ పట్ల అంకితభావం, జగన్మోహన్ రెడ్డి పట్ల ప్రేమ కలిగిన కృష్ణారెడ్డి ఇచ్ఛాపురం మండలానికి ప్రభావంతమైన నాయకుడని కొనియాడారు. పదవీ వ్యామోహం గాని స్వార్థంలేని వ్యక్తిని ఇచ్ఛాపురం మండల పార్టీ అధ్యక్షునిగా ఎంపిక చేసిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేసారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కృష్ణారెడ్డి పని చేయాలని సూచించారు. అందరూ కలిసి జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి గా పునఃప్రతిష్టించడానికి కలిసి కృషి చేద్దామని కోరారు. తనకు ఉన్నతమైన భాధ్యత కల్పించిన వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, ప్రాంతీయ కన్వీనర్ బూడి ముత్యాలనాయుడుకి, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్‌కి, సీనియర్ నాయకులు ధర్మాన ప్రసాదరావుకి, పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త తమ్మినేని సీతారాంకి, ఇచ్ఛాపురం నియోజకవర్గం సమన్వకర్త సాడి శ్యామ్ ప్రసాద్ రెడ్డికి, ఇచ్ఛాపురం నియోజకవర్గం పార్టీ పెద్దలకు వైసీపీ పార్టీ ప్రజా ప్రతినిధులకు ఇచ్ఛాపురం మండల వైస్సార్సీపీ అధ్యక్షుడు సన్మాన గ్రహీత కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలియజేసారు. వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి విభాగం కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్, ఇచ్ఛాపురం, కంచిలి ఎంపీపీ లు బోర పుష్ప, పైల దేవదాసు రెడ్డి, కంచిలి జడ్పీటీసీ ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, మాజీ డీసీఎంఎస్ అధ్యక్షులు సల్ల దేవరాజు, ఆశి పురుషోత్తం రెడ్డి, మాజీ జడ్పీటీసీ దక్కత నూకయ్య రెడ్డి, నర్తు వరప్రసాద్, చాట్ల తులసీదాస్ రెడ్డి, కారింగి మోహనరావు, లోపింటి దీనభందు, సాలిన గాంధీ, ప్రత్తి అన్వేష్, నీలాపు జగదీష్, బడకల మోహనదాస్, కారింగి త్రినాధ్, వలపల రమణ, దుక్క ధనలక్ష్మి, ఎంపీటీసీ ఆశి మందాకిని, కరగాన వల్లభరావు, మురపాల లచ్చయ్య,పలికల జయరాం, కొనపల సురేష్, గణప సింహాచలం యువజన విభాగం నాయకులు అనపాన శ్రీరామ్, మద్దు అభి, ఆది దట్టి, సప్ప వంశీ, సాడి జయరాం, శ్రీకాంత్ గౌడో, పార్టీ నాయకులు నర్తు భానోజీరావు, జుత్తు కామేశ్వరరావు, బోరుపద్ర పాపయ్య ఇచ్ఛాపురం మండలంలోని 21 పంచాయతీల నుండీ పెద్దఎత్తున కార్యకర్తలు హాజరై ఆశి కృష్ణారెడ్డిని అభినందించి పూల బొకేలు శాలువాలతో సన్మానించారు.

## పైనాపిల్‌కు మద్దతు ధర కల్పించేందుకు చర్యలు : ఐటీడీఏ పీవో

సీతంపేట, జూలై 8, ప్రభాతవార్త:



ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతులు పండిస్తున్న పైనాపిల్ పంటకు గిట్టుబాటు ధర లభించేలా ఐటీడీఏ తరఫున ప్రత్యేక చర్యలు చేపడతామని ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ పవార్ స్వప్నిల్ అన్నారు. బుధవారం ఆయన కుడ్డపల్లి జంక్షన్ వద్ద పైనాపిల్ విక్రయాలు నిర్వహిస్తున్న గిరిజన రైతులతో మాట్లాడి, పైనాపిల్‌ను ప్రస్తుతం ఏ ధరకు విక్రయిస్తున్నారో, రోజువారీ ఎంత పరిమాణంలో అమ్మకాలు జరుగుతున్నాయో, మార్కెటింగ్‌లో ఎదురవుతున్న ఇబ్బందులు ఏమిటో రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఐటీడీఏ ఆధ్వర్యంలో విశాఖపట్నం, శ్రీకాకుళం, రాజమండ్రి, విజయవాడ తదితర ప్రధాన నగరాల్లోని రైతు బజార్లలో పైనాపిల్ విక్రయాలకు అనుమతులు కల్పిస్తున్నామని తెలిపారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : ఐటీడీఏ ఏపీవో

సీతంపేట, జూలై 8 ప్రభాతవార్త:



ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి అవసరమైన వైద్య సేవలను సకాలంలో అందించాలని ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు స్పష్టం చేశారు. బుధవారం హడ్డుబం గి బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి పాఠశాలలోని విద్యా, వసతి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. అనారోగ్యంతో బాధపడుతున్న విద్యా ర్థులను స్వయంగా పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైతే వెంటనే సమీప వైద్య కేంద్రాలకు తరలించి చికిత్స అందించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో హెచఎం ఉమావాణి, తదితరులు పాల్గొన్నారు.

**సర్ డిజిటలైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి**

ఓటర్ల వివరాల సేకరణకు సంబంధించిన ఎసఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా చేయాలని ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు బిఎల్‌వోలకు సూచించారు. హడ్డుబంగి, పులిపుట్టి గ్రామ సచివాలయాలను సందర్శించి అక్కడ జరుగుతున్న సర్ డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలతో మాట్లాడి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.

## పేద రోగులు గుండెచప్పుడు రాజన్న : ఎమ్మెల్సీ

కవిటి, జూలై 8 ప్రభాతవార్త



పేద రోగులు గుండెచప్పుడు స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి అంటూ ఎమ్మెల్సీ రామారావుతో పాటు నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి అన్నారు. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కవిటి మండల కేంద్రంతో పాటు, శిలగాం కొత్తపుట్టుగ గ్రామాల్లో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి రామారావుతో పాటు శ్యాం ప్రసాద్ రెడ్డి పలువురు వైసిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు ఆరోగ్యం, విద్య, వ్యవసాయం రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిన మహానీయుడు రాజశేఖర్ రెడ్డి అంటూ కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్‌తో పాటు పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ



కోటబొమ్మాళి, జూలై 8, ప్రభాతవార్త:

దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అలాగే మండల తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహానికి, రైతు బజారు ఆవరణలో ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమా మల్లేశ్వరావు, జడ్పీటీసీ దుబ్బ వెంటకరావు, మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.హేమసుందరరాజు, నాయకులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, బమ్మిడి గణపతి స్వామి, దుక్క రామక్రిష్ణ, సింగుపురం వినోద్ , తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు సక్రమంగా పంపిణీ జరగటం లేదు

మెళియాపుట్టి, జూలై 8, ప్రభాతవార్త :



పిఎసిఏఎస్ అధ్యక్షులు సలానా మోహనరావు ఎమ్మార్వో బి.పాపారావు దగ్గరకు ఏవోను పిలిపించి రైతులు, నాయకులు కలసి ఎరువులు సక్రమంగా పంపిణీ జరగటం లేదని వాపో యారు. అందుకు ఏవో దానకర్ణుడు పై నుంచి ఎలైట్‌మెంట్ ప్రకారం ప్రతి రైతు భరోసా కేంద్రానికి వచ్చిన విధంగా పంపిణీ జరుగుతుందని అన్నారు. నాయకులకు ఏవోకు మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. అనంతరం ఏవో విడతల వారీగా ఎరువులు అందుతాయని తెలియజేశారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం



వీరఘట్టం, జూలై 8, ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని ఏఎంసి మాజీ ఉపాధ్యక్షులు, వైసిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు పొట్నూరు లక్ష్మణరావు అన్నారు. బుధవారం మండలంలోని నవగాం జంక్షన్ వద్ద స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి మహోత్సవం సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ఆయన మాట్లాడారు. పేదల పాలిట కల్పవృక్షముగా అనేక పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తిగా కీర్తి ప్రతిష్టలు సంపాదించారని ఆయన కొనియాడారు. ఆరోగ్యశ్రీ ప్రధాత, ఫీజు రియంబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, రైతుల రుణమాఫీ, 108 వంటి మహత్తర పథకాలతో ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన ఏకైక వ్యక్తి వైయస్సార్ అని అన్నారు. జోహార్ వైయస్సార్ అంటూ ఆ ప్రాంతమంతా హోరెత్తించారు. వైయస్సార్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామంలో మిఠాయి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి సతివాడ చిన్నంనాయుడు, పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ పొట్నూరు పరిశినాయుడు, మాజీ సర్పంచ్ ప్రతినిధి ఏలియాతో పాటు వందలాది మంది వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 'మహానేత'

సంతబొమ్మాళి, జూలై 8, ప్రభాతవార్త :



దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయిన మహానేత అని పలువురు నాయకులు కొనియాడారు. రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు మండల కేంద్రం సంతబొమ్మాళి రెవిన్యూ కార్యాలయం ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయం, నౌపడ నౌపడలోని డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి విగ్రహానికి కూడా పూలమాలలు సమర్పించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రైతు బాంధవుడు, ఆరోగ్య శ్రీ సృష్టి కర్త డాక్టర్ రాజశేఖరరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పాల వసంత రెడ్డి, వైయస్సార్ సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కెల్లి జగన్నాయకులు(గోవింద్), ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు బుద్దా మోహన్ రెడ్డి, వైయస్సార్ సీపీ నాయకులు పిలక రవికుమార్ రెడ్డి, మార్పు నాగభూషనరావు, వైస్ ఎంపీపీ ప్రతినిధి నక్క భీమరావు,అట్టాడ అప్పలనాయుడు, ముద్దపు ఆనందరావు, శ్రీరంగం రాజులు, చింతల రాజులు, కళింగపట్నం నాగరాజు, రెయ్యి ఆనందరావు.పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా మహానేత వైయస్సార్ జన్మదిన వేడుకలు



టెక్కలి, జూలై 8, ప్రభాతవార్త:

దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు బుధవారం టెక్కలిలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేరాడ తిలక్ వైఎసఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టెక్కలి జిల్లా ఆసుపత్రిలో తిలక్ వైఎసఆర్సిపి నాయకులతో కలిసి రోగులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ పార్టీ కార్యవర్గ సభ్యులు ఎంపీపిలు, జెడ్పిటీసి సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిటీసులు, మాజీ సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లు, మండల, గ్రామ స్థాయి కమిటీ సభ్యులు, మహిళా నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్స్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ఎరువుల సరఫరాలో తేడాలొస్తే సహించేది లేదు

వీరఘట్టం, జూలై 8, ప్రభాతవార్త :



ఎరువులు సరఫరాలో ఏమైనా తేడాలు వస్తే సహించేది లేదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భవాని శంకర్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రైవేటు ఎరువుల షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఎరువులకు సంబంధించిన స్టాక్ వివరాలను షాపులు ముందు వేలాడతీయాలని ఆయన చెబుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎరువులను సరఫరా చేయాలని షాపు యజమానులను ఆయన ఆదేశించారు. యాప్ ద్వారా ఎరువులు ఏ రకంగా సరఫరా అవుతున్నాయి. మన గ్రోమోర్ సెంటర్‌ని తనిఖీ చేసే అక్కడ ఉన్న రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రేగులపాడు గ్రామంలోని సూర్య మండలం మోడల్‌లో వేసిన పంటలను ఏటీఎం మోడల్ అలాగే పి ఎం డి ఎస్ నవధాన్యాల సాగు పరిశీలించారు. అంతేకాకుండా మామిడి తోటలో నవధాన్యాల సాగు సీడ్ బ్లాక్ విత్తనాలు జల్లడాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఆయనతోపాటు పాలకొండ ఏ డి ఏ కె.రత్నకుమారి ఏవో జక్కు సౌజన్య, విఏ అదీపు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జననాయకుడు వైయస్సార్

### నియోజవర్గ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్



ఆమదాలవలస, జులై 8 (ప్రభాతవార్త)

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జననాయకుడు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ శేఖర్ రెడ్డి అని, ఆయన ఆశయానికి అనుగుణంగా నిరంతరం పని చేస్తానని ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. బుధవారం జననేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను వైసీపీ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ నేతృత్వంలో వైఎసఆర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం రాజశేఖర రెడ్డి విగ్రహానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో తమ్మినేని శ్రీరామ్మూర్తి, జడ్పిటిసి బెండి గోవిందరావు, బొడ్డేపల్లి రమేష్ కుమార్, గురుగుబెల్లి శ్రీనివాసరావు, ఎన్ని రామచంద్రరావు, దుంపల శ్యామలరావు, కూటికుప్పల సన్యాసిరావు, గురుగుబెల్లి అప్పలనాయుడు, బొడ్డేపల్లి రాజు, పొన్నాడ చిన్నారావు, సంపదరావు రామారావు, మామిడి రమేష్, కృష్ణ, చింతాడ వెంకటరమణ, కార్యకర్తలు, వైఎసఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా లేకపోతే అంధకారమే

కోటబొమ్మాళి, జూలై 8, ప్రభాతవార్త :



మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని ఏ మాత్రం అప్రమత్తంగా లేకపోయినా జీవితం అంధకారమే అవుతుందని టెక్కలి శక్తి టీం సభ్యులు అన్నారు. బుధవారం జాతీయ రహదారిలో ఎత్తురాళ్లపాడు సమీపంలో గల సరస్వతి విద్యానికేతన్‌లో విద్యార్థులకు చట్టాలపై, దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. అలాగే ద్విచక్రవాహనంపై బయటకు వచ్చినప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మీ తల్లిదండ్రులకు మీరు చెప్పాలని విద్యార్థులకు సూచించారు అలాగే మైనర్లు డ్రైవింగ్ చేయడం నేరమని, మద్యం సేవించి వాహనం నడపరాదని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి శక్తిటీం సభ్యులు భీమారావు, గిరిధర్, విజయలక్ష్మి, పాఠశాల కరస్పాండెంట్ చాప భవాని శ్రీనివాస్, ప్రిన్సిపాల్ తమ్మినేని లక్ష్మణరావు, మేనేజర్ గురువెల్లి అప్పన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండలాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించండి

### ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



వీరఘట్టం, జూలై 8, ప్రభాతవార్త :

అభివృద్ధిలో వీరఘట్టం మండలాన్ని పరుగులు పెట్టించాలని, ఇందుకు అధికారులందరూ సమిష్టిగా ముందుకెళ్లాలని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా శాఖల వారీగా సమీక్షలు నిర్వహించి ప్రజలకు అవసరమయ్యే పలు సలహాలు సూచనలు అందించారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎరువులు అందజేయడంలో ఎటువంటి ఇబ్బందులు గురికాకుండా వ్యవసాయ శాఖ అధికారులు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో తహశీల్దారు వి.రాజేశ్వరరావు ఎంపీడీవో బి.వెంకటరమణ మాజీ ఏఎంసీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, మండల సీనియర్ యువ నాయకులు ఉదయాన ఉదయభాస్కర్, వీరఘట్టం పట్టణ సీనియర్ నాయకులు జామి లక్ష్మీనారాయణ, చింత ఉమామహేశ్వరరావు, గొర్లె గౌరునాయుడు, తూముల రమేష్, జంపు శేఖర్‌తో పాటు మండలంలోని అన్ని శాఖల అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## సర్ మ్యాపింగ్ శతశాతం పూర్తి

కంచిలి, జూలై 8 ప్రభాతవార్త

కొల్లూరు పంచాయతీలో కర్తలి గ్రామం, ఎంఎస్ పల్లి గ్రామంలో ఎసఐఆర్ మ్యాపింగ్ కార్యక్రమం శత శాతం పూర్తయింది. ఐటీడీఏ అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఓటర్ల ఓటర్ డిజిటలైజడ్ వెరిఫికేషన్ ప్రక్రియ 100% పూర్తి అయిన సందర్భంగా బిఎలఏలు వాసాల రమేష్ రెడ్డి, గురునాధం, బిఎలఓ కుప్పిలివెంకటరావు, జయకృష్ణకు కొల్లూరు సచివాలయంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాదిన రామారావు ఆధ్వర్యంలో సన్మానం, అభినందన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఐటీడీపి అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి, హరిబాబు, ప్రదీప్, సింహాద్రి, మృత్యుంజయ, శంకర్ సచివాలయం స్టాఫ్ సెక్రటరీ మన్మదరావు, సాగర్, మోహిని పాల్గొన్నారు.


## రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అభివృద్ధికి కృషి : కూన

ఆమదాలవలస, జులై 8 (ప్రభాతవార్త)




రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్, రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కూన రవికుమార్ అధ్యక్షతన విజయవాడలో రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ముఖ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన అసోసియేషన్ సభ్యులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో రాష్ట్రంలో సాఫ్ట్‌బాల్ క్రీడాభివృద్ధికి చేపట్టాల్సిన కార్యాచరణ, జిల్లా స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించే కార్యక్రమాలు, శిక్షణ శిబిరాల నిర్వహణ, రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పోటీల నిర్వహణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసే అంశాలపై విస్తృతంగా చర్చించారు. కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## హత్యకు వెళ్లి దారి తప్పిన దొంగలు.. నలుగురు అరెస్ట్



కొత్తూరు, జూలై 8 ప్రభాతవార్త :

హత్య చేసి దోపిడీకి పాల్పడాలనే పథకంతో వచ్చిన నలుగురు సభ్యుల అంతర్-మండల దొంగల ముఠా, లక్ష్యంగా పెట్టుకున్న ఇంటికి బదులుగా పొరపాటున మరో ఇంట్లోకి చొరబడి బంగారు గొలుసు దోచుకెళ్లిన ఘటనలో కొత్తూరు పోలీసులు నలుగురు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి చోరీ సొత్తుతో పాటు నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాలు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. కత్తులు, కారంపొడి, చేతి దీపాలు, ముసుగులతో రెండు ద్విచక్ర వాహనాలపై వచ్చి, చీకటిలో వలిసినాయుడి ఇంటికి బదులుగా పొరపాటున ధనంజయ్ ఇంట్లోకి ప్రవేశించినట్లు నిందితులు విచారణలో అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో అరెస్టయిన వారిలో బోర వీధికి చెందిన సొంట్యాన నవీన్ అలియాస్ దాసు (30), కొత్తూరు గ్రామానికి చెందిన టోంపల వినయ్ కుమార్ అలియాస్ వినయ్ (27), శిరుసువాడకు చెందిన కొన్న తరుణ్ (21), ఎల్.ఎన్.పేట మండలం గొత్తిపల్లి గ్రామానికి చెందిన కురమాన శ్రీనివాసరావు (23) ఉన్నారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన ఒక తులం బంగారు గొలుసు, రెండు పదునైన కత్తులు, తలుపులు పగులగొట్టేందుకు ఉపయోగించిన ఇనుప సాధనాలు, ఒక ఇనుప కడ్డీతో పాటు నేరానికి ఉపయోగించిన రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు వెల్లడించారు.

9- 7 pg 9.qxd:9- 7 pg 9.qxd 1/1/02 7:15 AM Page 1



# ఇంటి బడ్జెట్‌కు పంచ ప్రణాళికలు !

ప్రభుత్వ బడ్జెట్ సంగతెలా ఉన్నా.. మన ఇంటి పద్దు మాత్రం మనమే రాసుకోవాలి. సంపాదనకు తగ్గట్లు ఖర్చులకు కత్తెర వేసుకోవాలి. ప్రత్యక్ష, పరోక్ష పన్నుల భారాన్నీ, నిత్యావసరాల ధరా ఘాతాన్నీ భరించాలి. ఆపదలూ, అవసరాల్ని సమన్వయం చేసుకుంటూ.. ఆ సెగ ఇంటిల్లిపాదికీ తగలకుండా చూసుకోవాలి. ఇంటి పద్దులు వేసే ఇల్లాళ్లకు ఆర్థిక క్రమశిక్షణ సూత్రాలివి..



**పొదుపు చేయాలి :** ఎంతసేపూ ఖర్చులేనా? ఏ నెల జీతం అప్పుడే ఖర్చయిపోతే భవిష్యత్తు ఎలా? అందుకే.. ఖర్చులు తగ్గించుకుంటూ కొంత పొదుపులకూ కేటాయించు కోవాలి. అలాగని నెలకు ఎంతో కొంత మొత్తాన్ని తీసి పొదుపు చేస్తే చాలు. అదే ఆర్థిక ప్రణాళిక అనుకుంటారు చాలామంది కానీ, కాదు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాల జాబితాను సిద్ధం చేసుకోవాలి. వచ్చే ఆదాయంలో కనీసం ముప్పై శాతమైనా పొదుపు కోసం కేటాయించుకోవాలి. మీ స్థాయికి తగ్గట్లు రూ.500 నుంచే క్రమానుగత పెట్టుబడులు పెట్టొచ్చు. ఏ యేటికేడు దీన్ని పెంచుకుంటూ వెళ్లడం వల్ల ఆర్థిక స్థిరత్వమూ సాధ్యమవుతుంది. ఇలాకాకుండాఅప్పు చేసి మదుపు చేయడం, అవసరానికి మించి ఖరీదైన వస్తువులు కొనడం వంటివి మీ జీవితాన్ని కల్లోలం చేస్తాయి. దాన్ని గుర్తించి లెక్కలు వేయండి.

**లెక్క తెలియాల్సిందే :** చాలామందికి డబ్బు లెక్కలు పెద్దగా పట్టవు. ఆదాయం, ఖర్చుల వివరాలు రాయడం అసలే ఇష్టం ఉండదు. విలాసాలు, అవసరాలకు మధ్య తేడానూ గుర్తించరు. ఇలాంటప్పుడే చిక్కుల్లో పడేది. మీ ఇంట్లోనూ అలాంటివారున్నారా? అయితే, ఆదాయం, వ్యయాల మధ్య సమతూకం కుదరాలంటే.. ప్రతీ ఖర్చు వివరమూ పద్దులో ఉండాలి.

**అవసరాలు-లక్ష్యాలు :** నేటి అవసరాలను తీర్చుకుంటూనే భవిష్యత్ వ్యయాలనూ అంచనా వేయాలి. ఉదాహరణకు ఇంట్లోకి కావాల్సిన వస్తువులు కొనడం స్వల్పకాలిక అవసరాలు. సొంతిల్లు, కారు కొనాలను కోవడం మధ్యకాలిక లక్ష్యాలు. పదవీ విరమణ, పిల్లల వివాహం దీర్ఘకాలిక వ్యూహాలు. మీఇంటి పరిస్థితులకు అనుగుణంగా వాటిని మీరే నిర్ణయించుకోవాలి. వీటిపై స్పష్టత వస్తేనే.. మన దగ్గర ఉన్న వనరుల్ని ఎలా వినియోగించుకోవాలో తెలుస్తుంది. వాటిని ప్రతి రెండు నెలలకోసారి సమీక్షించుకోవాలి. ఖర్చుల నియంత్రణ సూత్రాన్ని ఇంట్లోని ప్రతి ఒక్కరూ పాటించేలా చూసుకోవాలి.

**అత్యవసర నిధి :...** ప్రణాళిబద్ధంగా పెట్టుబడులు పెట్టే క్రమంలో మధ్యలో ఏదో చిన్న కష్టమొచ్చిందని వాటిని వెనక్కి తీసుకుంటారు చాలామంది. అలా చేయొద్దు. ఈ తీరు మీ ఆర్థిక క్రమశిక్షణను దెబ్బ తీస్తుంది. బదులుగా ఇలాంటి పరిస్థితుల్ని ముందుగానే ఊహించుకోవడం అలవాటు చేసుకోండి. వీటిని దాటే యడానికి కొంత అత్య వసర నిధిని ఏర్పరుచుకోండి. మీ కుటుంబ బడ్జెట్‌లో దీనికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వండి. దాన్ని ఆపత్కాలం లో ఆరునెలల పాటు రోజువారీ జీవితాన్ని గడపడా నికీ, వాయిదాల చెల్లింపులకు ఉపయోగపడేలా సిద్ధం చేసుకోండి. అప్పుడే మీ లెక్క తప్పదు.

**ఖర్చుల నియంత్రణ :..** ఏ వస్తువు కొన్నా ఆచితూచి కొనడం మహిళలకు అలవాటే. కానీ, ఈ మధ్య ఆన్‌లైన్ షాపింగ్.. మనల్ని గాడి తప్పేలా చేస్తోంది. అవసరం లేకున్నా వస్తువుల్నీ దుస్తుల్నీ కొనేస్తున్నాం, ఇందుకు ఆకర్షణీ యమైన చిత్రాలూ, ప్రకటనలూ, రాయితీలు వంటివి ఏవైనా కావొచ్చు. ఈ-వ్యాలెట్లలో డబ్బులు నింపి ఉంచడం, ఆయా షాపింగ్ వెబ్‌సైట్లలో కార్డుల వివరాలు నమోదు చేయడం ఆటోమేటిక్ డెబిట్ ఆప్షన్లు తీసుకోవడం వంటి సదుపాయం వల్ల కూడా త్వరపడి కొనేస్తుంటాం. వాటికి దూరంగా ఉండండి. ఒకవేళ ఏదైనా కొనాలనుకున్నా వాయిదాలు చెల్లించేలా కాకుండా పొదుపు చేసి కొనడానికి ప్రయత్నించండి. ఇవన్నీ మీ బడ్జెట్ పద్దుల్ని తలకిందులు కానివ్వవు.

## వ్యథ



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న: మా అమ్మ మరణభయంతో బాధపడుతోంది. అప్పుడప్పుడు 'నేను చనిపోతానేమో' అని ఏడుస్తోంది. మేమంతా ధైర్యం చెప్పినప్పుడు కొంతసేపు ప్రశాంతంగా ఉన్నా, మళ్లీ అదే ఆందోళనకు గురవుతోంది. గత ఆరు నెలలుగా ఈ సమస్య తరచూ కనిపిస్తోంది. కొన్నిసార్లు గుండె దడ కూడా వస్తోంది. ఆకలి, నిద్ర కూడా కొంత తగ్గాయి. ఆమె వయస్సు 60 సంవత్సరాలు. పదేళ్లుగా రక్తపోటు, మధుమేహానికి మందులు వాడుతున్నారు. టీచర్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు. మా నాన్నకు 70 సంవత్సరాలు. ఆయన కూడా రిటైర్డ్ టీచర్. ఆయన ఆరోగ్యంగా ఉన్నారు. కుటుంబ సభ్యులందరం అమ్మను ఎంతో ప్రేమగా చూసుకుంటున్నాం. నేను కూడా అదే ఊరిలో ఉండడంతో తరచూ వెళ్లి కలుస్తుంటాను. అయినా ఆమె ఎందుకు ఇలా బాధపడుతోందో అర్థం కావడం లేదు. దీనికి పరిష్కారం ఏమిటి?

**- ఒక సోదరి, నెల్లూరు**

### కౌన్సెలింగ్‌తో మరణభయం తగ్గుతుంది !



**జవాబు:** మీ అమ్మలో కనిపిస్తున్న లక్షణాలను బట్టి థానటో ఫోబియా, లేదా మరణ భయం ఉండే అవకాశం కనిపిస్తోంది. అంటే చనిపోతాననే ఆలోచన లేదా మరణం గురించి మితిమీరిన భయం, ఆందోళన కలగడం. వృద్ధాప్యంలో కొంతమందికి మరణం గురించి అప్పుడప్పుడు ఆలోచనలు రావడం సహజమే. అయితే ఆ భయం రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేసేంతగా పెరిగితే మాత్రం దానిని నిరక్ష్యం చేయకూడదు. ఇలాంటి సమస్యతో బాధపడుతున్నవారిలో గుండె దడ, చెమటలు పట్టడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వికారం, తలనొప్పి, నిద్రలేమి, ఆకలి తగ్గడం వంటి లక్షణాలు కనిపించవచ్చు. కొన్నిసార్లు ఇది ఆందోళన రుగ్మత లేదా డిప్రెషన్‌తో కూడా కలిసి ఉండవచ్చు.మీ అమ్మలో ఈ సమస్య గత ఆరు నెలలుగా కొనసాగుతు న్నందున ఒక సైకాలజిస్ట్‌ను సంప్రదించి కౌన్సెలింగ్ (సైకోథెరపీ) చేయించడం మంచిది. అవసరమైతే సైకియాట్రిస్టు పరీక్షించి మందులు కూడా సూచించవచ్చు. సరైన చికిత్సతో ఈ సమస్య చాలా వరకు తగ్గే అవకాశం ఉంటుంది. అలాగే కుటుంబ సభ్యులు ఆమెకు ఎల్లప్పుడూ ధైర్యం చెప్పాలి. వీలైనంత వరకు ఆమెను ఒంటరిగా ఉండనివ్వకుండా, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి సమయం గడిపేలా చూడాలి. ఆమెకు ఇష్టమైన పనులు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పుస్తక పఠనం, సంగీతం వంటి వ్యాపకాలు కల్పించడం కూడా ఉపయోగపడు తుంది. రక్తపోటు, మధుమేహం నియంత్రణలో ఉండేలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించాలి. సమతుల ఆహారం, ప్రతిరోజూ అర్ధ గంట నడక, తగిన నిద్ర ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే థైరాయిడ్, విటమిన్ బి 12, విటమిన్ డి వంటి లోపాలు ఉన్నాయేమో వైద్యుల సలహాతో పరీక్షలు చేయించుకోవడం మంచిది. సమయానికి కౌన్సెలింగ్, అవసరమైన వైద్య చికిత్స, కుటుంబ సభ్యుల ప్రేమాభిమానాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి ఉంటే మరణ భయం క్రమంగా తగ్గి, ఆమె మళ్లీ ప్రశాంతమైన జీవితాన్ని గడపగలుగుతారు.

## స్క్రబ్ మసాజ్ మంచిదే !

ముఖం మీద స్క్రబ్ రాసుకోవటం మంచిదే. దీనివల్ల మృత కణాలు తొలగి పోతాయి. ముఖ్యంగా దుమ్ము, ధూళి కారణంగా ముఖం మీద అట్టకట్టినట్లుంది. దీనివల్ల సిబం ఉత్పత్తి అయి చర్మం జిడ్డుగా మారి రకరకాల సమస్యలు వస్తాయి. అందుకే స్క్రబర్స్‌తో ముఖాం రుద్దుకోవాలి. స్క్రబ్ చేసే ముందు కచ్చితంగా ముఖాన్ని గోరు వెచ్చటి నీటితో కడిగేయాలి. ఆ తర్వాత మెత్తని టవల్‌తో తుడుచు కోవాలి. ఇలా స్మూత్‌గా ఉన్నప్పుడే స్క్రబ్ చేసుకోవాల్సి ఉంటుంది. బొబ్బాయి స్క్రబ్, గ్రీన్ టీ స్క్రబ్, కోకనట్-నిమ్మ స్క్రబ్, కుకుంబర్ మింట్ స్క్రబ్. లాంటి చల్లని స్క్రబ్స్ మాత్రమే ముఖం మీద అప్లై చేయాలి. ఇలా చేయటం వల్ల చర్మం చల్లగా ఉంటుంది. స్క్రబర్స్‌తో మరీ గట్టిగా చర్మాన్ని రుద్దుకూడదు. దీనివల్ల చర్మం ఎర్రగా కందిపోతుంది. మరిన్ని చర్మ సమస్యలు వస్తాయి. మొత్తానికి ముఖ చర్మం బట్టి స్క్రబర్స్ ఎంపిక చేసుకోవాలి. ముఖ చర్మం మీద మసాజ్‌లా మెలగా రుద్దాలి. దీని వల్ల రక్తప్రసరణ సాఫీగా జరుగుతుంది. ముఖం కాంతివంతంగా మెరుస్తుంది.



## శొంఠితో మేలు



**శొంఠి పొడి వేసి టీ కాస్తే.. ఆ రుచి భలే పసందుగా ఉంటుంది. జలుబు, దగ్గు నుంచి ఉపశమనం కూడా. ఇవే కాదు శొంఠితో మరిన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయండోయ్!**


- రోజూ కాసింత శొంఠిపొడిని ఆహారంలో చేర్చుకుంటే నెలసరి సమయంలో అధిక రక్తస్రావంతో బాధపడే వాళ్లకి చక్కని ఉపశమనం దొరుకుతుంది. మొదటి మూడు రోజులు శొంఠిపొడి వేసిన అన్నం ;తింటే నొప్పి కూడా తగ్గుతుంది.
- కాలి పిక్కలు పట్టేయడం, కండరాల నొప్పులతో బాధపడటం వంటి సమస్యలుంటే ఇది మంచి ఔషధం.
- . కొవ్వుని కరిగించడంలో శొంఠి ముందుంటుంది. ట్రైగ్లిజరాయిడ్ సమస్యతో బాధపడేవారు. కొన్ని రోజులు శొంఠి టీ తాగితే చక్కని ఫలితం కనిపిస్తుందట.
- శరీరం లోపలి వాపులకి, కీళ్లదగ్గర పట్టేసిట్టుగా ఉన్నా ఇది మేలు చేస్తుంది.

## ॐ సాయి వైభవం

శిరీడి సాయి నామం 'అపూర్వం, అద్భుతం అసామాన్యం. అతి శక్తివంతం, సాయి నామాన్ని నిరంతరం భక్తి శ్రద్దలతో జపించే వారికి సర్వ పాపాలు ప్రక్షాళన అవుతాయి. ఆ సాయినాధుని సన్నిధికి సత్వరం చేరుకోగలము. తెలిసీ, తెలియక మనం చేసిన పాపాలు నిళించి పోవాలంటే సాయి నామాన్ని పట్టుకోవడం ఒక్కటే చక్కని మార్గం. ఈ కలియుగంలో సర్వ పాపములు ప్రక్షాళన కావడానికి, భక్తి మార్గంలో వయనించి ఆ సాయినాధునిలో ఐక్యం కావడానికి, నిరతరం మానవాళిని పట్టి పీడించే అరిషడ్వర్గముల నుండి విముక్తి కావడానికి అతి సులువైన మార్గం నామ జపం చేస్తే ఇక ఏ యుగ్జ్య యాగాదులు అవసరం వుండవు. అతి సులభంగా ఆ భగవంతుని దర్శించగగలము. ఎన్నో వేల జన్మలలో అపారమైన పుణ్యం చేసుకొని వుంటే తప్ప సాయి భక్తులం కాలేము. ఆ పరరబహ్మ స్వరూపమైన శిరిడీ సాయికి శిష్యులం కాగలిగాము అటే కొన్ని వేల జన్మలలో మనం చేసుకున్న అదృష్టం అంటే అతిశయోక్తి కాదు. కాని మాయలో పడిపోయిన మనము ఈ విషయాన్ని గ్రహించలేక మామిడి పూత వలె మధ్యలోనె రాలి పోతున్నాం లేక గురువారం భక్తులుగా మిగిలిపోతున్నాం. మనకు ఆ భగవంతుడైన సాయి కేవలం గురువారం మాత్రమే గుర్తుకు రావడం నిజంగా మన దురదృష్టకరం. సాయిని కేవలం కోరికలు తీర్చే యంత్రంగానే వినియోగించుకుంటున్నాం. సాయి భక్తులమైన మనము సాయి నుండి కోరవలసింది భౌతికమైన ఇహిళపరమైన కోరికలు కాదు. కోరికలు కలుగని స్థితిని ప్రసాదించమని సాయి జీవితం నుండి తెల్సుకోవల్సింది కరుణ, దయ, ప్రేమ, పరిపూర్ణమైన వైరాగ్యం, పాపభీతి కలిగి వుండడం నిరంతరం సాయినే ధ్యానించు. నిరంతరం సాయి నామస్కరణ చెయ్యు, నిరతరం సాయితొనే మాట్లాడు, జీవితాన్ని సాయి మయం చేసుకోవలెయును.

# తెర

## 'డ్యూ డేట్' చిత్రం ప్రారంభం !



పీఆర్‌ఓగా, జర్నలిస్ట్‌గా తెలుగు సినీ పరిశ్రమలో అందరికి సుపరిచితుడైన ఏలూరు శ్రీను నిర్మాతగా మారుతూ, మరో నిర్మాత పవన్ తరిగోపులతో కలిసి నిర్మిస్తున్న చిత్రం 'డ్యూ డేట్' చిత్రం ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాలు బుధవారం హైదరాబాద్‌లో పలువురు సినీ ప్రముఖుల సమక్షంలో ఘనంగా జరిగాయి. వర్షిష్ స్టూడియోస్ పతాకంపై ఆనంద్.కె. దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఈ సందర్భంగా హీరో లోమేష్ పూడిపెద్ది, హీరోయిన్ జయశ్రీతో పాటు కీలక పాత్రల్లో కనిపించబోతున్న ప్రణీత పట్నాయక్, విజ్ఞానిలపై చిత్రీకరించిన ముహుర్తపు సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు మారుతి క్లాప్ నివ్వగా, సక్సెస్‌ఫుల్ నిర్మాత బన్నీవాస్ కెమెరా స్విచ్ఛాన్ చేశారు. ఇటీవల సక్సెస్‌లకు కేరాఫ్ అడ్రస్‌లుగా మారిన నిర్మాతలు ఎస్‌కేఎన్, ధీరజ్ మొగిలినేని, వంశీ నందిపాటిలు చిత్ర దర్శకుడికి స్క్రిప్ట్‌ను అందజేశారు. ఈ ప్రారంభోత్సవ వేడుకకు, దర్శకుడు విజయ్ కనకమేడల, విఐ ఆనంద్‌లతో పాటు పలువురు దర్శకులు, నిర్మాతలు పాల్గొన్నారు. ప్రజెంట్ బర్నింగ్ ఇష్యూ ఆధారంగా అల్లుకున్న ఈ కమర్షియల్ కోర్ట్ రూమ్ డ్రామా ఆద్యంతం ఎంతో ఆసక్తికరంగా ఉత్కంఠభరితంగా ఉంటుందని, టైటిల్ దగ్గర నుంచి సినిమాలోని ప్రతి అంశం ప్రేక్షకులకు కొత్తదనంతో పాటు పూర్తి సంతృప్తిని కలిగించే కథ.

## 'చెన్నై లవ్ స్టోరీ' సక్సెస్ పక్కా



'చెన్నై లవ్ స్టోరీ' కల్ట్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ బర్త్ డే సెలబ్రేషన్స్ కల్ట్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ బర్త్ డే సెలబ్రేషన్స్ ఈ రోజు హైదరాబాద్ ఎఫ్ ఎన్ సీసీలో చెన్నై లవ్ స్టోరీ మూవీ టీమ్ సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హీరో కిరణ్ అబ్బవరం, ప్రొడ్యూసర్, డైరెక్టర్ సాయి రాజేష్, నిర్మాత ధీరజ్ మొగిలి నేని, డైరెక్టర్ రవి నంబూరి, హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ తదితరులు పాల్గొన్నారు. ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ మా మిత్రుడు ఎస్ కే ఎన్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపు కోవాలి. ఏడాదికి రెండు చిత్రాలు నిర్మించాలి. హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ మాట్లాడుతూ ఎస్ కేఎన్ ఇలాగే ప్రతి పుట్టినరోజు హ్యాపీగా జరుపు కోవాలి. మరెన్నో మంచి చిత్రాలు నిర్మించాలి. డైరెక్టర్ సాయి రాజేష్ మాట్లాడుతూ నా మిత్రుడు ఎస్ కేఎన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు. ఈ రోజు ఆయన బర్త్ డే సెలబ్రేషన్స్ జరుగుతున్నాయి. హీరో అరుణ్ ఆదిత్ మాట్లాడు తూ మనం మాట్లాడుతూ ఎస్ కేఎన్ ప్రతి బర్త్ డే ను ఇలాగే గ్రాండ్ జరుపుకోవాలి. ఆయన నుంచి మరిన్ని సక్సెస్ ఫుల్ మూవీస్ రావాలి. కల్ట్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ మాట్లాడుతూ నేను జర్నలిస్ట్‌గా కెరీర్ ప్రారంభించా. పీఆర్‌ఓగా పనిచేశా. పాత్రికేయ మిత్రుల్లో ఒకరిగా మీ స్నేహాన్ని పొందా. ఇప్పుడు ప్రొడ్యూసర్‌గా ఈ వేదిక మీద నిలబడ్డా. ఈ జర్నీలో ప్రతి సందర్భంలో జర్నలిస్ట్ మిత్రులు నా తోడుగా ఉన్నారు. మీరు లేకుండా నా సక్సెస్ లేదు. బేబి కల్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్న మూడేళ్ల తర్వాత ఇప్పుడు చెన్నై లవ్ స్టోరీ అనే క్లాసిక్ బ్లాక్ బస్టర్ తో మీ ముందుకు రాబోతున్నాం. అన్నారు. మంచి మూవీస్ చేద్దాం డార్లింగ్ అని ఎస్ కేఎన్ గతం లోనే చెప్పేవారు. ఆయన చెప్పినట్లే మంచి మూవీస్ చేస్తున్నారు. హీరో కిరణ్ అబ్బవరం

## 'లెనిన్' 10న గ్రాండ్‌గా విడుదల



లెనిన్‌ను నిజాయితీగా చేశాం.. మా కంటెంట్ మాట్లాడుతుంది రిలీజ్ ప్రెస్ మీట్‌లో అఖిల్ అక్కినేని అఖిల్ అక్కినేని, భాగ్యశ్రీ బోర్సే జంటగా అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్ ఎల్‌ఎల్‌పి, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగ వంశీ నిర్మించిన చిత్రం 'లెనిన్'. ఈ సినిమాకి మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహించారు. ఈ మూవీ జూలై 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. కింగ్ నాగార్జున మాట్లాడుతూ నందు ఈ కథ శ్రీరామపురంలో జరుగుతుందని చెప్పగానే నాకు మా నాన్న గుర్తొచ్చారు. నందు ఈ కథను అద్భుతంగా రాశారు. డైలాగ్స్ గొప్పగా ఉంటాయి. నందు తన సొంతూరు శ్రీరామపురంకి అఖిల్‌ను తీసుకు వెళ్లాడు. నందు ఇంట్లో అఖిల్‌ను సొంత బిడ్డలా చూసుకున్నారు.'లెనిన్' కథలో ఉండే పెయిన్‌ని అఖిల్ తన జీవితంలోనూ ఎదుర్కొన్నాడు. హీరో అఖిల్ అక్కినేని మాట్లాడుతూ .. మన మూలాలకు, తెలుగు ప్రేక్షకుల మూలాలకు దగ్గరగా ఉండేలా లెనిన్ కథ ఉంటుంది. 'లెనిన్'ను కమర్షియల్ లెక్కల్లోంచి చూడలేదు. ఈ స్క్రిప్ట్‌ని నేను ఎక్కువగా గౌరవించాను. మేం నిజాయితీగా కష్టపడ్డాం. కథ విన్న వెంటనే సినిమాని ఒప్పుకున్నాను. . నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ .. లెనిన్ సినిమాలో అఖిల్ కొత్తగా, ఇది వరకెన్నడూ కనిపించనట్టుగా కనిపిస్తారు. అదే మా మూవీకి ప్లస్ పాయింట్. జూలై 10న వస్తున్నాం.. కొడుతున్నాం అని నాగార్జున చెప్పినట్టే జరుగుతుంది. మంచి చిత్రం చేశామని గర్వంగా చెప్పగలను. అఖిల్ ఈ మూవీ కోసం చాలా కష్టపడ్డారు. భాగ్యశ్రీ అద్భుతంగా నటించారు. దర్శకుడు మురళి కిషోర్ అబ్బూరు మాట్లాడుతూ .. అఖిల్‌కి కథ చెప్పిన వెంటనే నచ్చిందని అన్నారు. మీకు ఏం కావాలన్నా నేను ఇస్తాను, చేస్తాను అని అఖిల్ అండగా నిల్చున్నారు. నాకు అవసరం వస్తే.. రాత్రి రెండు గంటలకు అఖిల్ ఫోన్ చేసి భరోసానిచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ .. 'అఖిల్‌ది, నాది కేవలం సినిమా బంధం మాత్రమే కాదు. బయటకు కనిపించేంత సాఫ్ట్ కాదు (నవ్వుతూ). బాల్ కొడితే స్టేడియం బయట ఉన్న కార్ల అద్దాలు పగులుతుంటాయి. అఖిల్ గుండెల్లో ల్యాండ్ మైన్ ఉంటుంది.హీరోయిన్ భాగ్యశ్రీ భోర్సే మాట్లాడుతూ. నాకు ఎలాంటి సినీ నేపథ్యం లేదు. ఇలాంటి మంచి ఇండస్ట్రీలో మంచి పాత్రలు ఇస్తున్న దర్శక, నిర్మాతలకు థాంక్స్. భారతి పాత్ర నా మనసుకు ఎంతో దగ్గరైంది. నందు సార్ గారు మంచి కథను రాశారు. ఇలాంటి ఓ గొప్ప పాత్రను నాకు ఇచ్చిన నందుకి థాంక్స్.

## 'కొత్త సినిమా' 'మేము కూడా సినిమా తీసినామురో' సాంగ్ లాంచ్



సినిమా పట్టణంలోనే కాదు పల్లెపల్లెనా ఉంటుందని నిరూపిస్తూ కొత్త దర్శకుడు అజర్ లోకల్ టాలెంట్‌తో స్థానికంగా రూపొందించిన సినిమా 'కొత్త సినిమా'. ఈ సినిమాతో వంద మంది న్యూ టాలెంట్ టాలీవుడ్‌కు పరి చయం కావడం విశేషం. సురేశ్, రాకేష్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఈ చిత్రానికి అజర్ స్టోరీ స్క్రీన్ ప్లే డైరెక్షన్‌తో పాటు డైలాగ్స్, ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మహమ్మద్ వాసిమ్ అక్రమ్, సాగి సుధీర్ రావు, యడండ్ల సతీష్ యాదవ్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా కోసం చరణ్ అర్జున్ లిరిక్స్ రాసి కంపోజ్ చేసిన 'మేము కూడా సినిమా తీసినామురో..' పాటను ఈ రోజు హైదరాబాద్‌లో ఘనంగా లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, దర్శక నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి, డైరెక్టర్ సాయిలు కంపాటి, నటుడు సాగర్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో నటుడు సురేశ్ మాట్లాడుతూ మాది గోదావరిఖని దగ్గర మార్కండేయ కాలనీ. నేనొక కిరణా షాప్ నడుపుకుంటూ ఉంటాను. నాకు సినిమాల మీద ఇష్టం ఉండేది. అజర్ ఆడిషన్స్ కోసం మా గోదావరిఖని వచ్చినప్పుడు నేనూ వెళ్లాను. వెనక నిలబడే చిన్న పాత్ర దక్కితే చాలు అనుకున్నాను. కానీ ఈ సినిమాలో నాకు లీడ్ రోల్ ఇచ్చారు. అజర్‌కి థ్యాంక్స్ ప్రొడ్యూసర్ మహమ్మద్ వాసిమ్ అక్రమ్ మాట్లాడుతూ మా కొత్త సినిమాను సపోర్ట్ చేసేందుకు వచ్చిన పెద్దలందరికీ థ్యాంక్స్. టైటిల్ కు తగినట్లే మా సినిమా నిజంగా కొత్తగా ఉంటుంది. మీరంతా థియేటర్స్ లో చూసి ఆదరించాలని కోరుతున్నా. అన్నారు. ప్రొడ్యూసర్ సాగి సుధీర్ రావు. అజర్ ఈ చిత్రంతో వందమంది కొత్త వాళ్లను పరిచయం చేయడం అభినందనీయం నటుడు రాకేష్ మాట్లాడుతూ మా స్వస్థలం రామగుండం. నేను సింగరేణి ఎంప్లాయ్ ని. సినిమాలంటే చిన్నప్పటి నుంచి ఆసక్తి ఉండేది. అయితే మధ్య తరగతి కుటుంబం కావడం వల్ల హైదరాబాద్ వచ్చి సినిమా అవకాశాల కోసం ప్రయత్నించే వీలు దొరకలేదు. అజర్ అన్న మా ఊర్లో ఆడిషన్స్ చేస్తున్నారని తెలిసి వెళ్లాను. మెయిన్ లీడ్‌కు నన్ను సెలెక్ట్ చేశారు.

## 'మారెమ్మ' : సాంగ్ లాంచ్



మాధవ్, దీపా బాల, మంచాల నాగరాజ్, మయూర్‌రెడ్డి బండారు, మోక్ష ఆర్ట్స్ 'మారెమ్మ' మారి సాంగ్ లాంచ్ మాస్ మహారాజా రవితేజ సోదరుడి తనయుడు, నటుడు రఘు కుమా రుడు మాధవ్ విలేజ్ యాక్షన్‌డ్రామా 'మారెమ్మ'తో హీరోగా బిగ్ స్క్రీన్ పై అడుగుపెడుతున్నారు. ఈ చిత్రంతో మంచాల నాగరాజు దర్శకుడిగా పరిచయమవుతున్నారు. మయూర్ రెడ్డి బండారు మోక్ష ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'మారెమ్మ' ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్, ఫస్ట్ సింగిల్ బబావ బావ' సాంగ్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సాంగ్ లాంచ్ ఈవెంట్ లో హీరో మాధవ్ మాట్లాడుతూ... మీడియా మిత్రులందరికీ చాలా థాంక్స్. సినిమా మొత్తం రెడీ అయిపోయింది. ఈ నెలాఖరులో విడుదల చేయాలని అనుకుంటున్నాం. నిర్మాత మయూర్‌రెడ్డి బండారు మాట్లాడుతూ.. ఈ పాట మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా తెలంగాణ నేటివిటీ, తెలంగాణ సంస్కృతి నేపథ్యంలో తెరకెక్కింది. నాగరాజు ఈ కథ చెప్పగానే మా ఊరి నేపథ్యం మొత్తం నాకు గుర్తొచ్చింది. హీరోయిన్ దీపా బాలు మాట్లాడుతూ.. మా సినిమా టీజర్‌కు, అలాగే 'బావ బావ' పాటకు మీరుటచాలా మంచి సపోర్ట్ ఇచ్చారు. దర్శకుడు మంచాల నాగరాజు మాట్లాడుతూ.. ఈ సినిమాఫస్ట్ కాపీ రెడీ అయ్యింది. విడుదలకు సిద్ధంగా ఉన్నాం. తెలుగులో ఇది చాలా కొత్త స్క్రీన్‌ప్లేతో ఉండే సినిమా. మారి' పాటలో తమోగ్న, సర్కార్ ఇద్దరూ చాలా బ్యూటిఫుల్‌గా చేశారు.

## 'హృదయం మురళి' రిలేట్ అయ్యే సినిమా



అథర్వా, ప్రీతి ముకుందన్, కయదూ ప్రధాన పాత్రల్లో ఆకాష్ బాస్కరన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం 'హృదయం మురళి'. ఫహద్ ఫాజిల్ కీలక పాత్ర పోషించారు. అలాగే స్టార్ కంపోజర్ థమన్ ఎస్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందించడంతో పాటు కీలక పాత్రలో నటించారు. మైత్రీ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈ చిత్రం జూలై 10న తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ప్రెస్ మీట్‌లో హీరో అథర్వా మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులు చూపించే ఆదరణ చాలా అద్భుతం. నా గత చిత్రాలకు ఎంతో ప్రేమను అందించారు. 'హృదయం మురళి'. స్పెషల్ సినిమా. ఈ సినిమా కోసం రెండేళ్లు కష్టపడి పనిచేశాం. ప్రీతి ముకుందన్ మాట్లాడుతూ.. 'హృదయం మురళి' సినిమా జూలై 10న థియేటర్లలో విడుదల అవుతోంది. అందరూ తప్పకుండా థియేటర్లకు వచ్చి చూడండి. ఇది హృదయాన్ని హత్తుకునే ప్రేమకథ. ఈ సినిమాలో మ్యూజిక్ చాలా బాగుంటుంది. సెల్వన్ మాట్లాడుతూ.. 'డ్యూడ్' సినిమాలో నేను చేసిన పాత్రను తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఆదరించారు. మైత్రి శశి మాట్లాడుతూ.. ఈ సినిమాను మేము డిస్ట్రిబ్యూట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ట్రైలర్, పాటలు చాలా బాగున్నాయి. గతంలో వచ్చిన 'హృదయం' ఎంత పెద్ద బ్లాక్‌బస్టర్ అయిందో, 'హృదయం మురళి' కూడా అంత పెద్ద విజయం సాధిస్తుందని నమ్ముతున్నాం.

9vzm15:9vzm15.qxd 08-07-2026 23:11 Page 1



## జాయింట్ యాక్షన్ కమిటీ ఎమ్మెల్యేకు వినతి



బొబ్బిలి, జూలై 8, ప్రభాతవార్త :

ఎమ్మెల్యే బేబీనాయన కలిసిన "ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ , బొబ్బిలి "బొబ్బిలి డాక్యుమెంట్ రైటర్ల యూనియన్".. ఉద్యోగుల దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి ఉద్యోగుల పక్షం వహించాలని మనవిచేసిన బొబ్బిలి సభ్యులు.- జీవో నం.396 రద్దుకు ప్రతిపాదన సమర్పించిన డాక్యుమెంటు రైటర్లు."ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు బొబ్బిలి కోటలో శాసనసభ్యులుఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన)ని బొబ్బిలి కోటలో కలిసి పలు అంశాలపై ప్రతిపాదనలు సమర్పించారు.. ప్రధానంగా: కమిటీని వెంటనే నియమించాలని, ప్రకటించాలి.- హెల్త్ కార్డుల వ్యవస్థ సక్రమంగా పనిచేసేట్టు చూడాలి. - ఉద్యోగుల సరెండర్ లీవు, బకాయిలు చెల్లింపు ప్రక్రియ ప్రారంభించాలి.రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలి.- పెన్షనర్లకు గత ప్రభుత్వం తగ్గించిన అడిషనల్ క్వాంటమ్ పెన్షన్ మంజూరు చెయ్యాలి.కాంట్రాక్టు ఉద్యోగులకు రెగ్యులరైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి. బొబ్బిలి డాక్యుమెంటు రైటర్ల యూనియన్ సభ్యులు ఎమ్మెల్యే గారిని కలిసి, జీవో నం.396 వలన కలిగే ఇబ్బందులను వివరించారు.. జీవో నం.396 ప్రకారం అమలుకాబోయే పీపీపీ విధానం వలన ప్రజలకు డాక్యుమెంటు రైటర్లకు మధ్య కొన్ని సమస్యలు ఏర్పడుతాయని వివరించగా.. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బేబీనాయన ప్రతిపాదనని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## ప్రజలలో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు వైయస్ఆర్

బొబ్బిలి: జూలై 8. ప్రభాతవార్త:



ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే ఎస్ వెంకట చిన్నప్ప నాయుడు అన్నారు. బుధవారం పట్టణంలో అమ్మి గారికి వనరు గట్టు వద్ద వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని వైయస్సార్ అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి అభిమానులకు వైయస్సార్ జ్ఞాపకలను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో ముఖ్యమంత్రిని చూశాం ప్రజల గుండెల్లో నిలిచిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కిసాటి రారె ఎవరైనా అని అభివర్ణించారు. ఆయన పరిపాలించిన ప్రజల కు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో ముద్ర వేసుకున్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటి గోపాలరావు సావు వెంకట మురళీకృష్ణ. జిల్లా వైయస్సార్సీపి పార్టీ కార్యదర్శి ఎస్ వేణుగోపాల్ నాయుడు. పట్టణ పార్టీ అధ్యక్షులు చోడి గంజి రమేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ను విమర్శించడం తప్ప రెండేళ్లలో సర్కారు చేసింది శూన్యం

### వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో శాసనమండలి విపక్ష నేత బొత్స ఆక్షేపణ



గరివిడి, జూలై 8, ప్రభాత వార్త:

రాష్ట్రంలో కూటమి సర్కారు రెండేళ్ళ పాలన లో చేసింది శూన్యమని, చంద్రబాబు నాయుడు నిత్యం జగన్మోహన్ రెడ్డి ని విమర్శించడం తప్ప ఏ ఒక్క అభివృద్ధి చేయలేదని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆక్షేపించారు. వితంతువులకు పింఛన్లు మంజూరు చేయలేదని, సున్నా వడ్డీ రుణాలు ఇవ్వలేదని,సాగు నీరిచ్చారా,కాలువ తెచ్చారా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ముందు వితంతువులకు పింఛన్లు అందించేందుకు కి వాయిదా వేశారా అని ఆయన మండిపడ్డారు. దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమం,ఎస్ ఐ ఆర్ కి సంబంధించి బి ఎల్ ఏ లతో ప్రత్యేక అవగాహన సదస్సు శ్రీరాం నగర్ కాలనీ లోగల ఒక కల్యాణ మండపం లో వైకాపా ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి బొత్స సత్యనారాయణ, బెల్లాన,మజ్జి ,అనూష,ఇతర నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి పేదల పాలిట దేవుడన్నారు. విద్యార్థుల కు పూజ్యులుగా నిలిచారని పేర్కొన్నారు. వైఎస్ నిరూపమాన సేవలకు నిదర్శనంగా నిలుస్తారని బొత్స పేర్కొన్నారు.. పేదల గుండె చప్పుడు వైఎస్ అని బొత్స కీర్తించారు. కార్యకర్తలు అధైర్య పడొద్దన్నారు. మన ప్రభుత్వం వస్తుందన్నారు. చంద్రబాబు కులాలు మధ్య చిచ్చు పెట్టి, సోషల్ మీడియా వారి పైన కేసులు బనాయిస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ధ్వజమెత్తారు.గోవా గవర్నర్ జిల్లా కేంద్రంలో భూమి అంశంలో ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు.సర్ కార్యక్రమం తుది జాబితా సమయంలో బి ఎల్ ఏ లు నిశిత పరిశీలనతో జాగ్రత్తలు పాటించి ఓట్లు పోకుండా చూడాలన్నారు. అంతకుముందు మాట్లాడిన జిల్లా వైకాపా అధ్యక్షుడు, జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు రాబోయే స్థానిక ఎన్నికల్లో వైకాపా విజయదుందుబి మోగిస్తుందన్నారు.సర్ కార్యక్రమంలో ఒక్క ఓటు కూడా పోకుండా బి ఎల్ ఏ లు బాధ్యత గా పనిచేయాలని సూచించారు. విజయనగరం మాజీ పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, వైకాపా యువ నాయకులు బొత్స సందీప్,బొత్స అనూష,చీపురుపల్లి నియోజకవర్గ వైకాపా నాయకులు మీసాల విశ్వేశ్వర రావు, కోట్ల విశ్వేశ్వర రావు, సిరువూరి వెంకట రమణ రాజు, ఇప్పిలి అనంత్, పొట్నూరు సన్యాసి నాయుడు, మీసాల వరహాల నాయుడు, వలిరెడ్డి శ్రీనివాసులు నాయుడు,కెవి సూర్యనారాయణ రాజు,సీర అప్పలనాయుడు, లెంక శ్రీరాములు నాయుడు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేకు కట్ చేసి రాజశేఖర్ రెడ్డి కి జోహార్లు అర్పించారు.

## ఒమ్మి సచివాలయ ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ ఉల్లంఘన

### జనసేన నాయకులు అప్పలనాయుడు విమర్శ

నెల్లిమర్ల, జూలై 8 ప్రభాతవార్త:



మండలంలోనిఒమ్మి గ్రామంలో ఇటీవల ప్రారంభించిన సచివాలయం, వెల్నెస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం తీవ్ర వివాదానికి దారితీసింది. ఈ కార్యక్రమం పూర్తిగా ప్రోటోకాల్ నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని జనసేన నాయకులు, తూర్పుకాపు ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు అంబళ్ల అప్పలనాయుడు విమర్శించారు. నెల్లిమర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సచివాలయ ప్రారంభోత్సవానికి స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగమాధవిని, గ్రామానికి చెందిన సర్పంచ్ అంబళ్ల శారదను ఆహ్వానించకపోవడం దారుణమని, ఇది ప్రజాప్రతినిధులను అవమానించడమేనని ఆయన విమర్శించారు.చట్టాన్ని తుంగలో తొక్కి, చెరువుకు 100 మీటర్ల లోపు దూరంలోనే ఈ సచివాలయ భవనాన్ని నిర్మించారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ నిధులు రూ. 43 లక్షలతో నిర్మించిన భవనానికి నిబంధనలను అతిక్రమించి, రాజకీయ పలుకుబడితో ప్రైవేటు వ్యక్తుల పేర్లు పెట్టడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. జీవో నంబర్ 35 ప్రకారం ప్రభుత్వ కార్యాలయాలకు కేవలం స్వతంత్ర సమరయోధులు లేదా మహనీయుల పేర్లు మాత్రమే పెట్టాలని స్పష్టంగా ఉన్నప్పటికీ, ఎంపీపీ అంబళ్ల సుధారాణి మామ, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు అంబళ్ల శ్రీరాములు నాయుడు తండ్రి అంబళ్ల సత్యంనాయుడు పేరును సచివాలయానికి ఎలా పెడతారని అప్పలనాయుడు ప్రశ్నించారు. వాస్తవానికి శ్రీరాములు నాయుడు సగం స్థలాన్ని మాత్రమే దానం చేశారని, మిగిలిన సగం స్థలాన్ని చెరువును ఆక్రమించి కట్టారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన భవనాలకు ఇలా సొంత వ్యక్తుల పేర్లు తగిలించుకోవడం ఏ రకమైన సంస్కృతి అని ఆయన ప్రశ్నించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అంబళ్ల అప్పలనాయుడు డిమాండ్ చేశారు.

## ఘనంగా వైయస్సార్ జన్మదిన వేడుకలు



చీపురుపల్లి , జూలై 8, ప్రభాత వార్త :

వైయస్సార్ జన్మదిన వేడుకలను బుధవారం నాడు చీపురుపల్లి మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, బొత్స కుమార్తె బొత్స అనూష, మండల పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం మీసాల వరహాల నాయుడు, వలి రెడ్డి శ్రీనివాస నాయుడు ఆధ్వర్యంలో మొదట చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయం ప్రారంభంలో గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు ప్రసంగిస్తూ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరువలేవని, ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా పార్టీకి ఆయన ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు, అనంతరం చీపురుపల్లి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో గల రోగులకు రొట్టెలు పళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి మండలంలో గల గ్రామాల వారీగా వైయస్సార్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

## సంక్షేమ పాలకుడు స్వర్గీయ వైఎస్ఆర్

### - ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్ బాబు - నెల్లిమర్లలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



నెల్లిమర్ల, జూలై 8, ప్రభాతవార్త :

సంక్షేమ పథకాలకు ఆద్యుడు స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఎమ్మెల్సీ డాక్టర్ పి వి సూర్యనారాయణ రాజు (సురేష్ బాబు) అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర పంచాయతీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, మండల కమిటీ అధ్యక్షుడు జడ్పిటిసి గదల సన్యాసినాయుడు ల ఆధ్వర్యంలో నెల్లిమర్లలో బుధవారం రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మొయిద జంక్షన్లోని స్వర్గీయ వైయస్సార్ నిలువెత్తు విగ్రహానికి ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్ బాబు తో పాటు పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే భారీ కేక్ ను కట్ చేసి వేడుకలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సురేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సంక్షేమాన్ని అందించిన మహా నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేశారు. సంక్షేమ పథకాల రూపశిల్పి అని ఆయన కొనియాడారు. 108, ఫీజు రియంబర్స్మెంట్ తదితర మహత్తర పథకాలను ప్రజలు మరిచిపోలేరని అన్నారు. డాక్టర్ సురేష్ బాబు, చిక్కాల సాంబశివరావు గదల సన్యాసినాయుడులతోపాటు వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠ నాయుడు, నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణారావు, మత్స సత్యనారాయణ,కార్పొరేషన్ల మాజీ డైరెక్టర్లు రేగాన శ్రీనివాసరావు, మద్దిలవాసు, శ్రీనివాసరావు, కోట్ల పైడినాయుడు, ధవళ లక్ష్మణరావు, నడిపేన సత్యం, మొయిద లక్ష్మణరావు , కనకల హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

వేపాడ, జూలై 8 ,ప్రభాతవార్త:



ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, వైద్య సిబ్బంది రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు కోరారు. బుధవారం వేపాడ పీహెచ్సీలో వైద్యాధికారిణి డాక్టర్ బుద్ధ ప్రేరణ ఆధ్వర్యంలో ఆరోగ్య సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి హెచ్ సి కి అత్యవసరమైన ఇంటర్నెట్ సదుపాయం, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ , సీలింగ్ వర్క్స్ చేయించాలని అందుకు లక్ష 75 వేల రూపాయలు ఖర్చు అవుతుందని సలహా కమిటీ ప్రతిపాదనలు చేసి ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైందని, పీ హెచ్ సి కి ఇద్దరు వైద్యాధికారులు ఉన్నందున సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఎస్ అప్పలనాయుడు, డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్ , సిహెచ్ఓ ఆంజనేయులు , తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం నినాదాన్ని బలంగా తీసుకువెళ్లాలి

### టిడిపి యూనిట్ ఇంచార్జ్ పుచ్చ విజయ్ కుమార్



చీపురుపల్లి, జూలై 8, ప్రభాత వార్త :

తెలుగుదేశం పార్టీ అమలు జరుపుతున్న సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి నినాదాన్ని గ్రామాల వారీగా ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ ఉత్స విజయకుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం నాడు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు ఆదేశాల మేరకు యూనిట్ ఇన్‌ఛార్జ్‌ల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు దిశా-నిర్దేశం చేశారు. యూనిట్ ఇన్‌ఛార్జ్‌లకు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లకు మరియు టీడీపీ గ్రామ కమిటీ సభ్యులకు రాబోయే ఎన్నికల వ్యూహాలపై దిశా-నిర్దేశం చేశారు.. రానున్న స్థానిక ఎన్నికలకు సన్నద్ధత: రాబోయే రోజుల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులన్నీ సర్వసన్నద్ధంగా ఉండాలని, గ్రామీణ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న సర్ ప్రోగ్రాంలో భాగంగా నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ఓటరు వివరాలు తప్పనిసరిగా, ఖచ్చితంగా మ్యాపింగ్ అయ్యేలా ఇన్‌ఛార్జ్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. క్లస్టర్, యూనిట్ మరియు గ్రామ కమిటీ సభ్యులు ఒకరికొకరు సమన్వయం చేసుకుంటూ, ప్రజల్లోకి టీడీపీ సంక్షేమ, అభివృద్ధి సందేశాన్ని బలంగా తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో చీపురుపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు, గవిడి నాగరాజు, దన్నాన రామచంద్రుడు చీపురుపల్లి గరివిడి మండలాల పరిధిలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

పార్వతీపురం, జూలై 8, ప్రభాతవార్త:



మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివని, పేదలకు అనేక పథకాలు ప్రవేశపెట్టి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి అని మాజీ ఎమ్మెల్యే సవరపు జయమని అన్నారు. బుధవారం వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించి సీతానగరంలో అంగన్వాడి పిల్లలకు పలకలు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయన హయాంలోనే ఆరోగ్యశ్రీ , ఫీజు రియంబర్స్మెంట్, ఉచిత విద్యుత్, రైతుల రుణమాఫీ, 108 వంటి పథకాలతో ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రగతి పదంలో నడిపించారని అన్నారు. ఆయన్ని ఆదర్శంగా తీసుకుని ప్రస్తుత రాజకీయ నాయకులు ఎంతో చేయవలసి ఉన్నదని అన్నారు. వైయస్సార్ చూపిన బాటలో ప్రజా సంక్షేమ, అభివృద్ధిని ఆశయంగా చేసుకొని నాయకులు ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో సవరపు రామారావు, అంగన్వాడి పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వాయిస్ ట్రస్ట్ లక్ష్యం నిరుపేదలకు అండగా : రజనీకాంత్

సాలూరు, జూన్ 8, ప్రభాతవార్త :

సాలూరు పట్టణ శ్రీ సత్యసాయి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో వాయిస్ ట్రస్ట్ సంస్థను బుధవారం రామానుజన్ గణిత క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ రంభ.రజనీకాంత్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతు సమాజసేవే ధ్యేయంగా ఏర్పాటైన వాయిస్ ట్రస్ట్ భవిష్యత్తులో ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు.అలాగే సంస్థ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని వ్యక్తిగతంగా తనవంతు సహకారం ఎప్పుడు ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. అంతేకాకుండ ఈ సంస్థ అధ్యక్షుడు బి.నాగార్జున, ఉపాధ్యక్షుడు నవీన్,కార్యదర్శి గుప్తేష్, ఉపకార్యదర్శి శ్రావణ్ కుమార్ ఇంకా ట్రస్ట్ కోర్ కమిటీగా ఉంటారని స్పష్టం చేశారు.ట్రస్ట్ సభ్యులు గణేష్,సాయి, వెంకటేష్, ముఖేష్,వంశీ,వినయ్ , తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల రూపశిల్పి రాజశేఖర్ రెడ్డి

గజపతినగరం, జూలై 8, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పాలకుడు అని కాంగ్రెస్ పార్టీ గజపతినగరం ఇంచార్జ్ డాక్టర్ చిత్రాడ దుర్గాప్రసాద్ అన్నారు. దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం గజపతినగరంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని వైయస్సార్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సంక్షేమ పాలన రూపశిల్పి రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఆయన అమలు చేసిన పలు సంక్షేమ పథకాలు మిగిలిన రాష్ట్రాల పాలకులకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీదత్తిరాజేరు మండల అధ్యక్షుడు వెంబడి చిన్ననాయుడు, గజపతినగరం మండల అధ్యక్షుడు సారికి సత్యనారాయణ, గంట్యాడ మండల అధ్యక్షుడు నూకరాజు, ఓబీసీ చైర్మన్ మామిడిపాక బుచ్చిరాజు, బొండపల్లి మండల కమిటీ అధ్యక్షుడు రాంబాబు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 22న ఆసుపత్రి నూతన భవనాలు ప్రారంభోత్సవం

### రాష్ట్ర విప్ తోయక జగదీశ్వరి

కురుపాం, జూలై8, ప్రభాతవార్త :

కురుపాం ,గుమ్మలక్ష్మీపురం సామాజిక ఆరోగ్య కేంద్రాల నూతన భవనాలు ,మొండెం ఖల్ ఆరోగ్య కేంద్రంలో ప్రసవ నిరీక్షణ గదులు జులై22న ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ వర్షాకాల ప్రారంభం రోగాలకు అతీతమైన కాలం కనుక రోగులు తాకిడి ఆసుపత్రిలకి పెరగటానికి అవకాశం ఉన్న నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో ప్రారంభోత్సవం నకు సిద్ధం చేయడం జరిగిందని ,గిరిజన ప్రాంతాల్లో మరింత సౌకర్యవంతమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిసిహెచ్ఎస్ డాక్టర్ నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం 25 వార్త

## తెర్లాంలో వైయస్సార్ 77 వ జయంతి వేడుకలు

తెర్లాం, జూలై 8, (ప్రభాత వార్త ):



దివంగత నేత స్వర్గీయ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు .బుధవారం తెర్లాం లో పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి ప్రతినిధి గర్భాపు రామారావు మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు తెంటు సత్యం నాయుడు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్ఆర్సిపి మండల యువజన అధ్యక్షులు చప్ప ఈశ్వరరావు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అదేవిధంగా మండల పార్టీ అధ్యక్షులు తెంటు సత్యమనాయుడు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు ఎనలేని సేవలు అందించారని బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆశాజ్యోతి గా వెలుగొంది వారి పట్ల రూపొందించిన అనేక పథకాలు వారికి ఎంతో దోహదపడ్డాయని అన్నారు. అలాగే యువజన అధ్యక్షులు చప్ప ఈశ్వరరావు వైఎస్ఆర్ సేవలను ప్రస్తుతించారు కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి నర్సుపల్లి బాబ్జి రావు లక్ష్మణరావు స్థానిక నాయకులు పలు గ్రామాల నుంచి విచ్చేసిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రిటైర్డ్ ఉద్యోగిరాజేశ్వరికి ఘన సన్మానం

దత్తిరాజేరు, జులై 8, ప్రభాతవార్త :

ఉద్యోగి విరమణ పొందిన లెశీక రాజేశ్వరికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు సిబ్బంది ఘనంగా సన్మానం చేశారు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు తోటి ఉద్యోగ సిబ్బంది రాజేశ్వరీని బొకేతో సన్మానం చేశారు సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాజేశ్వరి ఉద్యోగంలో చేసిన సేవలు మరువలేమని మీరు ఎంచుకున్న వృత్తిపట్ల మీరు చూపిన నిబద్ధత క్రమశిక్షణ మరియు బాధ్యతాయుతమైన ప్రవర్తన మా అందరికీ ఎల్లప్పుడూ ఆదర్శప్రాయం మాకు ఎంతో భావోద్వాగ భరితమైనది మీరు విధులు నిర్వహించిన ఈ కాలంలో చూరగున్న కీర్తి ప్రతిష్టలు సాటిలేని మీ సమయపాలన నిష్కలంకమైన దేశభక్తి తోటి ఉద్యోగాల పట్ల మీ ఆదరాభిమానాలు మరియు ఉన్నతాధికారుల పట్ల మీ వినయ విధేయతలు మా అందరికీ ఎల్లప్పుడూ ఆదర్శప్రాయం. ఉంటాయన్నారు మీరు అధికారక విధులు నుండి మాత్రమే విరమణ పొందుతున్నారు కానీ మా హృదయాలనుండి కాదన్నారు ఈ పదవీ విరమణ తదుపరి మీ శేష జీవితం ఆయురారోగ్యాలుతో అష్టైశ్వర్యాలతో ప్రశాంతంగా మరియు అత్యంత సంతోషంగా సాగాలని భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తామన్నారు .

## సారిపల్లి పాఠశాలను సందర్శించిన డిఈఓ



నెల్లిమర్ల, జూలై 8, ప్రభాతవార్త

మండలంలోని సారిపల్లి గ్రామం లోని మోడల్ ప్రైమరీ పాఠశాలను డిఈఓ మాణిక్యం నాయుడు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో విద్యార్థుల విద్య నైపుణ్యాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యాబోధనలు అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. సారిపల్లి మోడల్ ప్రైమరీ స్కూల్ నిర్వహణ పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు బొమ్మన ఉమామహేశ్వరి, క్లస్టర్ టీచర్ ఎల్. శివప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలి

దత్తిరాజేరు జులై 8 ప్రభాతవార్త గ్రామంలో18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరు ఓటును చేర్పించుకోవాలని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్ అన్నారు బుధవారం పాచలవలస మధుర గ్రామమైన చెరుకుపల్లి గ్రామంలో మండల టిడిపి నాయకులతో కలిసి సర్ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటరు వివరాలు తప్పనిసరిగా మ్యాపింగ్ అయ్యేలా బిఎల్ఓ లు శ్రద్ధ తీసుకోవాలన్నారు బూత్ నెంబర్ 57 లో 750 ఓట్లుకు సంబంధించి సర్ ఫారాలు నింపి తీసుకున్నామని ఆన్లైన్ చేయడం కూడా జరిగిందని బి ఎల్ ఓ రమ కూటమి నాయకులకు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మిత్తిరెడ్డి రామ మండల క్లస్టర్ కోఆర్డినేటర్ మిత్తిరెడ్డి ఈశ్వరరావు బోడసింగి సత్యనారాయణ గ్రామ టిడిపి నాయకులు గుసిడి వేణు మాజీ ఉప సర్పంచ్ పెద్దలు మహిళలు పాల్గొన్నారు

## గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన

శృంగవరపుకోట,జూలై 8,ప్రభాతవార్త :



ఎస్.కోటలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి బుధవారం శంఖుస్థాపన చేశారు.ఎంపీ గ్రాంట్ నుంచి 30లక్షల నిధులు గ్రంథాల నిర్మాణానికి మంజూరు చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు,రాష్ట్ర టూరిజం డైరెక్టర్ ఐ.సుధారాణి,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ గడువులోగా పూర్తి చేయాలి

గరుగుబిల్లి, జూలై 8, ప్రభాతవార్త:

అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, అదే విధంగా (సర్)కార్యక్రమాన్ని నిర్దేశించిన సమయంలోగా బి ఎల్ ఓలు పూర్తి చేయాల్సి ఉందని మండల తహసిల్దార్ పాము బాల పేర్కొన్నారు. మండల పరిధిలోని సంతోషపురం గ్రామంలో ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ కార్యక్రమాన్ని మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి నడిమింటి సూర్యనారాయణతో కలిసి సోమవారం మండల తహసిల్దార్ పాము బాల పరిశీలించారు. ఈసందర్భంగా సంతోషపురం గ్రామంలో బిఎలతో కలిసి ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ కార్యక్ర మాన్ని క్షేత్ర స్థాయిలో మండల తహసి ల్దార్ పాము బాల, ఎంపీడీవో నడిమింటి సూర్యనారాయణ పరిశీలించారు. ఈసందర్భంగా ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ కార్యక్రమాన్ని ఎన్నికల కమిషన్ నిర్దేశించిన సమ యంలోగా బిఎల్ వోలు పూర్తి చేయాల్సి ఉందని సూచించారు. అనంతరం మండల తహసిల్దార్ పాము బాల మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ జాబితాలో తమపేర్లు నమోదు చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహిం చాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా అధికారులు సమర్థ వంతంగా నిర్వహించాలని వెల్లడిం చారు. భారత ఎన్నికల సంఘం మార్గ దర్శకాల మేరకు ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహిం చాలని సూచించారు. ఓటర్ జాబితా నాణ్యత మెరుగుపరచడంలో అధికా రులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని పేర్కొన్నారు. అదేవిధంగా సర్ డిజిట లైజేషన్ పనులను వేగవంతం చేయాలని సిబ్బందికి తెలియజేశారు.

## 10న దేవస్థానం హుండీల లెక్కింపు



గరుగుబిల్లి, జూలై 8, ప్రభాతవార్త:

శ్రీ స్వామి వారి ఆలయం లో గల హుండీలను తెరచి లెక్కించు కార్యక్రమం తే.10.07.2026 ది అనగా శుక్రవారం ఉదయం..10.00.గం.ల నుండి దేవదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారులు మరియు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు, గ్రామ పెద్దలు సమక్షంలో, ఆలయ కార్యనిర్వహణాధికారి వారి పర్యవేక్షణలో జరుపుటకు నిర్ణయించడమైనది..కావున ఆసక్తి గల భక్తులు మరియు సేవకులు ఈ కార్యక్రమములో పాల్గొనగలరు ... హుండీలు లెక్కింపు కార్యక్రమములో పాల్గొనే భక్తులు మరియు సేవకులు తప్పనిసరిగా తెల్లని పంచే మరియు తెల్లని బనియన్ మాత్రమే ధరించి కార్యక్రమములో పాల్గొనగలర నీ కార్యనిర్వహణాధికారి తెలిపారు.

ఆట



# సెమీ ఫైనల్‌కు జోకోవిచ్

**న్యూఢిల్లీ:** ది ఛాంపియన్‌షిప్స్‌లో అత్యంత సుదీర్ఘమైన క్వార్టర్‌ఫైనల్‌ను గెలిచిన తర్వాత, నోవాక్ జొకోవిచ్ తీవ్రంగా పోరాడి తన 55వ గ్రాండ్ స్లామ్ సెమీఫైనల్‌కు, వింబుల్డన్‌లో వరుసగా ఎనిమిదవ సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. ఫెలిక్స్ ఆగర్‌అలియాసిమ్ నుండి గట్టి పోటీని తట్టుకుని, ఐదు గంటల పదిహేను నిమిషాల పోరులో 7-6(10), 3-6, 6-3, 6-7(4), 7-6(104) తేడాతో నాటకీయ విజయాన్ని సాధించడం ద్వారా జొకోవిచ్ రికార్డు స్థాయిలో 15వ సారి వింబుల్డన్ సెమీఫైనల్స్‌కు తిరిగి వచ్చాడు.

జొకోవిచ్ తన మొదటి వింబుల్డన్ సెమీఫైనల్ చేరిన 19 సంవత్సరాల తర్వాత, 39 సంవత్సరాల 51 రోజుల వయస్సులో తన 15వ సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. 1974లో ది ఛాంపియన్‌షిప్స్ ఫైనల్‌కు 39 సంవత్సరాల 246 రోజుల వయస్సులో చేరుకున్న ఆస్ట్రేలియాకు చెందిన కెన్ రోజ్‌వాల్ తర్వాత, ఓపెన్ శకంలో చివరి నలుగురిలోకి చేరిన రెండవ అత్యంత వయస్సు గల ఆటగాడిగా కూడా అతను నిలిచాడు. 24 సార్లు గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ అయిన 39 ఏళ్ల అతను, గత 50 ఏళ్లలో అత్యంత వయసున్న సెమీఫైనలిస్ట్‌గా నిలిచాడు. ఓపెన్ ఎరాలో 39 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉండి వింబుల్డన్ సెమీఫైనల్స్‌కు చేరిన కెన్ రోజ్‌వాల్ తర్వాత ఇతను కేవలం రెండవ వ్యక్తి మాత్రమే. అతను ఇప్పుడు ది ఛాంపియన్‌షిప్స్‌లో 107 మ్యాచ్ విజయాలు సాధించాడు. గత ఏడాది జరిగిన సెమీఫైనల్ పునరావృతంలో, జొకోవిచ్ ఇప్పుడు శుక్రవారం సిన్నర్‌ను ఎదుర్కోనున్నాడు.



# వింబుల్డన్ జూ. క్వార్టర్స్‌కు అర్నవ్

**న్యూఢిల్లీ:** వింబుల్డన్ జూనియర్స్ 2026లో అర్నవ్ పాపర్‌కర్ బాలుర సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్ లోకి దూసుకెళ్లి, గత 36 ఏళ్లలో ఈ ఘనత సాధించిన తొలి భారతీయుడిగా నిలిచాడు. 1990లో వింబుల్డన్ జూనియర్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరిన చివరి భారత బాలుర సింగిల్స్ ఆటగాడు లియాండర్ పేస్. ఆ తర్వాత పేస్, ఫైనల్‌లో మార్కోస్ ఒండ్రుస్కాను 7-5, 2-6, 6-4 తేడాతో ఓడించి బాలుర సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. 18 ఏళ్ల పాపర్‌కర్ బుధవారం జరిగిన రౌండ్ ఆఫ్ 16లో జపాన్‌కు చెందిన ర్యో తబటాను ఓడించాడు. ఈ భారత ఆటగాడు కేవలం 52 నిమిషాల్లోనే వరుస సెట్లలో 6-2, 6-1 తేడాతో సునాయాస విజయాన్ని నమోదు చేశాడు.

అంతకుముందు, రౌండ్ ఆఫ్ 32లో అమెరికాకు చెందిన ప్రపంచ నంబర్ 3 కీటన్ హాన్స్‌ను 6-2, 6-3 తేడాతో ఓడించి పాపర్‌కర్ టెన్నిస్ వర్గాలను ఆశ్చర్యపరిచాడు. అతను గ్రేట్ బ్రిటన్‌కు చెందిన జోషువా క్రేజ్‌పై 6-2, 6-2 తేడాతో గెలిచి తన 2026 వింబుల్డన్ జూనియర్స్ ప్రచారాన్ని ప్రారంభించాడు. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ఒక్క సెట్‌ను కూడా కోల్పోలేదు. క్వార్టర్ ఫైనల్స్‌లో పాపర్‌కర్ తదుపరి అమెరికాకు చెందిన జోర్డాన్ లీ లేదా తనిష్క్ కొండూరిలలో ఒకరిని ఎదుర్కోనున్నాడు. వింబుల్డన్ జూనియర్స్‌లో బాలుర సింగిల్స్ టైటిల్‌ను కేవలం ముగ్గురు భారతీయులు రామనాథన్ కృష్ణన్ (1954), రమేష్ కృష్ణన్ (1979), పేస్ (1990) మాత్రమే గెలుచుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఫామ్‌తో పాపర్‌కర్ ఇప్పుడు ఆ వరుసలో తర్వాతి స్థానం కోసం బరిలోకి దిగాడు.



## వరల్డ్ నం.3 స్థానానికి
# మానవ్-మనుష్

**న్యూఢిల్లీ:** టేబుల్ టెన్నిస్‌లో భారత్ జోడీ మానవ్ థక్కర్-మనుష్ షా ప్రపంచ నెం. 3 స్థానానికి ఎగబాకారు. తాజా ర్యాంకింగ్‌లలో ఠక్కర్, షా ఒక స్థానం మెరుగుపడి, ఈ క్రీడా చరిత్రలోనే అత్యధిక ర్యాంకు సాధించిన భారతీయ ప్యాడ్లర్లుగా నిలిచారు. మొత్తం 3560 పాయింట్లతో ఠక్కర్, షా ఇప్పుడు ర్యాంకింగ్స్‌లో చైనాకు చెందిన లిన్ షిడాంగ్‌హువాంగ్ యుజెంగ్ (5510), ఫ్రాన్స్‌కు చెందిన అలెక్సిస్ లెబ్రూన్‌ఫెలిక్స్ లెబ్రూన్ (4058)ల తర్వాత స్థానంలో ఉన్నారు. ఇప్పటివరకు ప్రపంచ నెం.4 ర్యాంకుతో అత్యధిక ర్యాంకు సాధించిన భారతీయులుగా రికార్డు సృష్టించిన మణికా బాత్రా, అర్చన కామత్‌ల మాజీ మహిళల డబుల్స్ జోడీని అధిగమించి, గుజరాత్‌కు చెందిన ఈ ద్వయం ఇప్పుడు భారత టేబుల్ టెన్నిస్‌లో ఒక సరికొత్త స్థాయికి చేరుకుంది. నాలుగేళ్ల క్రితం 2022లో వారు ఈ ఘనతను సాధించారు. మరోవైపు, బాత్రా సత్యన్ జ్ఞానశేఖరన్‌తో కలిసి మిక్స్‌డ్ డబుల్స్‌లో ప్రపంచ నెం.5 ర్యాంకును కూడా సాధించాడు. ఠక్కర్ మరియు షా యొక్క ర్యాంకింగ్ పాయింట్లలో అధిక భాగం 2026 సింగపూర్ స్మాష్ నుండి వచ్చాయి, అక్కడ వారు సెమీఫైనల్‌కు చేరుకుని 900 పాయింట్లను సాధించారు. వారు ఇటీవల జరిగిన 2026 యూఎస్ స్మాష్ టోర్నమెంట్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు కూడా చేరుకున్నారు, దీనివల్ల వారికి అదనంగా 580 పాయింట్లు లభించి ప్రపంచ ర్యాంకుకు ఎగబాకారు. వారి ఇతర ముఖ్యమైన ఫలితాలలో 2025 డబ్ల్యూటిటి స్టార్ కంటెండర్ ఫోజ్ డో ఇగువాకులో రన్నరప్ స్థానం (420 పాయింట్లు), మరియు 2026 కంటెండర్ లాగోస్‌లో టైటిల్ విజయం (400 పాయింట్లు) ఉన్నాయి.

# శాంసన్‌కు కీలక బాధ్యతలు
## అర్ధరాత్రి బిసిసిఐ సంచలన నిర్ణయం

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో భారత జట్టు చారిత్రాత్మక పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ ఘోర ఓటమి క్రికెట్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. టీ20 ప్రపంచకప్‌ను ముద్దాడిన తర్వాత భారత జట్టు ప్రదర్శన నానాటికీ తీసికట్టుగా మారుతోంది. ఐర్లాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌లు, ఆ తర్వాత ఇంగ్లండ్‌తో జరిగిన మొదటి మూడు మ్యాచ్‌లు, ఇలా వరుసగా ఐదు పోరాటాల్లో కనీసం ఒక్క విజయాన్ని కూడా నమోదు చేయలేక చతికిలపడింది.

ముఖ్యంగా ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టీ20లో కేవలం 76 పరుగులకే కుప్పకూలి, 125 పరుగుల భారీ తేడాతో అవమాన పాలవడం భారత క్రికెట్ చరిత్రలోనే ఒక చేరని మచ్చగా మిగిలిపోయింది. ఈ ఘోర వైఫల్యంపై బీసీసీఐ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ప్రస్తుత టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ల వ్యూహాలపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. మూడో టీ20 ఓటమి వెంటనే, బీసీసీఐ అర్ధరాత్రి ఆన్‌లైన్ వేదికగా అత్యవసరంగా సమావేశమయ్యారు. జట్టును మళ్లీ విజయాల బాట పట్టించడం ఎలా అనే అంశంపై సుదీర్ఘంగా చర్చించి జట్టులో పెను మార్పులకు శ్రీకారం చుట్టారు. ప్రపంచకప్ లాంటి ఒత్తిడితో కూడిన టోర్నీలో అద్భుతంగా రాణించి, భారత్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించిన సంజూ శాంసన్‌ను అసలు జట్టు నుంచి ఎందుకు పక్కన పెట్టారంటూ సెలెక్టర్లను గట్టిగా ప్రశ్నించినట్లు సమాచారం.

దీంతో పాటు, ప్రస్తుత ఓపెనర్లు అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీలు కనీసం సింగిల్స్, డబుల్స్ తీస్తూ స్ట్రైక్ రొటేట్ చేయలేకపోతున్నారని, కేవలం భారీ షాట్లకే పరిమితమవుతున్నారని విమర్శలు వచ్చాయి. అలాగే జట్టులో శ్రేయస్ అయ్యర్ మినహా మిగిలిన ప్రధాన బ్యాటర్లంతా ఎడమచేతి వాటం వారే కావడం కూడా జట్టు సమతుల్యతను దెబ్బతీస్తోందని బోర్డు అభిప్రాయపడింది.


దీంతో సంజూ శాంసన్‌కు ఇకపై టీ20 తుది జట్టులో (ప్లేయింగ్ 11) నిరంతరం అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. మూడో స్థానం (వన్ డౌన్) నుంచి ఇషాన్ కిషన్‌ను తప్పించి, ఆస్థానంలో సంజూను బరిలోకి దించనున్నారు.



శాంసన్ పిచ్ పరిస్థితిని బట్టి అటు క్లాస్ ఇన్నింగ్స్, ఇటు మాస్ హిట్టింగ్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పగల సమర్థుడు. అంతేకాకుండా, బ్యాటింగ్ ఆర్డర్‌లో కుడి, ఎడమచేతి వాటం కలయిక (రైట్‌లెఫ్ట్ కాంబినేషన్) కుదురుతుందని బీసీసీఐ భావిస్తోంది. ఇకపై టీ20 జట్టు ఎంపికలో ప్రధాన కోచ్, కెప్టెన్ల జోక్యం అస్సలు ఉండకూడదని బీసీసీఐ కరాఖండిగా తేల్చిచెప్పింది.



# ఐసిసి ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాల్లో ఇషాన్, అభిషేక్



**న్యూఢిల్లీ:** భారత్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆతిథ్య ఇంగ్లండ్ ఆధిపత్యం ప్రదర్శించడంతో పలువురు ఆటగాళ్లు గణనీయంగా పురోగతి సాధించినప్పటికీ, తాజా ఐసీసీ పురుషుల టీ20ఐ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ అగ్ర రెండు స్థానాలను నిలబెట్టుకున్నారు.

ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో రెండో టీ20లో 46 బంతుల్లో అజేయంగా 76 పరుగులు చేసి ఇంగ్లండ్‌ను విజయపథంలో నడిపించిన జాకబ్ బెథెల్, టీ20ఐ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏడు స్థానాలు ఎగబాకి 8వ స్థానానికి చేరుకున్నాడు. దీంతో అతను అత్యంత వేగంగా పురోగమించిన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. రెండో మ్యాచ్‌లో 3/33తో అద్భుత ప్రదర్శన చేసిన తర్వాత, మూడో మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఘనవిజయంలో అజేయంగా 41 పరుగులు చేయడంతో సామ్ కర్రన్ మూడు విభాగాల్లోనూ పురోగతి సాధించాడు. అతను టీ20ఐ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో 12 స్థానాలు ఎగబాకి 108వ స్థానానికి, బౌలర్లలో మరో 12 స్థానాలు ఎగబాకి సంయుక్తంగా 71వ స్థానానికి, మరియు ఆల్‌రౌండర్ల జాబితాలో ఆరు స్థానాలు ముందుకు వెళ్లి సంయుక్తంగా 13వ స్థానానికి చేరుకున్నాడు.

మూడో టీ20లో 2/14 గణాంకాలు నమోదు చేసిన సీనియర్ లెగ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్, టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఒక స్థానం పైకి ఎగబాకి మూడో స్థానానికి చేరుకున్నాడు. ఈ సిరీస్‌లో బంతితో రాణించిన విల్ జాక్స్ కూడా పురోగతి సాధించి, ఆరు స్థానాలు ఎగబాకి 7వ స్థానంతో టాప్ 10లోకి ప్రవేశించాడు. టెస్టులో ఏకైక ఐదు వికెట్ల ప్రదర్శనను నమోదు చేసిన ఫాస్ట్ బౌలర్ అసిథా ఫెర్నాండో, బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో రెండు స్థానాలు ఎగబాకి 20వ స్థానానికి చేరుకున్నాడు.

## ఇపిఎఫ్ చందాదారులకు
# వడ్డీచెల్లింపులు

**న్యూఢిల్లీ,జులై 8:** ఈపీఎఫ్‌వో ఖాతాదారులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వడ్డీ చెల్లింపుప్రారంభించింది. ఈపీఎఫ్ లబ్ధిదారులకు 8.25 శాతం వడ్డీని సంస్థ చెల్లిస్తోంది. ఈ పాటికే కొందరి ఖాతాల్లోకి వడ్డీ జమ అయింది. దశలవారీగా ఈ వడ్డీ చెల్లింపు జరుగుతున్నట్లు ఈపీఎఫ్‌వో సంస్థ తెలిపింది. దాదాపు 8 కోట్ల మంది లబ్ధిదారులకు ఈ వడ్డీ జమకానుంది. ఖాతాదారులకు



దీనికి సంబంధి జమ అయిన నగదును తమ ఖాతాల్లో చూసుకోవచ్చు. అందరికీ జమ కావడానికి కాస్త సమయం పడుతుందని సంస్థ తెలిపింది. వార్షిక వడ్డీ 8.25 శాతం చెల్లించాలని సంస్థ క్షేత్రస్థాయి ఆఫీసులకు ఆదేశాలు జారీ చేసింది. ఒకవేళ ఎవరి ఖాతాలో అయినా వడ్డీ జమకాకుంటే కంగారు పడాల్సిన అవసరం లేదని, దశలవారీగా వడ్డీ జమ అవుతుందని వివరించింది. వడ్డీ జమ అయిన తర్వాత తమ కార్పస్‌లో పెరిగిన నగదును చూసుకోవచ్చు. ఖాతాదారులు తమవడ్డీ, బ్యాలెన్స్ వివరాల్ని ఇలా చెక్‌చేసుకోవచ్చు. యూఏఎన్ నెంబర్, పాస్‌వర్డ్ ద్వారా ఈపీఎఫ్‌వో మెంబర్ పాస్‌బుక్ పోర్టల్‌లోకి లాగిన్ అయ్యి వివరాలు తెలుసుకోవచ్చు. అలాగే, ఉమాంగ్ యాప్ ద్వారా పాస్‌బుక్ సెక్షన్‌లోకి వెళ్లి బ్యాలెన్స్ చెక్ చేసుకోవచ్చు. ఈపీఎఫ్‌వో బ్యాలెన్స్ చెక్ చేసుకోవడానికి మిస్డ్ కాల్ అలర్ట్ కూడా ఉంది. ఖాతాదారులు తమ రిజిస్టర్డ్ మొబైల్ ద్వారా 9966044425 నెంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా ఎస్ఎంఎస్ రూపంలో బ్యాలెన్స్ సమాచారం అందుతుంది.

అలాగే, 77382 99899 నెంబర్‌కు రిజిస్టర్డ్ మొబైల్ నుంచి మెసేజ్ పంపడం ద్వారా కూడా బ్యాలెన్స్ చెక్ చేసుకోవచ్చు. అయితే, దీనికోసం ముందుగా యూఏఎన్ నెంబర్‌ను పాన్, ఆధార్, బ్యాంక్ అకౌంట్ వంటి వివరాలతో లింక్ చేసుకుని ఉండాలి.

వాణిజ్యం



### అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల ప్రభావం:
# స్టాక్ మార్కెట్లలో భారీ పతనం
## ఇన్వెస్టర్లకు రూ.7.89 లక్షల కోట్ల నష్టం

**ముంబయి,జులై 8:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికాఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిందని ప్రకటించిన వెనువెంటనే ప్రపంచ మార్కెట్లపై ఒత్తిడిపెరింగింది. భారతీయ స్టాక్ మార్కెట్లపైనా తీవ్ర ప్రభావం చూపాయి. బుధవారం దేశీయ ఈక్విటీ సూచీలు మార్చి 30 తర్వాత అత్యంత భారీ ఒక్కరోజు పతనాన్ని నమోదు చేయగా, పెట్టుబడిదారుల సంపద సుమారు రూ.7.89 లక్షల కోట్లు ఆవిరైంది.బీఎస్ఈ గణాంకాల ప్రకారం, బుధవారం ట్రేడింగ్ సెషన్‌లో ఇన్వెస్టర్ల మార్కెట్ విలువ రూ.7.89 లక్షల కోట్లు తగ్గింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ50 సూచీ 516.65 పాయింట్లు కోల్పోయి 23,882.05 వద్ద ముగిసింది. అదే సమయంలో బీఎస్ఈ సెన్సెక్స్ 1,677.12 పాయింట్లు క్షీణించి 76,503.60 వద్ద స్థిరపడింది. మార్కెట్ పతనంలో ప్రధానంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగాల షేర్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నిఫ్టీ పతనానికి అత్యధికంగా కారణమైన షేర్లలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, లార్సెన్ అండ్ టూబ్రో (ఎల్ అండ్ టీ), భారతి ఎయిర్‌టెల్ ఉన్నాయి.హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఒక్కటే నిఫ్టీ సూచీ నుంచి 66.38 పాయింట్లు తగ్గించగా, ఐసీఐసీఐ బ్యాంక్ 55.64 పాయింట్లు, రిలయన్స్ ఇండస్ట్రీస్ 50.30 పాయింట్లు, ఎల్ అండ్ టీ 26.79 పాయింట్లు, భారతి ఎయిర్‌టెల్ 23.53 పాయింట్లు తగ్గించాయి.మధ్యప్రాచ్యంలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతాయన్న ఆందోళనలతో పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలకు దిగడంతో సూచీలు ఒక్కరోజులోనే భారీ నష్టాలను చవిచూశాయి. బుధవారం ట్రేడింగ్‌లో దాదాపు అన్ని రంగాల సూచీలు నష్టాలతో ముగిశాయి.నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీ అత్యధికంగా 2.72 శాతం క్షీణించింది. నిఫ్టీ బ్యాంక్ 2.51 శాతం పడిపోయింది. నిఫ్టీ ఎఫ్ఎంసీజీ 2.49 శాతం నష్టపోయింది.నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ 2.45 శాతం,నిఫ్టీ రూరల్ 2.34 శాతం,నిఫ్టీ మీడియా 2.31 శాతం,నిఫ్టీ ఆటో, నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్ చెరో 2.23 శాతం,నిఫ్టీ కన్సంప్షన్ 2.07 శాతం క్షీణించాయి. నిఫ్టీ రియాల్టీ 1.87 శాతం, నిఫ్టీ ఇండియా డిఫెన్స్ 1.67 శాతం, నిఫ్టీ ఐటీ 1.37 శాతం, నిఫ్టీ ఎనర్జీ 1.26 శాతం, నిఫ్టీ ఫార్మా 0.97 శాతం, నిఫ్టీ మెటల్ 0.91 శాతం నష్టాలతో ముగిశాయి. ఓఎన్‌జీసీ, బజాజ్ ఆటో, హిందాల్కో షేర్లు స్వల్ప లాభాలు నమోదు చేసినప్పటికీ, విస్తృత స్థాయి అమ్మకాల ఒత్తిడిని తట్టుకోలేకపోయాయి. అమెరికాఇరాన్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిపోయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలతో మార్కెట్లలో ఆందోళనలు మరింత పెరిగాయి.


# ఒక్కనెలలో 60 కోట్లకుపైగా యుపిఐ లావాదేవీలు




**న్యూఢిల్లీ,జులై 8:** స్మార్ట్‌ఫోన్‌లలోని వేలిముద్ర, ముఖ గుర్తింపు ద్వారా యూపీఐ చెల్లింపులకు అనుమతి ఇచ్చే బయోమెట్రిక్ ధృవీకరణ ఫీచర్ ఎంతో మేలుచేస్తోందని ఎన్‌పిసిఐ వెల్లడించింది. యూపీఐ చెల్లింపుల్లో బయోమెట్రిక్ ధృవీకరణ వినియోగం పెరుగుతుండటం, సులభమైన, వేగవంతమైన మరియు సమర్థవంతమైన చెల్లింపు విధానాలపై వినియోగదారుల ఆసక్తి పెరుగుతున్నదానికి నిదర్శనమని ఎన్‌పీసీఐ గ్రోత్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోహిని రాజోలా పేర్కొన్నారు.జూన్ నెలలో ఈ విధానం ద్వారా 60 కోట్లకు పైగా లావాదేవీలు నమోదయ్యాయని, యూపీఐలో రుపే క్రెడిట్ కార్డు చెల్లింపులతో పాటు పలు వినియోగాల్లో ఈ సదుపాయానికి మంచి ఆదరణ లభిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఇప్పటికే అనేక బ్యాంకులు, యూపీఐ యాప్‌లు తమ వినియోగదారులకు బయోమెట్రిక్ ధృవీకరణ సౌకర్యాన్ని అందిస్తున్నాయని, భద్రతతో పాటు సౌలభ్యం కారణంగా మరింత మంది ఈ విధానాన్ని ఎంచుకుంటారని ఎన్‌పీసీఐ ఆశాభావం వ్యక్తం చేసింది. ఎన్‌పీసీఐ ప్రకారం, రోజువారీ డిజిటల్ చెల్లింపుల కోసం యూపీఐ వినియోగదారులు బయోమెట్రిక్ ఆధారిత ధృవీకరణను వేగంగా స్వీకరిస్తున్నారు. దీంతో డిజిటల్ చెల్లింపులు మరింత వేగవంతంగా, సులభంగా, వినియోగదారులకు అనుకూలంగా మారుతున్నాయి.వ్యక్తులమధ్య, వ్యక్తులనుంచి వ్యాపారులకు జరిపే యూపీఐ చెల్లింపులు ఎంతో సులువుగా జరుగుతున్నట్లు తెలిపింది. యూపీఐ ద్వారా జరిగే రుపే క్రెడిట్ కార్డు చెల్లింపులకు కూడా బయోమెట్రిక్ ధృవీకరణను అందుబాటులోకి తీసుకురావడంతో, యూపీఐ పిన్ నమోదు చేయాల్సిన అవసరం లేకుండానే క్రెడిట్ కార్డు చెల్లింపులను పూర్తి అవుతాయి. దీంతో సేవింగ్స్ ఖాతా చెల్లింపుల మాదిరిగానే క్రెడిట్ లావాదేవీలు కూడా వేగంగా పూర్తవుతున్నాయి.

# కృత్రిమమేధ ఖర్చులతో మైక్రోసాఫ్ట్ పొదుపు మంత్రం

**శాన్‌ఫ్రాన్సిస్కో,జులై 8:** ఏఐ ఖర్చుల భారం అంతకంతకూ పెరుగుతున్న నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ పొదుపు కార్యాచరణ అనుసరిస్తోంది. మైక్రోసాఫ్ట్ గత కొంతకాలంగా తన యాప్స్‌లో ఓపెన్ ఏఐ, ఆంత్రోపిక్ సంస్థల ఏఐ మోడల్స్‌ను వినియోగిస్తోంది. అయితే, ఇటీవల వీటిని పక్కన పెట్టి సొంతంగా అభివృద్ధి చేసుకున్న మోడల్స్‌ను యాప్స్‌లో వినియోగిస్తున్నట్టు సమాచారం. ఎక్సెల్, ఔట్‌లుక్ వంటి వాటిల్లో ప్రస్తుతం ఎమ్ఏఐ మోడల్ యూజర్ల ప్రశ్నలకు సమాధానం ఇస్తున్నట్టు తెలుస్తోంది. అయితే, ఈ వార్తలపై మైక్రోసాఫ్ట్ ఇంతవరకూ ఎలాంటి ప్రకటన చేయలేదు. మైక్రోసాఫ్ట్ సొంతంగా అభివృద్ధి చేసుకున్న మోడల్స్ ప్రస్తుతం సంస్థలోని కొన్ని పనులను మాత్రమే చేస్తున్నాయి. సొంత ఏఐ మోడల్స్ వైపు మైక్రోసాఫ్ట్ మళ్లుతోందంటే వాటి సామర్థం గతంలో కంటే మెరుగైనట్టేనని నిపుణులు చెబుతున్నారు. మరింత తక్కువ ఖర్చుతో వీటిని మైక్రోసాఫ్ట్ అభివృద్ధి చేయగలుగుతోందని అంటున్నారు. సొంతంగా అభివృద్ధి చేసుకున్న మోడల్స్ వినియోగాన్ని పెంచుతున్నామని మైక్రోసాఫ్ట్ ఏఐ విభాగం చీఫ్ సులేమాన్ జూన్ లోనే వెల్లడించారు.





## పసిడి, వెండి ఇటిఎఫ్‌లకు
# ట్రంప్ షాక్!

**ముంబయి,జులై 8:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తాజా వ్యాఖ్యలతో ప్రపంచ ఆర్థిక మార్కెట్లు ఒక్కసారిగా ఒత్తిడికి గురయ్యాయి. సురక్షిత పెట్టుబడులుగా భావించే బంగారం, వెండి ఆధారిత ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లో భారీ అమ్మకాలు జరిగి 3 శాతం వరకు క్షీణించాయి. దలాల్ స్ట్రీట్‌లో విస్తృత స్థాయిలో అమ్మకాల ఒత్తిడి, పెట్టుబడిదారుల ఆందోళన ఈ పతనానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.బంగారం ఈటీఎఫ్‌లలో ప్రుడెన్షియల్ గోల్డ్ ఈటిఎఫ్ 1.6 శాతం క్షీణించి రూ.121.01 వద్ద ట్రేడవగా, కోటక్ గోల్డ్ ఈటిఎఫ్ 1.44 శాతం పడిపోయి రూ.118కు చేరుకుంది. డీఎస్పీ గోల్డ్ ఈటిఎఫ్ కూడా 1.53 శాతం తగ్గి రూ.137.27 వద్ద ట్రేడైంది. వెండి ఈటీఎఫ్‌లలో నష్టాలు మరింత తీవ్రంగా కనిపించాయి. మోతీలాల్ ఓస్వాల్ సిల్వర్‌ఈటిఎఫ్ 3.19 శాతం పడిపోయి రూ.216.93కు చేరుకోగా, మిరాయ్ అసెట్ సిల్వర్ ఇటిఎఫ్ 3 శాతానికి పైగా క్షీణించి రూ.213.48 వద్ద ట్రేడైంది. డీఎస్పీ సిల్వర్ ఈటిఎఫ్ కూడా 3.17 శాతం తగ్గి రూ.211.17కు చేరింది. డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు మూలధన, ఈక్విటీ, కమోడిటీ, ఆర్థిక మార్కెట్లపై తీవ్రభారం మోపాయి. బ్యారెల్‌కు 70 డాలర్ల దిగువకు చేరిన ముడి చమురు ధరలు మళ్లీ ఒక్కసారిగా పెరిగాయి. అంతర్జాతీయ ప్రమాణమైన బ్రెంట్ క్రూడ్ ధర 6.5 శాతం పెరిగి బ్యారెల్‌కు 78.9 డాలర్లకు చేరుకోగా, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ ధర 6.49 శాతం పెరిగి బ్యారెల్‌కు 75.01 డాలర్ల వద్ద ట్రేడైంది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో ఆగస్టు గోల్డ్ ఫ్యూచర్స్ ధర 10 గ్రాములకు రూ.2,240 లేదా 1.5 శాతం తగ్గి రూ.1,43,037కు చేరుకుంది. సెప్టెంబర్ సిల్వర్ ఫ్యూచర్స్ కిలోకు రూ.7,307లేదా క్షీణించి రూ.2,23,550వద్ద ట్రేడయ్యాయి.

# రాబడులు పెరిగినా లాభాల మార్జిన్‌లపై ఒత్తిళ్లు
## మోర్గాన్‌స్టేన్లీ, జెఫరీస్ బ్రోకరేజెస్ అంచనాలు

**న్యూఢిల్లీ,జులై 8:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో భారత కార్పొరేట్ సంస్థలరాబడులు వృద్ధిపెరుగుతాయని అయితే ఇంధనం మరియు ముడిసరుకు ధరల పెరుగుదల కారణంగా పలు రంగాల్లో లాభాల మార్జిన్లు ఒత్తిడిని ఎదుర్కొనే అవకాశం ఉందని ప్రముఖ బ్రోకరేజ్ సంస్థలు జెఫరీస్ , మోర్గాన్ స్టాన్లీ తమ త్రైమాసిక అంచనాల్లో పేర్కొన్నాయి. జెఫరీస్ అంచనా ప్రకారం, చమురుగ్యాస్, లోహాలు, ఆర్థిక సేవల రంగాలను మినహాయించి తమ కవరేజ్‌లో ఉన్న కంపెనీల ఆదాయ వృద్ధి వార్షిక ప్రాతిపదికన 16 శాతానికి చేరుకునే అవకాశం ఉంది. ఇది గత 13 త్రైమాసికాల్లో అత్యధిక వృద్ధి. త్రైమాసిక ప్రాతిపదికన కూడా ఆదాయం 2 శాతం పెరగవచ్చని అంచనా వేసింది. ఇదే సమయంలో చమురు గ్యాస్, లోహాలను మినహాయించి కంపెనీల లాభాలు వార్షికంగా 12 శాతం వృద్ధి నమోదు చేసే అవకాశం ఉందని తెలిపింది.




బ్యాంకింగ్ రంగంలో ట్రెజరీ ఆదాయాన్ని మినహాయిస్తే కీలక రాబడులు సుమారు 15 శాతం పెరగనున్నాయని జెఫరీస్ అంచనా వేసింది. రుణాల పంపిణీ బలంగా ఉండటం, చెడు రుణాల వ్యయం తగ్గడం దీనికి ప్రధాన కారణాలుగా పేర్కొంది. అయితే నికర వడ్డీ మార్జిను స్వల్పంగా తగ్గుతాయి. నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు కూడా బలమైన ఫలితాలు నమోదు చేయనున్నాయని, గృహ రుణ సంస్థలు, ఎస్‌బీఐ కార్డ్స్‌ను మినహాయిస్తే లాభాలు 25 శాతానికి పైగా పెరగవచ్చని అంచనా వేసింది. రుణాల వృద్ధి, స్థిరమైన నికర వడ్డీ మార్జిన్లు, తగ్గిన క్రెడిట్ వ్యయాలు దీనికి దోహదం చేయనున్నాయని పేర్కొంది.

టెలికాం రంగంలో భారతి ఎయిర్‌టెల్ మరోసారి బలమైన పనితీరును కొనసాగిస్తూ సుమారు 15 శాతం వృద్ధి అంచనావేసింది. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో మార్కెట్ ఒడిదుడుకులు పెరగడంతో ఫ్యూచర్స్, ఆప్షన్స్ ట్రేడింగ్ వాల్యూమ్స్ పెరిగాయని, దీని ఫలితంగా బీఎస్ఈ, ఎంసీఎక్స్ వంటి ఎక్స్ఛేంజ్‌ల లాభాలు గత ఏడాదితో పోలిస్తే 1.6 నుంచి 2 రెట్లు పెరిగే అవకాశం ఉందని జెఫరీస్ పేర్కొంది.క్విక్ కామర్స్ వ్యాపారాల లాభదాయకత మెరుగుపడటంతో ఇంటర్నెట్ కంపెనీల మార్జిన్లు కూడా పెరగనున్నాయి. ఎటర్నల్, నైకా కంపెనీలకు ఇది అనుకూలంగా ఉండగా, పీబీ ఫిన్‌టెక్‌పై ఆపరేటింగ్ లెవరేజ్ ప్రభావం కొంత ప్రతికూలంగా ఉండవచ్చని అంచనా వేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.